
# క్రీస్తు అనుచరుల సమర్పణ సాక్ష్యములు



# ముందుమాట



మన రక్షకుడైన క్రీస్తు ప్రభువుల వారికి కృతజ్ఞత స్తోత్రం అర్పిస్తున్నాను. మా శేష జీవితంలో యీ పుస్తక రచనలు స్ఫూర్తినిచ్చి కాలం సద్వినియోగపరచుకొనే ధన్యతనిచ్చింది.

నిన్న క్రీస్తు మరణించారు. ఈరోజు సమాధినుండి లేచారు. రేపు రాబోతున్నారు. ఈ సత్యమే క్రైస్తవ విశ్వాసం "భూదిగంతాల వరకు నాకు సాక్షులైయుండిడి" దేవుని వాక్యం ప్రకారం అపోస్తులుడు పి.యల్. పరం జ్యోతి గారి సాక్ష్యం, సేవాజీవితాన్ని గురించి నేను వ్రాయటానికి, కొమానపల్లి రేచల్ జ్యోతి గారు సహకరించారు. వారికి నా నిండు వందనాలు "బెన్ నాణ్యమైన హస్తాల నేర్పు దేవుని కూర్పు" డా. బెన్ జీవితం డాక్టరు వృత్తిలో దేవుడు ఆయనకు అందించిన విశిష్ట సహకారం గురించి నేను అనువదించటానికి దేవుడిచ్చిన ఈ అవకాశం కొరకు నా కృతజ్ఞతలు. బాలుడైన కోల్టాన్ 7 రోజులు కోమాలో వుండి పరలోకము చేరి క్రీస్తుతో గడిపి తిరిగి ఆరోగ్యంతో తిరిగివచ్చిన అద్భుతమైన అనుభవాలు ఇందు పొందుపరచబడ్డాయి.

యు.యస్.ఎ.లో ప్రస్తుతం కూడా నడుస్తున్న టి.బి.యన్. ఛానల్ అధినేత పాల్‌క్రౌచ్ గారి కుటుంబ జీవితం వారి సేవా పరిచయం అలాగే క్రీస్తు అనుచరుల సమర్పణ సాక్ష్యాలు అందించిన దైవజనులు ముఖర్జీ గారికి నా నిండు వందనాలు నా సమయాన్ని వెచ్చించి ఈ విధంగా అనేకుల సాక్ష్యాలను సేకరించి పుస్తక రూపంలో మీ ముందుంచగలిగిన కృప దేవుడు అనుగ్రహించాడు. ఈ పుస్తకం ముద్రించడానికి సహకారం అందించిన డాక్టరు తుంపాటి ప్రభాకర్ కుటుంబం పిలడెల్ఫియా గారికి నా వందనములు. ఈ పుస్తకం చదువురల యొక్క మనోనేత్రాల్ని తెరచి, "సృష్టికర్త యెవరు, నిత్యజీవానికి నడిపించగల దేవుడెవరు అని తెలుసుకొని చదువరులంతా రక్షింపబడి క్రీస్తు అనుచరులు కావాలని నా ప్రగాఢ వాంఛ.

ప్రభవునందు ప్రియసహోదరి


**శ్రీమతి గ్రేస్ విజయసుందరరావు**

**న్యూజెర్సి, యు.యస్.ఎ.**

# దేవుని హృదయానుసారుడై గణనీయ సేవచేసిన దైవజనుడైన అపొస్తలుడుగ రెవ. శ్రీ.పి.ఎల్. పరంజ్యోతి గారి సేవ

– వివరాలు సేవకరణ శ్రీమతి రేచల్ కొమానపల్లి

**సామెతలు 10:7 "నీతిమంతుని జ్ఞాపకము చేసుకొనుట ఆశీర్వాదకరమగును".**




ప్రభువు నామములో మీకు శుభములు. నా ప్రియమైన నాన్నగారైన అపొస్తలుడు, నవయుగంలో ఉజ్జీవము కల్గించే సేవచేసిన పాస్టరు పి.ఎల్ పరంజ్యోతిగారిని గూర్చి వ్రాయు ధన్యతకై దేవునికి స్తుతులు.

దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించారు. మనదేశాన్ని కూడా ఎంతో ప్రేమించారు. ఆయన శిష్యులలో ఒకరైన తోమాను ఇండియా పంపారు. అందరూ రక్షణానుభవం కల్గి పరలోక వారసులు కావాలనేది ప్రభుని ఆశయం. తూర్పుగోదావరి జిల్లాలో గోదావరి గట్టుంది. మూడు వైపులా నీటిమయమైన బంగాళా ఖాతపు వాతావరణంలో అందమైన పల్లెలో నా బాల్యం నా తల్లిదండ్రులు తోబుట్టువులతో ఆహ్లాదంగా గడిపాను. అదే అంతర్వేదిపాలెం.

నది పిల్లకాలువల సమీపాన పొలాల్ని సస్యశ్యామలము చేస్తూ సుందరమైన పచ్చని శాలువా కప్పినట్లుండగా కొబ్బరిచెట్లు నిండా నీళ్ళబొండాలు వ్రేలాడేవి. ప్రతి ఋతువుల్లో రంగు చీరలతో పల్లెపడుచులు పొలాలలో నాట్లువేయుట, కలుపుతీయుట, పంటకోయుట ఆ ఊరికి వింత శోభ కల్గించేది. ఆ పల్లె వాతావరణము అమాయక పేద ప్రజల జీవన విధానము ఏమనగా ఉదయానే లేచి పేడకళ్ళాపు వేసి పరిసరాలు శుభ్రంగా నుంచుకొని పనులు చేసుకుంటూ అతి ప్రశాంతతతో ఐక్యతతో నివసించేవారు.

ఆ ప్రాంతంలో మా నాన్నగారు ఏర్పరచిన హల్లెలూయా గ్రౌండ్ ఆ గ్రామస్తులకు ఆత్మీయంగా ఉజ్జీవం కల్గించి దైవభక్తిని పెంచే నిలయంగా నిలిచింది. ఎంతో

దూరప్రాంతాల నుండి రిక్షాలు సైకిళ్ళు, కాలినడకతో, రెండెడ్లబండి జట్కా అంటే గుఱ్ఱపు బండిలో ఎక్కి ఆరాధనలలో పాల్గొనేవారు. సత్య సువార్తను విని, రక్షణపొంది నీటి బాప్తీస్మము తీసుకొని పరిశుద్ధాత్మతో నింపబడి వరాలనందుకొనేవారు. ఎందరో వ్యాధిగ్రస్తులు స్వస్థత పొందేవారు. దయ్యాలు పట్టినవారు విడుదల పొందేవారు.



దైవజనుల వాక్యం విన్నతర్వాత త్రాగుబోతులు, హంతకులు, పాపులు, నేరస్తులంతా మారుమనస్సు పొంది క్రొత్త జీవితాన్ని ఆరంభించేవారు. ఆ చిన్న గ్రామము అద్భుతమైన సువార్త కాంతితో వెలుగొంది, ఎండిన మండే గుండెలన్నీ జీవజల ఊటలుగా మారగా వారి ఆత్మల దాహంతీరేది.

**సామెతలు 11:10 "నీతిమంతులు వర్ధిల్లుట పట్టణమునకు సంతోషకరము. యదార్ధవంతుల దీవెన వలన పట్టణమునకు కీర్తికల్గును".**

ఆ ప్రాంతంలో ప్రార్థనా కూటాలు సాధారణంగా జనవరి 11 నుండి 15 వరకు జరుగుతాయి. విశాలమైన వేదికను సిద్ధం చేసేవారు. బైబిలు వాక్యాలు వ్రాసిన బేనర్లు, వెలుగొందే దీపకాంతితో దేదీప్య మానంగా నిలిచేది. బంగారు రంగుగల గడ్డిపరిచేవారు. వేదికపై ప్రత్యేక ఆసనాల్లో స్పీకర్లు కూర్చుని ఉండేవారు. తెల్లని వస్త్రాలతో పాటలుపాడే వారికి (క్వయిర్) ప్రత్యేక స్థలముండేది. అమితోత్సాహంతో అనేక వాయిద్యాలతో శ్రావ్యంగా పాటలుపాడి ఆరాధించేవారు. స్తుతి ఆరాధన తర్వాత సభను నడిపించే పెద్దలలో ఒకరు ఆహ్వానం పలుకుట తదనంతరము మా నాన్నగారు హుందాగా చిరుమందహాసంతో, వినయంగా ఆ సభను గంభీర స్వరంతో వాక్యోపదేశంతో వీరావేశంతో నిలచి చెప్పుసమయంలో ఆ వేలాది జనం నిశ్శబ్ధంగా ఆనందంతో ఆలకించుట పరిపాటి. దేవుని సైన్యాన్ని ప్రభువు ప్రేమతో నడిపిస్తూ అందరి హృదయాల్ని దోచుకొని దైవరాజ్యవ్యాప్తికై నమ్మకంగా ప్రయాసపడేవారు. చరిత్రగా మిగిలిపోవు గొప్పసేవ చేసి ధన్యులయ్యారు.

# చాప్టర్ - 2

**సామెతలు 10:7 "నీతిమంతుని జ్ఞాపకంచేసుకొనుట ఆశీర్వాదకరం".**

మా నాన్న దైవజనుడు పరంజ్యోతిగారు నా కన్నతండ్రిగా నున్నందుకై ప్రభువు నుండి ఎంతగానో గౌరవాన్ని పొందుచూ అతిశయిస్తున్నాను. వారి ప్రధమ ప్రేమను అనుభవించే భాగ్యం పెద్దకుమార్తెగా నాకు లభించింది. నాకు మా నాన్నగారితో నున్న మధుర జ్ఞాపకాలను మీతో పంచుకోగలను.

1. మొదటిగా బీదలను కటాక్షించువాడు ధన్యుడని నేర్పిస్తూ ఆయనే స్వయంగా యిల్లులేని వారికి, అనాధలకు ఆయన ప్రేమ చాలా గాఢంగా ప్రదర్శించి ఆదర్శంగా మిగిలారు. ప్రప్రధమంగా ఆయన సేవ అంతర్వేది పాలెంలో ఆరంభించిన రోజుల్లో ఒకరోజు క్షవరం లేని చింపిరి జుట్టుతో, చిరిగిన పాతబట్టలతో దీన స్థితిలోనున్న ఒక వ్యక్తిని తనతో యింటికి తెచ్చారు. స్నానం చేయించి మంచి బట్టలనిచ్చారు. అతని పేరు దావీదు. మా నాన్నగార్ని మాతో పాటు నాయనా అని, అమ్మను అమ్మా అని, నన్ను అక్క అని ఆప్యాయంగా పిలిచేవాడు. ఆ రోజుల్లో యింట్లో కరంటు లేనందున కిరసనాయిల్ దీపాలు వెలిగించేవాడు. మీటింగు సమయంలో డ్రమ్‌వాయించేవాడు. మా నాన్నగారు ప్రయాణ సమయాల్లో బెడ్డింగు, లగేజీమోసి సహాయపడేవాడు. నేను అమెరికా నుండి పుట్టింటికి రాగానే 'అక్కా, నన్నెప్పుడు అమెరికా తీసుకొని వెళ్తావు? అని అడిగేవాడు. మరణము వరకు మా యింటిలో నమ్మిన బంటుగా నిలిచాడు.

మా నాన్నగారు అనాధల నాశ్రయించి మంచి క్రమశిక్షణ నిచ్చేవారు. మా అంకుల్ ఆంధ్రూగారు సహకరించేవారు. విద్యార్థులంతా దైవ వాక్యాలు నేర్చుకొనుటలో, ప్రార్ధించుటలో కష్టించి చదువుటలో స్వయంగా గమనించి ప్రోత్సహించేవారు. వారంతా విదేశాలలో స్థిరపడ్డారు. విజయవంతంగా అనేక ప్రాంతాలలో ఉద్యోగం చేసేవారు. కొందరు సేవలో తర్ఫీదుపొంది నాన్నకు తోడుగా నుండేవారు. దేవునిప్రేమ నిండినవారై నాన్న తన బృందంతో వీధి ప్రసంగాలు చేస్తూ ఆత్మల జాలరిగా నుండేవారు. నాన్నగారి కృషి ఫలితంగా సేవలో గొప్పనాయకులుగా నిలిచారు.

2. యితరులకు సహాయమందించుటలో రోల్‌మోడల్‌గా నున్నారు. రోగులను పరామర్శించి అవసరమైన వారిని ఆస్పత్రికి తరలించి బాగుచేయించేవారు.

3. నాన్నగారి బోధలలో యితరులకు స్ఫూర్తిని, ప్రోత్సాహానిచ్చి శ్రమలో నిబ్బరాన్ని, దేవునిపట్ల విశ్వాసాన్ని పెంచేవారు. నేను హైస్కూలు విద్య భీమవరం బేతనీ బోర్డింగు స్కూల్లో చదివాను. నా కోసం రకరకాల పండ్లు, పలహారాలు తెచ్చినవి నా స్నేహితులందరికీ యిచ్చేవారు. గోదావరి నదికి చాలాసార్లు వరదలు పొంగేవి. నేను హాస్టలు నుండి యిల్లు చేరుటకు చాలా క్లిష్టమైన పరిస్థితుల్లో ఒకవ్యక్తి ముందుకు వచ్చి "అయ్యా, మీరు దేవుని సేవకులు కదయ్యా, మీ అమ్మాయిని బోటులో యిల్లు చేరుస్తానని చిన్నబోటులో చిరునవ్వుతో నన్ను పొదివి పట్టుకొని భయపడకుండా మమ్ములను చేర్చుట నాకింకా బాగా గుర్తుంది.

1982 జనవరి 11వ తేదీ కన్వెన్షన్ జరుగు సమయంలో దైవజనుడు రెవ.ఎస్.ఎ జార్జిగారు ప్రసంగీకులుగా విచ్చేసారు. అనుకోని ప్రమాదం వల్ల పందిరి నిప్పంటుకొని కాలిపోయింది. భోజన పదార్థాలకేమీ నష్టం కాలేదు. నాన్నగారి పరపతి, భక్తి జీవిత ప్రభావంతో స్వల్ప వ్యవధిలో అవసరమైన వాసాలు, తాటియాకులు మొదలగు వనరులు అన్యులు సహితం అందించగా దేవుని సేవ అద్భుతంగా కొనసాగింది.

4. మా నాన్నగారు చాలా దాతృత్వం గలవ్యక్తి. ఏ ప్రాంతము వెళ్ళినా స్థానిక పాస్టర్ల క్షేమము కనుగొనేవారు. అవసరమైన వారికి బట్టలు పంచేవారు. కొందరు నాన్నగారికి ఆయన సేవార్థం బట్టలిస్తే అవి అవసరంలో నున్న పాస్టర్లకు అందజేసేవారు. కొందరు పంటలో పండిన ధాన్యాన్ని, కూరగాయలు మొదలగునవి అందజేస్తే అతిథులకు ఉపయోగించేవారు. ప్రతి సంవత్సరము నాన్నగారు పోషించే అనాథలకు వస్త్రాలు, విధవరాళ్ళకు, వృద్ధులకు వస్త్రాలు, అవసరానికి కావలసిన వస్తువులు కొనిపెట్టేవారు.

5. మా నాన్నగారు శాంతిని నెలకొల్పు శాంతి దూతగా వ్యవహరించేవారు. సంఘాలలో, కుటుంబాలలో, భార్యా భర్తల మధ్య, అత్తా కోడళ్ళు, బంధు వర్గాల మధ్య విరోధాలు, పగ కోపాలున్నప్పుడు ఎంతో జ్ఞానంతో బైబిలు వాక్యాలనుపయోగించి వారిలో ప్రేమభావం కల్గేవరకూ శ్రమించేవారు. సమాధానపర్చు వారు ధన్యులు అని ప్రభువే తెల్పారు.



6.  నాన్నగారు స్వయంగా ఉన్నతాశయాలు గల్గి దైవిక భావాలు గల ఉత్తమ దైవజనుడిగా వేలాది మంది గుర్తించే సేవచేసారు. నాన్నగారు గతంలో 8వ తరగతి వరకు విద్యాభ్యాసమున్నను బైబీలు కోర్సు పూర్తిచేసారు. పరిశుద్ధాత్మ ద్వారా బైబీలును పఠించుటలో అపరిమిత జ్ఞానాన్వేషణ పొంది హిందీ, తమిళ, మళయాళం, ఇంగ్లీషు భాషలలో ప్రసంగించే పరిజ్ఞానము కృపావరంగా అందించారు. బైబీలులో నిగూఢ సత్యాలు వెలికితీసి జ్ఞానులను సిగ్గుపర్చిన రీతి శ్లాఘనీయాలు. ప్రసంగం మధ్యలో తగిన పాటలు ఉజ్జీవంతో శ్రావ్యంగా పాడేవారు. గొప్ప సదస్సులలో సెమినార్లలో జ్ఞానులతో తర్కించుటలో గొప్ప నైపుణ్యత కనపర్చేవారు. ఆయన ప్రార్థనా శక్తి దయ్యాలు వణుకుచూ పారిపోయేవి. దేవుని నామాన్ని మహిమపర్చేవారు.

7.  మా అమ్మకు మంచి భర్తగా మాకు మంచి తండ్రిగా బంధువులందరికీ ఆత్మీయుడిగా జీవించిన ప్రజల మనిషి. కుటుంబం పట్ల ప్రేమ వ్యక్తపర్చగల ఉత్తముడు. మా అమ్మను గాని మమ్ములను గానీ ఏ ఒక్కసారీ నొప్పించే మాటతో ఎన్నడూ దూషించక ప్రేమతో మృధువుగా మాట్లాడేవారు. చాలాసార్లు సేవాపరంగా చాలా ప్రాంతాలు దర్శించేవారు గనుక యింటికి రాగానే విలువైన సమయాన్ని ఉపయోగకరంగా సంతోష పెట్టే రీతిగా గడిపేవారు. కుటుంబ ప్రార్థన ముగిసిన తర్వాత ఒక్కొక్కరితో తృప్తికరంగా మాట్లాడి అందరినీ సంతోషపెట్టేవారు.

**యెషయా 52:7 "..........."**

మా నాన్నగారి జీవిత గాధను మీ ముందుంచుట నాకు లభించిన అపురూప భాగ్యముగా భావిస్తున్నాను. ఆయన ప్రసంగాలను కూడా పొందుపర్చి ఆయన జీవితాన్ని వివరించాను. దేవుని రాజ్య వ్యాప్తికి కృషిచేయు యువతకు ఈ పుస్తకము ప్రోత్సాహాన్ని, స్ఫూర్తిన్నందిచ గలదనే ఆశ. అట్టి కృప ప్రభువు అందించగలరని నా ప్రార్థన ఆమెన్.

**కీర్తన 37:26 "...........**"

నాన్నగారు తన బిడ్డలందరి పుట్టిన రోజులు, వేడుకల సమయంలో యింటిలో అందరితో కలిసి ఆనందించాలని ఆశించేవారు. చివరి దినాల్లో తన బిడ్డల బిడ్డలందరూ తనకు దగ్గరగా ఉండాలని కోరేవారు. వారు బైబిలు చదివి విన్పిస్తే ఆనందించేవారు.

మా నాన్నగారి మరణవార్త విన్నవెంటనే మా అమ్మ మా నాన్నగారి పాదాలు తాకి ఆచోట మోకరించి దేవుని స్తుతించి ఆరాధించారు. ఈ పాదాలు అనేక స్థలాలలో సువార్త బోధించుటకు శ్రమించాయన్నారు.

సోమయ్యగారు ప్రథమంగా క్రీస్తును అంగీకరించారు. వారి పేర్లు సామ్యుల్ రాహేలమ్మగా మార్చారు. వారి జీవితాలు దేవునికి అంకితం చేస్తూ వారి మూడవ సంతానమైన పరంజ్యోతిగార్ని ప్రభువు సేవకు అప్పగించారు. వారు సి.బి.యం. మిషను ఫీల్డులో పాస్టరుగా మంచి సేవచేసి ప్రభుని మహిమపర్చారు.

1920వ సంవత్సరంలో గొప్ప దైవజనుడైన సాధు సుందర సింగ్‌గారు విజయవాడ సమీపాన పర్యటించారు. నీలవతమ్మ గర్భవతిగా ఆ మీటింగులలో తనకు పుట్టబోవు బిడ్డ మగబిడ్డ అయినచో ప్రభువు సేవకై అర్పణ చేస్తానంది. ఆమె గొప్ప ప్రసంగాలకు ఉజ్జీవింపబడి లోతైన భక్తిని అలవరచుకొన్నది.

## చాప్టర్ - 3

దైవజనుడైన పి.ఎల్.పరంజ్యోతి గారు 1921 మార్చి 2వ తేదీ కృష్ణాజిల్లా వుయ్యూరులో జన్మించారు. వారి తల్లిదండ్రులు పాస్టరుగారైన పాచిగళ్ళ లాజరస్‌గారు నీలావతమ్మగారు దేవుని సేవ చేసేవారు. వీరి తాతగారు సామ్యూల్‌గారు వ్యవసాయపు పని చేసేవారు. ఆ రోజుల్లో మిషనెరీల సువార్త బోధ ప్రభావము వల్ల క్రీస్తును రక్షకునిగా స్వీకరించారు. ఆ రోజుల్లో గుఱ్ఱము వాహనంగా ఎక్కి మహేశ్వరపురం వచ్చి గుడారములలో నివసించి హరిజనుల మధ్యలో జీవిస్తూ వారి భాషను నేర్చుకొని క్రీస్తు ప్రేమను ప్రకటించేవారు.

పాస్టరు లాజరస్‌గారు టీచరుగా పాస్టరుగా కుందేరులో పనిచేస్తూ చర్చిని

నిర్మించారు. ఆ చర్చిలో తమ మూడవ బిడ్డకు గొప్ప తమిళ ప్రసంగీకుడైన పరంజ్యోతి అనే పేరు పెట్టారు. దొరగారైన గోర్డన్ గారే ఆ బాలుని దీవించగా భక్తుల దీవెనల నందుకున్నారు.

లాజరస్ గారు కుమార్తె వివాహం పట్ల మిషన్ వారితో బేదాభిప్రాయాలు కల్గుట వల్ల సేవ వదలి వ్యాపారం చేయగా కలిసి రానందున తిరిగి మిషనెరీ వారిని క్షమించమని కోరి ఆ తర్వాత మిషను సేవ కొనసాగించారు. నీలవేణమ్మ పొదుపుగా సంసారం చేసి బిడ్డలను భక్తితో పెంచేది. అంతలో భర్త మరణం ఆమెను కృంగదీసింది. రుషమ్మ కాంతయ్య గార్లు బంధువులుగా ఆమెను ఓదార్చి ఆదరించారు.

కాంతయ్యగారు హిందు మతంలో అగ్రకులంలో నుండి క్రీస్తును నమ్మారు. ఆయన లాజరస్ గారి అకాల మరణంను బట్టి కాంతయ్యగారు బిడ్డల విద్యాభ్యాసం నిమిత్తము బోర్డింగులో సీట్లు పొందు ధన్యతనిచ్చారు. బాల్యంలో పరంజ్యోతి గారికి కాంతయ్యగారి ప్రేమ త్యాగము చాలా ప్రభావితం చేసింది. ఎంతో గణనీయమైన సేవచేయుటకు ఆయన జీవితం స్ఫూర్తిగా నిలిచింది. బాల్యంలో కొన్ని ప్రమాదాల నెదుర్కొన్నారు. అనుకోని రీతిగా ఒక వ్యక్తిని గాయపర్చగా ఆ బాలుని తల్లి కోపంతో పరంజ్యోతిగారిని కొట్టగా రక్తం కక్కారు. కాని ప్రభువు అద్భుతంగా స్వస్థతనిచ్చారు. ప్రతి దినం, ప్రతి క్షణం కాపాడి నడిపించారు.

## చాప్టర్ - 4

పరంజ్యోతి గారు 12 సంవత్సరాల వయస్సున్నప్పుడే తల్లి నీలవతమ్మ 1933లో మరుగేషన్ అనే గొప్ప పెంతుకొస్తు భక్తుని బోధలకు ప్రభావితమై పరిశుద్ధాత్మ తాకిడిలో ఆత్మానుభవాన్ని పొందింది. ఆ తల్లి ఆంటీతో కలిసి ప్రార్థనా సమావేశ మేర్పరచగా గొప్ప ఉజ్జీవంతో ఆత్మతో భాషల శక్తితో ఆరాధించుట 12 సంవత్సరాల బాలుడైన పరంజ్యోతిగార్కి హేళనగా తోచింది. ఆ క్షణం భయం ఆవరించింది. అతని పాపాలన్నీ అతని ముందుగా నిలిచాయి. ఎవరో చెప్పినపట్లు విన్నాడు. “నీవు పెద్దగా మారాక పాపంలో పడగలవు జాగ్రత్త అని విన్పించింది”. అందరి సమక్షంలో బిగ్గరగా పాపాలన్నీ ఒప్పుకున్నాడు.

పశ్చాత్తాపము దేవుని కిష్టమైన గొప్ప అనుభవం గనుక పరంజ్యోతి గారికి ఒక గొప్ప దర్శనం కల్గింది. మురికిగానున్న సరస్సులో బిడ్డలు ఆటలాడుట చూచారు. ఎవరో తెల్లని వస్త్రాలు ధరించిన వ్యక్తి పచ్చని పాకుడుగానున్న నీటిలో పడనీయకుండా వెంటనే చేయిపట్టి లాగారు. అతనిని గొర్రెపిల్ల రక్తంలో కడుగుట స్పష్టంగా చూచాడు. ఎలుగెత్తి ఏడ్చి "ప్రభువా నన్ను నీ రక్తంలో కడిగినందుకు వందనాలయ్యా అని ప్రార్థించి కృతజ్ఞతలు తెల్పాడు. ఆ వెనువెంట దైవవాక్యము ఎవరో చదువుచున్నట్లు విన్నారు.

**అపొస్తులు 2:17 "అంత్యదినము లందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను. మీ కుమారులు మీ కుమార్తెలు ప్రవచించెదరు. మీ యవ్వనస్తులకు దర్శనము కల్గును. వృద్ధులు కలలు కందురు".**

యీ మాట వినగానే బిగ్గరగా "ప్రభువా, నాకు పరిశుద్ధాత్మను అనుగ్రహించండి" పరిశుద్ధాత్మ పొందుటకాపేక్షించాలని పౌలు తెల్పారు. ఆయన కొరిక మేరకు వెంటనే వెలుగు ఆయన శరీరాన్ని నింపింది. మండుచున్న అగ్ని కిరణమంతా శరీరాన్ని ఆవరించింది. చెప్పనశక్యమైన సంతోషంతో గుండెలు నిండుగా బిగ్గరగా అరుస్తూ పాటలు పాడసాగాడు. ప్రవచనాత్మకంగా ఆరాధన అందరినీ ఆశ్చర్యపర్చింది. మేడగదిలో శిష్యులు కనిపెట్టగా వారు అగ్ని బాప్తీస్మం పొందిన అనుభవం బాల్యంలో పరంజ్యోతి గారికి ప్రభువు అనుగ్రహించగా ఆయన జీవితానికి ఈ అనుభవం తొలిమెట్టుగా నిలిచింది.

విద్యార్థిగా నున్న పరంజ్యోతిగారు స్టడీ సమయం తర్వాత పడకచేరి అందరూ నిద్రించు సమయంలో దూరంగా ఆటలాడే గ్రౌండ్‌లో మోకరించి ఎలుగెత్తి ఆత్మతో భాషలతో ప్రార్థించి ఏకాంతంగా దేవుని సన్నిధి వెదికేవాడు. ప్రమాదకరమైన పాములు తిరిగే స్థలము, గరుకుగా ముళ్ళతో నిండిన స్థలములో యీ రీతిగా గడిపిన సమయాలను బట్టి పరంజ్యోతి గార్కి పిచ్చి పట్టింది, వెఱ్ఱివాడయ్యాడని హేళన చేసేవారు. పరంజ్యోతిగారి అవిరామ సేవా ఫలితాలకు సిద్ధపాటు బాల్యం నుండే ఆరంభమైంది. ఎవరైతే ఎగతాళి చేసారో వారే పరంజ్యోతి గారి భక్తికి భయపడి ఆశ్రయించి ప్రార్థన కోరేవారు. అద్భుతాలు, స్వస్థతలు లభించాయి. టీచర్లు ఏకీభవించారు.

సీనియర్ విద్యార్థులు పరంజ్యోతి గారిని వీధి ప్రసంగాలకు పిలిచేవారు. ఈ రీతిగా 3 సంవత్సరాలు ఆత్మీయంగా బలపడ్డారు. 1936వ సం॥లో ఎనిమిదవ తరగతి ప్రప్రధమ శ్రేణిలో విజయము పొంది కాకినాడ మెక్లారిన్ హైస్కూలులో ఉన్నత చదువు చదవాలని ఆశించగా మిషనెరీ పద్ధతులను బట్టి ఒక్క సంవత్సరము థియాలజీ చదువు చదవాలని నియమాన్ని బట్టి ఆయనలో ఉన్న ఆత్మీయత ఆధ్యాత్మికతతో లోతైన అనుభవాల కోసం ఆకలిదప్పులు గలవాడై థియాలజీ కోర్స్‌లో చేరాడు. శ్రీ మద్దా డేవిడ్ గారు ఉపాధ్యాయుడుగా, ఆయన సతీమణి మాణిక్యమ్మగారు బైబిలు మిషను అధినేత దేవదాస్ అయ్యగారు శిష్యులుగా ఉండేవారు.

1939 సెప్టెంబరు 29వ తేదీ పరంజ్యోతి గార్కి మరొక దర్శనం కల్గింది. ఉపవాస ప్రార్థనా శక్తిని ఆశ్రయించినందున గొప్ప అనుభవాలను పొందేవాడు. గొప్ప వెలుగు నిండిన వాతావరణంలో ప్రభునిస్వరం గంభీరంగా "నా కుమారుడా నీవు వెళ్ళి సువార్తను బోధించు" గొప్ప ఆనందంతో నిండిపోయాడు. దేవుని సందేశాన్ని అందుకొని తోటివారిని టీచర్లను కరపత్రాలతో కాకినాడ వీధులలో క్రీస్తే నిజరక్షకుడని పాటలు, వాక్యాలతో సాక్షులుగా నిలిచేవారు. డేవిడ్ గారి భార్య ప్రవచనాత్మకంగా ఆయన చదువు ఆపివేసి ఆత్మల రక్షణకై పాటు పడాలని ప్రాధేయపడింది.

ఈ విషయము ఆయన అమ్మ, అన్న, ఆంటీగారితో సంప్రదించగా మండిపడ్డారు. నీవు అడుక్కోవలసి వస్తుందన్నారు. ఆయనను పిలిచిన ప్రభువే పోషించగలరని తెల్పారు. కోత విస్తారంగా ఉంది. పనివారు లేరని బాధపడేవాడు.

1932వ సంవత్సరంలో పి.ఎమ్. సామ్యూల్‌గారు కేరళ ప్రాంతం నుండి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి పెంతుకొస్తు ఉద్యమము గూర్చి వివరించి తిరిగి వెళ్ళిపోయారు. మురిగేషన్ అనే మరొక దైవజనుడు తమిళనాడు నుండి వచ్చారు. వారు బందరు, గుడివాడలో బోధించారు. చివరకు ఏలూరులో పి.ఎమ్. సామ్యూల్ గారు పెంతుకొస్తు చర్చి స్థాపించారు. ఆ మందిరానికి పరంజ్యోతిగారు వచ్చి దైవజనునితో అన్యోన్య సహవాసము ద్వారా ఆత్మాభిషేకము, భాషలు, దర్శనాలు, ప్రవచనాత్మ అనుభవాలతో పరవశించి ప్రభువులో ఆనందించారు.

1937వ సంవత్సరం పరంజ్యోతి గారు తన విద్యాభ్యాసానికి స్వస్థిచెప్పిగా ఆంటీ అంకుల్ గారి ఆహ్వానంతో ఏలూరు వెళ్ళారు. పి.టి.చాకో గారు పి.ఎమ్. సామ్యూలు గారి జీవిత విధానం, ప్రసంగాలు చాలా ఆకర్శణీయంగా తోచాయి. చదువు కొనసాగించమన్న స్వకీయుల హెచ్చరికలన్నీ పెడచెవిని పెట్టారు. సింహగర్జనతో పి.ఎమ్. సామ్యూలు గారి సందేశాలు హృదయాన్ని తాకేవి. పి.టి. చాకో గారు గొర్రెపిల్ల వలె సాధువుగా సాత్వీకంగా హృదయాన్ని మృధువుగా స్పందించే ప్రసంగాలు చేసేవారు. ఎంతో వినయంతో వీరిద్దరినీ వెంబడించి ఆత్మీయ మేలునందుకున్నారు. ఆ కాలంలో పరంజ్యోతిగారు నీటి బాప్తీస్మం తీసుకొన్నారు. అందరూ అందమైన తెల్లని వస్త్రాలు ధరించి నేలపై కూర్చుని, జాతి, కుల, మత, ధనిక, పేద తారతమ్యాలు లేక క్రీస్తు రక్తంలో ఉదకబడిన వారై ఏకమనస్సుతో ఆరాధించేవారు.

## చాప్టర్ - 5

## సేవారంభము

ఆధునిక యుగంలో గొప్ప ప్రసంగీకునిగా ఆంధ్రా ప్రాంతంలోనే కాక అనేక దేశాలలో ప్రసిద్ధి గాంచారు. వీరి సేవ వెనుక గొప్ప సమర్పణ, తలాంతులతో అంకిత భావం, రాత్రి పగలు దేవుని సన్నిధిలో గడిపి, గొప్ప జ్ఞానావగాహనములతో, మర్మాలతో బోధించే ప్రజ్ఞ గలవారని చెప్పాలి. అలుపు అనేది ఎరుగక రాత్రి, పగలు ప్రసంగించుటలో ఆనందించేవారు. జీవముగల దేవుని ఆత్మతో సదా నింపబడి జ్ఞానముతో బోధించే వాక్య బోధనలో వారి తపన, దీక్ష, దైవప్రీతి కన్పించేవి.

### స్వంత ప్రాంతంలో సేవ - వ్యతిరేకతలు

పరంజ్యోతి గారు తన 15వ ఏట నుండి ప్రసంగించుట కారంభించారు. ఆయన అక్కగారైన సువార్తమ్మ భర్త జ్ఞాన ప్రకాశంగారింటికి హనుమాన్ జంక్షన్ వెళ్ళి ఆ రాత్రి సువార్త బోధించుటకు ప్రార్ధనా కూటాన్ని సమకూర్చారు. అనేకుల ఆత్మీయంగా మేలుపొందామని ప్రశంసిస్తూ దేవున్ని స్తుతించారు. ఆ తర్వాత వీరి అమ్మగారున్న ప్రాంతం చేరారు.

పరంజ్యోతి గారు తల్లి తన కుమారుడు ప్రసంగాలు చేయగలడో లేదోనని

సంశయించింది. కానీ ఆ బాప్టిస్టు సంఘకాపరి పరంజ్యోతి గారి సాక్ష్యానుభవాలను గూర్చి తెలుసుకొన్నవాడై ఆదివారం ప్రసంగానికి సమయమిచ్చారు. ఆ సంఘారాధనకు విచ్చేసిన ఆయన అమ్మగారు తన కుమారుని సందేశము అనుబంధంగా జరిగిన అద్భుత సంఘటనలన్నీ చూచి దేవున్ని స్తుతించి తన కుమారుని సేవకై పూర్తి సహకారం ప్రోత్సాహము నందించింది. పాస్టరుగారు, సంఘ పెద్దలతో ఆమెకూడా వెళ్ళి తన కుమారునిని దేవుడు ఎంత ఘనంగా వాడుకుంటున్నారో కళ్ళారా చూచేది.

కొన్నిసార్లు సువార్త పరిచర్య మారుమూల గ్రామాలు పర్యటించేవేళల్లో సరియైన దారులు లేనందున, పాములు, తేళ్ళున్న ముళ్ళదారుల గుండా చీకటిలో ప్రయాణించవలసి వచ్చేది. ఒకసారి నల్లతేలు కుట్టి బాధపెట్టిననూ, ప్రసంగాలు ఆపలేదు. అద్భుతంగా దేవుడే స్వస్థతనిచ్చి సేవలో తోడుగా నిలిచారు. వ్యతిరేకతతో ప్రసంగాలు చేయరాదని లేక 5 నిమిషాలే అని నియంత్రించి బాధించిననూ ఒక్కసారి ప్రసంగము విన్నవెంటనే గొప్పగా ప్రతిస్పందనగా అద్భుతాలను గమనించి వారే పరంజ్యోతి గారిని సత్కరించి బట్టలు బహుకరించి సహకరించుట ఆశ్చర్యం కల్గించేది. ఈ రీతిగా సేవ కొనసాగింది.

## ఉయ్యూరులో సేవ

పరంజ్యోతి గారి సమీప బంధువు మంటాడ మరియమ్మ గారికి ఒక నర్సింగు హెూమ్ ఉండేది. అది ఇమ్మాను యేలు నర్సింగు హెూమ్. పాస్టరు పరంజ్యోతి గారు ఆ ఆస్పత్రికి వచ్చే రోగులను యేసునామాన ప్రార్థించగా స్వస్థత కల్గినవారును క్రీస్తును నమ్మి దేవున్ని స్తుతించేవారు.

నాలుగు రోడ్డులు కలిసేచోట గట్టిగా పాటలు పాడినప్పుడు జనాలు పోగయినప్పుడు వారికొరకు సాక్ష్యాన్ని చెప్పి ప్రార్థించి సువార్త బోధించేవారు. స్వస్థత పొందినవారు యిరుగు పొరుగు వారికిచ్చిన సాక్ష్యాన్ని బట్టి మరికొందరు క్రొత్త విశ్వాసులు క్రీస్తును నమ్ముట ద్వారా ఆత్మజాలరిగా నిలిచారు.

పుట్టిపెరిగిన ప్రాంతమైన ఉయ్యూరులోనే రెవరెండుగా నమోదు చేయబడి అభిషేకించబడ్డారు. వారి నాన్నగారు పనిచేసిన ప్రాంతాలలో సేవచేసి అనేక అద్భుతాలు చవిచూచారు. ఒకవ్యక్తి అన్యుడు క్రీస్తును నమ్మి దేవదాసుగా పేరుమార్చుకొని తృణీకరించబడిన స్వకీయులను వదలి పాస్టరుగారిని వెంబడించి క్రైస్తవ వనితను వివాహమాడి క్రీస్తు పరిచర్యలో సహకరించాడు.

## విజయవాడలో సేవ ఫలితాలు

1938వ సంవత్సరము అపొస్తలుడైన సామ్యూలు గారు విజయవాడలో పనిచేయాలనియు టి.కె. థామస్ గారితో సహకరించి నెలవారి మ్యాగజైనులో పనిచేయమన్నారు. అందరూ యువకులే. భక్తిగలవారు, అంతేకాదు చాలా శ్రమించేవారు. వీరంతా చౌకగా తయారుచేసిన వాయిద్యాలతో హృదయంతో, సమర్పణతో పాడిన పాటలతో సువార్త బోధించేవారు. రక్షణ మార్గాన్ని అనేకులకు చూపేవారు. ఎత్తైన స్థలములో ఉదయాన్నే లేచి పాటలు పాడేవారు. సరియైన భోజనం ఉండేది కాదు. అరటిపండ్లు, వేరుశనగలు తిని నీరుత్రాగేవారు. ఆత్మావేశంతో ఆత్మల భారంతో ఆత్మజాలరులుగా పనిచేసేవారు. అనేక అద్భుతాలు పరిశుద్ధాత్ముడు చేయుటకు దేవుడు వారిని ప్రేమించేవారు.

ఒకసారి పరంజ్యోతిగారి స్కూలు మాస్టారు గారు ఆయనను కలిసి తన కలను వివరించారు. నా కలలో యిద్దరు యవ్వనస్తులు పొలము దున్నుచూ నాట్లు వేస్తున్నారు. ఒక మెల్లని స్వరము విన్పించింది. "నీవు గుర్తుపట్టగలవా? ఔను వారిలో ఒకరిని గుర్తించాను. వాని పరిస్థితి గూర్చి తెలుసుకున్నావా? అతను నా పూర్వ విద్యార్థి. పేరు పరంజ్యోతి. అతను చాలా పేదస్థితిలో నున్నాడు. చిరిగిన బట్టలు వేసుకున్నాడు. చాలా అలసటగా నున్నాడు అని తెల్పాను. నీవు వెళ్ళి అతనికి సహాయము చెయ్యాలి" పరంజ్యోతిగారు అతని బృందము మాస్టరుగారి సహాయము, దేవుని ప్రేరణ వలన లభించిందని గ్రహించి సమయోచితంగా వారిని కనిపెట్టి పోషిస్తూ నడిపిస్తున్న ప్రభువునకు నిండు హృదయంతో కృతజ్ఞతలుతెల్పి స్తుతించారు.

## వరంగల్లులో సేవ

వరంగల్లు నగరము చరిత్రలో చాలా పేరుగడించింది. చాలావరకు ఆ ప్రాంతం

వారంతా అన్యులే. విగ్రహారాధికులు చాలామంది కాటన్ పరిశ్రమలలో పనివారిగా నుండేవారు. వారిలో కొందరు సభ్యులు క్రైస్తవులైనందున బాప్టిస్టు చర్చి ఏర్పరచుకోగల్గారు. అప్పికట్ల ఆనందరావు గారు మాకు అంకుల్‌గారు ఆ చర్చి పెద్దగా వ్యవహరిస్తున్నారు. ఆ చర్చి ఆద్వార్యాన ఏలూరు నుండి దైవజనుడు పి.ఎల్. పరంజ్యోతిగారితో కలిసి ప్రసంగించుటకై వస్తున్నారని ప్రకటించారు. ఆయనే అపొస్తలుడైన పి.యమ్. సామ్యుల్ గారు.

ఆయన ప్రసంగాలన్నీ ఇంగ్లీషులో చెప్పగా పరిశుద్ధాత్మ ప్రేరేపితుడై పి.ఎల్. పరంజ్యోతి పాస్టరుగారు ఆత్మావేశంతో గంభీరంగా తెలుగులోకి అనువదించగా అందరూ ఆత్మ పూర్ణులయ్యారు. పరిశుద్ధాత్మ కార్యాలన్నీ బాగా అర్థం చేసుకోగల్గారు. విన్నవారంతా హృదయాలలో గొప్ప ఆత్మీయ ఉజ్జీవాన్ని పొందుకోగల్గారు. పరంజ్యోతి గారి ఆత్మీయ వరాలను గుర్తించిన వారి అంకుల్ ఆనందరావు గారు మరికొన్ని రోజులు ఆ ప్రాంతంలో సేవ చేయాలని కోరారు. ఆ ప్రాంతంలో చాలా గొప్ప సేవజరిగి అనేకులు రక్షించబడి, స్వస్థతలు పొందారు.

వరంగల్ రైల్వే స్టేషను సమీపంలో హరిజనవాడ సమీపాన యిద్దరు సోదరులు నివసించేవారు. క్రొత్త యిటుకలతో పెంకుటిల్లు నిర్మించుకొని అందులో నివసిస్తున్నారు. అంతలో ఆ ఊరి పూజారి దయ్యము పట్టినందున పూనకం వచ్చి దుర్గపూజలు చేయుటకు ఆ యిల్లు వాడాలని తెల్పాడు. ఆ యిద్దరు వ్యక్తులు భయపడి ఆ యిల్లు వదిలిపెట్టి చిన్న పూరిల్లు నిర్మించుకొని అందులో నివసించేవారు. మేక ఆకారముతో చెక్క ప్రతిమను చేసుకొని ఆ యింటిలో పెట్టి రోజూ పూజలు చేసేవారు. ఒకరాత్రి పాస్టరు పరంజ్యోతిగారు ఆ ప్రాంతంలో ప్రార్థనా కూటాన్ని పెట్టారు. ఆ విగ్రహాన్ని తీయించారు.

వరంగల్ ప్రాంతంలో నాస్తికులు, కమ్యూనిస్టులు, ముస్లింలు, విగ్రహారాధికులంతా వున్నారు. విభిన్న భావాలు గలవారందరూ వున్నారు. క్రీస్తును నమ్మిన విశ్వాసులను హింసించేవారున్నారు. ఎంతోకాలంగా నమ్మిన విగ్రహాలు వదలి క్రొత్త దేవుడ్ని నమ్మారని బాధపెట్టేవారి మధ్య పరంజ్యోతిగారు సేవచేయవలసి వచ్చింది. ఉదయాన్నే పాటలుపాడి సువార్త బోధిస్తున్నందువల్ల చంపుతామని బెదిరించారు. కొందరు యిళ్ళలోనికి రానీయక అవమానించేవారు. ఏ మాత్రం

భయం లేక నిర్భయంగా అలసట ఎరుగక పట్టుదలతో సేవ కొనసాగించారు. ఓర్పుతో చేసిన సేవాఫలితంగా ఆ ప్రాంతంలో అనేకుల క్రీస్తును స్వీకరించారు.

అంతేకాదు ఆ విగ్రహాలపై కిరసనాయిలు పోసి మంటపెట్టి కాల్చేసారు. ఈ వార్త ఆ ప్రాంతమంతా కారుచిచ్చువలె వ్యాపించేసింది. క్రీస్తును నమ్మనివారంతా పాస్టరుగారిని చంపాలని ప్రయత్నించారు. అంతలో గ్రామపెద్ద పరిస్థితిని విశ్లేషణ చేసి, ఈ యవ్వనస్తుడైన పాస్టరును చంపరాదు. మీరు కోపంతో చంపినట్లయితే మిమ్ములను ఖైదుచేసి మీకు మరణ శిక్ష వేస్తారు. మీరు వదిలిపెడితే మన దుర్గదేవత అతనిని శిక్షించి చంపగలదు అని సలహాయిచ్చి హింసను ఆపాడు. ఈ రీతిగా మరణపు అంచునుండి ఆశ్చర్యంగా కాపాడి పాస్టరు పరంజ్యోతిని రక్షించారు.

పరంజ్యోతిగారు బహు ధైర్యంతో సువార్త బోధిస్తూ, విగ్రహాలు ఏ మాత్రమూ హానిచేయవని తెల్పి నిరూపించుటకు విగ్రహాలను నాశనము చేసేవారు. ఈ రీతిగా ప్రభువుకు గొప్ప సాక్షిగా జీవించారు. మూఢనమ్మకాలనుండి అమాయకులకు కనువిప్పు కల్గించారు. ఆయన పరిచర్యలో కె.ఆర్. దేవిడ్‌గారు, జి.బి. సామ్యూల్‌గారు రక్షణానుభవాన్ని పొంది పరిశుద్ధాత్మ బాప్తీస్మము పొందారు. ఆ పరిసర ప్రాంతాలైన జంగాన్ సైకిళ్ళపై ప్రయాణించి సువార్త ప్రకటించి అనేకులను క్రీస్తు అనుచరులుగా మార్చేవారు. వారిలో మండేజ్వాల ఆత్మలను సంపాదించేదిగా నిలిచి ఆకలి నిద్రను మరచిపోయేవారు.

కనీసము పదిహేను సంవత్సరాల వయస్సు కల్గిన యవ్వనస్తుడు క్రీస్తుకొరకు వీధులలో నిలిచి ధైర్యంగా సువార్త బోధించుట చూచిన ప్రజలంతా ఆశ్చర్య చకితులయ్యేవారు. ఎందరో ఆయన పనిని ఆటంక పర్చుటకు ప్రయత్నించేవారు. వారిలో జాను జాషువా, గ్యాంగులీడరుగా నుండి త్రాగుబోతుగా బ్రతికాడు. పాస్టరుగారి ద్వారా రక్షింపబడ్డాడు. చాలాకాలము టి.కె.థామస్ గారితో కలిసి వరంగల్‌లో సేవచేసారు. మార్క్ అనే హనుమకొండ డాక్టరు కోడలు రక్షింపబడి అలంకారాలన్నీ తీసివేసి ప్రభువును సేవించింది. ఆమె భర్త హానిచేయదలిచాడు. కాని ప్రార్థన ద్వారా పశ్చాత్తాప పడి పాపాలు ఒప్పుకొని రక్షింపబడ్డాడు.

## హైదరాబాదులో సేవ

1940వ సంవత్సరంలో పాస్టరు పి.టి. చాకోగారు పరంజ్యోతిగారిని సేవకు సహాయపడమని పిలిచారు. వీధి ప్రసంగాలలో, ఉజ్జీవ సభలలో, ఆరాధనలో సహకరించేవారు. ప్రతి వ్యక్తిని క్రీస్తు బిడ్డలుగా మార్చాలని వారి ఆశయం. రైల్వే స్టేషను వద్ద ప్రసంగించుచుండగా కొందరు దుండగులు అడ్డగించి కొట్టారు. పోలీసులు వచ్చి సరిచేసారు. ఒకసారి దారి అడ్డగించి ప్రసంగించుచున్నారని అబిడ్స్‌లో అరెస్టుచేయగా సాయంత్రం వదిలిపెట్టారు. హింసలు, అడ్డంకులన్నీ సంతోషంతో సువార్తకై భరించారు.

## అంతర్వేది పాలెంలో సేవా వివరాలు

1942వ సంవత్సరంలో పాస్టరు పి.ఎమ్.సామ్యూల్ గారి సలహా మేరకు అంతర్వేది పాలెంలో సేవ చేయాలని నిర్ణయించారు. అది దేవుని చిత్తమని నమ్మారు. కొందరు భక్తులు ప్రవచంన ద్వారా రంగూన్ నుండి షిప్‌లో ఆ ప్రాంతాన్ని చేరారు. పొట్టి రాజారత్నంగారు సువార్తకై అంతర్వేది పాలెం వచ్చారు. మరొక సారి వి.ఎమ్. సామ్యూల్ పాస్టరు గారు సభలలో పరంజ్యోతిగారు తర్జమా చేసేవారు. సియోను బైబిలు ఇనిస్టిట్యూషన్ ఆరంభమునకు రాజారత్నం గారు దోనెపాటి పురుషోత్తం గారు కృషిచేసారు. కొల్లాబోయెల జగన్నాథం గారు బిల్డింగు సమర్పించారు. కొందరి విశ్వాసుల సహకారంతో సేవ ఆరంభమయింది.

కొంతకాలము పాస్టరుగారు సాధువు వస్త్రాలు ధరించారు. ఒక ప్రార్థనా సదస్సులో పరంజ్యోతిగారి ఆంటీ రుషమ్మ, దీవెనమ్మ గారు వీరు పాస్టరుగారి వివాహానికై శ్రమించారు. గంజి జోసెఫ్ గారి కుమార్తె అందమైన ఎస్తేరు గార్ని చూచి లూకసన్ పాస్టరుగారిని సంప్రదించారు. వారంతా ప్రార్థించి పాస్టరుగారిని సంప్రదించారు. ఎస్తేరుగారు 1927వ సంవత్సరము నవంబరు 14వ తేదీ జన్మించారు. కుటుంబమంతా మారుమనస్సు అనుభవంతో పరిశుద్ధాత్మపూర్ణులై యున్నారు. ఆమె 8వ ఏట అన్యభాషల వరాన్ని పొందిన విశ్వాసి.

పి.ఎమ్. సామ్యూల్ గారు విజయవాడ సభలలో వివాహం జరుపుటకు నిర్ణయించారు. అంతర్వేది పాలెం, ఉయ్యూరు అనేక ప్రాంతాలనుండి భక్తులు




విచ్చేసారు. పెండ్లికి ముందు బెదిరింపులు వచ్చిననూ దేవుడు నిలబెట్టి వివాహం ప్రవచనాల నెరవేర్పుతో జరిగింది.

## అద్భుత కుటుంబ జీవితము

దేవునికి అంకితము చేసుకొన్న కుటుంబము నుండి వచ్చిన భక్తిగల ఎస్తేరు గారు భార్యగా లభించిన పాస్టరు పరంజ్యోతిగారు, ఆమె దేవుడిచ్చిన బహుమానంగా స్తుతించారు. సామెతలు 31లో స్త్రీలు పొందు ఘనతలన్నిటికి అర్హురాలు. ఆమె ద్వారా 10 మంది సంతానాన్ని పొందారు. అందరినీ మంచి క్రమశిక్షణలో పెంచారు.

వీరిద్దరు సేవకు వ్యతిరేకంగా వచ్చిన కష్టాలన్నీ ధైర్యంగా ఎదుర్కొన్నారు. కష్టాలలో నష్టాలలో భర్తకు చేదోడుగా నుండి ఆదరించిన ప్రేమమూర్తి ఎస్తేరు గారు. 1955లో స్త్రీల కూటానికి అలహాబాదునుండి తబితాగారు విచ్చేసి అమలాపురంలో ఎస్తేరు గారి ఆతిధ్యము, సేవచూచి ఆశ్చర్యపడి ప్రశంసించారు. సేవకుల వస్త్రాలు ఉతుకుటలో, వంటచేసి ఆహారము సమకూర్చు రీతి, ఆ ఓర్పు నేర్పు అభినందనీయాలన్నారు. వీరికి 7గురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు కల్గారు. వారందరిలో వాక్యం సమృద్ధిగా నాటి అద్భుతంగా పెంచారు. వీరిద్దరు భక్తితో అంకిత భావంతో పెంచిన రీతనిబట్టి వారంతా ప్రార్ధనా యోధులుగా శోధనలలో పడకుండా వ్యాధిబాధలు దరిరానీయక దేవుడు కాపాడారు. ప్రతి కుటుంబము తల్లి దండ్రుల ఆశయాలమేరకు వారి ఆదర్శాన్ని పాటిస్తూ దేవుని రాజ్యవ్యాప్తికై దైవసేవకులయ్యారు.

## 1945లో తుఫాను సమయము

మొదటి కుమార్తె 1945 మార్చి నెలలో జన్మించింది. 1945 అక్టోబరు 18 నాటికి ఆమెకు 6 నెలల వయస్సు. వారు చిన్న పూరింట్లో నివసించేవారు. తుఫాను వాటికి తాటియాకులు చెదరిపోగా చలిగాలి, వానలో పసిబిడ్డను చేతిలోనుంచుకొని కన్నీటితో ప్రార్థించారు. ఆ ఆకులు చెదరినను ఏ హానీ కలుగలేదు. మందిరము నిర్మాణము మట్టిగోడలు, కొబ్బరి ఆకుల కట్టడము కూలిపోయింది. గనుక ఆదివారాలు ఆరాధనకు, నివసించుటకు విశ్వాసుల గృహాన్ని ఆశ్రయించి 1947లో మంచి యిల్లు నిర్మించగల్గారు. పిల్లలకు మంచి స్థలమిచ్చి పాస్టరుగారు నేలపై పడుకొనేవారు.

1951 మే నెలలో స్త్రీల కూడికకు అల్లూరి దీవెనమ్మ గారు ఆనమ్మ గార్ని కావలినుండి ఆహ్వానించారు. వారు ప్రార్థించి పాస్టరుగారు పడేయిబ్బందిని గ్రహించగా ప్రవచనాత్మకంగా "నీవు పెద్దయిల్లు కట్టగలవు. చర్చికి తూర్పు భాగాన వున్న స్థలము నీవు స్వాధీనపర్చుకొనగలవని తెల్పి ధైర్యం చెప్పారు. ఒకవేళ పాప మరణిస్తే ఎక్కడ పాతిపెట్టాలని ఎస్తేరు గారు ప్రశ్నించగా "ఆమె చనిపోదు. ఒకవేళ చనిపోతే వరి పొలంలో పాతిపెట్టు" అన్నారు.

ఆ రోజు మీటింగు సమయంలో అందరూ నిలబడి పాప ఆరోగ్యంకై ప్రార్థించాగా ఆమెకు అద్భుత స్వస్థత లభించింది. కన్నీటితో అంతా స్తుతించారు. ఆమెకు 24 రోజుల టయిఫాయిడ్ జ్వరతీవ్రత వల్ల మూసిన కన్ను తెరువలేదు. కాని కళ్ళు తెరిచి ఆమె నాన్నగారి ఫొటోచూచి డాడీ అని పలకగల్గింది. సంఘము, ఎస్తేరుగారు చాలా భారంతో ప్రార్థించి జయము పొందారు.

**కీర్తనలు 121 "ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు, నిద్రపోడు".**

పెంతుకొస్తు అనుభవంగా విశ్వాసులు బర్మానుండి ఇండియా వచ్చేవారు. 1942 సెప్టెంబరు 29 నుండి ఆరంభమైన ఈ ఉజ్జీవ పూరిత ఆరాధనలు అనేక ప్రాంతాలలో విస్తరించాయి. ఎన్నో కష్టాలకోర్చి, ఎన్నో బిల్డింగులు నిర్మించుటలో ఎందరో భక్తుల ప్రార్థనలు, సహకారము గొప్పది.

1995లో చివరి కుమారుడు జాన్‌లాజరస్ గారు అమెరికా నుండి డాక్టరు పేటర్‌రాబర్ట్ సన్‌గారిని ఆహ్వానించాడు. ఆయన 30వేల డాలర్లు చర్చి నిర్మాణానికి

బహుమతిగా అందించారు. 1996 జనవరి నాటికి దేవుని మహిమార్థం ఘనమైన కన్వెన్షన్ జరిగింది.

ఆ తర్వాత దొండపాడులో యిల్లు ద్వారా కొంతసొమ్ముతో మంచి యిల్లు, అంతర్వేది పాలెంలో నిర్మించుకోగల్గారు. మంచి ప్రసంగీకునిగా పేరు పొందినందున ఆంధ్రప్రదేశ్‌లో నలుమూలల నుండి ఆహ్వానాలందాయి. ఉత్తర భారత దేశానికి 1955లో ముస్సోరీ, కాన్పూరు, లక్నో వెళ్ళారు. సంవత్సరంలో 203 రోజులు, అనేక నెలలు ప్రయాణాలు చేసేవారు. ఆ రోజుల్లో 5వ కుమార్తె ఫీబెకు జ్వరతీవ్రత వల్ల చాలా బాధపడ్డారు. ఆమెనువదిలి సేవకు వెళ్ళాలంటే చాలా క్లిష్టపరిస్థితి ఎదుర్కొన్నారు. ప్రార్థించి దేవునిచేతులకు అప్పగించి సేవకు ప్రాధాన్యతనిచ్చారు.

అంతర్వేదిపాలెం అనేక సేవాకేంద్రాలకు సెంటరుగా నిలిచింది. గొప్ప గొప్ప దైవజనులు విచ్చేసి దైవవాక్యానందించేవారు. 1956లో (**Wings of healing Children home**) వింగ్స్ ఆఫ్ హీలింగు చిల్డ్రన్ హోము స్థాపించారు. ఆ తర్వాత ప్రథమపుత్రిక రేచెల్ జ్యోతి, ఆమెభర్త డాక్టరు ఎర్నెస్ట్ కొమాన పల్లిగారి సహకారంతో మిలియాం చిల్డ్రన్ హోము, 75 అనాథలతో ఒక విభాగము వెలిసింది. ఆ తర్వాత స్కూలు బిల్డింగు నిర్మించారు.

## పరంజ్యోతిగారి విదేశాల సేవా వివరాలు

1961వ సంవత్సరంలో ప్రపంచ క్రైస్తవ కాన్ఫరెన్స్ డాక్టరు థామస్ వాట్ గారి ఆధితప్యంలో జరిగిన సందర్భంలో పాస్టరు పరంజ్యోతి గారిని ఆహ్వానించారు. ప్రయాణ ఖర్చులు భరిస్తామన్నారు. కలకత్తా మీదగా జపాను బయలుదేరి గమ్యం చేరారు. టోక్యోలో జపాను ప్రాంతంలో 3 రోజులుండే అవకాశం కల్గించారు. చివరకు 29 అక్టోబరు అమెరికాలో లాస్ ఏంజల్స్ చేరుకున్నారు. గొప్ప ప్రసంగీకులని పరంజ్యోతిగారిని ఘనంగా ఆహ్వానించారు.

తూర్పు పడమరల కలయికగా అంతా ఆనందించారు. అమెరికాలో అనేక ప్రాంతాల నుండి డిలికేట్స్ విచ్చేసారు. లండను, రోమ్ నుండి కూడా ప్రతినిధులు చేరారు. లెబనాన్‌లో దిగి అరబ్ పెంతుకొస్తు సంఘంలో ప్రసంగించారు. డెమస్కు అమన్ ద్వారా యెరుషలేము దర్శించారు. బెత్లెహేములో క్రీస్తు పుట్టిన స్థలాలు, అనేక ప్రాముఖ్య స్థలాలు, క్రీస్తు సంచరించిన ప్రాంతాలు దర్శించి దేవున్ని స్తుతించారు.

ఆ తర్వాత పరంజ్యోతి గారి ప్రథమ అల్లుడు జర్మనీకి ఆహ్వానించారు. స్విట్జర్లాండు, ఫ్రాన్స్ కూడా వెళ్ళి ప్రసంగించారు. అనేక ప్రాంతాలలో గొప్పగా ఆహ్వానింపబడ్డారు. 1978 నవంబరు పాస్టరుగార్ని ఎస్తేరు గార్ని కోడలు అమెరికాకు ఆహ్వానించారు. వర్జీనియాలో కొంతకాలం గడిపారు. అద్భుతంగా అనేక ప్రాంతాలలో దేవుడు వాడుకున్నారు. భార్యా ఎస్తేరు గారితో యెరుషలేము రెండవసారి దర్శించారు. ఈ రీతిగా ఆయా కాలాలలో 14 సార్లు విదేశాలలో పర్యటించి గొప్పగా గౌరవించబడి గొపప ప్రసంగీకునిగా దేవున్ని ఘనపర్చారు.

చివరి దినాలలో ప్రథమ కుమార్తె తనవద్ద వుండాలని ఆహ్వానించి జీవితమంతా సేవతోనే గడిపి కొన్ని లక్షల ప్రసంగాలు చేసి ప్రభుని ఘనపర్చారు. 1995లో చాలా నీర్సమయ్యారు. ఆయన జీవితాన్ని జి.సుజ్ఞానమ్మ జాషువా గారు వ్రాయుటను బట్టి కృతజ్ఞత తెల్పారు. సేవలో ఎన్నో ఒడుదుడుకుల నెదుర్కొన్నారు. అపార్థాలకు గురయ్యారు. అచంచల ప్రేమ విశ్వాసాలు ప్రభుని పట్ల నిలుపుకున్నారు.....

◆◆◆


# ప్రపంచమా సువార్తకు స్వాగతం

పాల్ సాక్ష్యం

**Trimly Broad casting Net Work (TBN)** కాలిఫోర్నియాలో4000 రేడియో మరియు టెలివిజన్ స్టేషన్లు వెలిసాయి. విస్తరించిన సేవ 30 సంవత్సరాలలో ప్రపంచం గుర్తించి ఆత్మీయంగా బలపడే ధన్యత నిచ్చింది.

జిమ్, టామీ బేకార్ రాల్ఫా మరియు మోస్ సకారియన్ పేర్లు అనుభవాలున్నాయి. పరమానంద భరితులనే పుస్తకం విశ్వాసులకు స్థిరపరచింది. **Vioce** మాసపత్రిక పేరు పొందింది. ఆశీర్వాదాలన్నిటికి కేవలము క్షమ, పొరపాట్లు సరిచేసుకొనుట ఆధారమని ప్రబోధిస్తుంది.

కీర్తనలు 71:17,18 “దేవా, బాల్యమునుండి నీవు బోధించుచు వచ్చితివి. ఇంతవరకు నీ ఆశ్చర్యకార్యము నేను తెలుపుచునే వచ్చితిని. వచ్చు తరమునకు నీ బాహుబలము గూర్చియు, పుట్టబోవు వారందరికీ నీ శౌర్యమును గూర్చియు నేను తెలియజెప్పునట్లు తలనెరసి వృద్ధుడనై యుండువరకు నన్ను విడువకుము. స్వయంగా నేను నా కుమారులకు నా సేవా పరిచర్యను పరిచయం చేయాలని ఆశిస్తున్నాను. మీ యిద్దరు నాపట్ల నీ తల్లిపట్ల చూపిన ప్రేమ, సహకారము, ఆదరణ హాస్య వైఖరి మమ్ములను ఎన్నో అనుభవాలతో పోరాటాలు నిరాశలలో నిలబెట్టింది. నేడు మీరిద్దరూ భార్యా బిడ్డలతో పరిణితగల సంస్కార యువకులుగా నిలిచారు. మిమ్ములను లోతైన జలములలో, తీవ్ర అగ్ని జ్వాలలలో, సింహపు బోనులో, నరకపు తీవ్రత నుండి దేవుని గంభీర స్వరంతో తప్పించిన వైనం చారిత్రాత్మకంగా నిలిచింది.



ఎన్నో కోట్లాది ప్రజానీకం దైవసందేశాలు వినగల్గిన ధన్యత నిచ్చింది. మీరు సమర్ధులయ్యారని చూచి మీతల్లి మధుర స్వరంతో అభినందించుట నాకు గర్వకారణంగా ఉంది. దేవుని హస్తం మిమ్ములనిద్దరిని పరిచర్యకు పిలుచుట నాకు అత్యానందాన్ని కల్గిస్తుంది. అగ్నివంటి పరీక్షలలో విజేతలుగా నిలిచారు. ఎన్నో ప్రమాదాలు, అపజయాలు, నిరుత్సాహాలు, సైతాను శోధనలు మన జీవితగమనంలో ఎదుర్కొంటూనే ఉంటాము.

నా జీవితంలో నేను యిష్టపడిన బైబీలు వాక్య భాగము యోసేపు చరిత్ర. అసూయ వ్యక్తులనెట్లు నైతిక విలువలనుండి దిగజారేస్థితి కల్గించిననూ గొప్ప విజయాన్ని సాధించి పెంటకుప్పనుండి భవనానికి **(Pit to Palace)** నడిపిస్తుందని దానికి దేవుని హస్తం వినయవిధేయతలు గలవారిని దీవిస్తుందని నేర్చుకున్నాను. నేను నా భార్య టివి పరిచర్యలు యోసేపు వాడిన రంగులకోటు వలె అసూయకు గురై శ్రమలపాలయ్యాము. ఈ గిన్నె నానుండి తొలగించమని ప్రాధేయపడి ప్రార్ధించాము. ఇశ్రయేలీయులకు కాపుదలగా అగ్ని మేఘస్థంబాలనుంచిన దేవుడు మాకు ఎఱ్ఱసముద్రాలు ఎదురయినను ఆరిన నేలపై మమ్ము నడిపించారు. ఎన్నో అద్భుత అనుభవాల నెదుర్కొన్నాము.

1కొరింధీ 1: 27, 29 జ్ఞానులను సిగ్గు పర్చుటకు లోకములో బలహీనులైన వారిని దేవుడు ఏర్పరచుకున్నాడు.

దేవుని చిత్తంలో యోసేపు ద్వేషించిన సోదరులలో మంచి మనస్సుతో ఐక్యమయిన రీతిగా మమ్ములను నిరుత్సాహపర్చి ద్వేషించిన వారిని మాతో సమాధాన పర్చారు. నేడు విశ్వాసులైన ఎందరో మాకు సన్నిహితులలై సేవలో సహకరించుట మా ధన్యత. 30 సంవత్సరాల క్రితము మాకున్న వనరులు అతి స్వల్పమైనవి. ఒక చిన్న కెమెరా అరువు తెచ్చుకున్నాము. నేను గొప్ప వైజ్ఞానిక అభివృద్ధి పదంలో

ప్రగతి సాధించిన కృప దేవుడిచ్చారు.

## II CHAPTER



కీర్తనలు 102:18 "యెహోవాను సేవించుటకై జనములు రాజ్యములు కూర్చబడునపుడు మనుష్యులు సియోనులో యెహోవా నామ ఘనతను తన ఉన్నతమైన పరిశుద్ధాలయము నుండి వంగి చూచెననియు వచ్చుతరము తెలుసుకొను నట్లుగా వ్రాయబడవలెను.

అది 1941వ సంవత్సరము జూన్ 1వ తేదీ నాటికి నా వయస్సు 7 సంవత్సరాలు మాత్రమే. నా తల్లి నన్ను మెల్లగా మంచము మీద నిద్రిస్తున్న నన్ను లేపింది. ఆమె మంచము అంచునుండి వంగి నాకు సన్నిహితంగా నిలిచి కంటినిండా నీరుండగా "బాబూ నాన్న మనల్ని వదలి వెళ్ళి యేసుతో నున్నారు అని తెల్పింది. నా తండ్రి పేరు ఆండ్రూ క్రోచ్. బాల్యంలో చాలా తుంటరి బాలుడుగా తండ్రిని ఎదిరిస్తూ గడిపేవాడట. నాన్న తిట్ల, దెబ్బలు బాధించగా యిల్లు వదిలివెళ్ళి జూదగాడిగా వ్యసనాలకు గురయ్యాడట. మంచి జూదగాడిగా నిలిచిన మానాన్నను గమనించిన మా నానమ్మ చాలా దు:ఖపడేదట. నానమ్మ గొప్ప విశ్వాసి మాత్రమే కాదు గొప్ప ప్రసంగీకురాలు. తాతయ్య పొలముపనులు చేసేవాడు. 20వ శతాబ్ధపు ప్రారంభంలో ఆమె టెంటు మీటింగులలో ప్రసంగించేది. పెంతెకొస్తు అనుభవం గల మా నానమ్మ ఉజ్జీవం రగిలించే ప్రసంగీకురాలు. జర్మనీ ప్రాంతం నుండి యెన్నొనైట్ గత చరిత్రగల నానమ్మను గుర్తుకు తెచ్చుకోవాలంటే, ఆమె పొడవైన నల్లని గౌనుతో తెల్లని కాలరు మెడచుట్టూ ఉండేది. ఆమె పూర్తిపేరు అగ్నెస్ లీమింగ్ క్రోచ్. బంధువర్గంలో ఎవరు జబ్బుపడిననూ సమస్యలతో నున్ననూ, మంచి జవాబు లిచ్చుట లేదా భారంతో ప్రార్థించుట పరిపాటి. ఆమె చూపులు చురకత్తివలె యితరుల

కళ్ళల్లోనికి దూసుకొని పోగలవు. యితరుల ఆంతర్యాన్ని గ్రహించే అవగాహన కలది. నీలిరంగుగా విశాల నేత్రాలతో యితరుల అవసరతలను గ్రహించేది. నా బాల్యంలో నాకు డబ్బులు అవసరమైనప్పుడు క్షణంలో అందించగల్గేది. నేను యవ్వనంలో నుండగా నానమ్మతో ఒంటరిగా గడిపే అవకాశం కల్గింది.

ఒక శనివారం సాయంత్రం వేళ యింట్లో అందరూ బయట లోకంలో నున్నప్పుడు మా నానమ్మ నన్ను తేరిచూచి "బూబు, దేవుని సేవ చేయాలనే పిలుపు నీకుంది. దేవుడు నిన్ను సేవలో వాడుకోవాలని ఆశిస్తున్నాడు. దేవుని పిలుపు లేనిదే నేను నీకోసం ప్రార్థించుట జరిగేదికాదు. నా జీవితంలో ఎన్నో అద్భుతాలు సంభవించాయి.

నేను 18 సంవత్సరాల వయస్సులో బైబీలు కాలేజీలో చేరాలని తలంచే రోజుల్లో ఎందరో భక్తుల జీవితాల గూర్చి వివరంగా బోధించింది. అబ్రహాము దైవపిలుపు విని సమస్తము విడిచి దేవున్ని వెంబడించాడని తెల్పింది. మరొక అనుభవాన్ని వివరించింది. మా తాతగారైన ఫ్రాంక్ అతని ముగ్గురు కుమారులలో ఆండ్రూ మానాన్నగారు వారి సోదరులు జేమ్స్, జాన్ వీరంతా ఒక చిన్న కారు కొనాలని బజారుకు వెళ్ళారు. మా స్వకీయులందరికీ బైబీలు పేర్లు పెట్టినారు. మా తాతగారికి చాలా గుఱ్ఱాలుండేవి. క్రొత్తకారును యింటికి మరల్చే ప్రయత్నంలో కారు అదునుతప్పింది. ఒక చిన్న బ్రిడ్జిమీదగా నీటిలో పడిపోయింది. నానమ్మ యీ వివరాలు చెప్తూ కంటినీరు పెట్టుకున్నది. దేవుడు నాతో గట్టిగా మాట్లాడేవాడు. వంటగదిలోనికి కట్టెలు మోసే సమయంలో కూడా గట్టిగా మాట్లాడాడు. "కారులో నీ భర్తతోపాటు ముగ్గురు పిల్లలు ప్రమాదస్థితిలో నదిలో పడ్డారు. వెళ్ళి తెచ్చుకో" అని గట్టి స్వరంతో తెల్పారు.

నా చేతిలో నున్న కట్టెలు క్రింద పడవేసి పరుగెత్తాను. నేను దేవుని స్వరాన్ని నమ్మి వెంటనే విధేయత చూపి పరుగెత్తి బ్రిడ్జి సమీపమునకు చేరగా క్రింద నీటిలో అపస్మారక స్థితిలో నలుగురున్నారు. వారందరి ఎముకలు విరిగిపోయాయి. నేరుగా వ్యానులోనికి వారిని చేర్చి యింటికి తీసుకు రాగల్గింది. ఆమె పరిస్థితి చూచి మా యింటి ప్రక్కవారంతా డాక్టరుకు కబురు చేసారు. ఆమె దేవున్ని విశ్వాసంతో

ప్రార్థించుటకు ప్రాధాన్యత నిస్తూ డాక్టర్లను నమ్మేదికాదు. నూనెను తీసుకొని క్రీస్తురక్తంగా మార్చమని ప్రార్థించి అందరికీ నూనెతో గాయాలను తాకింది. నానమ్మ ముఖంలో దేవదూతల కాంతి కన్పించింది. వింతైన ఆనందం వెల్లివిరిసింది. అద్భుతరీతిగా అందరి గాయాలు స్వస్థత పొందాయి. దేవుడే వారిని స్వస్థపర్చాడు. అదేరోజు వారంతా లేచి వారి వారి పనులు చేసుకోగల్గారు. అయోవా ప్రాంతమంతా సంవత్సరాలు గడిచేకొలది యీ అద్భుతాన్ని మరిచిపోకుండా కథలుగా చెప్పుకొనేవారు. ఫ్రాంక్ తాతగారి కుటుంబములో అద్భుతంగా నిలిచింది.

**నాన్న రక్షణానుభవం:–**

మా నాన్న తాతకు నానమ్మకు అవిధేయుడై చాలా విసిగించాడు. నానమ్మ ప్రార్థనలకు దూరమై విచ్చలవిడిగా జీవించసాగాడు. జూదమునకు బానిసై డకోటా టౌనులో ఒక హాలులో జూదమాడుచూ పూర్తిగా లీనమైనవేళల్లో ఒకసారి పైకి చూచాడు తల్లి ప్రార్థనలనుండి తప్పించుకొనుట ఎవరివశము కాదు గనుక సైతాను స్పష్టంగా పైగా నిలిచి భయపెట్టించింది. వెంటనే గుఱ్ఱమెక్కి అయోవాలో తల్లివున్న యిల్లు హడావడిగా చేరుకున్నాడు. అతని తల్లి మోకాళ్ళపై తలనుంచి కన్నీరుకార్చి పశ్చాత్తాపంతో తన జీవితాన్ని సమర్పించేసాడు. క్రీస్తును తన స్వీయరక్షకునిగా అంగీకరించి ఆతర్వాత సేవలో లీనమయ్యాడు. అది 1912వ సంవత్సరంలో మానాన్న అమ్మ కలిసి నానమ్మ భక్తిజీవితాన్ని ప్రశంసిస్తూ ఆమె తలపెట్టిన కార్యక్రమాల్లో పాల్గొనసాగారు. మానాన్న సోదరుడైన జాన్ అతని భార్య డోకా కూడా నానమ్మ ఆగ్నెస్‌తో కలిసి వెగుప్తులో మిషనెరీలుగా ప్రభుని సేవించాలని దేవుని చిత్తంగా గ్రహించి ముందుకు సాగిపోయారు. నానమ్మ తాతగార్లు అయోవా అమెరికాలో నున్న స్థలాలులతో ఆస్థినంతా సమకూర్చుకొని వెగుప్తులో సేవకై వినియోగించదలచారు.

వారి సాహసోపేత గాథలన్నీ ఉత్సాహ భరితంగా ఉల్లాసముతో కూడినను విషాద భరితంగా కూడా మిగిలాయి. దూరప్రాంత ప్రయాణము చాలా భయానకంగా నుండేది. కైరో చేరాలంటే సముద్రప్రయాణము కనీసం వారాలుగా కొనసాగేది. ఆతర్వాత రైలు ప్రయాణము వసతికి దూరమై యిసుక, దుమ్ము అవరించేది. ఆ ప్రాంతంలో ఎండవేడిమి **$100^0$** చేరి బాధించేది. ఏ వాహనమైన పాడయితే కనీసం దానిని బాగుచేయుటకు మూడునెలలు పట్టేది. నేను గమనించిన సత్యమేమనగా



PAUL, JAN, PAUL JR. AND MATTHEW

గతంకాలంలో మాతాత జీవితంలో విమానం ఎక్కిందిలేదు,. టివి ఎట్లుంటుందో తెలియదు, సైటరైలు వాడాలని మనిషిమనస్సులో పుట్టిందిలేదు. దానియేలు గ్రంథంలో ప్రవచనాధారంగా నేటి తరము జ్ఞానపూర్ణులుగా నిలిచి గొప్ప అనుభవాలను చేరుకొంటున్నారు.

దానియేలు 12:14 “.......

ఆ రోజుల్లో మా కుటుంబాలలో మశూచికం ప్రబలి రేచల్ అనే చిన్నారి చనిపోయింది. వెగుప్తులోనె సమాధి చేసాము. ప్రప్రథమంగా మిషనెరీలుగా సేవచేసి కష్టాల నెదుర్కొన్నామనే గుర్తుగా నేటికి ఆ సమాధి నిలిచింది. మా కుటుంబీకుల అవిరామ కృషి ఫలితంగా అచంచల విశ్వాస ఫలితంగా ఎన్నో సంఘాలు నిర్మించబడ్డాయి. నీనమ్మ గాథల వివరణతో గొప్ప ఉజ్జీవపు జ్వాలల ఫలితాన్ని స్పష్టంగా అనుభవించిన దేవుని కృపాఫలితాలు మరువలేనివి. సామాన్యులపై ఆత్మవర్షము క్రుమ్మరింపు వల్ల అన్యభాషల అనుభవాలతో వారు మంచి ఇంగ్లీషుభాషతో మాట్లాడగల పరిశుద్ధాత్మవరాల ఫలితం గూర్చి నానమ్మ చెప్పగా చాలా ఆశ్చర్యంకల్గేది. దేవుని స్తుతించి ఆరాధించుటలో గల ఔనత్యాన్ని నేను బాల్యంలో వీరి అనుభవాల ద్వారా పునాదిగా నిలుపుకున్నాను.

ఆ తర్వాత 1936వ సంవత్సరంలో మా నాన్నగార్కి మేమంతా జన్మించాక మా కుటుంబము వెగుప్తుకు చేరాము. నాన్న ఆరోగ్యం క్షీణించింది. నా వయస్సు కేవలము 4 సంవత్సరాలు మాత్రమే. మా యింట్లో నెనియా (**Seniah**) అనే స్త్రీ నాకు సహాయం చేయడానికి నియమించగా ఒకరోజు నా మంచం దగ్గర నిద్రించే సమయంలో అర్ధరాత్రివేళలో ఆమె చాలా బిగ్గరగా అరచుట కారంభించింది. వెంటనే బాత్‌రూములో నున్న మానాన్నగారు గడ్డం చేసుకొనే రేజరులో చేయి గీకుటకారంభించింది. ఆమె చేతిపై భయంకరమైన ఎరుపుతేలు ప్రమాదకరమైన గాట్లు చేసిన ఆనవాళ్ళు కన్పించాయి. దేవుడు ఆమెకు జ్ఞానమిచ్చి ఆ గాటులోని విషాన్ని తొలగించి సంరక్షించుకోగల్గింది. యీ ప్రమాదాలన్నీ తప్పించుకొని

బలహీనంగా నున్న నాన్న ఆరోగ్యం కుదుట పడాలంటే తిరిగి అమెరికా చేరాలని డాక్టర్లు సలహానిచ్చారు. నేను నా బాల్యంలో వెగుప్తు స్నేహితులందరికీ వీడ్కోలు తెల్పి నేను గడిపిన యింటిని మాత్రం గుర్తుంచుకోగల్గాను. నేను యిల్లు చేరుమార్గంలో భయంకరమైన రక్తవిరోచనాలతో బాధపడ్డాను. మార్గమధ్యలో నా పరిస్థితి అతిప్రమాదకరమైనందున మా ప్రయాణము జినొవా యిటలీలో ఆగవలసి వచ్చింది. వెంటనే అంబులెన్స్‌లో ఆస్పత్రిలో చేర్చారు. మరణపు అంచులను తాకుచూ 30 రోజులు గడిపాను. ప్రత్యేక సెలైన్ నాలో ఎక్కించవలసి వచ్చింది. స్విట్జర్లాండు నుండి ఆ మందును తెప్పించారు. ఆ రోజుల్లో రెండవ ప్రపంచ యుద్ధ తీవ్రతతో అల్లకల్లోలంగా వాతావరణము మారిపోయింది. మేము హిట్లరు పరిపాలనలో శత్రువుల భూభాగంలో నిలిచాము. ఆ రోజుల్లో మరణదూత నేనున్న మంచం చేరుట నాతల్లి స్పష్టంగా చూచి, వెంటనే నన్ను తన కౌగిలిలోకి చేర్చుకొని యేసురక్త ప్రభావాన్ని పదేపదే ఉచ్ఛరిస్తూ ఆ మరణదూత నన్ను తాకకుండా జాగ్రత్త పడి పట్టుదలతో ప్రార్థించి నన్ను రక్షించుటకై గొప్ప విస్వాసంతో ప్రార్థించింది.

ఆ రోజుల్లో నా తల్లి పట్టుదలతో ప్రార్థించిన రోజునుండి నా ఆరోగ్య పరిస్థితి మెరుగైంది. యుద్ధ సమయంలో అమెరికావారిని యితర దేశస్తులను ఆ ప్రాంతంనుండి వెళ్ళవలసినదిగా నిర్భంధించారు. నా బలహీన స్థితినిబట్టి ఒక జర్మనీ నర్సును నాకు తోడుగా పరిచర్య చేయుటకు ఒప్పుకుని మాతోకూడా మిస్సోరికి పంపించారు. జర్మనీ ఆమెతిరిగి జర్మనీ వెళ్ళేముందుగా హైడ్‌నర్సు క్రీస్తును రక్షకునిగా అంగీకరించింది. ఆమె జర్మనీలో గొప్పవిశ్వాసిగా రహస్య ప్రార్థనా గుంపులనేర్పరచి అండర్‌గ్రౌండ్ (**Underground**) ప్రార్ధనా కూడికల ద్వారా అనేకులను క్రీస్తు చెంతకు నడిపించు ఆత్మ జాలరిగా నిలిచింది.

మా నాన్న మిస్సోరీలో తిరిగి సంఘకాపరిగా తన బాధతను నిర్వహించాలని నిర్ణయించారు. అనుకోని రీతిగా అనారోగ్యంతో బాధపడుతూ జూన్ మొదటి తారీకున నేను బాగవుతానని తెలిపారు. అదేరోజు దేవుని పిలుపునందుకొని ప్రభువుని చేరారు. నాన్నగారి భూస్థాపిత సమయంలో నెర్లీ అనే సోదరి శ్రావ్యంగా గొప్ప అర్ధవంతమైన గీతాన్ని ఆలపించింది. ఆ పాటలో ప్రాముఖ్యత ఏదనగా విత్తువాని పాట. భూగర్భంలో నుండి లోతుల్లో పదే పదే వినే విచార కరమైన కేక నా

హృదయాని తాకుతుంది. ఆ విత్తేవాని కన్నీరుతో పాటుగా కోతకోయువాని సంగీతము మిళితమై అంతకంతకు ఆనందంగావాలని ఆలపించుట వింటున్నాను. అర్థము "కన్నీటితో విత్తేవారు సంతోషంతో పంటను కోస్తారు. మా నాన్నగారు విత్తిన వాక్యం పంటను కోయునప్పుడు ఆనందం కల్గిస్తుందనే నిరీక్షణను సూచించింది. నా 7వ ఏట నా తండ్రికి దూరమయ్యాను. నా జీవితంలో ఆ తర్వాత దేవుడే నాతండ్రిగా నిలిచాడు.

## CHAPTER -2

నా తండ్రి మరణించిన రోజుల్లో అద్భుతమైన విశ్వాసంగల సన్నిహితులెందరో అమ్మను, నా సోదరి రూల్‌ను ఆదరించారు. నా పెద్దక్క నయోమికి వివాహము జరిగింది. నా అన్నయ్యలు ఫిలిప్పు, జన్ కూడా పెద్దవారిగా నున్నారు. ఫిలిప్పు అన్నయ్య వదినగారు హాజల్ (**Hazel**) నేటికి ఈజిప్టు ప్రాంతంలో క్రైస్తవ మిషనెరీలుగా గణనీయ సేవలందిస్తున్నారు. రెండవ అన్న జాన్ వ్యాపారంతో భార్యతో స్థిరపడ్డాడు. ఫిలిప్పు అన్నయ్య సంపాదనతో కొంచెము అమ్మ ఖర్చులకే పంపుచూ సహాయపడేవాడు. చిన్నన్నయ్య జాన్ మాయింటి అద్దె భరించేవాడు. ఆ రోజుల్లో మా యింటిఅద్దె 20డాలర్లు.

మా జీవితాల్లో మమ్ములను ప్రేమించి, ఆదుకుని ఆత్మీయంగా ప్రోత్సహించిన వారిలో కొందరిని నా జీవితంలో మరచిపోలేను. ప్రతి పండుగ సమయాల్లో క్రిస్‌మస్, కృతజ్ఞత పండుగ మరియు ఈస్టరు సమయాల్లో టర్కీ మాంసము రుచికరంగా మా కందించేవారు. ప్రముఖ అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ అధినేత విలియం గారు. ఆయన భార్యకూడా క్రీస్తు ప్రేమను క్రియాత్మకంగా చూపించేవారు. విలియంగారు ధియాలజీ ప్రొఫెసర్‌గా నేను చదివిన కాలేజీలో నన్నెంతగానో ప్రేమించి, భక్తిని నేర్పించారు. క్రీస్తు అనుచరులెందరో వారి పరచర్య అతి సమర్థతతో నిర్వహించి అవసరములలో నున్న వారికి సహాయపడుట గొప్ప ప్రత్యేకత.

మరొక ముఖ్యవ్యక్తి నా 12 సంవత్సరాల వయస్సులో ప్రముఖ స్థానమివ్వగల్గిన నా హృదయాన్ని తాకిన వ్యక్తి (**Hazel**) హాజెల్ భర్తగారైన లారెన్సు. హాజెల్ పియోనా నేర్పించాలని నన్ను ఆహ్వానించేది. అమ్మ నేను బాగా నేర్చుకోవాలని కోరి వారి ఉచిత సహాయాన్ని స్వీకరించాలని నన్ను నిర్భంధం చేసేది. పియానా

నేర్చుకొనుటకు బదులుగా లారెన్స్ గారితో చారి ఎలక్ట్రిక్ వైరులతో రేడియో ఆపరేషన్ పనులలో నిమగ్నమయ్యే వాడిని. ఆ మీటర్లు క్లిక్ చేస్తే స్వరంరావడం చాలా ఆనందం, ఆశ్చర్యం కల్గించేది. ఒకరోజు నా స్వరం జపానులో వ్యక్తికి వినిపించగా చాలా ఆనందించాను. ఆ రోజుల్లో చేసిన పనులు పునాదిగా నేడు సూపర్ పవర్‌తో సగము మిలియన్ల వాట్, షార్టు వేవు రేడియో స్టేషన్ ద్వారా సువార్త అనేక ప్రాంతాలకు అందించగల ధన్యత పొందాము. అది ఆరంభమయినది సాల్ట్ లేక్‌సిటీ దగ్గరగానేనని స్తుతిస్తాను.

దేవుడు మా పిలుపును, మా జీవితాలను దీవించారు. దేవుని రాకడ సమీపంగా నుండగా ఈటివీ స్టేషన్ల ద్వారా సువార్త ముమ్మరంగా ప్రచురించబడుట గమనించి దేవున్ని ఘనపర్చే అనేక మంది విశ్వాసుల సంతోషాన్ని యిమెయిల్స్, ఫోన్లు ద్వారా విని దేవున్ని స్తుతించి ఆరాధిస్తున్నాము. యిదే ట్రినిటీ బ్రాడ్ కాస్టింగ్ నెట్‌వర్క్ ప్రభావమునకు ఆరంభమైన రోజులు లారెన్స్ ద్వారా లభించగా ఆయన ప్రభువు చెంత చేరిననూ ఆయనద్వారా సతీమణిద్వారా పొందిన ఆప్యాయత గల అనుభవాలను ఎన్నడూ మర్చిపోలేను.

**Jesus Saves** యేసు రక్షించును అని నినాదానికి నాంది లారెల్స్‌తో నా అనుభవమని దేవునితో అతిశయించి ఆనందించి నా అనుభవ సాక్ష్యం వివరించుటకు ప్రోత్సహించబడుట నాకత్యంత ప్రీతికరమైన అనుభవం. ఆ తర్వాత 1952లో హైస్కూలు విద్యాభ్యాసం పూర్తిచేసుకొని సెంట్రల్ బైబీలు ఇనిస్ట్యూట్‌లో చేరాను. నా యవ్వన కాలంలోనే **"Homeclub"** హెూమ్‌క్లబ్‌ను స్థాపించి ఇతర ప్రాంతీయులతో మాట్లాడుట ద్వారా ఆత్మీయ అనుభవాలను పంచుకోగల్గేవారము. నేను మ్యాగజైన్‌లో రచించిన రచనల ద్వారా **Cover your Camus with carrier current radio** నీ ప్రాంతమంతా రేడియో తరంగాల మయం చేసుకొని ఆధ్యాత్మిక ధ్యానంలో జీవించుటను గూర్చిన ఆవశ్యకతను వివరించాను.

అదేకాలంలో **Hellow World** హల్లో ప్రపంచమా అనే నినాదం ఆరంభమైంది. అదే ప్రవచనాత్మకంగా నెరవేరి నేడు 4000 టివి మరియు రేడియో స్టేషన్లు వెలసాయి. 26 శాటిలైట్లు గల సూపర్‌పవర్ స్టేషన్లు నడుస్తున్నాయి. ఈ గొప్ప అనుభవాలన్నిటిని బట్టి దేవుని చిత్తంలో నున్న ప్రతివ్యక్తి పట్ల ప్రత్యేక విభిన్న

ప్రణాళిక కల్గియుండారనియు, ప్రతి చిన్న అనుభవాల్ని పెద్ద సంఘటనలన్నీ పరిగణనలోనికి తీసుకోవాలి. 1934లో జన్మించాను. అదే సంవత్సరము కాంగ్రెస్ ఫెడరల్ కమ్యూనికేషన్ కమీషన్ వెలసింది. **(F.C.C)** గత 50 సంవత్సరాలుగా నాకు సత్సంబంధాలున్నాయి. దేవుని పిలుపునందుకొని కొనసాగుట స్వల్ప విషయమేమీకాదు. ప్రతి పరిశోధన నుండి దేవుడు విజేతలుగా నిలుపగల సమర్ధుడని నమ్ముతాను. నా జీవితంలో లెక్కలేనన్ని అనుభవాలు చవిచూచాను. దేవుడు అత్యధిక విజయముతో ప్రతి వ్యక్తిని విభిన్న అనుభవాల ద్వారా సమస్యల నధిగమించి గమ్యం చేర్చగలడని నమ్మాలి.

దేవుడు తన పిల్లలను పరీక్షిస్తూ పెద్ద సమస్యలలో మనలను నమ్ముతారు. ఆత్మీయంగా ఎంతగా ఎదిగామో చూస్తారు. ఆటగాడు తన పందెంకోసం చాలా సమస్యలను, అవరోధాలను ఎదుకొర్కొంటాడు. అవి తీసెయ్యండి అని అడగలేడు. అవిలేకపోతే ఎలా జయించగలము. తనను నమ్మినవారికి సమస్తము సమకూడి జరుగుతాయి. దేవుడు తగినంత గొప్పవాడు. శక్తిగలవాడు. ప్రేమగలవాడు. విజేతలుగా నిలిచినప్పుడే ఆయన నామాన్ని ఘనపర్చగలము. ఐగుప్తులో నా అన్న ఫిలిప్పు కుటుంబం చాలాకాలంగా సేవచేసింది. ఆ రోజుల్లో గొప్ప మిషనెరీలుగా ఆ ప్రాంతంలో సేవ చేసిన లిలియన్ ట్రేషర్ (**Miss Lillian Trasher**) నైలు తల్లిగా గొప్ప పేరుగాంచిన వనిత. కన్యగా నిలిచి సేవచేసిన అనుభవాలు, మా నానమ్మ ఆగ్నెస్ అనుభవాలు చరిత్రలో మిగిలిపోయాయి. మా కుటుంబానికి చాలా సన్నిహితురాలిగా నిలిచింది.

1900 సంవత్సరంలో లిలియన్ అనాధలకై ఏర్పరచిన ఆశ్రమములో 2000ల పైగా బాలబాలికలు పోషింపబడ్డారు. 2వ ప్రపంచయుద్ధ సమయంలో ఆమె చేసిన కృషిఫలితాలన్నీ వ్రాయడానికి పుస్తకాలు చాలవు. ఆమె స్వయంగా ఆమెరికాలో సాక్ష్యమిచ్చినప్పుడు స్వయంగా వినిచాలా ఆనందించి దేవున్ని స్తుతించాను. ఆ రోజుల్లో నా బైబిలు కాలేజీ గ్రాడ్యయేషన్ జరుగుట విశేషము. లిలియన్ చెప్పిన అద్భుతానుభవాల్లో యుద్ధ సమయంలో దొంగలు దోచుకొనుటకు దీనులైన పేద అనాధల ఆశ్రమానికి వచ్చి నైలునది దాటి చేరగా ఎవరో గురిచూచి

తుపాకిగుండ్లు దొంగగుండెల్లో దూసుకు వెళ్ళేలా పేల్చాడట. అద్భుతంగా 2000 మంది బాలబాలికలను దేవుడు రక్షించారట. ఒక్కొక్కసారి పిల్లలంతా భోజనాలకై ప్లేట్లు ముందుంచి ప్రార్థించగానే కన్నీటిలో నిండిన చిన్నారుల ప్రార్థనా ఫలితంగా వేగన్లతో భోజనం అజ్ఞాత వ్యక్తుల ద్వారా అందించుట దేవుని అద్భుత కృపగా లిలియన్ తెల్పారు. మన్నాతో పోషించిన దేవుడు అద్భుతాలు చేయువాడు.

ఒకసారి జర్మనులకు భోజనము కల్పించే ఓడ బ్రిటీష్ వారి చేతికి చిక్కింది. ఆ కమెండరు గార్కి లిలియన్ చేసే సేవను గూర్చి తెలుసు గనుక వెంటనే చాలా కాలమునకు సరిపడు ఆహారము అనాధలకు అందించారట. హిట్లరుకీ సంగతి తెలిసినను మౌనం వహించాడట. దేవుడు మతిలేని వారిని తన బిడ్డల అవసరాలు తీర్చుటకు వుపయోగించుకొనగలరని అర్థము కాగలదు.

కీర్తనలు 37:25 "........

మా అన్న ఫిలిప్ అతని భార్య హాజెల్ సెలవులకు ఐగుప్తు నుండి అమెరికాచేరు సమయంలో అనాధలకు సహాయపడుటకు నన్ను రమ్మని లిలియన్ కోరింది. మేమంతా ఐగుప్తులో మిషనెరీ సేవలందించు కృప దేవుడే అనుగ్రహించారు. సరిగ్గా నేను ఐగుప్తుకు వెళ్ళే వేళలో యితర దేశస్తులకు ప్రవేశం లేదనే ఆజ్ఞ జారీ చేసారు. నేను రాలేనందుకు లిలియన్ గారు అమ్మకు మంచి ఉత్తరాన్ని వ్రాసి నాకు దీవెనలు అందజేసారు.

దేవుని బిడ్డలకెన్నడూ అపజయముండదు. నన్ను మరొక గొప్పపని చేయడానికై ప్రభువు సిద్ధపర్చారని గ్రహించాను. నేను మిషనెరీగా వెళ్తానని అందరితో చెప్పుకొని వెళ్ళలేని స్థితిలో కాస్త సిగ్గుపడ్డాను. గాని ప్రభువు నోయర్‌గారు గొప్ప విశ్వాసిగా అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ చర్చి కార్యక్రమాల్లో విదేశీయుల మధ్య పనిచేసే గొప్ప భక్తుడు నాపట్ల దయగల్గి మంచి ఉద్యోగాన్ని అప్పగించారు. యితర సంఘాలకు ఫిల్మ్ అద్దెకు అందించే పనినిచ్చారు. నా ఉద్యోగరిత్యా అనేక ప్రాంతాలలో గొప్ప ఉజ్జీవ సభలకు హాజరగు భాగ్యం లభించినందుకు చాలా ఆనందించాను. పెద్దదైన ఆడిటోరియంలో మంచి మంచి ఫిల్ములను ప్రదర్శించే అవకాశం కల్గేది.

పెద్ద వస్తువులను మోయుటవల్లను, నిద్రలేని రాత్రులలో పనులు చేయు బాధ్యతల వల్ల సుదూర ప్రయాణాలు యివన్నీ కలబోసి నా ఆరోగ్యం క్షీణించుటకు



దోహదమయ్యాయి. డాక్టర్లు నన్ను విశ్రాంతి తీసుకోవలసినదిగా హెచ్చరించారు. నాకు ఉదోయగమిచ్చిన నోయిల్‌గారు నాపట్ల కనికరంకల్గి సగము జీతమిచ్చి నెలరోజులు సెలవిచ్చారు. మా అక్కగారైన నయోమి భర్త బెర్నార్డ్ గారింటికి నన్ను ఆహ్వానించగా ప్రతి వేసవిలో వారితో గడుపుచు డబ్బులు సంపాదించగల పనులు చేసి నా ఖర్చులకు సమకూర్చుకొనేవాడిని. మా అక్క బావగార్లు మంచి సంఘకారులైనందున నన్ను మా అమ్మను జూలై నెలలో గొప్ప ఉజ్జీవ సభలు జరిగే సమయంలో ఆహ్వానించేవారు. రెవరెండ్ ఎడ్గార్ బేతనీ (**Edgar Bethany**) మరియు డి.పి హెూలోవె (**Holloway**) నా జీవితంలో విలువైన వ్యక్తితో పరిచయం కల్గుట ఆనందం కల్గించింది.

రాపిడ్ సిటీలో అందమైన వాతావరణమున్న రోజు 98 పౌన్ల బరువు గల అందమైన దేవదూతను పోలిన వనిత నన్ను సమీపించింది. కాంతివంతమైన ఎఱ్ఱని వస్త్రాలు ధరించి చాలా ఆకర్షణీయంగా కన్పించింది. ఎవరీమె? అని ఆలోచించసాగాను. **Janice Wendel Bethany** గా ఎడ్లన్ బేతనీ గారి కుమార్తెగా పరిచయం చేయబడింది. ఆమె మిస్సోరీలో మా ప్రాంతంలో ఆర్ట్స్ కాలేజీలో విద్యాభ్యాసంకై వస్తుందని తెలిసింది. ఆమెకు విడ్కోలు తెల్పి నా పనిలో నిమగ్నమయ్యాను ఆమె అకస్మాత్తుగా మరొక ప్రముఖుల అబ్బాయితో కలిసియుండుట చూచి నిరుత్సాహ పడ్డాను. అప్పట్లో అకస్మాత్తుగా జేన్ నుండి ఫోనుకాలు రావటం ఆశ్చర్యం, ఆనందం కల్గించింది. ఆమెరూపం ఎరుపురంగు డ్రస్ కళ్ళలో మెదిలింది. మొదటిగా హీ, పాల్ అని పిలిచింది. రాబోయే శుక్రవారము నేను మీటింగులో పాటపాడుతున్నాను సరదాగా రాగలరా? అని అడిగింది.

నేను కాస్త ఆలోచించాలని చెప్పాను. కాస్త జాప్యం చేసి చివరకు నేను వస్తున్నానని చెప్పి ఆ తర్వాత వెళ్ళి ఆమెను కలిసాను. అది ఆమెతో డేటింగ్ (**dating**) ఆరంభముకాగా చాలాసార్లు కలిసాము. ఆ తర్వాత నెలలో ప్రతిరాత్రి కలిసాము. 1957 ఆగస్టు 25 మా యిద్దరికీ ప్రధాన కార్యక్రమం జరిగింది. నేను



చేస్తున్న పనులన్నీ ఆహ్లాదకరంగా కొనసాగించాను. నా కలలరాణిని కలిసానన్న సంతోషం మెండుగావుండేది. ఆతర్వాత అట్లాంటిక్ జూలైలో వెళ్ళాను. నాకాబోయే భార్య వారి కుటుంబీకులతో పరిచయంచేసుకోదలచాను. జేన్ నాన్నగారి పెద్ద సంఘమునకు వెళ్ళుట, ప్రముఖులతో పరిచయం చాలా ఉల్లాసంగా గడిచింది.

30 రోజుల్లో పెండ్లి జరుగనైయున్నందున దానికై ప్రయత్నాలు సంప్రదించుకున్నాము. నా స్వంత పనులు కాస్త ఆలస్యంగా చేసుకోదలచాను. నా వివాహంలో బెస్టమేన్‌గా మా బావగారు నిలబడ్డారు. నా స్వంత వివాహోత్సహము ఎంతో ఉత్సాహభరితము కాగా క్రీస్తును వధువుగా స్వీకరించే రోజు మరెంత ఘనమైనది కాగలదో తలంచాను. వివాహసమయము అత్యంత ఉల్లాసభరితమై చర్చి నిండుగా జనాలు ఆనందంతో వివాహ కార్యక్రమము పూర్తిగా ఒక్కక్షణం కూడా వ్యర్థం చేయక చూడసాగారు. మెల్లని సంగీతం వధువురాకను సూచిస్తూ ఆలపించగా అందమైన మేలిముసుగుతో ప్లవర్ గర్ల్స్ తోడురాగా, రింగులను అత్యంత జాగ్రత్తతో క్రమములో వరుసలో తెస్తున్న వ్యక్తుల సమక్షములో యిరువైపుల వధువు మెయిడ్స్ తోడుగా జేన్‌రాక మరువలేని మధురానుభవం.

నీ వెళ్ళే చోటికి నేనూ వస్తాను – నీ వుండే స్థలంలో నేనుంటాను

నీ ప్రజలే నా వాళ్ళు అవుతారు – నా ప్రియతమా నీతోనే సదా జీవిస్తాను " యీ అర్థం వచ్చే పాట వినిపించారు. పెండ్లి సమయాన ఆడవాళ్ళు ఏడుస్తారెందుకో అర్థంకాదు. ఘనమైన వివాహ కార్యక్రమము ముగిసింది. ప్రత్యేకంగా అలంకరించిన కారులో "**Just Married**" "ఇప్పుడే వివాహమయింది" అన్న బోర్డు తగిలించారు. పరమగీతాలలోని పదాలన్నీ నాకు గుర్తుకు వచ్చాయి. క్రొత్త వధువుతో నా ఏకాంత సమయం మంచి భక్తిగల తల్లిదండ్రుల పెంపకంలో ముత్యం కంటే స్వచ్ఛమైన జేన్ నాకు భార్యగా లభించుట దేవుని ఉచిత కృపగా భావించి దేవున్ని స్తుతించి కృతజ్ఞత తెల్పాను.



నేను పనిచేస్తున్న ఫిల్మ్‌నకు సంబంధించిన గదికి దగ్గరగా క్రొత్తకాపురం ఆరంభించాము. (**GPH**) గాస్పెల్ పబ్లిషన్ హావున్‌నకు మాయింటిపేరు సరిపోగలదు. **God's Poor House** దేవుని పేదయిల్లు మాకు ఆధారమయింది. ఎందువలననగా వారానికి 50 డాలర్లు నా జీతము కాగా భార్య వచ్చినందుకు కేవలము 5 డాలర్లు హెచ్చుగా యిచ్చేవారు. నేనుచేస్తున్న పని క్లిష్టమయినందున నేను క్రొత్తభార్య సమక్షంలో ఆనందంగా నాపని కొనసాగించాను. అనుకోని రీతిగా స్థానికంగా నున్న ఒకచర్చి సభ్యులు పాస్టరుగా నుండుటకై నన్ను నా భార్యను ఆహ్వానించారు. యిది దేవుని చిత్తమని చాలా ఆనందంగా అంగీకరించాము. నా అధికారి ఫిల్‌హొగాన్ (**Phil Hogan**) ముఖ్య పదవులను నిర్వహించేవారు. ఆదివారపు ఆరాధన చాలా సవ్యంగా సాగింది.

చాలా ఆశీర్వాదకంగా మా జీవితాలు సర్దాగా నడిచాయి. నేను పియోను వాయించుటకు యిష్టపడేవాడిని. బైబిలు స్కూల్లో నేర్చుకున్న పాఠాలను ఆదివారపు ప్రసంగాల్లో వినియోగించుటకు శ్రద్ధతీసుకొనేవాడిని. చిన్న సంఘమయినా చాలా ప్రేమతో నన్ను నా భార్యను అంగీకరించి గౌరవించేవారు. కొంతకాలానికి బ్రూస్ అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ సంఘానికి అసిస్టెంటు పాస్టరుగా నుండుటకు సంఘపెద్దల తీర్మానము కావలసి వచ్చింది. కొంత వ్యవధిలో ఎలక్షన్లు ఓట్లు నిర్ణయించగా నా మనస్సు గిద్యోనువలె ఆలోచించసాగింది.

1 రాజులు 19:12 ఏలియాకూడా కనిపెట్టగా పెద్ద సుడిగాలిలో గానీ, భూకంపము, అగ్ని వీటిమధ్య వినబడని స్వరము కేవలము మెల్లని స్వరం ద్వారా విన్పించుట ఆశ్చర్యం కల్గించినట్లే, మా ఉద్యోగ నిర్ణయాన్ని సీనియర్ పాస్టరు ఆనందంగా దేవునికి స్తోత్రము అంటూ తెల్పారు. 12మంది సభ్యులు ఓటుచేయగా 11మంది నాకు ఓటివ్వగా ఒక్క వ్యక్తి వ్యతిరేఖించారు. అది దేవుని సంపూర్ణ చిత్తంకాదని తెలిసి బ్రూస్‌లో పనిచేయుటకే నిర్ణయించగా స్థానికసంఘం ఎంతో ప్రేమతో బాధతో వీడ్కోలు తెల్పిసాగనంపారు.

ఆ ఒక్కవ్యక్తిని బట్టి దేవుడు క్రొత్తప్రాంతంలో క్రొత్త మార్గాలు తెరిచినందుకై దేవున్ని స్తుతించి ఘనపర్చాము. "**Stay tuned**" (హృదయ తంత్రులు) సవరించి కనిపెట్టాలి అనే అనుభవం నేర్చుకున్నాము. మా హృదయాల్లో శాంతి నెలకొన్నది. క్రొత్త సంఘస్తులు ఎంతో ఆప్యాయతతో సహృదయమంతో ఆహ్వానించారు గానీ మాకు సిద్ధపరచిన జీతము చాలనందున మరొక పని చేయాలని తలంచాను. రేడియోలో దైవసందేశాన్ని మాట్లాడుటకు సంసిద్ధమయ్యాను. అధిక శ్రద్ధతో ఫిల్మ్ ప్రొజెక్టరు ఆపరేషన్‌లో మంచి ప్రావీణ్యత పొందు ధన్యత తలాంతులను ప్రభువందించారు.

ప్రపథమంగా టివి నెట్‌వర్కులో వార్తలు, వాతావరణము, ఆటలు యివన్నీ వుండేవి. సువర్త బోధించాలని ఎలి(**Eli**) గారు ప్రోత్సహించగా మోకాళ్ళపై నిలిచి సిద్ధపడ్డాను. నాభార్య నా ప్రతిపనిలో అండగా చేయూతనిచ్చుట నా భాగ్యము. ఆ రోజుల్లో మా నెట్‌వర్క్ సమయంలో ప్రముఖ స్వస్థత వరము కల్గిన దైవజనుడు ఓరల్‌రాబర్ట్‌గారు మాట్లాడి ప్రోత్సహించుట మాకెంతో గొప్ప ప్రోత్సాహాన్నిచ్చింది. నిజమైన (**Prise the Lord**) ప్రభువునకే స్తుతి స్తోత్రములు అని మనస్సారా దేవున్ని ఘనపర్చి ఆరాధించాము.

ఒకరోజు జేన్ ఉదయాన్నే చాలా నీర్సంతో వాంతులతో బాధపడగా చాలా కలవరపడ్డాను. సంఘములోనున్న స్త్రీలు నేను డాడీగా ప్రమోషన్ లభించనైయున్నదని తెలుపగా చాలా ఆనందించాను. ప్రసవ సమయంలో నాభార్య బాధలో నేను ఏకీభవించి ఆదరించుటకు ఆరోజుల్లో భర్తలకు అనుమతి లేనందున దిగులు పడిననూ నా ప్రథమ కుమారుడి జన్మం నాకు పరమానందము కల్గించింది.

**It is a boy - It is a Joy**

**It is the first - But not the Last.** ఈ సంతోషకరమైన పాటను పదే పదే పాడి ఆనందించాను. పెద్ద కుమారుని జననం 1959 మార్చి13. ఆ తర్వాత 1961 అక్టోబరు 26 రెండవ బాబు మాత్యు జన్మించాడు. వీరిద్దరి జననము నా జీవితంలో గొప్ప ఆనందాన్ని వెలుగును నింపింది. అదే రోజుల్లో జనరల్ సూపరిండెంటెడ్ గారైన థామస్ జిమ్మర్‌మెన్ నాకొక టివి ప్రోగ్రాము నిర్వహణలో గొప్ప పదవి నీయాలని నిర్ణయించి తెల్పారు. అత్యానందంతో దేవున్ని స్తుతించాను. కొన్ని అకాలమరణం వల్ల మనస్సు గాయపడిన కుటుంబాలను మేము చాలా



ఆదరించేవారము. 1961లో కృతజ్ఞతా పండుగరోజు మా సంఘస్తులకు వీడ్కోలు తెల్పి క్రొత్త బాధ్యతలకై క్రొత్తప్రాంతం తరలివెళ్ళాము. ఆ తర్వాత గొప్పగా మా సేవను దేవుడు దీవించారు. 1971వ సంవత్సరము నాటికి అద్భుతంగా టి.బి.యన్ (**T.B.N**) టినిటీ బ్రాస్ట్ కాస్టింగ్ నెట్‌వర్క్ ఆరంభమగు కృప చాలా ఆశ్చర్యకరమైనది.

కొలస్సి 3:15........

జేన్ నేను రాపిడ్ సిటీలో చాలా ఆసక్తికరమైన అనుభవాలను చవిచూచాము. అదేప్రాంతంలో ఆశీర్వాదకరమైన గొప్ప అనుభవం ఏదనగా జేన్ ప్రప్రధమంగా తల్లి కానున్న వార్త నాకు అత్యంత ఆనందాన్నందించింది. యవ్వనంలో నున్న మాకు చాలా ఆసక్తితో నుండిన అద్భుదీనుభవం క్రొత్త జీవితానికిక అడుగిడబోవుటయే. కాలగమనంలో ప్రసూతికాలంలో జేన్ బాధపడిన అనుభవం నన్ను చాలా బాధించిననూ క్రొత్త జన్మనందుకున్న నా చిన్నారి బాబు జననము మార్చి13,1959. పాల్ ఎఫ్. క్రోచ్ జూనియర్ మాకు ఎనలేని సంతోషాన్ని అందించాడు.

ఆ రోజుల్లో పొత్తిగుడ్డలతో చుట్టబడిన బాబును మొదటిగా నర్స్ నాకు సన్నిహితంగా చూపించిన అనుభూతి వర్ణనాతీతము. ఆ క్షణము నా పొడవు 10 అడుగులు ఎత్తుగా పెరిగినట్లయింది. నా భార్య జేన్‌ను ఆలింగనము చేసుకొని అందమైన బాబునందించినందుకై కృతజ్ఞతతెల్పి దేవున్ని స్తుతించాను. రేడియోలో నా క్రొత్త తండ్రి కాగల అనుభవాన్ని పాట పాడాడు.

**It is a boy - It is a Joy** బాబు పుట్టాడు. ఆనందమైన అనుభవం. బాబుతో వేటకు వెళ్ళాలి. చేపలు పట్టాలి. ఆడుకోవాలి అనే కలలు కన్నాను. మేమున్న ప్రాంతంలో సంపూర్ణకాలం పాస్టరుగా నున్నందున వివాహ కార్యక్రమాలు, బాప్తీస్మములిచ్చుట, పాటలు పాడు క్వయిర్‌ను నడిపించుట, సండేక్లాసులు నిర్వహించుట, రేడియో క్లాసులు నందు తర్ఫీదు నిచ్చుట, సమాధి కార్యక్రమాలు



యివన్నీ జరిగించుటలో నిమగ్నులమయ్యాము. ఆకాలంలోనే గొప్ప దైవజనులతో పరిచయాలు కల్గాయి. జిమ్ మరియు టామీ బేకర్ గార్ని కలిసి ఆనందించాము. జిమ్ తల్లి తండ్రులు ఆ సంఘానికి మూల స్థంభాలుగా నిలిచారు. జిమ్ నానమ్మగారు క్రీస్తును పోలి జీవించిన జ్ఞానవంతురాలైన భక్తిగల స్త్రీగా గుర్తించాను.

నేను జేన్ మిచెగాన్‌లో నుండగా రెండవ బాబు మాత్యూ జన్మించారు. నా కారోజుల్లో ఆండీవిలియమ్స్ గారి పాట అర్థమయింది. అదేదనగా నీవు కుమారుల తండ్రివయితే చింతించాలి. కుమార్తెల తండ్రివయితే ప్రార్థించాలి. అది 1961 అక్టోబరు 26 రోజు యిద్దరి బాబుల తండ్రినని ఉప్పొంగి ఆనందించి దేవున్ని స్తుతించాను.

ఆ రోజుల్లో చిన్నబాబును కోల్పోయి భూస్థాపన కార్యక్రమము నిర్వహించవలసి వచ్చింది. అదే సమయంలో అర్జంట్‌గా మరొక ఫోన్‌కాల్ వచ్చినందున కలవరపడగా అది శుభవార్తగా తెలిసింది. విల్‌వర్ట్ గారు కాలిఫోర్నియాలో ఫిల్మ్ నిర్మించే సంస్థ, టివి ప్రోగ్రాము చేయు ఆఫర్ అసెంబ్లీస్ ఆప్ గాడ్ పర్యవేక్షణలో నున్నదని తెలిసి చాలా సంతోషించాను. నేనున్న ప్రాంతంనుండి నా కుటుంబము కాలిఫోర్నియాకు తరలి వెళ్ళాలని సూచించారు. ఆ రీతిగా ప్రపంచమంతా వీక్షించే “**Hellow World**” హల్లో వర్డ్ అనే ప్రోగ్రాము అవతరించింది.

వివిధ ప్రాంతాల్లో అద్భుతంగా నున్న అనుభవాలన్నీ ఫిల్మ్‌రూపంగా అనేకులకు చూపగల్గు ధన్యత కల్గుచున్నందుకు చాలా ఆనందించాను. రంగులతో చలనచిత్రాలను నిర్మించు ధన్యత కల్గింది. విచారకరమైన సమాధి కార్యక్రమంలో

సంతోషాన్ని ప్రదర్శించుట కష్టంగా తోచింది. నేను వెంటనే పరలోక పట్టణం చూచుటకు నా కండ్లు వేచియున్నవి. ఆ దేశానికి నన్ను పిలిచే వరకు నా కండ్లు కనిపెడుతూనే వుంటాయి. నేను పనిచేసిన సంఘస్తులకు వీడ్కోలు చెప్పి దూరప్రాంతం చాలా తక్కువ వ్యవధిలో వెళ్ళవలసి వచ్చింది. 1961వ సంవత్సరము కృతజ్ఞత పండుగ సమయంలో కన్నీటితో మా ప్రియులకు వీడ్కోలు తెల్పాము.

నేను జేన్ కలిసి సమిష్టిగా చేసిన కృషి ఫలితంగా అసెంబ్లీస్ ఆప్ గాడ్ కార్యక్రమాలు ప్రగతితో కొనసాగించే ధన్యత పొందాము. మేము రికార్డులు, టేపులు, ఫిల్మ్‌స్ట్రిప్స్, క్రైస్తవ విశ్వాసం పెంపొందించే చలన చిత్రాలు నిర్మాణంలో గణనీయమైన కృషి చేసాము. వివిధ దేశాలు పర్యటించి **Light for the lost** "నశించు వారికి వెలుగు" అనే చిత్రం ప్రజాదరణ పొందింది. "**The big Picture**" పెద్ద పటము అనే పేరున అమెరికా ఆర్మీవారికై సీరీస్‌గా అందించాము. హాలీవుడ్ క్రైస్తవ గ్రూపు సభ్యులతో కలిసి పనిచేసేవారము. ఆశ్చర్యంగా హాలీవుడ్‌లో పనిచేయువారు విశ్వాసులుగా నుండుట ఆనందం కల్గించింది. (**Jan Russell**) జేన్ రస్సెల్, (**Pat Boone**) పాట్ బోనీ, (**Ty Hardin**) టై హార్డిన్, (**Roy Rogers**) రామ్ రోజర్స్, (**Dale Evans**) డేల్ ఇవాన్స్ వీరంతా బైబిలు స్టడీకి క్రమంగా విచ్చేసేవారు.

అసెంబ్లీస్ ఆప్ గాడ్ అవతరణ ఆర్కాన్సాస్ (**Arkansan**) లో 1914లో ఆరంభించగా 1964వ సంవత్సరము నాటికి పెంతికొస్తు ఉజ్జీవజ్వాలగా రగిలి ప్రపంచాన్ని చుట్టుముట్టింది. అతి వేగంగా విశ్వాసులను చేర్చు యీ సంస్థనుబట్టి మా నాన్నగారైన ఆండ్రూ క్రోచ్‌గారు ఈ సంస్థకు పునాదిగా నుండుట నేను చాలా అతిశయించాను. దేవున్ని స్తుతించి ఘనపర్చాను.

**J.R. Flower, E.N. Bell, J.W. Welch** మొదలగు వారంతా ఆరంభించిన ప్రముఖులుగా నేను నిర్మించిన చలనచిత్రం నేటికీ అనేక ప్రాంతాలలో ప్రదర్శించుట విశేషము. ఆసక్తిగా సాగే మా పరిచర్యను హెడ్ క్వార్టర్స్‌గా మరలా మా స్వంత ప్రాంతమైన మిస్సోరీ స్ప్రిలన్ ఫీల్డ్‌కు తరలించి మమ్ములను వెళ్ళమని సలహాయిచ్చారు. నా పాతస్నేహితులు, నా తల్లి అక్కడనే ఉండుట వల్ల నా మనస్సు కాస్త చలించిననూ పరిశుద్ధాత్మ మమ్ములను మేమున్న ప్రాంతంలో నిలచి సేవచేయాలని స్పష్టంగా బోధించగా నిలిచి సేవ చేసాము. ప్రభువు అద్భుతంగా

మరొక పరిచర్య అప్పగించారు.

డాక్టరు విలియము, జె. రాబర్టు గారు రేడియో పరిచర్యకు అధినేతగా నుండగా **(FEBC)** ఫార్ ఈస్ట్ బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ ద్వారా ఆసియా ఖండాలలో సువార్త పరిచర్య చేయు భారము ద్వారా క్రొత్తగా మెళుకువలను, నైపుణ్యంగా 12కు పైగా స్టేషన్లను నిర్వహించు భారాన్ని అవలీలగా నేర్చుకోగల్గాము. కొరొనా, కాలిఫోర్నియా ప్రాంతంలో కొద్దిమంది విశ్వాసుల గుంపులో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించగల్గాము. క్రమంగా ఆ స్టేషన్‌కు అధికారిగా మారగా జేన్ ప్రముఖ పాత్ర నిర్వహిస్తూ శ్రీమతి సివిక్ కొరొనాగా పేరు గాంచింది. కార్యక్రమ నిర్వహకులకు సలహాలు తగిన దుస్తులు ఎన్నిక చేయుట మా చిన్నారి బాబుకూడా ప్రోగ్రాములో నుండుట విశేషముగా గుర్తించారు.

ప్రత్యేకంగా క్రిష్టియన్ టెలివిజన్ ఆరంభమైనరోజు ప్రత్యేక గీతము **The king is comming** "రారాజు వచ్చుచున్నారు" అనే పాట **(Doug Oldham)** డోగ్ ఒల్డ్ హాముగారు పాడగా సంఘమంతా ఉత్సాహభరితులై మమ్ములను అభినందనలతో ముంచెత్తారు. ప్రార్థన దీవెన అయిన వెంటనే వందలాది విశ్వాసుల బృందం వారికి ఆశీర్వాదకరంగా నున్న టెలివిజన్ పరిచర్యను బట్టి దేవున్ని స్తుతించారు.

మా పట్ల దేవునిచిత్తం స్పష్టంగా అర్ధమయింది. ఒక ప్రాంతంలో మేమున్నప్పుడు దేవుని మెల్లనిస్వరము అతి స్పష్టంగా వినిపించింది. "పాల్, నిన్ను నేను నీ పరిచర్యనుండి విడుదలచేస్తున్నాను" నా నోటమాటరాలేదు. నా భార్యతో ప్రియతమా, దేవుడు నాతో ఏమి చెప్పారో నీకు తెలిస్తే నమ్మలేవు సుమా! వెంటనే జేన్ నాకిచ్చిన జవాబు మరింత ఆశ్చర్యపర్చింది. నేను కూడా ఆ స్వరం విన్నాను పాల్ అన్నది. అదే అనుభవాన్ని వాక్యం ద్వారా కూడా బలపర్చారు.

అద్భుతాలు ఆరంభము:-

ఎన్నో క్రొత్త అనుభవాలనెదుర్కొంటున్న రోజుల్లో, ఎన్నో శోధనలు, పరీక్షలు, తర్ఫీదు కాలంలో దేవుని చిత్తము తెలుసుకొనుటకై ప్రభువు మనకు జన్మనిచ్చారని నమ్మాను. జీవితంలో మనలను జన్మింపజేసిన ప్రధాన ఉద్దేశ్యము గ్రహించుట

చాలా ప్రాముఖ్యమని తెలుసుకోవాలి. చాలామంది ఎంతో విచారంగా, నిరాశలో, పరిపూర్ణతలేని అసంపూర్ణమైన నిర్లిప్త జీవితాన్ని జీవించుట చూస్తాము. ఎందుకనగా వారు దేవున్ని వెదకరు, దేవుని చిత్తము తెలుసుకొనే ప్రయత్నం చేయరు. అసలు దేవుడైతే మహిమాయుతమైన ఉత్సాహకరమైన, సంతోషభరితమైన సార్థకత కల్గిన జీవితాన్ని మనకందించారని తెలుసుకొని ఆనందంగా జీవితయాత్ర కొనసాగించాలి.

మత్తయి 18:16 "………

మరియ దూతచెప్పిన మాటల్ని హృదయంలో భద్రపర్చుకొన్న రీతిగా మా అనుభవాల్ని భద్రపర్చుకున్నాము. ఇద్దరితో సూటిగా ప్రభువే మాట్లాడిన అద్భుత అనుభవం మరొక టివి స్టేషన్ కొనాలని దేవుని చిత్తముగా నున్నచో అంతటి ఆర్థిక పరిస్థితి మాకు లేదని తలపోసాము. ప్రభువు మాకు తగిన మార్గాన్ని తెరవాలని క్రమంగా ప్రార్థించాము. అద్భుత రీతిగా టివి స్టేషను నడిపించలేని వ్యక్తి మాకివ్వడానికి ముందుకు వచ్చి ఆశ్చర్యపర్చారు. కొన్ని రోజుల తర్వాత చర్చి వేదికవద్ద మా జీవితాన్ని సరిగ్గా మలుచుటకారంభించారు. నేను జేన్ కలిసి మోకరించి ప్రార్థించుట పరిపాటి. కాని ఆరోజు చెరొక మూల మోకరించి భారంతో ప్రార్థించాము.

రోమా 8:26 "…………..

ఉచ్ఛరింప శక్యం కాని మూల్గులతో ప్రార్థించాము. అంతలో ప్రవచనాత్మకంగా క్రొత్త టివి స్టేషన్ ఆరంభం కానున్నదని ప్రకటించి ఆశ్చర్యపర్చారు. ఒకసారిగా ఎలక్ట్రిక్ కరంటు విస్ఫోటక శక్తితో మహిమాయుత తరంగాలు ఎగసిపడిన భావం కల్గింది. పాస్టరు ఫిలిప్పుగారికి మాలోనున్న అనుభవం తెలియదు. దేవుని చిత్తము ఆ రీతిగా బయలుపర్చగా అంతా పాటలు పాడుచూ అత్యానంద భరితులమై స్తుతించాము. మార్కు, దయాన పాడిన పాటలు ఆత్మాభిషేకం కల్గించగా అందరూ వింత అనుభూతితో పరవశులమయ్యాము.

మూడు విధాలుగా దేవుని చిత్తం దృఢీకరించబడగా మా మామ్మగారు మాతో కలిసి స్తుతించి ప్రార్థించి ప్రోత్సాహమునందించారు. **Gods Medical army of mountain movers against salam.** మాతో సహకరించిన వారికి పర్వతమును కదిలించగల శక్తిపొంది, సైతానును ఎదిరించే సైనికులని

చిలిచాము.

మూడవరీతిగా దేవుని చిత్తము మా మామ్మగారు నా చేతిలో నలిగిన నోటునుంచి ప్రార్థించి, నా కళ్ళల్లో కళ్లుపెట్టి చూస్తూ "పాల్, యీ నా కానుక అతిస్వల్పమే గాని దీనిని దేవుడు వృద్ధిచేస్తాడని నా ప్రార్థన అని తెల్పి ఆశ్చర్యం కల్గించింది. నేను కౌగిలిలో మా మామ్మను చేర్చుకొని కృతజ్ఞత తెల్పి 5 డాలర్ల మొదటి కానుకను ఆనందంగా స్వీకరించాను. అదే ప్రేమకానుక.

**పర్వతము వంటి సమస్యలను ఎదుర్కొనుట:-**

నేను పనిచేస్తున్న సంఘపాస్టరు గారికి వీడ్కోలు తెల్పి క్రొత్తపని ఆరంభించుటకు తలపెట్టాను. ఎంతో ఐక్యత ఆనందంతో కొనసాగుచున్న పరిచర్యను, సన్నిహితులను దూరం చేసుకొనుట కాస్త దు:ఖకరంగా తోచింది. అప్పుడు పాస్టరుగారి మాటలు ఆదరించాయి. దేవుడే స్వయంగా మాట్లాడి తెల్పినప్పుడు నీవు విధేయత చూపాలికదా! నీవు మాతో ఉండిపోతే యిద్దరము తప్పుచేసి దేవుని సంపూర్ణ చిత్తాన్ని వ్యతిరేఖిస్తున్నామని గ్రహించాలి. ఏదోరీతిగా ఆరంభించిన టివి నెట్‌వర్క్ పై ఎన్నో అబాంధాలు వేయసాగారు. సగంలో స్వంతదారుల ఖాతాదారులు చాలా విసిగించారు. స్వంతవారనుకొనే విశ్వాసులనుండి ఈ పోరాటము మాకు బాధ కల్గించింది. ఆ రోజుల్లో వాక్యం ద్వారా ప్రభువే ఆదరించారు.

హెబ్రీ 11:8 "............

ఏమీ తెలియని ప్రాంతాలకు వెళ్ళి సేవచేయాలని జేన్ నేను ధైర్యం తెచ్చుకోగల్గాము. క్రొత్త టివి స్టేషనుకగు నెల ఖర్చులు భరించుటకు అంగీకరించి సంతకం చేసాము. మాసేవా కేంద్రం అత్యంత అనుకూలమైన విశాలమైన గదులు, ఆఫీసు రూమునకు, స్టూడియోకు తగిన కరెంటు సదుపాయంతో అద్భుతంగా దేవుడు అమర్చి అందించారు. ఆ సంస్థకు 3 నెలలకు సరిపడు అద్దె ఉచితంగా యిచ్చి మమ్ములను ఆనందపర్చారు. 1973 ఏప్రిల్ 24న మరొక కాంట్రాక్టుకై సిద్ధపడ్డాము. యిది మరొక అద్భుతమే.

నా భార్య జేన్ ఒకరోజు గట్టిగా అరుస్తూ చికాగో ఫోన్‌చేయండి అన్నది.

మా క్రొత్త స్టేషన్ వివరాలన్నీ చికాగోలోవున్న జాక్‌గారు తెలుసుకొని ఆయన గొప్పమిలియన్లు గల ఆస్తిపరుడైనందున మాకు అవసరమగు డబ్బులు యివ్వడానికి సిద్ధమయ్యారు. లోన్లు యివ్వడంలో మెళుకువలెన్నో తెలిసిన వ్యక్తి. శరీరానుసారులను నమ్ముకొనుట వ్యర్థమనియు పరిశుద్ధాత్మ ద్వారా జ్ఞాన వివేకము గల ఆత్మ కావాలని స్పష్టంగా గ్రహించాము. మా పరిశ్రమకు తగిన నిపుణత గల పనివారు స్వచ్ఛందసేవ చేయు వాలంటీర్లు చాలా చురుగ్గా చాకచక్యంతో సదుపాయాలన్నీ సమకూర్చారు. సరిగ్గా ఒకప్రత్యేక పనికై ఎలక్ట్రీషియన్లు తోడయ్యారు. పనివారమంతా గుండ్రంగా చేతులుపట్టుకొని తలలువంచి దీనంగా ప్రార్థించాము. "ప్రభువా ఒక ప్రత్యేక ఉ ద్యోగిని నియమించాలంటే మా దగ్గర తగిన సొమ్ములేదు అని అడుగుచున్న సమయంలోనే సమస్త ఆలోచనలను గ్రహించగల దేవుడే సమయోచిత సహాయంగా బిల్‌ని లోనికి పంపారు. యూనిఫారంలో గ్యాస్‌కంపెనీ నుండి వచ్చానని పరిచయం చేసుకున్నాడు. మాకు ఆనందంలో నవ్వువచ్చింది. దు:ఖంకల్గింది. ఉద్యేగంతో ఆశ్చర్యచకితులముగా స్తుతించి కృతజ్ఞతలు దేవునికి సమర్పించాము.

మరొకసారి ప్రార్థించాము. మెక్రోవేవ్ ఇంజనీరు అవసరముంది. సహాయపడు ప్రభూ అని ప్రార్థించాము. ఆ క్షణంలో ఇంజనీరు మాదగ్గరకు చేరి ఆశ్చర్యపర్చారు. ప్రభువుచేయు కార్యాలు, అద్భుతాలు అసాధ్యాలు సుసాధ్యం చేయగలవి. ఇంజనీరుగార్లు మరికొందరిని ఆహ్వానించగా కలిసి త్వరపడి పనిచేయగల్గారు. విల్సన్‌గారినుండి టివి సిగ్నల్ రావాలని విశ్వప్రయత్నాలు చేస్తూ ప్రార్థించేవారము. అకస్మాత్తుగా అన్ని ప్రయత్నాలు ఫలించి టివిలో చక్కని పటము, స్వరము విన్పించుట చాలా ఆశ్చర్యపర్చింది. మాకు పనిచేస్తున్న చీఫ్ వ్యక్తి త్రాగుబోతు అయిననూ మా విశ్వాసాన్ని గమనిస్తూ చాలా కృషి చేసేవాడు. అకస్మాత్తుగా తన నోటిలో సిగరెట్టు నేలకు పడింది. తిరిగి సిగరెట్టు ముట్టలేదు. ప్రభువు దీవించిన పరిశుద్ధ స్థలంలో నిలిచామని ఆయన సన్నిధి ఉన్నదని ప్రతివ్యక్తి గుర్తించాము. నాకివ్వవలసిన 20 డాలర్లు వెంటనేయిచ్చి దేవుడు మాతో ఉన్నాడని గుర్తించాడు. పర్వతాలను కదిలించే శక్తిమంతుడు మనదేవుడని నమ్మాము.

దేవునికసాధ్యమైనదేదైనా కలదా! జేన్ నేను మా ప్రోగ్రామునకు పేరుపెట్టి దేవునికి స్తోత్రం అన్నాము. అదే ప్రెయిజ్‌దలార్డ్ ప్రోగ్రాంగా మారింది. అదే **T.B.N.**

**Trinity Broad Casting Net Work.** యిది కేవలము క్రైస్తవ కార్యక్రమాలను నడిపించే నెట్‌వర్క్‌గా నేటికి నిలిచిఉంది. దక్షిణకాలిఫోర్నియా నుండి మొదటిరోజు ప్రోగ్రాం ఆరంభం కాగానే ఫోన్‌కాల్స్ ఆరంభమయ్యాయి. "గొప్ప మంచి కార్యాన్ని తలపెట్టారు. కొనసాగించండి. మీ కొరకు మేము ప్రార్థిస్తున్నాము". పెంతుకొస్తు ఉద్యమము ప్రోగ్రాము చూపగల్గాము. ఎందరో ప్రముఖులు సహాయ సహకారాలందించారు. దేవుని సేవలో లోతైన అనుభవంలోకి వెళ్ళునప్పుడు సైతాను సరిహద్దులను తాకవలసి వస్తుంది. చాలాక్లిష్టమైన అనుభవాలను ఎదుర్కొనవలసి వచ్చింది.

పౌలు చెప్పినట్లు నాకృప నీకు చాలును అన్న రీతిగా తెలియని నిరుత్సాహాలు, బాధలు, విచారాలు చుట్టుముట్టాయి. అన్నిటిలోనుండి క్రొత్త మార్గంలో దేవుని అద్భుత హస్తము మమ్ము నడిపించి రక్షించింది. పాతపాటలోని భావాలు మా మనస్సుకు క్రొత్త ఉత్సాహాన్నిచ్చి ధైర్యపర్చాయి. బ్రతుకు భారాలు బరువైనప్పుడు మరెక్కువ కృపను దేవుడిస్తారు. మరింత ఎక్కువ శక్తినిస్తారు. పనుల భారమెక్కువైనప్పుడు, శ్రమలు అదనంగా చేరినప్పుడు దయాకృపను అదనంగానే అందిస్తారు. కష్టాలు ఉదృతమైనప్పుడు శాంతిని ఉదృతంగా, సమృద్ధిగా అందిస్తారు. ఆయన ప్రేమకు అవధులులేవు. ఆయన కృపను కొలువలేము. ఆయన శక్తికి అంచులు లేవు. అవి మనుష్యుల జ్ఞానానికి అతీతమైనది. యేసయ్య అనంతమైన ఐశ్వర్యముతో మనకన్నీ అందించగలరు. మరలా మరలా మరెన్నో ఈవులన్నిస్తారు. కొన్నిసార్లు చాలా నిరుత్సాహాలనెదుర్కొన్నాము. కొందరు మాటలతో గాయపర్చేవారు. దేవుని చిత్తానికి లోబడి చాలా తగ్గించుకోగల్గాము. దేవుడిచ్చిన శాంతి మా హృదయాలను ఏలుచుండుట గ్రహించాము. గాడాంధకారపు లోయలో సంచరించవలసి వచ్చేది. ఈ భావాలు నా మనస్సులో మెదిలేవి.

కీర్తర 139:7-8 "............

కొన్ని నిద్రలేని రాత్రులలో నీ అద్భుతమైన అపారప్రేమ నన్ను విడిపోనిది అని గుర్తించేవాడిని.

1కొరింథి 10:13 "..............

కొన్నిసార్లు ఆహారము తినాలనిపించేది కాదు. నా భార్య బిడ్డలు నా బాధను గుర్తించేవారు. నా భార్య కొన్నిసార్లు చాలా నిరుత్సాహానికి గురై వంటచేయని సమయాల్లో నేను నా బిడ్డలిద్దరూ వండుకొని సర్దుకొనేవారము. సైతాను పిచ్చి కలలతో బాధించేది. ఏడుస్తూ వుండేది. ఆత్మహత్యా ప్రయత్నంగా పసిపిక్ సముద్రానికి చేరుట చాలా బాధించింది. మా సేవను నాశనం చేయాలని సైతాను తీవ్రప్రయత్నంలో ఒక భాగమని గ్రహించాము. టి.బి.యన్. నెట్‌వర్క్ విజయాల వల్ల మాలో తెలియని అతిశయం వచ్చినందున ఎదుర్కొన్న శ్రమలనియు, అకారణంగా బాధపడుతున్నామనియు, ఆత్మీయంగా గత రెండు సంవత్సరాలుగా మేము ప్రగతి సాధించామని ప్రశంసిస్తూ, హెచ్చరికలు చేసిన స్నేహితుడి (నార్మ్ జగ్గర్డ్ బ్రదర్) సలహ మర్చిపోయాము.

1973 ఆగస్టు నెలలో 46వ ఛానల్ వద్ద విల్సన్ అన్న ప్రమాదానికి గురయ్యాడు. పనులన్నీ ఆగిపోయాయి. టివి పటాలు సరిగ్గా కనబడక యిబ్బంది కల్గింది. మాపని వెనుకబడినందున దు:ఖంతో ప్రార్థించగా ప్రభుని స్వరం విన్పించింది. "ఏంజెల్ లెర్మా (**Mr. Angel Lerma**) గార్ని ఛానల్ 40వద్ద నుండగా పిలిచి మాట్లాడు" గతంలో సంప్రదించాను ప్రభువా అని అడుగగా "పిలువు" అని విన్పించింది. వెంటనే లోబడ్డాను. ఛానల్ 40 అమ్ముతున్నానని ఆయన తెల్పుట దేవుని చిత్తము. విషాదం నుండి విజేతలుగా క్రొత్త చానల్ ఆరంభించి దేవుడ్ని స్తుతించాము.

ఒకరాత్రి నా భార్య జేన్ ఉదయం 3గం॥ల సమయంలో లేచి నవ్వుట కారంభించింది. కొన్ని నెలలుగా నవ్వలేదు. నవ్వుట కన్నీరు కార్చుట మాకు ఆశ్చర్యం కల్గించింది. 2000 సంవత్సరాల క్రితం శిష్యులు గలలియా సముద్రపు బోటువద్ద క్రీస్తుతో నిలిచిన దృశ్యాన్ని చూచానని తెల్పింది. క్రీస్తును చూచింది. ఏదో హాస్యంగా మాట్లాడిన క్రీస్తుమాటలకు శిష్యులంతా నవ్వుట చూస్తూ ఆ నవ్వుతో జేన్ తాను కూడా నవ్వుట కారంభించింది. ఆ అనుభవం ఆధారంగా ఇశ్రాయేలు దేశం ఆ ప్రాంతం చూచుటకు వెళ్ళి ఒక స్థలంలో ఆగండి అని జేన్ అరిచింది. ఇదే స్థలంలో క్రీస్తును శిష్యులను చూచానని తెల్పింది. క్రీస్తు నా భార్యను నిరాశనుండి పూర్తిగా స్వస్థపర్చారు. దైవిక నవ్వునిచ్చారు. హల్లెలూయ.

1974వ సంవత్సరంలో మా పరిచర్య ఫలితంగా ప్రభువు అనేక ఆత్మలు మారుమనస్సు ద్వారా దేవుని కొరకు సంపాదించు ధన్యతనిచ్చారు. ఆ రోజుల్లో నా సేవలో చేదోడు వాదోడుగా నున్న **Ward Vangward** అకస్మాత్తుగా అస్వస్థతవల్ల ప్రభువును చేరుట నన్ను బాధించింది. ఒకసారి అపరిచిత వ్యక్తి నాతో వ్యక్తిగతంగా మాట్లాడాలని కోరింది. చాలా వింతగా వస్త్రధారణతో గంభీరంగా కన్పించింది. నాకు తెలియకపోయినా నేను ఆమెకు తెలుసునని తెల్పింది.

2కొరింధి 8:10-11 "............

ఆ తర్వాత 1974 ఏప్రిల్ 21 ఆదివారం ప్రభువు స్పష్టంగా ప్రోత్సాహాన్నిచ్చారు. సరిగ్గా విజయవంతంగా టి.బి.ఎన్ ప్రోగ్రామును ప్రపంచానికి అందించగలాగము. ఎన్నో ఆర్థిక యిబ్బందులలో చివరి క్షణాల్లో విడుదల పొందుట నా బిడ్డలు కూడా గుర్తించేవారు. నేను ప్రార్థించిన తర్వాత నేను పొందిన జావాబేదనగా "కుమారుడా చివరిక్షణాలో జవాబు రావడమే విజయము. ఎవరికీ ఎవరు చేసారో అనే సందేహమెప్పుడూ రాదు" చాలాసార్లు మన విజయమునకు ఫలితంగా మనమే ఘనత ఆపాదించుకోగలము లేదా అతిశయించుట కారంభిస్తాము. "పాల్ ప్రభువు నీకిమ్మని ఒక బైబీలు వాక్యమిచ్చారు" అని తెల్పింది.

యెషయా 8:8 "..............

ఈ మాటలు చెప్పి వెళ్ళిపోయింది. ఆ తర్వాత 30 సం॥ల వరకు ఆమె కన్పించలేదు. మేము క్రొత్త పరిచర్యకు కాగితాలపై సంతకాలు చేసినది సరియైనది కాదని ఆ అపరిచిత వ్యక్తి ద్వారా ప్రభువు తెల్పారు. కొన్ని చేదు అనుభవాల ద్వారా విలువైన పాఠాలను నేర్చుకోగల్గాము. అన్నిరకాల మతశాఖలకతీతంగా మేము నిర్వహించే టి.బి.యన్ ఆశీర్వాదకరంగా ఉండేరీతిగా ప్రార్థించేవారము. మేమయితే పూర్తిగా అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ ఆధారంగా పూర్తి ఉజ్జీవంరగిలే పెంతుకొస్తు అనుభవంతోనే ఉండేవారం. యిది అన్నిశాఖలవారికి వారధిగా బ్రిడ్జిబిల్డరుగా ఉ ండాలని దేవుని సంకల్పంగా తెలియజేసారు.

లూథరన్ భక్తుడు మా కార్యక్రమాలు ఆశీర్వాదకంగా ఉన్నాయని అభినందిస్తూ తన కోటుజేబునుండి ఒక చెక్ అందించాడు. సరిగ్గా అది 35 వేల డాలర్లు. అహ! దేవుని ప్రేమ ఎంత గొప్పది! మా సంస్థపై దేవుడు అన్నివేళలా

తనఉనికిని ఉంచారని గ్రహించాము. యిది శరీరానుసారమైన మనస్సుచర్యయే.

సామెతలు 16:18 "నాశనమునకు ముందుగా గర్వము నడుస్తుంది" కొన్ని అనుభవాల ద్వారా జ్ఞాన వివేకాన్ని నేర్చుకోగల్గుతాము. ఒకరోజు నేనందుకున్న పోస్టు ఉత్తరములో ఏముందనగా "పాల్, దేవుడు అద్భుతంగా సహాయపడకపోతే పనివారందరికీ జీతాలందించలేము. అద్భుతంగా మనకందిన సొమ్ము 246 డాలర్లు. నా భార్య కన్నీటిలో స్తుతించింది. చెక్కులు మార్చుటకు బ్యాంకుకు వెళ్ళగా సమయం మించిందన్నారు. మరలా ప్రార్థించగా లోపల ఆఫీసరు మమ్ములను లోనికి పిలిచి సహాయపడుట దేవుని హస్తము తోడుండుటగా భావించి దేవున్ని స్తుతించాము.

ఒకసారి ప్రభువు నా పరిచర్యలో సూటిగా ప్రశ్నించారు. "ఛానల్ 40 ఎవరిది? పాల్, నీకు అవసరము కల్గినప్పుడు నీకు సహాయపడినది ఎవరు?, "ప్రభుడవు వైన నీవు నీ ప్రజలే కదా దేవా" అన్నాను. ఈ రోజు దేవునికి స్తుతి ఆరాధన ఏర్పాటు చేసుకుందామన్నాను. నా కళ్ళల్లో కాంతిని నా భార్య జేన్ గుర్తించింది. గతంలో 2 నెలల క్రితం చేసాము. వెంటనే కావాలా అని అడిగింది. మనము మోకరించి స్తుతించి ఆరాధించుట చాలా అవసరమని తెల్పాను. ఆరోజు ధ్యాన వాక్యముగా మోషేతో దేవుడు మాట్లాడిన విధము తెల్పాము.

నిర్గమ 14:13 " ఊరకుండి..........

అందరం కలిసి ఆ వాక్యాన్ని ఏకకంఠంతో చదివినప్పుడు గొప్ప విస్పోటక శక్తి జనించింది మోషేతో దేవుని మాటలు మరలా ధ్యానించాము.

నిర్గమ 14:15 "...........

మేము మోకరించి ప్రార్థించిన రీతిని టివిలో చూచినవారు "పాల్, సేవలో ముందుకు సాగిపొండి. దేవుడు మీతోఉన్నాడు. మేము మీకు సహకరిస్తాము" అనే ఫోన్లు పరంపరగా వినిపించేవి. ఒక్కొక్క పేరు వారిచ్చిన చందా వివరాలు నా భార్య చదువగా వారికొరకు ప్రార్థించేవారము. ఒకరోజున 40వేల డాలర్లు సేవకై దేవునిచే ప్రేరేపింపబడి అందిన రీతి చాలా ఆశ్చర్యం కల్గించింది. ఒకరోజు దంతవైద్యుడు క్రైస్తవ విశ్వాసిగా నుండి మమ్ములను పరిచయం చేసుకున్నాడు. 1000 డాలర్లు చందా పంపాడు. అది ఆ రోజుల్లో చాలాఎక్కువ. అతను యిచ్చేది

కాక తన తోటివారిని ప్రోత్సహించేవాడు. ఏది ఎట్లన్నను ఒక పెద్ద ప్రపంచం కదిలించే **T.B.N.** ప్రోగ్రామునకు అధినేతగా నన్ను సిద్ధపర్చిన దేవున్నిస్తుతించి, నాకు సహకరించిన అనేక ప్రముఖులను బట్టి దేవునికి వందనాలు సమర్పించుటకు ఎల్లప్పుడూ సిద్ధమే.

సాంతా అనాటస్కిన కాలిఫోర్నియాలో ప్రప్రధమంగా మా స్థానిక స్థావరం వెలసింది. బోర్డ్ ఆఫ్ డైరక్టర్లు సహకరించారు. కొత్తగా ప్రముఖ సంస్థగా గొప్ప పేరున్న ఫుల్ గాస్పిల్ బిజినెస్ మెన్ సంపూర్ణ వ్యాపారస్తుల సహవాసమునకు అధినేతగా నిలిచిన డేమోస్ సకారియన్ గారు టి.బి.యన్. సంస్థకు బలాన్నిచ్చే ప్రముఖునిగా చేరారు. మా పరిచర్య అతి వేగంగా కొనసాగుటకు ఆయన కృషిని అందించారు. నాతో సహకరించిన పాస్టర్ రాల్ఫ్‌గారి ద్వారా కొన్ని అసహనాల్ని ఎదుర్కొన్నాము. ప్రభువు నాతో సూటిగా మాట్లాడారు. ఆయన నా దగ్గరకు వచ్చి క్షమాపణ అడగాలని చెప్పమన్నారు.

మత్తయి 18:15 "...........


ఈ వాక్యం ద్వారా మాట్లాడి నేనే కల్పించుకొని అడగాలన్నారు. ఒకరోజు రాల్ఫ్‌గార్ని భోజనానికి పిలిచాను. అతనిపట్ల నాకున్న బాధను వ్యక్తంచేసి నన్ను క్షమించమని కోరాను. వెంటనే ఆయన కన్నీరు కార్చారు. ఒకని ప్రవర్తన హితంగా ఉంటే దేవుడు శత్రువులను కూడా మిత్రులుగా మార్చగలరు. మేము అతి సన్నిహితులమై కలిసి ఘనమైన సేవ చేయగల్గాము. కొన్నిసార్లు చిన్ననక్కలు ద్రాక్షాతోటను పాడుచేయగలవని గుర్తించి తగ్గింపుతో వివేకంతో దేవుని మాటకు లోబడాలని నేర్చుకొనుట వల్ల నా పరిచర్యను దేవుడు అధికంగా దీవించాడు. 1975వ సం॥ నాటికి 24 గంటలు క్రైస్తవ టెలివిజన్ ప్రోగ్రాము నడిపించే స్థాయికి ప్రభువే మమ్ములను నడిపించారు. గతంలో ఈ పరిచర్య ఆరంభంలో పాపా చేతనీ గారు మా మామగారు రాళ్ళు రప్పలున్న విశాల ప్రాంతంలో మోకరించి ప్రపంచానికి ఈ స్థలము హెడ్‌క్వార్టరు కావాలి. దీనికి ట్రిటినీ బ్రాడ్‌కాస్టింగ్ నెట్‌వర్క్ పేరుతో అతి వినయంతో నేలపై మోకరించి ప్రార్థించి, చేతితో మట్టిని చేపట్టి తన చేతిరుమాలలో భద్రపర్చి ప్రతిరోజు మా పరిచర్యకై ప్రార్థించుటకు నిబంధన చేసుకొగల్గారు.

1975 అక్టోబరులో ఆయన ప్రభువు సన్నిధి చేరారు. గానీ ఆయన ప్రార్థనల

# పరలోకము వాస్తవమని నమ్మి స్తుతించాలి

**– టాడ్ బర్పో (TodBurpo)**

**యెషయా 9: “ఆశ్చర్యకరుడు, ఆలోచన కర్త, బలవంతుడైన ప్రభువు నిత్యుండగు తండ్రి, సమాధాన కర్త”.**



Colton's three-year-old preschool photo, October 2002

**పరిచయము:–** నా పేరు టాడ్, నా భార్య పేరు **(Sonja)** సోంజా మా సంతానంలో ఒక బాబుపేరు కోల్టన్ (**Colton** ). అనుకోని రీతిగా కడుపులో అపెండిక్స్ పగిలి ప్రమాదస్థితిలో ఆస్పత్రికి తరలించాము. 7 రోజులుగా కోమాలోనుండగా పరలోకం చేరి క్రీస్తుతో గడిపి తిరిగి ఆరోగ్యంతో తన అనుభవాలను తల్లిదండ్రులమైన మాతో చెప్పగా చాలా ఆశ్చర్యపడ్డాము.

అతను చెప్పిన దేమనగా ఆపరేషన్ చేస్తున్న సమయంలో వారి తల్లిదండ్రులు ఎలా ఏడుస్తున్నారో, ఏమని ప్రార్థించారో అన్నీ చెప్పగల్గాడు. అతనెన్నడూ కలుసుకోని వ్యక్తులను పరలోకంలో దర్శించాడు. ఉదాహరణగా తాతగారి ఫోటోచూచి ఆయనను చూచి మాట్లాడానన్నాడు. వాళ్ళ అమ్మగారికి అబార్షన్ వల్ల బిడ్డను పోగొట్టుకున్న విషయము చిన్న కోల్టన్‌కు అవగాహనలేదు. ఆ బిడ్డ ఆడపిల్లగా అతనితో మాట్లాడి, నాకు పేరు పెట్టలేదని తెల్పి ఆప్యాయంగా కౌగిలించుకొని మనమంతా ఒకే కుటుంబీకులమని తెల్పుట చాలా ఆశ్చర్యం కల్గించింది.

ఆడుతూ పాడుతూ పరలోకంలో క్రీస్తుతో సంభాషించిన కొన్ని అనుభవాలన్నీ బైబిలు వాక్యాధారాలుగా నుండగా పరలోకము వాస్తవమని చాటిచెప్పు సాక్ష్యము ప్రపంచంలో గొప్ప సంచలనాన్ని కల్గించగా 8 మిలియన్ల పుస్తకాలు అమ్ముడుపోయాయి. ఆశ్చర్య సంఘటనలతో సినిమా తీసారు. ప్రతి వ్యక్తి తమ జీవితం ముగింపులో నిత్యత్వము ఎట్లుంటుంది? ఎలా ఆరాధించాలి? ఆ పని బాలుని సందేశాలలోని నగ్న సత్యాలన్నీ చదువరులు క్రీస్తును మరింత హత్తుకొని జీవిస్తూ నిత్యత్వం కోరుకొనే ఆశ కల్గిస్తుంది.

నిజాయితీతో పసి బాలుడు చెప్పిన వాస్తవాలు, నమ్మలేని నిజాలు ఆ బాబు మనము పరలోకం దర్శించిన అనుభవాన్నిస్తాడు. భూలోకంలో జీవించుట అర్ధవంతంగానూ, భవిష్యత్తు చాలా ఆశాజనకంగా మార్చగల శక్తినిచ్చే వివరాలున్నాయి. పరలోకంను గూర్చిన సంశయాలన్నింటిని వివరించి తీర్చగల పుస్తక వివరాలు ఆహ్లాదకరంగా వున్నాయి. బైబిలు తెలియజేయు సత్యములలో పరలోకం ఒకటి. దేవుని సన్నిధిలో సదా నివసించాలంటే క్రీస్తును రక్షకునిగా అంగీకరించాలనే సత్యం వివరిస్తుంది. నిత్యవ్యం పట్ల నిరీక్షణ, ఆసక్తి గలవారికి ఈ పసిబాబు సందేశం చాలా ఆనందం కల్గించి విశ్వాసం పెంచుతుంది.


Colton, Todd, Sonja, and Cassie at Sioux Falls, South Dakota, July 2003

**యోవేలు 2:28 "నేను సర్వజనుల మీద నా ఆత్మను కుమ్మరింతును. మీ యవ్వనులు దర్శనములను చూతురు".**

పసి పిల్లల దర్శనాల ద్వారా దేవుడు అంత్యదినాల్లో ఆయన రాకడ, ఆయన పరలోకంలో ఉనికిని గూర్చి సుస్పష్టంగా గ్రహించే ధన్యతనిస్తుంది. క్రీస్తు చెప్పిన సందేశాల్లో 'మీరు చిన్న పిల్లల వంటి స్వభావం గల వారైతేనే పరలోకంలో ప్రవేశింపగలరు". చిన్న పిల్లలకు హృదయ శుద్ధి వుంటుంది. కపటము తెలియదు. అబద్ధాలాడలేరు. కనీసం చదువుట, వ్రాయుట ఆరంభం లేని పనివాని ద్వారా గొప్ప ఆత్మీయ బైబిలు వాస్తవాలు తెలియజేసిన ఈ పుస్తకం అందరూ చదవాలి.

**టాడ్ కుటుంబ గాథ:-** అది జులై 4వ తేదీ 2003వ సంవత్సరము. అమెరికా రిపబ్లిక్ దినాన్న అందరూ ఆహ్లాదంగా గడిపే రోజు. నేను నా భార్య సోంజా, ఆమె సోదరుడు స్టీవ్ దక్షిణ దకోటా ప్రాంతములో నుంటున్నారు. మా కుటుంబం వారితో గడపాలని బయలుదేరాము. స్టీవ్‌కి కొత్తగా బాబు పుట్టాడని చూడాలని ఆశతో బయలుదేరగా నిరాశ ఎదురైంది.

వృత్తిరీత్యా నేను ఒక సంఘానికి కాపరిగా ఉన్నాను. నా బిడ్డలకు దేవున్ని గూర్చి వివరిస్తూ, పాటలు నేర్పిస్తూ భక్తిలో పెంచగల్గుచున్నాను. వారంతా

మాట్లాడుతూ, జోకులు వేస్తూ ప్రయాణము సాగించుచున్న సమయంలో ఇక్కడ నుండి మలుపు తిరిగితే గతంలో నీ వున్న ఆస్పత్రి కన్పిస్తుంది. ఒకసారి వెళ్దామా అని కోల్టన్‌తో చెప్పాను. చీకట్లో ఇంకా స్కూలులో కూడా చేరని పసివాడు కిసుక్కున నవ్వాడు. "వద్దు నాన్న, నేను వెళ్ళను. తమ్ముడిని పంపు" పోనీ అక్క వెళ్తుందేమో చూడు" అన్నాడు. బాబూ నీకు నీవున్న ఆస్పత్రి గుర్తుందా అని బాబు అమ్మ అడగగానే "బాగా గుర్తుందమ్మా. అక్కడే దూతలు నా కోసం పాటలు పాడారు అని తెల్పాడు. ఏమని పాడారు బాబు? అని అడిగాము. వెంటనే జవాబుగా "యేసు నన్ను ప్రేమిస్తున్నానని తెల్పారు. అంతేకాదు ఎరికో కొరకు యెహోషువా యుద్ధం కూడా చేసారట. దూతలను పాట పాడమని కూడా అడిగాను. నిన్ను ఊపుతాము గానీ పాడము అని దూతలు చెప్పారని ఆ చిన్నబాబు తెల్పాడు.

నా భార్య సోంజా నీవేమన్నా కలగన్నావా? అని అడిగింది. అంతేకాదు నీవు చూచిన దూతలు ఆకారమెలా ఉంది? కోల్టన్ వెంటనే తాతయ్య డెన్నిస్ వలె ఒకరున్నారు. కాని అతనుకాదు. కాని తాతయ్యకు కళ్ళకు అద్దాలుంటాయి కదా! డాడీ, దూతలను పాటలుపాడమని యేసు చెప్పారు ఎందుకంటే నేను చాలా భయంగా ఉన్నాను కద! నన్ను మంచిగా సంతోషంగా ఉంచాలని ఆశించారు అని నా బాబు చెప్పగానే ఎవరు? అని అడిగాను. యింకెవరు యేసే అన్నాడు. యేసు నన్ను తన ఒడిలోకి తీసుకొని కూర్చుండబెట్టుకున్నారు. యీ మాటలు విన్నతర్వాత ఆశ్చర్యంతో నేను నా భార్య మెల్లగా సైగలు చేసుకొని మౌనంగా వుండిపోయాము. మరెక్కువ ప్రశ్నించలేకపోయాము.

యీ సంఘటనలన్నీ ఎప్పుడు చూచావు? అని అడుగగా నా ఆపరేషన్ సమయంలో డాక్టరు హెూలొరాన్ గారితో నున్నప్పుడే చూచానన్నాడు. నేను డాక్టరు గారితో నున్నప్పుడు, డాడీ, నీవు ప్రార్థన చేస్తున్నావు. అమ్మ ఎవరితోనో ఫోనులో మాట్లాడుతుంది కద! అని తెల్పాడు. నీవు ఆపరేషన్ బల్లమీదనున్నావు కద! యివన్నీ ఎట్లా చూడగల్గావు? "సరే, నా శరీరము నుండి నేను బయట పడ్డాను. నేను క్రిందికి చూడగల్గాను. నీ వయితే చిన్నగదిలో నుండి ప్రార్థిస్తున్నప్పుడు అమ్మ వేరే గదిలో ఉంది. అని నా కుమారుడు చెప్పగా నేను నా భార్య చాలా ఆశ్చర్యపడి నా చిన్నబాబు ఆస్పత్రిలో స్పృహలేని వేళలో మమ్ములనెలా చూడగల్గాడో ఎంత ఆలోచించినా మాకు అర్థము కాలేదు.

మేము చేరవలసిన గమ్యం యింకా చేరలేదు. గతంలో నాకు మూత్రపిండాల్లో రాళ్ళవల్ల బాధపడి చికిత్స తీసుకోగల్గాను. కొన్ని నెలలుగా శ్రమపడ్డాను. కొంతకాలము కుంటి వాడిగా నడిచాను. కాస్త పిల్లలతో మార్పు కావాలని కారులో బయలుదేరాము. శీతాకోక చిలుకల ప్రాంతాల్ని దర్శించాము. దీనికి రెండు రోజుల ముందుగా కోల్టన్ కడుపులో చాలా నొప్పిగా వుందని తెల్పాడు. స్కూల్లో నా భర్య పనిచేయవలసి వుండగా ఆమె స్నేహితురాలు నర్మాను కాస్త చూచుకోమని కోరింది. ఆమె పిల్లలను చాలా ప్రేమగా చూచుకొనేది. అకస్మాత్తుగా కోల్టన్‌కు జ్వరతీవ్రత, దగ్గువల్ల చాలా బాధపడ్తున్నాడని తల్లికి ఫోను చేసింది. చమట పోస్తుంది. అయిన చలికి వణుకుచూనే ఉన్నాడు. కడుపులో ఫ్లూ జ్వరం తీవ్రత అని తలంచాము. వాంతుల వల్ల కాస్త అపెండసైటస్ కావచ్చుననే అనుమానం కల్గింది. ఆస్పత్రికి చేర్చాము. డెల్‌వేర్‌లో పిల్లలకు ప్రత్యేకంగా ఆస్పత్రి ఉంది గనుక అది క్షేమమన్నారు. చాలా పరీక్షలు చేస్తూనే ఉన్నారు. వాంతుల తీవ్రత ఎక్కువయింది. గతంలో నా భార్య 7 సంవత్సరాల క్రితము అమ్మాయి పుట్టింది. ఆ తర్వాత గర్భం ధరించినందున చాలా ఆనందించాము. అనుకోని రీతిగా ఆ గర్భం పోయింది. చాలా దిగులు పడ్డాము. వెనువెంటనే ఆరోగ్యకరమైన బాబును పొందాము. 1999 మే 19వ తేదీ కోల్టన్ పుట్టాడు. అపరిమిత ఆనంద భరితులమయ్యాము. ఈ వ్యాధి వల్ల బక్కచిక్కి మా చేతుల్లో వాలిపోతున్న బాబును చూస్తూ చాలా దు:ఖ పడ్డాము. చివరకు డాక్టరు తేల్చిందేమనగా అపెండిక్స్ లోపల పగిలింది. విషపూరితమైనదిగా వ్యాపించింది. బ్రతుకుట క్లిష్టము కావచ్చున్నారు. పెద్ద ఆపరేషన్ చేయాలని ఆశించారు. లోప విషపూరితమైన గాయాలలో పస్ ఏర్పడింది. అదంతా పిండి తీసివేయుట చాలా క్లిష్టతరమైన పద్ధతి గనుక డాక్టర్లు ఎన్నో విధాలుగా స్వస్థతకై ప్రయత్నించసాగారు.

డాడీ, నా కడుపు చాలా నొప్పిగా ఉందని బాబు ఏడ్చేవాడు. డాక్టర్ల కృషి వల్ల కొంచెము నెమ్మది కలుగగానే యింటికి పంపారు. ఒకరోజు బాబుతో వంటగదిలో నుండగా కోల్టన్ “డాడీ యేసుప్రభువు నా కొరకు డాక్టరును సిద్ధపరిచారు కద! అన్నాడు. అంతేకాదు మీరు చాలా లెక్కలు చూసుంకుంటున్నారు గానీ ఆయనకు డబ్బు చెల్లించాలి కద! పెద్దవారివలె ఆలోచన చెప్పే స్థితికి 4 సంవత్సరాల బాలుడెలా ఎదిగాడు? అని ఆశ్చర్యపడ్డాము.

డాక్టరు బాగుచేస్తున్నాడని, చాలా ఆనందంగా సపోర్టు చేస్తున్నాడని తలంచాము. అనుకోని రీతిగా అమ్మమ్మ ఎలెన్ కొంత డబ్బు పంపి ఖర్చులకు వాడుకోమనుట దేవుని ద్వారా పొందిన సహాయమని నమ్మాము. నేను పాస్టరుగా నుండుట వలన ఎందరో సహాయపడాలని చెక్కులు పంపేవారు. వంటగదిలో భోజనపు బల్లదగ్గర తోటివారిపట్ల మర్యాదగా మెలగాలని కోల్టన్‌తో చెప్పునపుడు అకస్మాత్తుగా "డాడీ, యేసు నాతో ఆ విషయము చెప్పారు. అందరితో మంచిగా మెలగాలన్నారు" అన్నాడు.

ఒకరోజు మా సంఘంలో ఒక వ్యక్తి చనిపోయారు. భూస్థాపన చేయాలని నా భార్యతో సంప్రదించసాగాను. కోల్టన్ మా మాటలన్నీ వింటున్నాడు. చనిపోయిన వ్యక్తి మా చర్చికి క్రమంగా వచ్చేవాడు కాదు గాని మా చర్చికి వచ్చేవారికి సన్నిహితుడు. డాడీ, భూస్థాపన అనగా ఏమి? అని అడిగాడు. ఎవరైనా చనిపోతే పాతిపెట్టేముందు కుటుంబము, సన్నిహితులు గుడ్‌బై చెప్తారు. ఆ సందర్భమని వివరించాను. డాడీ, ఆ వ్యక్తి క్రీస్తును రక్షకునిగా హృదయంలో స్వీకరించాడా? అని ప్రశ్నించాడు. నా కంతగా తెలియదు బాబూ అని జవాబివ్వగానే చాలా కోపంగా ముఖం పెట్టి "అయితే డాడీ, పరలోకంలో ప్రవేశించాలంటే తప్పక దేవున్ని గురించి తెలుసుకొని వుండాలి అని కోపంగా చెప్పగా, తప్పక ప్రభుని తెలుసుకొని వుంటాడులే అనగానే సరేనని నెమ్మది పొందాడు.

కోల్టన్ ఆపరేసన్ జరిగిన సమయానికి అతని వయస్సు 3 సంవత్సరాల 10 నెలలు. ఆ తర్వాత 4 నెలలకు బంధువుల యింటికి కారులో వెళ్ళుచుండగా యేసు తన ఒడిలో కూర్చోబెట్టుకున్నాడన్న కబుర్లు చెప్పుట కారంభించాడు. నేను తీరిగ్గా కోల్టన్‌తో యేసు ఆ పసిబిడ్డతో ఏమి చెప్పాడో తెలుసుకోవాలన్ని తపన నాలో కల్గి తీరిగ్గా అడిగాను.

"కోల్టన్, యేసు నిన్ను ఒడిలో కూర్చోబెట్టుకొని ఏమైనా చెప్పారా?" అని అడిగాను. అవును డాడీ, నీకు తెలుసా? యేసుకు కజిన్ ఉన్నారని చెప్పాడు. ఆయనే యేసుకు బాప్తిస్మం కూడా యిచ్చారట తెలుసా? ఆయన చాలా నైస్‌గా ఉన్నారు అన్నాడు. నైస్‌గా ఉన్న వ్యక్తి జాన్ ద బాప్టిస్టు గారేనా అన్నాను. ఔనని తెల్పాడు. ఆ తర్వాత నా బాబు బొమ్మలతో ఆడుకుంటూ అకస్మాత్తుగా "యేసుకు గుఱ్ఱం కూడా ఉంది డాడీ" అన్నాడు.

ఇంద్ర ధనస్సున్న గుఱ్ఱముందని తెల్పాడు. దానితో ఆడుకోవాలనుకున్నాను. చాలా రంగులున్నాయి. నేను ఆలోచనలో పడ్డాను. చనిపోయే ముందు కొందరికి పరలోక దర్శనాలు వస్తాయి కద! కోల్టన్‌కు తప్పక దూతలు, యేసు, రంగులు యివన్నీ నిజంగా కన్పించాయని అర్థమయింది. వెంటనే ఫోనులో నా భార్యకు చెప్పాను. ఆ తర్వాత బాబూ, యేసును గూర్చి మరి కొన్ని ప్రశ్నలు వేయనా? యేసు ఎలా ఉంటారు కోల్టన్. యేసుకు కొన్ని గుర్తులుంటాయి. ఆయన జుట్టురంగు మట్టిరంగు బ్రౌన్‌గా ఉంది. ముఖంపై జుట్టుంది. గడ్డం అనుమాట బదులు ఈ రీతిగా వర్ణించాడు. ఆయన కళ్ళు చాలా అందంగా ఉంటాయి డాడీ అన్నాడు. మైకంలోనున్నట్లు మధుర జ్ఞాపకాలున్నట్లుగా కన్పించాడు.

ఆయన బట్టలు ఎలా ఉన్నాయి? ఆయనపైన ఉదారంగు వస్త్రాలున్నాయి. ఆయన వస్త్రాలు చాలా తెల్లగా ఉన్నాయి. అక్కడక్కడ ఉదారంగు కూడా ఉంది. ఎడమ భుజము నుండి శరీరం మీదగా కుడి భాగం వరకు వస్త్రాలున్నాయని చూపాడు. డాడీ, నీకు తెలుసా, యేసు వస్త్రాలు ప్రత్యేకంగా ఉన్నాయి. తెలుపు, ఉదారంగు గల వస్త్రాలు యేసు మాత్రమే ధరించాడు అని తెల్పాడు. నేను పాస్టరుగా పనిచేస్తున్నందున బైబిలు భాగాలు కాస్త అర్థవంతంగా గ్రహించగలను గనుక రాజులు మాత్రమే ఉదారంగు వస్త్రాలు ధరించగలరని తలంచాను. మార్కు సువార్తలో నున్న వాక్య భాగం జ్ఞాపకం వచ్చింది.

ఏ వ్యక్తి అంత తెల్లగా తెలుపు చేయలేనంత తెలుపు వస్త్రాలు ధరించగలరని ఉంది. ఇక కోల్టన్ చెప్పిన వివరాలలో తలపై బంగారు వస్తువు వుంది అని చెప్తూచూ ఆ చిన్నారి చేతిని తలపై గుండ్రంగా త్రిప్పి చూపించాడు. బాబూ, అది కిరీటమా? అని అడిగాను. ఆ కిరీటంలో వజ్రాలున్నాయి. గులాబి రంగుగా కన్పించిందన్నాడు. డాడీ, యేసు దగ్గర మార్కర్లు ఉన్నాయన్నాడు. నాకు కాస్త అర్థంకాలేదు. సరిగ్గా అతని వివరాలన్నీ దానియేలులో, ప్రకటనలో నున్న వర్ణనగా తెలుస్తుంది. క్రీస్తు మనిషిగా వచ్చారు. క్రీస్తు తిరిగి పరలోకానికి వెళ్ళినప్పుడు మనిషిగానే వెళ్ళాడు. సండేస్కూల్లో చెప్పిన వివరాలు గ్రహించేంత పెద్దవాడు కాదు కదా! కోల్టన్ అన్న మాటలు ఎలా సాధ్యము?

బాబూ, యేసుకు మార్కర్స్ ఉన్నాయన్నావు కదా! వివరంగా చెప్పగలవా? అవి ఎర్రగా ఉన్నాయి అన్నాడు. అవి ఎక్కడెక్కడ వున్నాయో చెప్పగలవా? ఏ మాత్రము జాప్యం చేయకుండా వెంటనే కుడిచెయ్యి పైకి చాపి ఎడమ చేతిలో

పామ్ మధ్యలో గుర్తు చూపాడు. అట్లే ఎడమ చేయి ఎత్తిపట్టి కుడిచేయి పామ్ మధ్యలో గుర్తు చూపాడు. చివరకు వంగి కాళ్ళు రెండి చేర్చి అక్కడ మార్కర్ ఉందన్నాడు.

నా చిన్నబాబు ఆ వయస్సులో సిలువ దృశ్యము, గుర్తులు గతంలో చూచాడంటే నేను నమ్మలేను. కాథలిక్ పిల్లలకు కొంచెము తెలిసియుండవచ్చు కానీ అందరికీ ముఖ్యంగా క్రీస్తు మరణం గూర్చి తెలియకపోవచ్చు. క్రీస్తు పొందిన గాయాలు ఎరుపు గుర్తుల స్థానాన్ని చక్కగా వివరించాడు.


మరొక రోజు కోల్టన్ ఒంటరిగా నాతో నుండగా మరలా ప్రశ్నించాను. "కోల్టన్, పరలోకంలో నీవేమేమి చేసావో చెప్పగలవా? వెంటనే యింటిపని (**Home-work**) చేసానన్నాడు. యేసు నా టీచరుగా నున్నాడు అన్నాడు. డాడీ, నాలాగా చాలా మంది చిన్న పిల్లలు కూడా వున్నారు. ఆయన నాకు పని అప్పగించారు అని తెల్పాడు. నా బాబు కలిసిన పిల్లల పేర్లు కూడా తెల్పాడు. నాకు నా భార్యకు వారిని గూర్చి తెలియదు. పరలోకంలో వ్యక్తులు ఎట్లుంటారు? అని అడిగాను. డాడీ, అందరికీ రెక్కలుంటాయి అని చెప్పాడు. నా రెక్కలు అంత పెద్దవిగా లేవు అన్నాడు. నీవు పరలోకంలో నడిచావా లేదా ఎగిరావా అని అడిగాను. యేసుకు రెక్కలు లేవు గాని అందరూ రెక్కలతో ఎగిరి అన్ని ప్రాంతాలు తిరగగలరు. యేసు ఎలివేటరు వలె కదులుతూ ఉంటారు.

**అపొస్తలు 1:9-11 "క్రీస్తు పరలోకమునక ఆరోహణమైనప్పుడు క్రీస్తు అట్లే చలించారని గ్రహించాను".** డాడీ అందరూ దేవదూతలవలె కన్పించారు అన్నాడు.

**మత్తయి 28:3 "దూత స్వరూపము మెరుపువలె ఉండెను. వస్త్రము హిమము కంటే తెల్లగా నుండెను".**

**ప్రకటన 10:1 "వేరొక దూత పరలోకము నుండి దిగివచ్చుట చూచితిని. ఆయన మేఘము ధరించు కొని యుండెను. ఆయన శిరస్సు మీద ఇంద్రధనస్సు వుండెను".**

మరొకసారి ఒక ప్రత్యేక వ్యక్తిని చూచానన్నాడు. అతనికి పసుపు రంగు అక్కడక్కడ కన్పించింది. ఎడమ భుజము నుండి కుడి తొడ భాగం వరకు చూపాడు. తెల్లగా అక్కడక్కడ కన్పించింది. భుజాల నుండి కాళ్ళ పాదాల వరకు చూపాడు. ఈ వర్ణనను బట్టి దానియేలును గూర్చి చెప్పినట్లు గ్రహించాను.



**దానియేలు 10:4-6 "నడుమున బంగారు నడికట్టు కట్టుకొని యుండెను. అతని శరీరము రక్తవర్ణపు రాతి వంటిది. అతని ముఖము మెరుపువలె నుండెను. అతని కన్నులు జ్వాలా మయమైన దీపము వలెను, భుజము పాదములు తళతళలాడు యిత్తడిని పోలియుండెను.**

పరలోకంలో వున్న వారికి దూతలకున్న రంగుకాక విభిన్నమైన రంగు గలవారిగా నున్నారన్నాడు. ఎన్నో పనులు చేసానని చెప్పావు కద! ఎంత సమయము నీవు పరలోకంలో గడిపావు? అని అడిగాను. నా కళ్ళల్లోకి సూటిగా చూచి కేవలమ 3 నిమిషాలు మాత్రమే అని తెల్పాడు. దేవుని దృష్టిలో కాలాలు సమయాలు ఆయన ఆధీనంలో నుంటాయి. గనుక ఒక్కరోజు వేయి సంవత్సరములు గాను 1000 సంవత్సరములు ఒకరోజుగా మారగలవు. నిజానికి నా కుమారునికి ఆపరేషన్ జరిగింది. జనరల్‌గా మత్తు యిచ్చారు. అతను మరణించలేదు. చిన్న వాడిని ప్రశ్నలతో వేధించ దలచలేదు.

మనుష్యులు మరణిస్తే పరలోకం వెళ్తారన్నావు కద నేను కొంచెమే మరణించానన్నాడు. అతని గుండె ఆగిన వివరాలు మెడికల్ రికార్డులో మాత్రం లేదు.

**2 కొరింథి 12:2-4 "పరదైసులోనికి కొనిపోబడెను. శరీరముతో లేదా నాకు తెలియదు దేవునికే తెలియును".**

**ప్రకటన 4:1-4 "పరలోకంలో సింహాసనంలో 24 మంది పెద్దలు తెల్లని వస్త్రములు ధరించుకొని తలల మీద సువర్ణ కిరీటములు పెట్టుకున్నవారై కూర్చుండిరి".**

ఇంద్రధనస్సు సింహాసనము మీద ఆవరించియుండెను. ఈ వివరాలలో కొన్ని నా కుమారుడు తెల్పినవే. డాడీ, ఆస్పత్రిలో మీ కొరకు నేను అరిచాను గుర్తుందా? అప్పుడే నేను లేచాను. అప్పుడే యేసు నా కొరకు వచ్చారు. ఆ సమయంలో డాడీ, నీవు ప్రార్థిస్తున్నావు. నీ ప్రార్థనలు వినాలని ఆయన వెళు ళ్ళచుండగా నేను అరచాను. నిజానికి నేనే దేవునితో పోరాడి "ఎందుకీ స్థితి పాస్టరుగా

నాకిచ్చావు? అని దు:ఖంతో అరిచి ప్రార్థించాను. అయ్యా, నీ దయ ఎలా పొందాలి? అని ప్రార్థించాను.

నా బాబు చెపిపన విషయాలను బట్టి నా దేవుడు నా ప్రార్థనలు విన్నాడని నమ్మి సంతోషించాను. డాడీ, నర్సులు నన్ను తీసుకొని వెళ్ళనీయకు అని అరిచిన సమయం అదే. నేను నా బాబును ఆదరించలేని అసహాయ సమయంలో నా ప్రభువు ఆయన తన ఒడిలో ఉంచుకున్నారని తెలిసింది. కాలము గడిచిపోతూనే ఉంది.

అకస్మాత్తుగా నా కుమారుడు నన్ను ప్రశ్నించాడు. "డాడీ, పాప్ అనే పేరున్న తాతయ్య నీకున్నారు కదా! అని అడిగాడు. ఔనన్నాను. ఆయన చాలా మంచివాడు మీ అమ్మనాన్నగారా? మీ నాన్నగారి నాన్నగారా? అని అడిగాడు. మా అమ్మ నాన్నగారు అని తెల్పాను. నా చిన్నప్పుడే చనిపోయారు అని తెల్పాను. నిజానికి పొలాలగుండా కారులో ప్రయాణం చేస్తున్న సమయంలో మా సంభాషణ సాగింది. మెల్లగా అడిగాను.

సరే నీవు చూచిన తాతగారెట్లున్నారు బాబూ? డాడీ, "ఆయనకు పెద్ద రెక్కలున్నాయి" అన్నాడు. తాతగారు తెల్లని బట్టలు వేసుకున్నారు. ఇక్కడ నీలిరంగు వుంది. నేను తగం గూర్చి చెప్పాను. చిన్నప్పుడు తాత మామ్మ ఎలెన్‌లో పొలాల్లో నేను ఆడుకొనేవాడిని. అమ్మ నాన్నను ఆస్పత్రికి తీసుకొని వెళ్ళవలసి వచ్చేది. నేను తాతగారి ఊరిలో కుందేళ్ళను వెంటాడే వాడిని. వారి కుక్క కూడా ఉండేది. యీ కథలన్నీ తాత పరలోకంలో కోల్టన్‌తో చెప్పాడట.

ఆ కుక్క పేరు చార్లి బ్రౌవున్. ఒక కన్ను నీలిరంగు, మరొకటి బ్రౌన్ రంగుతో ఉండేది. అలాంటి కుక్క దొరుకుతుందా? తాత 61 సంవత్సరాల వయస్సులో కారు ప్రమాదంలో మరణించాడు. మా మామ్మ చాలా దు:ఖ పడింది. గతంలో చర్చికి అప్పుడప్పుడు వెళ్ళేవాడు. అమ్మమ్మ ఎప్పుడూ ఏడుస్తూ ఉంటుంటే నేను అడిగాను. తాత పరలోకానికి వెళ్ళారో లేదో అని బాధపడేది. ఆయన మరణానికి 2 రోజుల ముందు ఒక ప్రార్థనకు వెళ్ళాడు. మాకు హార్బర్టు అనే అంకుల్ ఉండేవాడు. చాలా మాటకారి. మంచి విశ్వాసి. ప్రసంగీకుడు. క్రీస్తును అంగీకరించిన వారెవరైనా వున్నారా అని అడుగగానే తాతయ్య పాప్ చేయి ఎత్తారట. ఈ మారుమనస్సు స్థితిని గూర్చి మామ్మ ఎలిన్‌కు 28 సంవత్సరాల తర్వాత తెలిసిందట.

కోల్టన్ చెప్పిన వివరాలు మా మామ్మతో చెప్పగానే ఎంతో ఆనందపడింది. వెంటనే వచ్చింది. ఈ లోకంలో జరిగినవి పరలోకంలో గుర్తుగా తెలుసుకొని ఉండుట, కొన్ని తరాల తర్వాత పసివాడితో ముత్తాత కలిసి పరలోకంలో వివరాలు తెల్పుట చాలా ఆశ్చర్యం కల్గించింది.

మీ నాన్న పాస్టరు ఎలా అయ్యారో చెప్పారా? అని మామ్మ అడిగింది. మా డాడీ పాస్టరు కావాలని యేసు కోరాడట. డాడీ వెంటనే అంగీకరించారట. ఈ విషయము యేసు చెప్పారని చిన్న కోల్టన్ చెప్పాడు. నిజానికి అప్పట్లో నేను కేవలము 13 సంవత్సరాల వయస్సున్నప్పుడు వేసవిలో ఉజ్జీవ సభలకు వెళ్ళాను. ఆర్ విల్లె బుచ్చార్ దైవవాక్యం అందించారు. ప్రపంచంలో ప్రతి వ్యక్తిని ఆయన సేవకు ఎలా పిలుస్తారో వివరించారు.

150 మంచి బాలురతో మాట్లాడిన ఉత్సాహకరమైన ప్రసంగ ఫలితంగా టాడ్ నా సేవకు నీవు రావాలి అన్న పిలుపు విని నేను అంగీకరించాను. ఆ రాత్రి మా అమ్మతో మాత్రమే నేను పాస్టరవుతానన్నాను. ఈ విషయం నాక మా అమ్మకు దేవునికి తప్ప ఎవరికీ తెలియదు. ఆ రోజు నా చిన్నారి కోల్టన్ చెప్పగా విని ఆశ్చర్యపడ్డాను. ఎన్నోసార్లు నీవు చూచిన యేసు ఎలా ఉంటారు? అని చాలా ఫొటోలు చూపించి అడిగితే కాదని తల ఊపేవాడు.

ఒకసారి సొంజా, నా భార్య వంటగదిలో పనిలో ఉండగా కోల్టన్ దగ్గరకు వెళ్ళి అమ్మా నాకు యిద్దరు సిస్టర్స్ ఉన్నారు అన్నాడు. ఒక చెల్లి నీకడుపులో చనిపోయింది కదూ! ఔనా? అని అడిగాడు. నీ కెవరు చెప్పారు కోల్టన్ అని అడిగింది. ఎవరో కాదు నా చెల్లి స్వయంగా చెప్పిందన్నాడు.

నా భార్య దు:ఖంతో చాలా కలవరంపడింది. నా చెల్లి బాగుందమ్మా. యేసు తండ్రి ఆమెను పెంచుకుంటున్నారు. ఆమె నాకన్నా చిన్నది. నల్లని జుట్టుంది అని చెప్పాడు. దు:ఖం ఆనందం కలిసి నా భార్య కాస్తకుదుట పడింది. ఆమెకు పేరుందా? అని అడిగింది. నీవు పెట్టలేదుగా! ఆ పాప ఆడపిల్ల అని కూడా నాకు తెలియదు అని చెప్పింది. ఒకసారి నేను నా బాబును ప్రశ్నించాను. నీవు దేవుని సింహాసనాన్ని చూచావా? రాజులు మాత్రమే కూర్చుంటారు. సొలోమోను రాజు కూర్చున్న పటం చూడు గుర్తుకు వచ్చిందా? ఔను డాడీ చూచాను అన్నాడు.

చాలా చాలా  పెద్దగా ఉంది డాడీ. అయన మనల్ని చాలా చాలా ప్రేమిస్తున్నారు డాడీ అన్నాడు. యేసుతండ్రి పెద్ద కుర్చీలో కూర్చున్నారు. యేసు కుడివైపున వున్న కుర్చీలో నున్నారు. రెండవ ప్రక్క ఎవరున్నారు? అని అడిగాను. గాబ్రియేలు దూత ఉన్నారు డాడీ. గాబ్రియేలు దూత యెహాను జన్మము, క్రీస్తు జన్మము తెలిపిన చరిత్ర ఉంది కద! పాప్ తాతగారు ఎక్కడ కూర్చున్నారు కోల్టన్ అని అడిగాను. పరిశుద్ధాత్మ దేవుని దగ్గర కూర్చున్నారని తెల్పాడు.

మొదటిగా నా దగ్గరకు తాతగారు వచ్చి టాడ్ మీ నాన్నే కదా! అని అడిగారు. ఔనన్నాను. మీ నాన్న నా మనువడు అని చెప్పాడు అని తెల్పాడు. అంతేకాదు పరలోకంలో చీకటి కన్పించదు డాడీ. దేవుడు, యేసు ఆ ప్రాంతాన్ని వెలుగుతో నింపుతారు కద!

**ప్రకటన 21:23 "ఆ పట్టణములో ప్రకాశించుటకై సూర్యుడైనను, చంద్రుడైనను దానికక్కరలేదు. దేవుని మహిమయే దానిలో ప్రకాశించుచేన్నది. గొర్రెపిల్లయే దానికి దీపం".**

**లూకా 1:15 "దేవుని సన్నిధి నుండి వచ్చానని గాబ్రియేలు తెల్పాడు".**

బాబూ పరలోకంలో నీ వెక్కడ కూర్చున్నావు? అని అడుగగా నాకు యేసు ఒక చిన్నకుర్చీ ఉంచారని తెల్పాడు. దేవుడు మూడు రూపాల్లో ఉంటారని తెలుసా డాడీ? నాకు తెలుసుననుకుంటున్నాను అని ఆశ్చర్యంగా జవాబిచ్చాను. నేను పరిశుద్ధాత్మ దేవున్ని ప్రక్కన్న కూర్చుని మీ కోసం ప్రార్థించాను. నీకు పరిశు ద్ధాత్మ కావాలి గనుక నీ కోసం ప్రార్థించాను డాడీ అని చెప్పాడు.


**"Heaven is for real"** ఒక చిన్న 4 సంవత్సరాల వయస్సు గల బాలుడు గొప్ప బైబిలు సత్యాలను గూర్చిన సాక్ష్యము, పరలోకం దర్శించి అద్భుతంగా ఆశ్చర్యపర్చే రీతిగా పాస్టరు తండ్రితో తల్లితో వివరించిన వాస్తవ వివరాలు చదువరులలో పరలోకరాజ్య కాంక్ష, నిత్యత్వం గూర్చిన నిరీక్షణ కల్గించి, భక్తి జీవితాన్ని పదునుపెట్టి మండే ఆత్మతో వెలిగిస్తుంది. అందరమూ ప్రభువు కొరకై నిరీక్షిద్దాము. ప్రియ నేస్తమా, ప్రశస్తమైన, ప్రశాంతమైన రాజ వంశంలో, రాజు కుటుంబంలో జీవిద్దాం. రారాజుకై ఎదురుచూద్దాం. అత్యున్నత సింహాసనంపై ఆసీనుడై ప్రతి వ్యక్తిని చూస్తున్న దేవుడు నీ కోసం, నా కోసం కనిపెడ్తున్నారు. ప్రతి

క్షణం కునుకక, నిద్రపోక కాపాడు దేవుడు మనకున్నాడు. కోల్టన్ జీవితం మనకు ఆత్మీయంగా కనువిప్పు కల్గిస్తుందని నా దృఢ విశ్వాసం. ప్రభువు మనలను దీవించును గాక. ప్రభుయేసూ రమ్ము. ఆమెన్.

దయతో వెబ్‌సైట్ **www.heaven is for real.net** దర్శించండి. వీడియో వీక్షించండి. ఆత్మీయ మేలు పొందండి. **heaven is for real** పుస్తకాన్ని **Todd Burpo with Lynn Vincent** రచించారు. ఆ పుస్తకం ఇంగ్లీషులో పూర్తిగా చదివి దీవెనలు పొందండి.

◆◆◆

# బెన్, నాణ్యమైన హస్తాల నేర్పు దేవుని కూర్పు



**డా॥ బెన్ కార్సన్ నాణ్యమైన హస్తాల నేర్పు దేవుని కూర్పు వివరాలన్నీ ప్రతి వ్యక్తి తనలో దేవుడు గుప్తంగా దాచిన వరాలను, నేర్పును దేవుని హస్తం వెలికి తీసి అనేకులకు మాదిరిగా మీరు జీవించాలని నా నిరంతర ప్రార్థన.**

**- రచయిత.**

అమెరికాలో జాన్ హాప్‌కిన్సు ఆస్పత్రిలో ఉద్యోగి డాక్టరు బెంజమిన్ కార్సన్ ప్రముఖుడిగా ప్రపంచ వార్తలలో సంచలనం కల్గించిన గొప్పవ్యక్తి. అమెరికాలోని ప్రముఖ వార్తా ఛానళ్ళలో అనేకులు వీరి చరిత్రను సాధించిన ఘన విజయాల్ని తిలకించారు. అనేక వార్తాపత్రికలు వీరి జీవిత చరిత్రను ప్రచురించాయి. వీరి ఆశయాల సూత్రం THINK BIG (గొప్పగా ఆలోచించు) నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచింది.

మన సృష్టికర్త అయిన దేవుడు ప్రపంచంలో తన ప్రజలనుగా పరిశుద్ధ జనముగా, దేవుడు గల జనముగా, భాగ్యవంతులైన జనముగా, మహోన్నతుని జనముగా రూపొందించాలని గర్భంలో పిండముగా నున్నపుడే ప్రత్యేక ఉద్దేశ్యంతో పిలిచి, మలచెడివాడు ఆ సర్వశక్తిమంతుడే. ప్రతి క్రైస్తవ కుటుంబాన్ని రక్షణ పొందిన ఇల్లుగా, యేసును చేర్చుకొనే ఇల్లుగా, దేవుడు నడిపించేందుకు వీలుగా ఉంచాలని, యేసు ఉన్న గృహం ఆశీర్వాదంగా ఉంటూ, ఆతిథ్యాన్నిస్తూ, ప్రార్థిస్తూ, ఆదరిస్తూ, సువార్తనిలయంగా ఉండాలని ఆదేశించాడు. దానికి మంచి ప్రార్థనాత్మగల తల్లులను లేపాడు.

సర్వోన్నతుడైన దేవుడు ఆత్మస్వరూపిగా, నిత్యుడగు తండ్రిగా అపరిమిత బుద్ధి జ్ఞాన సంపదలో దేవుని పరిపూర్ణ పరిశుద్ధతలో డా॥ బెన్ తల్లి సోన్యాకు, అన్నదమ్ములకు సదా తోడై వుండి నడిపించారు.

1987 సెప్టెంబరు 5వ తేది జాన్ హాప్‌కిన్స్ ఆస్పత్రి చరిత్రలో ప్రాముఖ్యమైన రోజు. ఏడు నెలల వయస్సున్న సియామీస్ కవలలను వేరు చేసే ఓ అరుదైన ఆపరేషన్ విజయవంతంగా చేశారు. ఆ పిల్లలిద్దరూ బ్రతికారు. ఈ ఘనత డాక్టరు బెన్, వారి బృందానిది. వీరు మరపురాని వ్యక్తులుగా చరిత్రకెక్కారు. 70 మంది డాక్టర్ల అవిరామ కృషి, అకుంఠిత దీక్ష, అమోఘ జ్ఞానసంపద గల డాక్టర్లలో మణిపూస డాక్టర్ బెన్ 22 సుదీర్ఘ గంటలు నిలబడి ఆపరేషను పూర్తిచేసి ఘనవిజయాన్ని సాధించారు.

వైద్యరంగంలో అద్భుతాలు చేయగల నేర్పు, ఓర్పుగల హస్తాలు గల బెన్ – నరాల చికిత్సా నిపుణులు.

మెదడులో కణితిలు తీయు నేర్పరి. 38 సంవత్సరాల వయస్సులోనే పిల్లల వైద్యనిపుణునిగా రాణించాడు. తను లెక్కించలేని క్లిష్టపరిస్థితులెదుర్కొంటున్నా రోగులను ఆప్యాయతతో పలకరించి, ప్రభువును ప్రార్థించి, ఎందరికో జీవం పోస్తున్న డాక్టరు బెన్ గొప్ప విశ్వాసి. ఆపరేషన్లలో దిట్టగా పేరుగాంచాడు. బెన్ జ్ఞానవంతుడగుటకు కారణము, బాల్యంలో దేవునియందు భయభక్తులు కలిగియుండుటే! సామె. 9:10 యెహోవాయందు భయభక్తులు కల్గియుండుటయే జ్ఞానమునకు మూలము.

పేదకుటుంబంలో జన్మించి బాల్యంలో తండ్రి ప్రేమకరువై, తోటివారి అవహేళనతో, కడుపునిండా తిండి, నివసించేందుకు ఇల్లు, కట్టుకోవడానికి సరియైన బట్టలు లేక మానసిక వేదనను గుండెల్లో దాచుకున్నాడు. సామాన్యమైన స్థితినుండి అసమానమైన స్థితికి అధిరోహించిన యోసేపు కలలు ఎలా నెరవేరాయో అలాగే బెన్ తన ఎనిమిదో ఏటనే ప్రభువును నమ్మి బాప్తిస్మం ద్వారా సాక్ష్యమిచ్చాడు. డాక్టరు కావాలనే తన కోరికను ఆ ప్రభువు కరుణించి చేయిపట్టి నడిపించాడు.

'అన్నిచోట్లా దేవుడు ఉండలేక అమ్మను తన ప్రతిరూపంగా ఇచ్చాడు' అని అంటారు. ఈ మాట బెన్ విషయంలో అక్షరాలా నిజం. బెన్ తల్లి సోన్యా కరుణగల హృదయం గలది. గుండెనిబ్బరం గల తల్లి.

బెన్ జీవిత గాథ మనకు ఎంతో ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని కలిగిస్తుందనటంలో ఎలాంటి సందేహము లేదు. సామెతలు 1:8. 'నీ తల్లి చెప్పు బోధను త్రోసివేయకుము'. బెన్ తల్లిని గౌరవించాడు. పరమ కుమ్మరి ఆ ప్రభువు చేతిలో తనను తాను ఉంచుకుంటూ, "ఈ మట్టిపాత్రను ఘనమైన పాత్రగా సాక్షిగా ఉండే పాత్రగా సరిచేసి వాడుకో ప్రభూ" అనే బెన్ ప్రార్థనా ఫలితమే చరిత్ర ప్రసిద్ధిగాంచిన అతని ఘనజీవితం. దైవప్రేమ, విశ్వాసం, అవిరళకృషి, అసాధ్యాలను సయితం సుసాధ్యాలను చేసాయి. సున్నిత మనస్కుడు, నిరాడంబర జీవి డాక్టర్ బెన్. నవ చైతన్యంతో, నవ్య మార్గాలలో, సృజనాత్మక శక్తి గల నేర్పు తన ఆదర్శన్నంతా ఓ చిన్నమాటలో ఇమిడ్చి చెప్పారు.



**THINK BIG** అంటే గొప్పగా ఆలోచించు. ఈ మాట ప్రతి ఇంగ్లీషు అక్షరానికి ఓ ప్రత్యేక అర్థాన్ని చెప్పాడు. గొప్ప ఐశ్వర్యముకంటే మంచిపేరు కోరదగినది అని డాక్టర్ బెన్ నమ్మాడు. 1 కొరింథీ 12:9 లోని అద్భుత కార్యాలు చేయుశక్తి దేవుని వరముగా స్వీకరించాడు.

**T - TALENT = ప్రతిభ లేదా తలాంతు.**

ప్రతివ్యక్తిలో దేవుడిచ్చిన ప్రత్యేక తలాంతు తప్పక దాగి ఉంటుంది. దానిని అభివృద్ధి చేసుకొని నీ భవిష్యత్తుకోసం ఉపయోగించాలి. ఏ వృత్తి చేపట్టదలచావో దాని గురి చూచి పరుగెత్తి, గమ్యం చేరుకోవాలి. దేవుడిచ్చిన విలువైన తలాంతనే సంపదను పిచ్చిగా ఆటలాడుకోవడానికి వినియోగించడం సబబు కాదు.

**సామెతలు 21:5 శ్రద్ధగలవాని యోచనలు లాభకరములు.**

T - TIME = కాలము సామెతలు 31 : 25. రాబోయే కాలము గురించి నిర్భయంగా ఉండడం, కాలము ప్రాముఖ్యత తెలుసుకొని, ప్రతి పనికి నీవు సకాలములో హాజరయితే అందరూ నిన్ను తప్పక నమ్ముతారు. నీ నమ్మకత్వాన్ని నిజాయితీని నిరూపించుకో. కాలము విలువైనది. వృధా చేయరాదు. కాలము డబ్బుతో సమానము. కాలము కృషితో కూడినది, ప్రయాసతో కూడినది. కాలము వ్యయము చేయుట కూడా తలాంతులను వాడుటయే. కాలాన్ని సద్వినియోగం చేసుకోవటం గొప్ప తలాంతు. దాన్ని దేవుడే నేర్పుతాడు. అయితే కొందరే నేర్చుకుంటారు.

H = HOPE = నిరీక్షణ. హెబ్రీ 1:1, 1 విశ్వాసమన్నది నిరీక్షింపబడు వాటి యొక్క నిజ స్వరూపము. నిరాశావాదంతో జీవిస్తూ, ముఖమంతా చిన్నబుచ్చుకొని, ఏదో కీడు జరగబోతోందని ఊహించి కాలయాపన చేయకు. ఆశావాదంతో గొప్ప విషయాలు నా ముందున్నాయి. అవి కనిపెట్టి అందుకోవాలి అనే నిరీక్షణ కల్గి వుండు.

**కీర్తన 4 : 1. దేవుడే నా నీతికి ఆధారము.**

**సామెతలు 3:33. నీతిమంతుల నివాసస్థలమును ఆయన ఆశీర్వదించును.**

H = HONESTY = నిజాయితీ.

నీవేదైనా అవినీతికరమైన పనులు చేసి ఉంటే దానిని దాచడానికి మరొక తప్పు చేయవలసి వుంటుంది. ఇక నీ జీవితమంతా అస్తవ్యస్తంగా తయారైపోతుంది. అబద్ధాలు చెప్పడం కూడా విషమ పరిణామాలకు దారితీస్తుంది. నిజాయితీగా సత్యము పలుకుటలో నీ జీవితం చాలా స్పష్టంగా తేటగా అద్భుతంగా, అందంగా గడిపే అవకాశమిస్తుంది.

I = INSIGHT = దూరదృష్టి లేదా అంతఃదృష్టి.

సామెతలు 6:6 చీమలు అధిపతి లేకపోయినా, కోతకాలమందు ధాన్యము కూర్చుకొనును. నీవు చేరవలసిన గమ్యము గతములో చేరిన ప్రముఖుల అనుభవాలను అనుకరించు, వారు చెప్పింది విను, నేర్చుకో. వారి పొరపాట్లు తిరిగి చేయక, వాటిని సరిదిద్దుకొని, జాగ్రత్తగా మసలుకో. పరిశుద్ధ గ్రంథ పఠనాన్ని జీవితంలో ఒక ముఖ్య బాధ్యతగా ఎంచుకో. అదే నీకు సరియైన జీవిత అవగాహనను కల్గిస్తుంది.

N = NICE =చక్కగా ఉండు.

ప్రతివారితో సౌమ్యంగా మసలుతూ నీవు ప్రతివ్యక్తినీ ఆదరంగా గౌరవిస్తే వారు ప్రతిగా నిన్ను గౌరవిస్తారని తెలుసుకో. సామెతలు 12 : 20.

సమాధానపరచుటకై ఆలోచన చెప్పువారు సంతోషభరితులగుదురు. నీవు యితరులతో చిన్నబుద్ధితో అసభ్యతతో ప్రవర్తిస్తే ఎదుర్కొనే పరిణామాలకన్న ప్రేమతో సఖ్యంగా సహజీవనం చేయగల్గినచో ఆత్మసంతృప్తి కల్గుతుంది. ఒత్తిడి చాల స్వల్పము. దయతో మెలగాలి. స్నేహభావాన్ని అలవరచుకోవాలి. సహకారిగా

నిలవాలి. దీనికై శక్తి ప్రయోగం తక్కువగా నుండి, మానసిక ఒత్తిడికి నిరాశకు దూరము కాగలవు.

K = KNOWLEDGE = జ్ఞానము లేదా జ్ఞానార్జన.

సామెతలు 11 : 30. నీతిమంతులు ఇచ్చు ఫలము జీవవృక్షము. స్వతంత్ర జీవనానికి జ్ఞానమే తాళపుచెవి. యెహోవాయందు భయభక్తులు కల్గియుండుట జ్ఞానమునకు మూలమని తెలిసికో. నీవు కనే అందమైన కలలకు ఆశయాలకు, నిరీక్షణకు, రూపాన్నిచ్చేది జ్ఞానమే. నీవు ప్రేమించే రంగంలో నీకు పోటీ ఎవరూ రారు, రాలేరు అన్నట్లుగా ఉన్నత శిఖరాలనధిరోహిస్తే, వెల కట్టలేని అమూల్యమైన అంతస్తులో గౌరవించబడతావు.

B = BOOKS = పుస్తకాలు లేదా పుస్తక పఠనము

కీర్తనలు 119:9. యౌవనస్థుల వాక్యమును బట్టి ప్రవర్తనను జాగ్రత్తగా చూడాలి. టీవీ చూస్తూ నేర్చుకోవడం, లెక్చర్లు వినడం కన్నా చురుకుగా విలువైన పుస్తకాలు చదవడం ఎంతగానో మేలు చేస్తుంది. చదువులలో ప్రతి అక్షరాన్ని కలిపి కూర్చి నేర్చుకోవాలి.

ఈ పదజాలమే నీలో తలంపులను కల్గించి ప్రాముఖ్యాంశాలను మెదడులో ముద్రించగలదు. యిదే జ్ఞాన సముపార్జన. పుస్తకాల ద్వారా అభ్యాసంగా నేర్చుకొనే నేర్పు బరువులెత్తే ఛాంపియన్ కృషితో సమానము. ఒక్కసారిగా 500 కేజీల బరువు నెవరూ ఎత్తలేరు. అతని కండరాలలో శక్తిని చిన్న బరువులతో ఆరంభించి, అభ్యాసము చేస్తూ, క్రీడాకారుడైన ఛాంపియన్ క్రమేపీ బరువు పెంచుతాడు. మానసిక పరిపక్వత పరిజ్ఞానం పెంపొందించుకొనుటలో మెళకువలు పాటించాలి. మానసికంగా విజ్ఞానులుగా నిలవాలంటే చదవడం చాల అవసరము. చదవడం వల్ల ఆలోచనాసరళిలో స్వచ్ఛమైన ఎదుగుదల కల్పించి, జీవితావగాహనలో మంచి నేర్పు కలుగుతుంది.

I = Indepth Learning = లోతైన జ్ఞానాన్ని నేర్చుకొనుట.

కీర్తనలు 119 : 66 ఆజ్ఞలు నమ్మితే మంచి వివేచన జ్ఞానము కల్గును. పరీక్ష వ్రాయుటకు ముందు ఒక నెలమాత్రమే చదవడం తాత్కాలిక జ్ఞానాన్నిస్తుంది. ప్రతి అంశాన్ని క్రమంగా క్షుణ్ణంగా అనుదినము నేర్చుకున్న జ్ఞానము జీవితంలో జీర్ణించుకుంటే నిలకడగా నీలోనే ఉంటుంది. మరపురాదు. తమ శక్తిని గురించి మంచి అవగాహన కల్గినవారుగా రాణిస్తారు. అంచెలంచెలుగా పై మెట్లు అధిరోహిస్తారు. కీర్తనలు 128 లోని ఆశీర్వాదాలు దేవుడిస్తారు. దేవునియందు భయభక్తులుగల వారికి ధన్యజీవితం దాచి ఉంచుతారు.

G = God = దేవుడు

సర్వ సంపదలు, జ్ఞానము దేవునియందే గుప్తమై వున్నాయి. దేవుడు తన రూపంలో ప్రతివ్యక్తిని ఒక ప్రత్యేక ఉద్దేశ్యముతో సృష్టించాడు. దేవుడు ఏమి కోరుకున్నారో గ్రహించి దేవునిపై ఆధారపడి నిత్యము దేవునితో సహవాసం చేస్తూ, ప్రార్థిస్తూ, వాక్యపఠనం చేస్తూ ఉండేవారే ప్రగతి సాధించగలరు.

ఎవరికెనా కష్టాలు బాధలు తప్పవు. తోడుగా నీడగా ఉండే దేవునికి ఎపుడూ దూరము కారాదు.

దేవుని హస్తానికి నీవు యిమిడిపోలేనంత పెద్దవాడివిగా ఎన్నడూ ఉండరాదు. దేవునికి శాశ్వతంగా ఏనాడూ దూరం కారాదు.



ఇదే డాక్టర్ బెన్ నేర్పించు THINK BIG గొప్పగా ఆలోచించు అనే విలువైన పాఠం. భక్తిపరుడై, భావయుక్తంగా వ్రాసిన బెన్ మాటలు నేటి భావి తరానికి ఆదర్శ సందేశం.

## 1. బెన్ బాల్యము, భక్తి :

బెన్ తల్లి సోన్యా, అన్న కర్టీస్. వీరు ముగ్గురు కడు పేదరికంలో జీవించారు. బెన్ బాల్యం చాలా అసంతృప్తితో గడిచింది. తల్లి ఒంటరి జీవితంలో యిద్దరు బిడ్డలను పెంచే బాధ్యతలో క్రొవ్వొత్తిలాగా కరిగిపోయింది.

"బాబూ, నాన్న యిక మనతో జీవించడానికి యిష్టంగా లేరు" అంది తల్లి. " ఎందకని?" కళ్ళనిండా నీరు ప్రవహించసాగిన బెన్ ప్రశ్నించాడు.

"నాన్నగారు నిన్ను అన్నయ్యను చాలా ప్రేమిస్తునారు కానీ అంతకు మించి మంచి పనులేమీ చేయలేదు. మనం వెళ్ళడం తప్పనిసరి." తల్లి దృఢంగా చెప్పిన మాటలర్థం చేసుకొనే వయస్సు కాదు. అపుడు బెన్ వయస్సు 8 సం॥లు మాత్రమే.

"అమ్మా నేనేమైనా చిరాకు కల్గించానా? నీవెందుకు వెళ్ళిపోతున్నావు? నాన్న నాకు కావాలి" అంటూ వెక్కిళ్ళు పెట్టి ఏడ్వసాగాడు బెన్. పిల్లలంటే నాన్న యిష్టపడేవాడు. తను కొంత సమయమే వారితో గడిపేవాడు. ఒళ్ళో కూర్చోబెట్టుకొని బెన్‌తో ఊసులెన్నో చెప్పి, ఆటలాడేవాడు. చేతివేళ్ళను కదలించి ఆడేవాడు. నాన్న వచ్చే సమయానికి తలుపు దగ్గర చేరి ఎదురుచూస్తూ, ఆయన కౌగిలిలో యిమిడి కేరింతలు కొడ్తూ ఆనందించిన బాల్యం జ్ఞప్తికి వచ్చి దుఃఖభారంలో కృంగిపోయేవాడు. తన అన్నయ్య 10 సం॥ల కర్టీస్, బెన్‌లు నాన్నను యిక చూడలేరన్న సత్యం పసిగుండెల్లో సన్నని కత్తిపోటుగా మిగిలింది. క్రమేపీ బెన్ గ్రహించిన సత్యం ఏమంటే వాళ్ళ నాన్నకు మరొక భార్య, పిల్లలున్న గృహముందని, అమ్మను మభ్యపెట్టి దొంగ జీవితాన్ని సాగించగా అమ్మ నిబ్బరంతో ఎదుర్కొని తన జీవితాన్ని మౌనంగా యిద్దరి బిడ్డలకై త్యాగం చేస్తూ భర్తకు దూరమయిందని తెలుసుకున్నాడు. త్రాగుబోతు, స్త్రీలోలుడైన భర్తను సహించి గుండెలనిండా ఉన్న బాధను బిడ్డలకు తెలియనీయక, తనలో దాచుకుని దైవాన్ని ఆశ్రయించి శ్రమించిన తల్లి పట్ల కుమారులిద్దరూ ప్రేమతో నిండిన మమతానురాగాన్ని జీవితాంతం గుండెల్లో దాచుకున్నారు. ముగ్గురు కలిసి కడు పేదరికం అనుభవించారు. అయినా ఎంతో శాంతి నిండిన తృప్తికరమైన బాల్యం గడిపారు. లోతైన బాధల్ని మరిచిపోవడం నేర్చుకున్నారు. తల్లి ఎప్పుడూ ఏ లోటు రానీయక ఎన్నోపనులు యిష్టంగా చేస్తూ "బెన్నీ,

మనమెప్పుడూ బాగానే ఉంటాం. అన్నీ సవ్యంగా దేవుడే సమకూరుస్తాడు!" ధైర్యంగల తల్లి మాటలు ఎంతో ధైర్యాన్ని నిబ్బరాన్ని కలిగించేవి. అబ్రహాం లింకను గారు చెప్పిన మాటలు బెన్ చెవిలో మారుమ్రోగుతూ వుండేవి. "నేనిప్పుడున్న స్థితికై నా తల్లికెంతో ఋణస్థుడను."

తల్లి దైవభక్తితో కన్నీటి ప్రార్థనా అనుభవం గలదై పట్టుదలగా విడువక చేసే ప్రార్థనలతో పాటు ఉపవాస దీక్షగలదై ఒంటరిగా సదా దైవాన్ని ఆరాధిస్తూ స్తుతిస్తూ సంఘంలో, కుటుంబంలో చేసే ప్రార్థన అంత విలువగలదై పిల్లలను ఉన్నత శిఖరాలనధిష్టించు కృపనిస్తుంది. బైబిలులో గొప్ప స్త్రీలు వారి పిల్లల ప్రగతికి వెన్నెముకగా నిలిచారని వారి పేర్లు లిఖించబడ్డాయి. సమూయేలు గొప్పతనం వెనుక అతని తల్లి హన్నా ఉంది. మోషే వెనుక అతని తల్లి యోకేబేదు ఉంది. సంసోను వెనుక అతని తల్లి. జాన్ వెస్లీ వెనుక ప్రార్థనా పరురాలైన అతని తల్లి ఉంది. నీకు నాకు జన్మనిచ్చిన తల్లి కన్నీరు కవిలెలో దాచబడి ఉంది. డా॥ బెన్ జీవిత ప్రగతి వెనుక తల్లి సోన్యా హస్తముంది. క్రీస్తును పెంచిన తల్లి మరియ. యేసు–మనుష్యుల దయలో దేవుని దయలో వర్ధిల్లేట్లు ఆయన్ను పెంచింది.

తల్లి సోన్యా బెన్ జీవితంలో ప్రథమపాత్ర నిర్వహించింది. ఆమె చెరగని నవ్వు, ధృఢమైన ఆశయాలు, మనోనిబ్బరం, అత్యంత ప్రతిభావంతునిగా ఎదిగేలా సహకరించాయి.

ఒకరోజు సోన్యా ఆవేశంలో ఊగిపోవడం బెన్ గమనించాడు. ఎందుకని అమ్మకు ఆగ్రహం కల్గిందో గ్రహిస్తే కేవలము నల్లజాతివాడైనందున అన్నయ్యను కాలేజీ చదవులకు ప్రోత్సహించక వృత్తి విద్య తీసుకోవలసినదిగా స్కూలు అధికారులు నిర్ణయించిన కాగితము చూచింది. చదువు లేకపోయినా తెలివిగల తల్లిగా పట్టుదలలో దిట్టగా, పనులలో నేర్పరిగా నున్న తల్లి సమస్యను గ్రహించి, ఆ కాగితము చేతపట్టి అదే అధికారులను సమీపించి అతి ధైర్యంతో "నా బిడ్డ తెల్లవారితోపాటు కాలేజీ చదువులే చదవాలి." దృఢనిశ్చయంతో కూడిన అభ్యర్ధనను విని అంతా ఆశ్చర్యపడ్డారు. ఏమి చెయ్యాలో ఎలా నిర్ణయించి సాగిపోవాలో తల్లికి తెలిసిన జ్ఞానాన్ని గమనించి బెన్ ఎప్పుడూ తల్లిని అభినందిస్తూ, ఆమెకున్న విలువైన వరాలన్నీ దేవుడు తనలో ఉంచాడని నమ్ముతాడు. తల్లి తరచుగా బిడ్డలతో చెప్పే అభయవాక్కులు వేదవాక్కులుగా బిడ్డలవలంబించారు. రోమా 8:28. దేవుని ప్రేమనుండి మనలనెవ్వరూ కదలించలేరు. డా॥ బెన్ తల్లి సోన్యా జ్ఞానముగల స్త్రీ సామె. 14, 1. జ్ఞానవంతురాలు తన ఇల్లు కట్టును అనే వాక్యాన్ని నిరూపించింది.

బెన్నీ "అపజయానికి మనము జన్మించలేదు. నీకేది కావాలన్నీ మన రక్షకుడైన యేసు ప్రభువు నీకు జవాబిచ్చి నిన్ను సంతోషపర్చగలరు నమ్ము". బాల్యంలో సరిగ్గా అర్ధమయ్యేది కాదు. ఆ తల్లి నమ్మకాల్లో పనుల్లో మార్పుగాని, చలనము గానీ ఉండేది కాదు.

ఆ తల్లి హిప్నాటిజం చేసినట్లుగా బిడ్డలలో ఆత్మ విశ్వాసాన్ని పెంచేది. 'బెన్నీ, కర్టిస్ బిడ్డలారా, మీరు ఎంతో అభ్యుదయ భవిష్యత్తును అందుకుంటారు. గొప్ప విజేతలుగా ఏది చేపట్టినా అది విజయ పరంపరలతో, దైవాశీస్సులతో నిండి వుంటుంది. ఏ ఒక్క క్షణం కూడా నేను ఇది చేయలేనన్న భావం మీకు రాకూడదు. ఫిలిప్పి 4:15. 'నన్ను బలపర్చువానియందే సమస్తము చేయగలను' ఈ మాట నమ్మటం

ఎన్నడూ మానవద్దు సుమా.' అని హెచ్చరించేది. కేవలం పూర్వకాలం మూడవ తరగతి చదివిన తల్లిలో ఎంత గొప్ప సృజనాత్మకత క్రియాశీల భావాలతో యింటిని సమర్ధవంతంగా తండ్రితోడు లేకుండా ఆర్ధిక సహకారం లేని స్త్రీగా ఎంతో ఎత్తుగా నిలిచిన శక్తి ఆ దేవుడిచ్చిన బలముతో 'తమ దేవునెరుగువారు బలము గలిగి గొప్పకార్యాలు చేయగలరని' నమ్ముటం బెన్నీ వంతయ్యేది. సామెతలు 31లో స్త్రీకున్న చురుకుదనం ఉందని బెన్ తలచేవాడు. వాగ్దాన మయమైన భవిష్యత్తు దాగివుందనే నమ్మకంతో, అతని తల్లి దేవుని దృష్టితో అత్యంత ఉన్నతంగా దీవించబడిన స్త్రీగా, నైతిక విలువలు కాపాడుకుంటూ, అంతరంగంలో నెలకొని వున్న విశ్వాసం బాహ్యక్రియల ద్వారా గమనించేవారు.

ప్రతి తల్లీ విశ్వాసిగా ఆమె పిలుపును అంగీకరించాలి. సంపూర్ణ వినయ సాత్వీకాలు కావాలి. వాక్యంలో ఈ ముఖ్య విషయాలను గుర్తుంచుకుందాము.

1) ఎఫెసి 4, 3 దీర్ఘశాంతము కల్గి ఉండాలి.

2) 1 కొరింథి 1, 9. క్రీస్తుతో సహవాసము చేయాలి.

3) యోహాను 1. 5. క్రీస్తులో నిలిచి ఫలించాలి.

4) 1 థెస్స 4. 7. పరిశుద్ధతలో ఎదగాలి.


5) గలతి 5:13. స్వేచ్ఛగా బ్రతకటానికి పిలువబడ్డాము. పాపములనుండి, మూఢనమ్మకాల నుండి, శకునములు చూసే దుస్థితి నుండి విడిపించబడాలి.

6) 1 కొరింథి 7:15, సమాధానంగా ఉండుటకై పిలువబడ్డాము.

7) 1 తిమోతి 6. 12. నిత్యజీవాన్ని పొందుటకు పిలువబడ్డాము.

తల్లి ఐదు అడుగుల మూడంగుళాల ఎత్తుతో అందమైన ముఖవర్చస్సుతో కొండంత ధైర్య సాహసాలు గల వీరవనిత, ముగ్గురు అన్నదమ్ముల మధ్య పెరిగింది. తండ్రికి 28 సం।। తల్లికి 13 సం।। వయస్సులో వివాహం జరిగింది. స్వంత జీవితంలో సుఖముందనిపించే అస్థవ్యస్తమైన ఆమెను ఒంటిరిగా మిగిల్చింది. యిరుగు పొరుగు వారి సూటీ పోటీమాటలు బాధించగా, ఒంటరిగా లేమిలో బిడ్డలిద్దరి విద్యాభ్యాసానికై ఆర్ధిక ఒత్తిడిలో, మానసికంగా డాక్టర్ల సంప్రదింపులకై దూరప్రాంతం వెళ్ళాలని నిర్ణయించుకొని, తన బిడ్డలకు తన పరిస్థితి వెల్లడించడం యిష్టపడక యింటి ప్రక్కవారికి పిల్లల బాధ్యతలనప్పగించి మానసిక వైద్యులను దర్శించేది. తరచుగా అమ్మ దూరమైన బాధ భరించినా తప్పక తిరిగి వస్తుందనే నమ్మారు.

మరొక పర్యాయం తన బిడ్డల క్షేమాన్ని బంధువుల కప్పగించింది. బోస్టన్‌లో విద్యాభ్యాసాన్ని కొనసాగించగా, విలియం జీన్ అనే అంకుల్, ఆంటీల పర్యవేక్షణలో ఆనందంగానే గడిపారు. తల్లి తిరిగి మానసికంగా కోలుకోగానే, ఆర్ధిక పరిస్థితి దిగజారగా పేచీలలో ఉన్న యిల్లు వదలి చిన్న యింట్లో అద్దెకు దిగి సర్దుకున్నారు. ఆ యింట్లో ఎలుకలు కన్పించేవి బేస్‌మెంటులో ఒకసారి పాము కూడ కనిపించింది. త్రాగుబోతులంతా యిరుగు పొరుగున నివసించేవారు. అమ్మయితే గొప్ప వారింట్లో పనులు చేస్తూ వారి పిల్లలను సంరక్షిస్తూ రెండు మూడు పనులు చేస్తేనే గాని పొట్టగడిచేది కాదు.



## 2. బెన్ ఆధ్యాత్మిక జీవితం - విద్యాభ్యాసం

సోన్యా పేదరికంలో, కాయకష్టంతో అలసి సొలసి యింటికి రాగానే బెన్ "అమ్మా అలసిపోయావా?" అని అడిగిన వెంటనే "అబ్బే బాగున్నానురా అంటూ సరే గానీ, ఈ రోజు స్కూలులో ఏం నేర్చుకున్నావు? సరదాగా ఉందా? కష్టమేంటి" యీ ప్రశ్న రోజూ ఉండాల్సిందే. ఎన్ని బాధలున్నా కుటుంబ ప్రార్థన, విద్యాభ్యాసం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచేది.

బెన్ వయస్సు ఎనిమిది సంవత్సరాలలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొంటున్నా సరే "ఆహా నేను చిన్నవాడినే. బాధ్యతలేమీ లేవు. నాకిష్టమైన రీతిగా జీవితంలో ఆనందంగా గడిపే అవకాశాలున్నాయి." అని తలుస్తుండేవాడు. తండ్రి లేడనే సానుభూతితో బంధువులు, వాళ్ళమ్మకు ఎన్నో క్రిస్మస్ బహుమతులు కొనిచ్చారు. వారికిష్టమయిన కెమిస్ట్రీ సెట్ వంటి ప్రయోగాలు చేసే పరికరాలు బెన్‌ను ఎంతో ఆనందపర్చాయి. నీలి లిట్మస్ ఎరుపుగా మారటం వింతగా ఉండేది. క్రమంగా వెళ్ళే గుడిలో పాస్టరుగారొక కథ చెప్పారు. బెన్ ఆత్మీయ జీవితానికి ఆ కథ ఎంతగానో సహకరించింది. కథలో విధంగా దైవభక్తితో క్రీస్తును ఆశ్రయించినవారికి అభయం సర్వదా లభిస్తుందనీ, ఆ క్రీస్తు చీల్చబడిన శరీరములోని గాయాలలో దాగిన వారికి భద్రత తప్పక లభిస్తుందని నమ్మాడు. పాస్టర్ ఫోర్డ్ పసిపిల్లలను ఆకర్షించేరీతిగా వివరించేవాడు. అనుభవంతో భావగర్భిత కథలు బెన్ జీవితంలో చెరగని ముద్రవేశాయి.

ఒక ప్రాంతంలో యిద్దరు డాక్టర్లు భక్తిగల మిషనెరీ సేవలందిస్తూ అనేకులకు సహకారులుగా ఉండేవారు. వారు అసౌకర్యాలకోర్చి ఒంటరిగా నివసించెడివారు. దొంగలు వారిని దోచుకొనేందుకు తరముగా, భీతిచెందిన దంపతులు పరుగెత్తి చెట్లు, రాళ్ళ మధ్య తలదాచుకొన్నారు. వారు ఆపత్కాలములో నమ్మదగిన దేవుని స్మరించి అలసి సొలసి ఆ కొండ మధ్య చిన్న గుహ వంటి సందులో దూరి దాక్కున్నారు. వెంటాడిన దొంగలు వీరి ఉనికి తెలియక ఆశ్చర్యపడి, తీవ్రంగా వెదకి వేసారి నిష్క్రమించారు. వెళ్లేముందు శపిస్తూ అరుస్తూ దాటిపోయాడు.

పాస్టరుగారు చెప్తున్న వివరాలన్నీ బెన్ తనకే సంభవించిన అనుభూతి కల్గేది. తననే తరుముతున్నారా దొంగలని తీవ్రంగా భయకంపితుడై, వాళ్లు వెళ్ళిపోయారని వినగానే తెప్పరిల్లేవాడు. పాస్టరుగారి ప్రత్యేకత ఏమిటంటే, తను చెప్పే వివరాలు తన సంఘ సభ్యులు ఏవిధంగా గ్రహిస్తున్నారో అందరి ముఖాలలో భావాలను గుర్తించేవారు. హృదయాల్లోంచి నేలపై పడిన విత్తనాలు నూరంతలుగా ఫలించిన విధానం పట్ల తృప్తి కనబర్చి

దేవుని ఘనపరచేవారు. మంచి కాపరి తన గొర్రెల పట్ల వహించేభారం అదే. దేవుడే ఆ డాక్టర్లను చీల్చబడిన బండలో దాచి సంరక్షించేవారు. ఏ కీడుగానీ హాని గానీ రాకుండా తప్పించిందీ దేవుడే. పాస్టరుగారు 91 దావీదు కీర్తన చదివి చివరిభాగంలో ఏడు నియమాలు పాటిస్తే కలుగు భద్రతలను వివరించారు. పాస్టరుగారు కథకు అనుగుణంగా విలువైన భావమున్న పాటను వివరించారు. పాస్టరుగారు కథకు అనుగుణంగా విలువైన భావమున్న పాటను ఎన్నుకొని పాడగా అందరూ గొంతు కలిపి భావయుక్తంగా రాగమాలపించారు.

"నాకై చీల్చబడిన బండ నాకు భద్రతనిస్తుంది. బాధల్లో పరుగెత్తి ఆశ్రయించే స్థానము క్రీస్తు సిలువలో దాగుట. మన పూర్తి విశ్వాసాన్ని క్రీస్తుపై నుంచినప్పుడు సురక్షితంగా దాచుకుంటారు.

దేవుని సేవించేవారిని ఎంతో అద్భుతంగా రక్షించి దొంగల బారినుండి కాపాడిన వైనం. పసివాడైన బెన్ హృదయాన్ని స్పందించింది. "నేను కూడా క్రీస్తునే ఆశ్రయిస్తాను." అని నమ్మాడు. అంత చిన్నవయస్సులో రక్షణ పొందినవారు నమ్మి బాప్తీస్మమునకు సిద్ధపడి వచ్చిన కర్టీస్, బెన్ సోదరులు 10 సం॥ 8 సం॥ వయస్సులో ఇద్దరూ బాప్తిస్మం పొందారు. పాపం చేసిన అనుభవాలేమీ లేకపోయినా గుర్తున్న పాపాలన్నిటికి క్షమాపణ పొందారు. మారుమనస్సు అనుభవం, తరువాత 4 సంవత్సరాలు ఆధ్యాత్మిక ప్రభోదాలలో సంపూర్ణ ఆసక్తి, భవిష్యత్తులో దైవసేవకై మిషనరీ డాక్టరు కావాలని బెన్ నిర్ణయించుకున్నాడు.

అది మొదలుకొని ఆ అద్భుతమైన దర్శనానికి పూర్తి విధేయుడయ్యాడు. అవిరళకృషితో అకుంఠిత దీక్షతో సాగాడు. ఆరాధనాక్రమాలు, బైబిలు పాఠాలు ప్రబోధించిన సత్యాలన్నీ డాక్టరు మిషనెరీగా తర్ఫీదు నిచ్చాయి. ఆఫ్రికా, ఇండియా దేశాల్లో, వసతులు కరువైననూ డాక్టర్ల సేవాఫలితంగా ఎందరికో సుఖశాంతుల నిచ్చి త్యాగం చేసిన క్రైస్తవ డాక్టర్ల సేవాఫలితాలు బెన్‌కు మార్గదర్శకమయ్యాయి.

'అమ్మా, నేనీ పరిస్థితుల్లో నా కోరిక మేరకు డాక్టరుగా దైవసేవ చేయగలనా?" అని ప్రశ్నించేవాడు చిన్నారి బెన్.

వెంటనే నడక ఆపేసి అమ్మ తన సన్నని బక్కచిక్కిన బెన్ భుజముపై చేతులుంచి, కళ్ళల్లోకి తేరిచూచి "బెన్, నీవు నమ్మకంతో అడిగినదేదైనా మన ప్రభువైన క్రీస్తు నీ నమ్మకము చొప్పున నీకు జరుగుగాక అని దీవిస్తారు. తప్పక నెరవేర్చగలవు. నీ కోరిక మేరకు నీవు తప్పక డాక్టరువై సేవచేస్తావు." అంటూ ఎంతో ధైర్యాన్ని చెప్పి ప్రోత్సహించేది. ఆ తర్వాత నడక సాగించేది.

చాలామందికి బాల్యంలో భవిష్యత్తులో ఏం కోరుకోవాలో తెలియదు. బెన్ వయస్సు 13 సం॥లలోనే దైవసేవకునిగా, వైద్యరంగంలో ఉండాలనే ఆకాంక్ష, నిర్ణయం తీసుకున్నాడు.

1959వ సం॥లో బాల్యంలో బోస్టన్ ప్రాంతానికి తరలి 1961 వరకు అక్కడే నివసించారు. డిట్ర ాయిట్‌లో బెన్ తల్లికి పనులు దొరికేవి. కావున తల్లి కోరిక మేరకు అదే ప్రాంతం వారి స్వంత ప్రాంతంగా పరిగణించారు. గతంలో వారు నివసించిన యిల్లు తిరిగి పొందాలని తపించేవారు. ప్రతిరోజూ అందరూ వాక్యం

చదవాలి. కంఠత వాక్యం అప్పజెప్పాలి. కీర్తన 46 : 1 దేవుడు మనకు ఆశ్రయము దుర్గమునై యున్నాడు.' కొద్దిసేపు వాక్యధ్యానంలో గడపాలి. సత్యాన్ని సవాలుగా తీసుకొని హృదయంలో లోతుగా చొచ్చుకుపోగా, అది క్రీస్తు స్వారూప్యంలోకి, సరియైన జ్ఞానావగాహనతో దేవుని పూర్తి చిత్తాన్ని గ్రహించే కృపనిస్తుందని బెన్ నమ్మాడు. హెబ్రి 10:25 ప్రకారం ఒకరినొకరు హెచ్చరించుకొనేవారు.

సహవిశ్వాసులతో బెన్ కుటుంబం ప్రభువును ఆరాధించే అనుభవమున్నవారు. దేవుని వాక్య వెలుగులో పయనిస్తే చీకట్లో తడుములాడే పరిస్థితి రాదని బెన్‌కి బాగా తెలుసు. పోటీపడే తన తరగతిలో ఒకసారి జీరో వచ్చింది. చాలా తక్కువ గ్రేడులో నిలిచినందుకు తోటి విద్యార్థులు "ఏయ్ బెన్. పెద్ద గుండు సున్నా వచ్చింది తెలుసా?" అని గేలిచేసే వారి మాటలు పట్టించుకోనట్లు నటించి లోపల బాధపడినా సరే నవ్వుతో సహించేవాడు. తన పరిస్థితి అర్థం కాసాగింది. గణితంలో క్విజ్ మార్కులు చాల వింతగా లెక్కించేవారు. పరీక్షపత్రాలు ప్రక్కవారికిచ్చి, జవాబులు చదువు టీచరును బట్టి మార్కులు దిద్ది అసలు వ్యక్తికిచ్చేవారు. ఓసారి సున్నాను ('0') – 9 వలె టీచరు చూచి, 'బెన్, చాలా సంతోషం. యింకా బాగా చేయి.' అంది. కానీ ఎగతాళి చేసే లీడరే ప్రక్క కూర్చొని 'అది నైన్ కాదు నన్, సున్నా' అంది. అంతా ఫక్కున నవ్వారు.

బెన్‌కు అవమానంలో దుఃఖంవచ్చి బిగ్గరగా ఏడ్వాలనిపించింది. కాని ఎంతో నిబ్బరంగా నాకేమీ పట్టదన్నట్లు నవ్వి తేల్చేసాడు. పెద్ద డాక్టరుగా విజయదుందుభి మ్రోగించిన బెన్‌కు మాత్రం ఐదవ గ్రేడులో నల్లవాడిగా, తెల్లవారిహీనమైన ప్రవర్తనానుభవాలు బాధించేవి. మేకుతీసినా మేకుకొట్టిన గుర్తులా గుండెల్లో కలుక్కుమనేది.

బెన్‌కు పేదరికంవల్ల కళ్ళుచూపు పూర్తిగా పాడయింది. బోర్డుపై అక్షరాలు కన్పించేవికావు. ఎవరికీ చెప్పలేదు. దేవుని ప్రార్థించుకునేవాడు. అద్భుతంగా కళ్ళ పరీక్ష ఉచితం, కళ్ళద్దాలు ఉచితంగా పొందాక, ఎప్పుడూ లేని ఉత్సాహంతో చదువులో కొనసాగి, ఎఫ్ గ్రేడునుండి పాస్ గ్రేడ్ పొందాడు. టీచరు అభినందించగా ఆశాకిరణం సన్నగా వెలిగి అది దేదీప్యమాన్యంగా ప్రకాశించేలా అభివృద్ధి కాసాగింది. 'తల్లిమాటలు ముత్యాల మూటలు' అనేవాడు.

ఎన్నో ప్రయాసలకోర్చి, గొప్పడాక్టరైన బెన్ జీవితం వెనుక తల్లి నడిపింపు స్పష్టంగా కన్పిస్తుంది. చదువులో వెనుకబడిన బిడ్డను చిరాకుతో కోపపడక ధైర్యపరిచేది.

"బెన్నీ, నీవు చాల చురుకైనవాడివి. ఈ చిన్న ప్రగతి చాలదు. గొప్ప మార్కుతో రాణించగలవు. తరగతిలో ప్రప్రథముడిగా నిలవాలి. నీవు చేయగలవు."

"అమ్మా, నేను పాసయ్యాను కదా' బెన్ చెప్పగా అది చాలదు. నీవు ప్రయత్నిస్తున్నావు గనుక మరింత గొప్పగా అభివృద్ధి కనపరచు." అనేది. చూడు బెన్నీ ఎక్కాల పుస్తకం కంఠస్తంగా నేర్చుకో." అని సలహా యిచ్చింది. ఆ తల్లికి ప్రత్యేక స్వభావం తనకంటూ ఉంది కాబట్టి ఏ ఒత్తిడికి గురికాకుండా బిడ్డలను

యితరులతో పోల్చి విస్మరించక, ఓ విశిష్టమైన అసాధారణ పుత్రులు బహుమతిగా దేవుడిచ్చిన వరాలని అపురూపంగా దైవబలంలో జ్ఞానాన్ని పొంది బోధించేది.

'బెన్, రేపు నేను పనికి వెళ్ళి వచ్చేసరికి ఎక్కాలపుస్తకం తిరగేసి కొంత నేర్చుకొని ఉండాలి. బయట ఆట లాడి సమయం వృధా చెయ్యొద్దు." అని చెప్పిన తల్లిమాటలను చాల బాధ కల్గి యేడ్చాడు. తల్లి చలించలేదు. ఆమె మాటకు తిరుగులేదు. ఒక రాతితో మాట్లాడినట్లుండేది. తల్లి దౌడ ఎముకలో సడలింపు, గొంతులో గాంభీర్యం చూచిన బెన్ లోబడక తప్పేది కాదు.

అమ్మ చూడదులే అని ఆటలకు వెళ్ళి అవిధేయత చూపించక ఎక్కాలు నేర్చుకోగా, ఆ రాత్రి తల్లికి అన్నీ అప్పచెప్పినపుడు తల్లి యిచ్చిన ప్రోత్సాహాన్ని ఎన్నడూ బెన్ మరువలేదు.

వాళ్ళమ్మను తమకు అపురూపమైన రెక్కల్లేని దేవదూతగా భావించేవాడు. లెక్కల క్విజ్‌లో 30 మార్కులలో 24 మార్కులు సంపాదించిన రోజు టీచరు చాల ప్రశంసించింది. తోటి వారంతా ఆశ్చర్యపడసాగారు. ఏం చేస్తే తనలో అభివృద్ధి కనబడిన తీరు ఎవరికీ చెప్పలేదు. చెప్పినా వినేవారే లేరు. యింట్లో తల్లి మాత్రం టీ.వీ. ప్రోగ్రాము చూడడం తగ్గించేసి, చదువుకు ప్రాముఖ్యతనిచ్చేలా శాసించింది. యిష్టం లేకపోయినా వినక తప్పింది కాదు.

బెన్, వాళ్ళ అన్నయ్య కర్టిస్ చదువులో సరిగా రాణించలేనందువల్ల తల్లి వారానికి మూడు సార్లు టీ.వి. చూచూ అవకాశమిచ్చి ఖాళీ సమయంలో లైబ్రరీలో పుస్తకాలు వారానికి రెండయినా ఖచ్చితంగా చదివి కథ వివరించి చెప్పేవిధంగా శాసించింది.

అన్నదమ్ములిద్దరికీ చాలా బాధకల్గింది. పుస్తకాలు చదవడం అలవాటేలేదు. పైగా చాలా దూరం నడిచి వెళ్ళాలి. సరదాలేదు. గొణిగినా సరే అమ్మమాట తప్పరాదనే విధేయత పాటించేవారు. ఎందుకంటే వారికి అమ్మంటే ప్రేమ.

"బెన్నీ, నీకే పుస్తకాలిష్టమో అవన్నీ చదువుకో. ఈ ప్రపంచ ద్వారాలన్నీ, నీకు తెరిచే ఉన్నాయి. నా బిడ్డలు జీవితంలో విజేతలుగా నిలవాలి. స్కూలు మొత్తము మీది విద్యార్థులలో సమర్థులుగా బాగా పుస్తకాలు చదివే వారిలో ప్రథములు కావాలి." అమ్మ ఆశయాలు నెరవేర్చడం బిడ్డల కర్తవ్యంగా బెన్, కర్టిస్ అమ్మమాట గౌరవించేవారు. అమ్మ తిరుగులేని దృఢ నమ్మకాలు బెన్‌లో ఆత్మవిశ్వాసాన్ని గాఢంగా పెంచాయి.

'చూడు సోన్యా, నీ బిడ్డలు నిన్ను తప్పుగా అసహ్యించుకోగలరు సుమా? మరి చదువు తప్ప ఆట పాటలు లేకుండా కఠినంగా చూస్తున్నావు." అంటున్న అమ్మ స్నేహితులతో "నన్ను అసహ్యించుకున్నా ఫరవాలేదు. నా బిడ్డలు విద్యావంతులు కావాలి. అంతే." అంటూ ఉండేది సౌమ్య. "బెన్నీ, నీవు తలపెట్టిన దేదైనా సాధించగలవు. నీవు ధైర్యంగా సాగిపోవాలి." ఇదే తరచుగా చెప్పేమాట.

బెన్‌కు ప్రకృతి పట్ల ప్రత్యేక మమత ఉండేది. ఆ పుస్తకాలు చదివేవాడు. సైన్సు అంటే ప్రాణం. ఐదవ గ్రేడులో తరగతి అంతటికీ ప్రప్రథమ విద్యార్థిగా అందరి మన్ననలందుకున్నాడు. సైన్సు టీచరు బెన్నీ

ప్రతిభ గమనించి ప్రత్యేక శ్రద్ధతో మరెన్నో విషయాలు నేర్పించుటే గాక వెనుకబడిన విద్యార్థులకు రాళ్ళను గుర్తించడం, జంతువులు, చేపలలో రకాలు వివరించండం మొదలగు పనులప్పగించేవారు. ప్రత్యేక పుస్తకాల పఠన ద్వారా సంపాదించిన జ్ఞానానికి తరగతిలో పోటీ వచ్చినవారే లేరు. క్రొత్తపుస్తకాల పరిచయం బెన్‌తోపాటు అన్నయ్య కలసి చదువుటవల్ల తరగతిలో ఏ ప్రశ్నకయినా టక్కున జవాబు చెప్పేవాడు.

స్పెల్లింగు పరీక్షలో బెన్ ప్రప్రథముడిగా అగ్రికల్చర్‌లో నిలిచాడు. స్పెల్లింగు పరీక్షలో యింతలో క్రొత్త విద్యార్థి బాబీ అనే పిల్లవాడు ఫ్లాక్స్ (FLAX) అనే అంశం గురించి చాల వివరాలు చెప్పాడు. బెన్ ఆలోచనలో పడ్డాడు. బాబీతో సమానంగా అన్ని విషయాలు నేర్చుకోవాలనే తపనతో వేసవి సెలవుల్లో అనేక పుస్తకాలు చదివి జ్ఞానాన్ని సంపాదించి ఆ తర్వాత తరగతుల్లో చూపించిన ప్రతిభ కారణంగా తరగతిలో గేలిచేసిన వారే 'బెన్నీ ఈ సమస్యకు జవాబు ఏమిటో అర్థం చెప్పవా?" అంటూ కాళ్ళ బేరానికి వచ్చి ఎంతో గౌరవంగా వినయంతో అభిమానించసాగారు. తెలివితేటలు, మంచి స్వభావం వల్ల బెన్నీ అందరి ప్రేమకూ పాత్రుడయ్యాడు.

యేసుక్రీస్తులో విశ్వాసముంచడం వల్ల రక్షణ, నిత్యజీవం, జీవితంలో నూతన దృక్పథం లభిస్తాయని బెన్నీకి అర్థమయ్యింది. లోక జ్ఞానంతోపాటు దైవ విషయాలకై బెన్ హృదయం తెరచి ఉండేవాడు. బెన్ జ్ఞానము సహజాతీతమైంది.

జీవితంలో దేవునికి అత్యంత ప్రాధాన్యత నిచ్చినవారికి ఆయన వట్టజాలని జ్ఞానసంపద అనుగ్రహిస్తాడని నమ్మడానికి బెన్ జీవితమే సాక్ష్యము.

యదార్థ జ్ఞానానికి మూలమైన దివ్యజ్ఞానంతో మానసిక పరిణితి పొందాడు.

ప్రసంగి 2 : 26 దైవదృష్టికి మంచివాడుగా నుండువానికి దేవుడ జ్ఞానమును తెలివిని. ఆనందమును అనుగ్రహించును.

యెషయా 11:2 – యెహోవా ఆత్మ జ్ఞానవివేకమలకు ఆధారమగు ఆత్మ, ఆలోచన బలములకు ఆధారమగు ఆత్మ తెలివిని భయభక్తులను పుట్టించు ఆత్మ అతని మీద నిలుచును.

1 కొరింథి 1 : 31 దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానము, నీతియు పరిశుద్ధతయు విమోచనము నాయెను.

సామెతలు 21 : 11 జ్ఞానము గలవాడు ఉపదేశము వలన తెలివినొందును. జ్ఞానమనేది హృదయంలోంచి ప్రవహిస్తుంది. వారి ఆశయాలు తప్పక నెవరేరతాయి. జ్ఞానాన్ని కోరుకున్నాడు బెన్నీ. సాలొమోను అంతే చేసాడు.

సామెతలు 22:1 గొప్ప ఐశ్వర్యము కంటే మంచిపేరును వెండి బంగారములకంటె దయను కోరదగినవి బెన్ అనేకుల దయ పొందాడు.

బాల్య విద్యాభ్యాసములో కొన్ని సంఘటనలు బెన్ హృదయాన్ని గాయపర్చాయి. అవన్నీ యిప్పటికీ చేదు జ్ఞాపకాలుగా మిగిలాయి. బెన్, అన్నయ్యతో కలసి స్కూలు చేరే సమయంలో ట్రెయిన్‌లో ప్రయాణిస్తూ

కారులతో పోటీ పెట్టుకొని ఆటలాడేవారు. వారలా ఆనందంగా రైలు పట్టాలపై పరుగెత్తి కేరింతలు కొట్టడం తెల్లరంగు విద్యార్ధులలో అసహ్యత కల్గి, "ఇదిగో నీవు, నీ అన్న నల్లవారు. మీరు తెల్లవాళ్ళతో హైస్కూలులో చదవడమే దండగ. సరదాగా మేము తిరిగే ప్రాంతాలలో ఆటలాడారంటే చంపేస్తాము. అర్ధమయిందా? ఈ ప్రాంతాల్లో కనబడరాదు." అని బెదరించారు. బెన్ వాళ్ళమ్మ బాధ పడతారని యీ బాధాకరమైన అనుభవం మర్చిపో దలచాడు. రెండవదిగా బెన్, కర్టిస్‌లు ఆ తరగతులలో ప్రధమ ర్యాంకులో నిలిచి ప్రత్యేక పతకాన్ని పొందారు. బెన్ రెండుమూడు సార్లు ప్రధముడయ్యాడు.

ఎంతో ప్రేమగా చూచినట్లే వుంటున్న తరగతి ఉపాధ్యాయిని ప్రశంసాపత్రాన్ని మెడల్ యిస్తూ, 'మీరు తెల్లబ్బాయిలు బాగా చదవకపోవడానికి ప్రతిఫలంగా యీ నల్లబ్బాయిలకే యీ ప్రశంసలన్నీ అందాయి." అంటున్న మాటలకు బెన్ విపరీతంగా ఆగ్రహావేశాలు కల్గాయి. నల్లగా పుట్టుట ఎవరి నేరం. దేవుడు నిర్ణయించి గర్భంలో పిండంగా ఉండగానే ఏర్పరచుకున్న సృష్టి. విమర్శించేందుకు ఎన్ని గుండెలుండాలి? ఉపాధ్యాయిని కూడా వైవిధ్యాన్ని తెల్పి మిగిలినవారిలో పగరేపింది ఎందువల్ల? మూగబాధలో గుండెల్లో మంట గా ఉండేది. ప్రభుసన్నిధి ఆశ్రయించగ శాంతిసమాధానలతో నింపి, వీరేమి చేస్తున్నారో, వీరెరుగరు గనుక వీరిని క్షమించుమనే క్రీస్తు, స్తెఫను జీవితాలు అనుకరించాడు. తల్లితో కూడా సంప్రదించలేదు.

మూడవదిగా ఫుట్‌బాల్ ఆట సంఘటన బెన్ వాళ్ళ అన్న, ఆటలో చాల ప్రావీణ్యాన్ని చూపిస్తూ, చాలా చురుకుగా ఆడేవారు. వారి ఆటల్లో ప్రతిభను బట్టి అసూయతో తట్టుకోలేక, ఆట పూర్తయిన వెంటనే, కొందరు తెల్లపిల్లలు చుట్టుముట్టి, "మీరీ ప్రాంతాల్లో కనబడితే, నదిలోకి త్రోసి పడేస్తాము." మీరు మాతో ఆడడానికి తగినవారు కారన్నారని అన్నయ్యతో బెన్ ఎంతో బాధతో చెప్పాడు. మనతో ఆడేవారే ఆటమీద గౌవరంతో మనతోడును సమర్ధతను సహకరించలేక పోయినప్పుడు, మరెవరికొరకు ఆడాలి? పోనీలే అన్నయ్యా, మనమీ సమయాన్ని చదువుకోసమే ఉపయోగిద్దాం." అని ఓదార్చుకున్నాడు.

వాళ్ళమ్మతో చెప్పాలనిపించలేదు. కొన్ని చేదు నిజాలు బాధాకరమైన అనుభవాలు అమ్మకు చెప్పి, ఆమెను దుఃఖపరిచేకన్నా మన గుండెల్లో దాచుకుని మర్చిపోవడానికి ప్రయత్నిద్దాము. "అమ్మ, ఆమె మానసిక డాక్టరుతో సంప్రదింపులు, నాన్న బలహీనతలు, స్నేహితుల హేళనకరమైన పరిహాసధోరణి యివన్నీ మనతో చెప్పలేదు. మౌనంగా భరించింది. యిప్పుడు మన బాధల్ని భరించడం మనవంతు." యిలా అన్నదమ్ములు తలంచి సమర్ధించుకున్నారు.

క్రీస్తు కొండమీద ప్రసంగంలో "ఈ లోకంలో మీకు శ్రమకల్గును ధైర్యంగా ఉండండి. సాత్వీకులైన వారు ధన్యులు. వారు భూమిని స్వతంత్రించుకొంటారు. జనులు మిమ్మును నిందించి చెడ్డమాటలెల్లా పల్కునప్పుడు మీరు ధన్యులు."

తల్లి నమ్మిన క్రీస్తు సందేశం వీరిద్దరికీ ఆదర్శమయ్యింది. తల్లి సోన్యా కష్టపడి పనిచేసి సంపాదించిన డబ్బువారి ఆహారానికి సరిపోయేది. ఖరీదైన బట్టలు కొనే అవకాశం తక్కువ. ఆధునిక విద్యార్ధుల అభిరుచుల

కనుబంధంగా లెనందున తొటివిద్యార్థుల అవహేళనలు కొనసాగాయి.

"ఏయ్, అందరూ చూడండి. పేదదేశాలలో వారు వదిలిపెట్టిన 100సంవత్సరాల వయస్సున్న బట్టలు ధరించిన బెన్ బట్టలు వాసన చూడండి. ఆ షోకు చూడండి." బెన్‌కీ మాటల భావం అర్థమయినా పట్టీపట్టనట్లు మెడనుండి బుగ్గలకు ఆవిరై కట్టలు త్రెంచుకుని వస్తున్న కోపావేశాలను అదుపులోకి పెట్టుకొనేవాడు. వెంటనే తల్లి చెప్పిన మాటలు జ్ఞాపకము వచ్చాయి. "బెన్నీ, ఎవరైనా ఎలాగైన బయట దేహానికి ఖరీదైన వింతైన బట్టలు తొడగవచ్చుగానీ హృదయము లోపల చచ్చినవారై, కంపుకొట్టే మనస్సుతో కల్మషంతో నిండి ఉంటారు." బెన్, యీ బాధలన్నీ మరిచి చదువులో పడేసరికి ఆనందకరమైన అనుభవం అమ్మ నాన్నతో జీవించిన కొద్ది సంవత్సరాల బాల్యంలో వారు గడిపిన యిల్లు వారు మరలా నివసించేందుకు ఆర్థిక సహాయము అమ్మ సమకూర్చింది. "హల్లెలూయా, మేము నమ్మిన దేవుడు అవసరాలు ఆశలు తీర్చగలడు." అని స్తుతించాడు.

ఏమి ధరిస్తామో అని మీ వస్త్రములను గూర్చి చింతించవద్దు అన్న వాక్యం తెలిసినాసరే బెన్నీకి 9వ తరగతిలో అందరితో ఘనంగా తిరగాలంటే మంచి బట్టలు తప్పక కావాలనే బాధ కల్గేది. పేదవాడని ఒప్పుకోగలడు గానీ స్నేహితులు పేదవాడని హేళన చేస్తారన్న భయంతో వేయిసార్లు చచ్చిన భావముండేది. బెన్ వాళ్ళ అమ్మ రొట్టెలు కొనమంటే ఎవరైన చూస్తారేమోనని భయంగా దాక్కొని కొనుక్కొనేవాడు. 10వ తరగతిలో మంచి బట్టల కొరకు తపన ఉండేది. అదే సమస్యగా మారింది. అందరూ నవ్వేవారు. "నాలాగా యింత హీనమైన బట్టలు వేసేవారు లేరు." అంటూ అమ్మతో చెప్పి బాధపడేవాడు. "ఎవరెన్ని బట్టలు వేసుకొన్నా వారిలో తేడా లేదు. నీవు అపురూప వరాలున్న ప్రత్యేక సృష్టివి. నా బంగారు తండ్రివి." అని ముద్దాడేది. మంచి బట్టలు కొనలేదని ఒకసారి అలిగి యింటికి రాకుండా రాత్రి 11 గం॥ వరకు ఆటస్థలములో తిరిగి దిగులుగా వచ్చేవాడు. బెన్ మానసిక బాధ చూచి తల్లి చాల కృంగిపోయేది. "చదువులో వెనుక పడవద్దు. ఎన్నో కష్టాలు పడి యీ స్థితిలో నిలిచావు. నీ ర్యాంకు పడిపోకుండా శ్రద్ధగా చదివి కాపాడుకో." అని తల్లి హెచ్చరించలేదు. కానీ చదువులో గ్రేడులో స్పష్టమైన మార్పు మంచి స్నేహితులు దొరికారు. బట్టలు మంచివి కొనిపెట్టిన అమ్మ కష్టాన్ని గమనించలేదు. యోవేలు 2:25 గొప్పకార్యాములు చేయు ఆయన నామాన్ని స్తుతించాలని గ్రహించారు.

యోవేలు 2:12-32 పురుగులు తినివేసిన పంటను మరల నీకిస్తాను. పెళ్ళగించి విరుగగొట్టి తిరిగి నూతనంగా నాటగలను. నూతన క్రియచేస్తానన్న దైవవాక్యాలు వారి జీవితంలో క్రియారూపం దాల్చాయి.

క్రొత్తయిల్లు నివాసాన్ని బట్టి క్రొత్త స్కూలులో ప్రవేశం ఆనందంగా ఉండేది. ఎక్కువమంది తన రంగువారే గనుక ఎగతాళి చేసే వ్యక్తులు తక్కువ. బెన్నీ చదువులో చురుకుతనాన్ని గౌరవించేవారు. మంచి మార్కులతో శ్రద్ధగా చదివి పేరు తెచ్చుకున్నాడు. ఎంత తప్పించుకొని బ్రతకాలన్నా గొప్ప కుటుంబాల్లో నివసించే ఆధునిక వస్త్రధారులైన విద్యార్థులు ఆటల స్థలంలో ఏడ్పించడం మానలేదు.

"ఏయ్ బెన్నీ, మొదటి ప్రపంచయుద్ధంలో, రెండవ ప్రపంచయుద్ధంలో వాడిన చొక్కాలు తొడుక్కున్నాడు.

ఎహెహే అనేవారు. "ఔను మీ అమ్మకూడా అవే వాడేది తెలుసా" అని సరదాగా జవాబిచ్చేవాడు. అందరూ నవ్వేసే వారు. చురుగ్గా జవాబిచ్చే తలాంతు చూచి అంతా అభినందించారు.

సామెతలు 25 : 1 సమయోచితముగా పలుకబడిన మాట చిత్రమైన వెండి పళ్ళెములో నుంచబడిన బంగారు పండ్లవంటిది.

బెన్నీని, మిల్లరు అనే స్నేహితుడు ఎదురై ఏదో అనాలని చూశాడు. "అరె, నా ముఖాన్ని దాచుకోమంటారా? నీకంత అసహ్యంగా కన్పిస్తున్నానా?" అని తేలిగ్గా నవ్వేసేవాడు.

## 3. బెన్ ఆగ్రహం – నివారణ

బెన్‌లో చాలా కోపం దాగి ఉండేది. అమ్మ ఒకసారి మంచి ప్యాంట్లు కొనిచ్చింది. "యివి చాలా పాత కాలపు నాటి మోడలులో ఉన్నాయి. నాకసలు వద్దు." అని విసిరికొట్టాడు. "అంతలో తల్లి బాబూ చాలా ఖరీదయినవే. తిరిగి యివ్వలేను. వేసికొని తీరాలి." అని వళ్ళో పెట్టింది. ఆపుకోలేని కోపంతో తల్లిపై చేయి ఎత్తాడు. అన్నయ్య వెంటనే చేయిపట్టి దించాడు. వెంటనే పశ్చాత్తాపంతో కృంగి క్షమాపణ అడిగాడు. తోటి విద్యార్థితో పాటు రేడియో పాటలు వింటూ మాటతేడా వచ్చిందని చిన్నకత్తితో పొట్టభాగంలో పొడిచాడు. అద్భుతంగా బెల్ట్ బకిల్ అడ్డము వచ్చి రక్షింపబడ్డాడు. సిగ్గుతో తలవంచి కన్నీటితో క్షమాపణ అడిగాడు. ఆ ఇనుపవస్తువు అడ్డురాకపోతే పొట్టలో కత్తిదిగేది. బెన్నీకి సైకాలజీ ఒక పాఠ్యభాగంలో ఉంది. కోపమనేది ఒక మానసిక ప్రవృత్తి.

సామెతలు 15 : 1 కోపము విడిచిపెట్టాలి. ఆగ్రహం మానాలి అని బైబిలులో ఉంది. నొప్పించుమాట కోపం రేపును.

8 సం॥లలో బెన్ బాప్తీస్మం తీసుకొని, నాలుగు సంవత్సరాల తర్వాత మరలా మనస్సులో పూర్తి గ్రహింపుతో పాస్టరు స్మిత్‌గారి అనుమతిలో రెండవసారి బాప్తీస్మం పొంది క్రైస్తవ జీవితం జీవిస్తూ ఎంత నీచస్థితికి గురయ్యాడో తలంచి కోపతత్త్వము గురించి, గుండె పగిలేలా ఏడ్వసాగాడు.

బెన్‌కి ఆనందం కరువైంది. తల్లి దగ్గరకు వెళ్ళి ఆమెను కౌగలించుకొని కన్నీటితో క్షమాపణ కోరారు. యీ మంచి మార్పుకై తల్లి స్తుతించింది. తల్లితో గొప్ప ఆత్మీయ అభివృద్ధికి కారకురాలైన మరో మంచి వ్యక్తిని బెన్ ఎన్నడూ మర్చిపోలేదు ఆమె పేరు మేరీ థామస్.

దేవుని కొరకు జీవిస్తూ గాయపడిన హృదయాలకు ఊరట కలిగిస్తూ వారి సమయాన్ని, డబ్బును, తలాంతులను వినియోగించే క్రైస్తవులను ప్రభువు ఎన్నుకొని ప్రోత్సాహమివ్వడం ద్వారా ఎందరో ప్రతిఫలము కోరని దయామయులు ఎందరి జీవితాలనో ప్రభావితం చేస్తున్నారు. అందుకే ప్రతి వ్యక్తి దేవునిసేవ చేసేవారికోసం ప్రార్థన చేయడంలో జాప్యం చేయరాదని సోమ్యా కుటుంబానికి బాగా తెలుసు.

బెన్ పుట్టిన సమయంలో సోన్యా చాల బలహీనస్థితిలో కన్నీటితో దిగులుగా ఆస్పత్రిలో గడిపే సమయంలో ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించగా, ఒక గొప్ప స్త్రీ చేయూతనిచ్చి, మనోవ్యథ గుణపరచి,

మానసిక గాయాలకు ఊరటనిచ్చి క్రీస్తు ప్రేమను గూర్చి బాల్యంలో స్వల్పజ్ఞాపకాలే మిగిలిన బెన్ తల్లికి మారుమనస్సు అనుభవాన్ని కల్గించింది. ఆ క్రీస్తు ప్రేమకు ప్రభావితమై సోన్యాను గొప్ప విశ్వాసిగా ఏదిద్దింది. "సోన్యా నీ బిడ్డలను పెంచడానికి అసాధారణ శక్తికావాలి అది నీవే" అని చేయూతనిచ్చి నిలబెట్టింది. బైబిలు గట్టిగా చదవడం, ధ్యానించడం నేర్పించి గొప్ప పుస్తకాల పద్యాలు చదివే నేర్పరిగా మలచింది. కేవలము మేరీ థామస్ ఆమెకు మంచి కాపరి.

బెన్ తన స్నేహితుని కత్తితో పొడిచినా దేవుడే హంతకునిగా తనను తప్పించాడని నమ్మాడు. తొందరపాటుతో ఆలోచనారహితంగా చేసిన పొరపాటు, నేరం, దుఃఖంలాటి దౌర్జన్యకరమైన స్థితికి బెన్‌ను నడిపించింది. అతడు అనుభవించిన బాధ బహు దుర్భరమై స్నానాల గదిలో ప్రవేశించి తలుపుమూసి పశ్చాత్తాపంతో దేవుని పాదాలచెంత చేరి దీనంగా మొఱపెట్టాడు.

పసితనం నుండి భక్తిగా జీవిస్తూ మిషనెరీ డాక్టరు కావాలన్నా బెన్ హంతకుడిగా మారేవాడే కద! ప్రభువు హస్తం అతనిపై ఉంది గనుక ఎన్నిసార్లు నీతిమంతులు పడినా లేస్తారనే వాగ్దానం చేబూని, "నీవు నాకు అండగా ఉండి క్షమించి ఆదరించకపోతే నాకిక వేరు దారిలేదు.

సామెతలు 16:32 పరాక్రమశాలి కంటే దీర్ఘశాంతము గలవాడు శ్రేష్ఠుడు. పట్టణము పట్టుకొనువానికంటె తన మనస్సును స్వాధీనపరచుకొనువాడు శ్రేష్ఠుడు.

బైబిలులో వాక్యాన్ని చదవగా గద్దింపు ఆదరణ రెండూ లభించాయి. నెమ్మదిగా శాంతి హృదయంలో చేరింది. గుండెలవిసిపోయేలా రోదించిన హృదయస్థితిని దేవుడంగీకరించిన నెమ్మది కల్గింది. బెన్‌లో మంచి గుర్తించగల మార్పు కన్పించింది. అదే చివరిసారిగా తనకోపానికి స్వస్తి చెప్పాడు. ఇక తన జీవితంలో కోపాన్ని ఆశ్రయించలేదు. దేవుడే ఆ బలహీనతపై సంపూర్ణ జయమిచ్చాడు. బెన్ పదునాల్గవ యేట ఆత్మీయ జీవితంలో స్థిరమైన పునాదితో క్రీస్తుయెడల అచంచల భక్తి ప్రేమలతో జీవిస్తూ గురిచూసి సాగిపోయాడు. తన నోటిలో నిరంతరమూ స్తుతి గీతాలాపన సాగేది. "సర్వమాయనే, క్రీస్తు నాకు సర్వమాయెనే. ఈ ప్రపంచములో ప్రతిదుఃఖ బాధల్లో సర్వం ఆయనే తోడు.

## 4. బెన్ డాక్టరు కావాలన్న ఆశయం - కృషి

బెన్ 10వ యేట నుండి ప్రముఖ ఆసుపత్రిగా పేరుగాంచిన జాన్ హాప్కిన్స్ యూనివర్శిటీ హాస్పిటల్ (John Hopkins University Hospital) లో డాక్టరుగా పనిచేయాలని కలలు కనేవాడు. అక్కడ జరిగే వింత ఆపరేషన్లు విజయపరంపర వార్తలన్నీ పేపర్లలో చదివేవాడు.

14వ యేట తనలో మార్పు కలిగింది. మానసిక వైద్యుడయితే అమెరికాలో అవసరం ఉంటుంది అని అన్నయ్యతో చెప్పగానే వాళ్ళ అన్నయ్య చిన్న ఉద్యోగము చేస్తూ కష్టించి దాచిన డబ్బుతో మానసిక శాస్త్రము గూర్చిన పుస్తకం పుట్టినరోజు బహుమతిగా యిచ్చాడు.

దేవుని చిత్తముతో ఏ అనుభవమూ నిష్ప్రయోజనము కానేరదు. ఆ పుస్తక జ్ఞానమే నేడు పసిబిడ్డలను

నేర్పుతో, ఓర్పుతో బుజ్జగిస్తూ "ఏమి బాధిస్తుందమ్మా. ఎలా ఉంది అని" పలుకరించి వివరాలు బెన్‌లో ప్రతిభను పెంచి వినగల్గిన ఓర్పు అలవర్చుకోగలిగాడు.

బెన్ అన్నయ్య మంచి స్నేహితునిగా ఉంటూ మంచి సహకారం ప్రేమనందించాడు. చదువులో దిట్ట. ఇంజనీరింగ్‌లో చేరాడు.

అమ్మయితే మంచి పద్యాలు, విలువైన బైబిలు వాక్యాలు కంఠత పెట్టి బిడ్డలకు చెప్పుకునేది. బాల్యంనుండి కొందరు టీచర్లు ప్రత్యేక శ్రద్ధతో ప్రోత్సహించి, బెన్‌లో సృజనాత్మక శక్తులను వెలికితీసి సానబెట్టి రాణింపజేసారు. శ్రీమతి మిల్లరు ఇంగ్లీషు పదాలు నేర్పడంలో నేర్పరి. సైన్సు టీచరు క్రొత్త విషయాలు బోధించి ప్రయోగశాల భద్రత బాధ్యతలన్నీ అప్పగించి ప్రేమించేవారు.

ఎందరో విద్యార్థులు బెన్‌తో పోటీపడి ఓడిపోయేవారు. సంగీతం పట్ల బెన్‌కి యిష్టంగా ఉండి బాగా నేర్చుకొనేవాడు. ట్రెయినింగ్‌లో చేరి ప్రత్యేక సార్జంట్ పదవి పొంది, స్వల్పకాలంలోనే ఆర్మీలో కెప్టెన్ కాగల తర్ఫీదు పొందాడు.

గొప్ప ప్రముఖులతో డిన్నరు, గొప్ప మెడల్స్‌తో గౌరవించారు. వియత్నాం యుద్ధంలో ప్రముఖుడు జనరల్ విలియమ్ వెస్ట్‌మోర్‌లాండు గారి అభినందన సభలో ముఖ్య అభ్యర్థి.

విద్యాభ్యాసానికై స్కాలర్‌షిప్ యివ్వబడింది. క్రీస్తు మోసిన గాడిదకు గౌరవం లభించినట్లే క్రీస్తును ప్రేమించిన బెన్ ఆశీర్వదించబడ్డాడు. అన్నిరంగాల్లో బెన్‌కు ప్రవేశముండేది. దేవుడు ప్రతివ్యక్తికి తన యిష్టం చొప్పున తలాంతులు పంచుతారని గ్రహించేవాడు. చిత్రలేఖన ప్రదర్శనకి వెళ్ళిన వేళ బెన్ చిత్రకారుల అభిరుచులు, వారి జీవిత విశేషాలు సేకరించేవాడు.

సంగీత పోటీలలో వారిగూర్చి వింటూ మరింత నేర్చుకోవాలనే జిజ్ఞాసతో నిండి ఆనందంగా గడిపేవాడు.

హైస్కూలు చదువు పూర్తవగానే పైచదువులకు దరఖాస్తు పెట్టాలంటే 10 డాలర్లు చెల్లించాలి. కేవలం బెన్ ఒక్క కాలేజీకి మాత్రమే పంపల 10 డాలర్ల సొమ్ము వుంది. 1968లో పెద్దపేరున్న గొప్ప కాలేజీలు బెన్ గతంలో ప్రతిభ గుర్తించి ఆహ్వానించాయి.

ఏల్ అనే స్థలంలో పెద్ద సంస్థలో బెన్‌కు ప్రవేశం కల్గింది. అయితే అక్కడ చాల అందమైన అనుకూలమైన వసతి లభించింది. విద్యార్థులంతా బెన్ కంటే చాల గొప్ప మార్కులతో ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైనట్లుగా గమనించి చాల కష్టపడాలి అని నిర్ణయించుకున్నాడు. 'బెన్ నీవు ప్రయత్నించాలి. నీవు చేయగల్గినంత సమర్థవంతంగా చేయాలి. తప్పదు." దావీదు నా ప్రాణమా నాలో నీవు ఎందుకో కృంగియున్నావు. యెహోవాయందే యింకనూ నిరీక్షణ ఉంచాలి. తనను తాను ధైర్యపరచుకున్నాడు. కానీ "చీకట్లో ప్రభువా, నన్ను క్షమించు నేను కోరినంత అభివృద్ధి చూపలేని అసహాయుడనయ్యాను. రేపు పరీక్షలో సహాయము చేయి తండ్రీ." అని ప్రార్థించేవాడు. యోసేపు బాల్యంలో కలలు కన్నాడు. ఆకలే జీవితాంతం

వెంటాడి అతనికి ధైర్యాన్ని నిబ్బరాన్నిచ్చింది. అద్భుతంగా కలలో కొన్ని జవాబులుగా గుర్తించి దేవుని అపార కరుణకై అద్భుతమైన సమయోచిత సహాయానికై అత్యంత ఆనందభరితుడై స్తుతించి ఘనపర్చాడు.

బెన్ గ్రహించిన సత్యం ఒక్కటే సర్వసృష్టిని సృజించి గ్రహాలను తన అధీనంలో ఉంచగల సర్వాంతర్యామి చిన్న చీకటిగదిలో నున్న అనామకుడైన నల్లపిల్లవాడి అవసరానికై మంచి కలను నిర్ణయించి అవసరాన్ని తీర్చిన గొప్ప దేవుడు స్తోత్రార్హుడని జీవితాంతం కృతజ్ఞత కల్గియున్నాడు. దేవుడిచే కలలు వరాలు ఆ అందం ఆనందం ఎన్నటికీ వాడిపోదు. శాశ్వతంగా వికసిస్తుంది. అవసరతలో దేవుని సన్నిధిలో ప్రార్థించి పొందుకోవడంలో తర్ఫీదు పొందాడు.

స్వార్థపూరిత హృదయాలను మార్చుకొని ఆయన మీద ఆధారపడడానికే దేవుడు ప్రేమతో అనేకసార్లు కష్టాలపాలు చేస్తాడు. ఆయన చిత్తాన్ని నెరవేర్చేందుకు మానవులు సిద్ధంగా ఉన్నారా లేదా పరీక్షించేందుకు దేవుడు ఎప్పుడూ ఇష్టపడతాడు.

పాతనిబంధనలో జవాబులిచ్చి ప్రేమించిన దేవుడు. 20వ శతాబ్దములో బెన్ పట్ల చూపిన ప్రత్యేక ప్రేమకై తన్మయుడై గట్టిగా నవ్వుకొనేవాడు. అత్యంత ఆకర్షణీయమైన హృదయ సౌందర్యాన్ని వెలికి తీస్తున్నాడు. దేవుడు తన జీవితాన్ని కలుగజేసుకొని ఆశీర్వదిస్తున్నాడని, దేవుని హస్తం అతనిపై బరువుగా ఆనుకొని ఉన్న అనుభూతి పొందేవాడు. దేవుడు తనకై ఒక ప్రత్యేక మార్గాన్ని పరిచి చూపిస్తున్నాడనీ, డాక్టరుగా రూపొందించేందుకే కాదు ఆ దేవునికి మహాత్యాన్ని ప్రచురించేందుకు ఘనమైన పాత్రగా కుమ్మరి సారిపై మట్టితో కరిగించి, విరిగించి రూపుచ్చి, నిండించి వినియోగించడానికి సిద్ధపడుచున్నారని దృఢంగా నమ్మేవాడు.

కలలో ప్రశ్న జవాబు పత్రాన్ని చూపించిన ప్రభువు 97/100 మార్కులతో ఘనపరచి తరగతిలో వెనుకబడిన రసాయనక శాస్త్రములో 100% సంపాదించి అందరినీ ఆశ్చర్యపరచగా నిండుమనస్సుతో దేవుని మౌనంగా కన్నీటితో స్తుతించాడు.

బెన్‌కు పేదరికము ఛాయలు వీడలేదు. సరియైన వస్త్రాలు లేవు. ఏల్ కాలేజీలో అంతా మంచి బట్టలే ధరిస్తారు. ఖాళీ సమయాల్లో ఉద్యోగం చేస్తేనే సంపాదించవచ్చు. గతంలో హైస్కూలులో ఉన్నప్పుడు సహాయపడిన వ్యక్తుల్ని సంప్రతించి బెన్ కాలేజీలో అధికారులతో సిఫారసు ద్వారా అవకాశం రాగా మంచి అభిప్రాయము గల అధికారులు రిపోర్టు ఆధారంగా ఉద్యోగం యిచ్చారు. తెల్లని యూనిఫారము, టైతో, చేసే పనిని చాలా సమర్థవంతంగా చేసి అధికారుల మన్ననలు పొందాడు. ఆ తర్వాత వేసవిలో రోడ్డుమీదున్న మురికి సంచులను సేకరించే ఉద్యోగములో నియమించబడ్డాడు. అధికారులు పనివారితో పనిచేయించడం చాల క్లిష్టంగా ఉండే పరిస్థితుల్లో బెన్ రాక గొప్ప మార్పును తెచ్చింది. సృజనాత్మకత పద్ధతులలో కొన్ని వందల సంచులను చేరదీసి ఆ స్థలాలను శుభ్రపరచాలి. బెన్ తన బృందం ఉదయాన్నే లేచి, ఎవరూ లేని సమయంలో ఎండ బాధించని వేళ పూర్తిచేసిన పనిని బట్టి ఎంతో విరామము లభించగా అధికారులు

పనివారు కూడా ఆనందపడేవారు. యోసేపు చెరసాలలో, పోతిఫరు యింటిలో నమ్మకమైన వాడిగా నుండి యువరాజు స్థాయికి చేరినట్లే బెన్ గతంలో శ్రమలన్నీ గొప్ప డాక్టరుగా ప్రపంచమంతా అభినందించేంతగా దేవుడు దీవించాడు. దేవుడు వాడుకొను వ్యక్తులను ప్రతి చిన్న అనుభవంలో బిడ్డగా చేసుకొని, చేయిపట్టి నడిపించి, ఆదరించి ప్రేమించి అంతము వరకు తోడుండేది యథార్థం.

బెన్ చేయడానికి ఎంతో నీచమైన పని దొరికినా దానిని దేవుడే సహాయం చేసాడన్న కృతజ్ఞతాభావంతో సమర్థవంతంగా చేసేవాడు. ఎంతో కష్టపడి తక్కువ జీతంతో పోస్ట్‌మేన్ పనిచేసాడు. ఆ తర్వాత కారు రిపేరు చేసే పని దొరికింది. అతని పని మెచ్చుకొని పెద్ద పదవినిచ్చారు. విరామ సమయాల్లో కష్టించి పనిచేసి ఆ డబ్బుతో పుస్తకాలు కొనుక్కొని ఫీజులు కట్టేవాడు.

అమ్మమాటలు, దైవవాక్యంలో సత్యాలు బెన్ వెన్నంటే ఉండేవి. "బెన్, నీవు ఏ రంగులో ఉన్నా ఫర్వాలేదు. నీవు మంచివాడివిగా ఉండాలి. అప్పుడే గుర్తింపబడగలవు. అసూయతో నీ పనికి అడ్డం కల్గిస్తారు. అది నీ గమ్యం చేరడానికి, నీవు చేయవలసినంత సమర్థతతో చేయడానికి ఏదీ ఆటంకం కాదు. గుర్తుంచుకో." చాలినంత డబ్బు లేనప్పుడు యెహోవా ఈరే దేవుడే చూచుకొనును. సమృద్ధినిచ్చి తన ఐశ్వర్యము చొప్పున ప్రతి అవసరత తీర్చగలడని ప్రార్థన ద్వారా దేవుని ఆశ్రయించడం బెన్ ఎన్నడూ మరువలేదు.

అద్భుతంగా ఒకరోజు రాళ్ళపై నడుస్తూ, అకస్మాత్తుగా క్రిందికి చూడగా 10 డాలర్ల నోటు దొరికింది. అక్కడ జన సంచారం ఏ మాత్రం లేదు. దేవుడే తన అవసరత గ్రహించి ఆనాడు ఏలియాను కాకులతో పోషించిన అనుభవాన్ని జ్ఞాపకం చేసుకొని స్తుతించాడు. ఒక పరీక్ష సమయంలో నోటీసు పెట్టారు. పరీక్ష వ్రాయకుండా ఎవరూ బయటకు పోరాదు. విద్యార్థులు పరీక్ష హాలు చేరారు. గంట కొట్టారు. ప్రశ్నాపత్రం యివ్వగానే అంతా నోరు తెరిచారు. చాల క్లిష్ట ప్రశ్నలుండడం వల్ల అందరూ హాలు వదలిపోయారు. ఒక్క బెన్ తప్ప అందరూ వెళ్ళిపోయినా, బెన్ తలవంచి చివరి సమయం వరకు వ్రాయడానికి ప్రయత్నించుట అధికారి చూచి, ఫోటో గ్రాఫరును వెంటబెట్టుకొని వచ్చి, "బెన్ నీవు నమ్మకమైన విద్యార్థిగా విధేయతగల విద్యార్థిగా వార్తలలో ప్రచురించదలచాము. నీవు విశ్వాసపరీక్షలో నెగ్గావు. 10 డాలర్ల బహుమతికి అర్హుడవే." అంటూ ప్రశంసించారు. దేవుడే వీరి ద్వారా యీ గౌరవాన్నిచ్చారని బెన్ పూర్తి విశ్వాసం.



## 5. బెన్ ప్రేమ - వివాహము

బెన్ డాక్టరు కోర్సులో మూడవ సంవత్సరము చదువులో ఉండగా క్రొత్తగా చేరిన విద్యార్థిని క్యాండీ, 5 అడుగుల ఏడు అంగుళాల పొడవుతో అందమైన చిరునవ్వుతో బెన్ ఆకర్షణలో పడింది. బెన్

స్వతహాగా పిరికివాడు. అమెరికాలో యువతీ, యువకులు డేటింగు పద్ధతిలో విడిపోవడం అంటే చిరాకు.

వీరిద్దరి జంట బాగుందని స్నేహితులు ప్రశంసించడంతో బెన్, ఆమెను ఇష్టపడేవాడు. ఆమె కూడా కలిసి వున్న సమయాల్లో ప్రేమగా పలుకరించడం, అభిరుచులు పంచుకోవడంతో కాస్త సమీపస్తులయ్యారు. ఫిడేలు వాయిద్యం వాయించడంలో నేర్పున్న ఆ అమ్మాయితో సంగీతంపేరున మాటలు పెంచేవాడు. బెన్ తరచుగా వెళ్ళే గుడిలో పాటలు పాడి వాయిద్యాలు వాయించే వ్యక్తి కావాలని తెలిసి క్యాండీని పరిచయం చేయగా ఆదివారాలు హాయిగా కబుర్లతో గడిపేవారు. బెన్ క్యాండీల ప్రేమ వ్యవహారం స్థిరపడడానికి కారణ ం ఒకసారి యిద్దరు ఒకేకారులో సుదీర్ఘప్రయాణం సహకరించింది. 1973లో డాక్టరు కోర్సు పూర్తయింది. ఆ తర్వాత వివాహ జీవితంలో స్థిరపడ్డారు.

డాక్టరుగా బెన్ తన వైద్యరంగంలో అతి క్లిష్టమైన కేసులను అవలీలగా నిర్ణయాలు చేసి సమర్ధవంతంగా ఆపరేషన్ జరిగించే నేర్పు ప్రదర్శించేవాడు.

రెసిడెన్సీ చేసేకాలంలో మెదడులో కణితి రోగికి ఆపరేషను చేయాలి. గొప్ప గొప్ప డాక్టర్లు ఎంతో పెద్ద తతంగాన్ని నిర్ణయించారు. బెన్ థియాలజీ డాక్టర్ల అనుమతితో ఎన్నో గంటలు కృషిచేసి, రెండు రింగులు చేర్చి మధ్య ఏర్పడిన కోడిగుడ్డు ఆకృతిలో ఆరంధ్రస్థానాన్ని కణితి గుర్తించి అతి సుళువుగా ఆపరేషన్ జయకరంగా చేయడం ఆ డాక్టర్ల బృందాన్ని అమితాశ్చర్యంలో ముంచింది.

బెన్ హస్తాల్లో దేవుని హస్తముంది అని బెన్‌తోపాటు పలువురు గుర్తించారు. కొందరు బెన్ యింకా నేర్చుకొనే స్థాయిలో ఉన్నాడు. 'జాగ్రత్త' అని మందలించేవారు. బెన్ ఏనాడూ మిషనెరీ డాక్టరుగా ఉండాలన్న సత్యాన్ని మరువలేదు. న్యూరో సర్జన్‌గా రెసిడెన్సీ చేయడానికి జాన్ హాప్‌కిన్స్‌కి దరఖాస్తు పెట్టాడు. ఇంటర్వ్యూకి పిలిచారు. బెన్ చూపుల్లో నిబ్బరము అధికారులనాకర్షించింది. చిన్న ప్రార్ధన చేసుకున్నాడు. "ప్రభువా, నీవు నన్ను కోరుకున్న గొప్ప స్థలమిదే. సరియైన మార్గాన్ని తెరిచి నీవే ఘనత, మహిమ పొందండి. దయతో వేడుకొంటున్నాను ఆమెన్." అన్నాడు.

అయ్యా, ఈ స్థలమే నేను కోరుకుంటున్నాను. నాకున్న ఆశ ఒక్కటే, యిక్కడ డాక్టరుగా ఉండాలని ప్రగాఢ వాంఛ." అని అధికారులతో ధైర్యంగా తన కోరిక వెలిబుచ్చాడు. సంగీత పిపాసగల అధికారి సంగీతంలో మెళకువల గూర్చి అడిగిన ప్రశ్నలను బెన్ గతంలో నేర్చిన జ్ఞానాన్నుపయోగించి అతి చాకచర్యంతో అందించిన వివరాలకై ముగ్ధుడై "బెన్, నీ జ్ఞానం, నీ గత రికార్డులలో ప్రతిభ, నీ పలు సిఫారస్సులు, నీవు నాతో మాట్లాడిన తీరు నన్ను ఆనందపరిచాయి." అంటూ ప్రశంసించాడు. రోమా 8:28 దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి మేలు కలుగుటకైసమస్తము, సమకూడి జరుగుచున్నవని ఎరుగుదును. నేను చేయగలను. సమస్తము చేయగలను. నన్ను బలపరచు దేవుని యందు సమస్తము చేయగలను. బెన్ అమ్మనేర్పిన వాక్కులివే. దైవం నిరంతరం తోడుగా ఉన్న అనుభవం బెన్‌ను ధైర్యపరచేది.

1975 వేసవిలో జూలైలో 6వ తేదీ కాండీని వివాహమాడాడు. భార్య ఉద్యోగం చేసి బెన్‌తో

సహకరించింది. 2వ, 3వ సంవత్సరాల మధ్యకాలము భార్య ఇన్సూరెన్సు కంపెనీలో ఉద్యోగం చేసింది. బెన్ వాళ్ళ అమ్మ చెప్పే మాటలెన్నడూ మరువలేదు. ఆమె గొప్ప గురువుగా బోధించింది. "ఎన్ని డబ్బులు సంపాదించినా అందరూ సామాన్య మానవులే. ఎన్నో బలహీనతలు గలవారే. గురిచూచి బ్రతకాలి అనుకున్నది. సాధించాలి. నమ్రతతో జీవించాలి. నేను చేయగలననే ధీరత్వంతో నిండిపోవాలి. దైవభక్తి ఏనాడూ దూరం కారాదు."

బెన్ డాక్టరుగా ప్రవేశించిన ఆస్పత్రి నర్స్ "ఏయ్, ఎవరు నీవు? ఎందుకొచ్చావు' అని అరిచింది. నేను ఒక డాక్టరుగా వచ్చాను అనగానే నమ్మలేదు. నల్లవారు డాక్టరు రెసిడెన్సీ చేసిన అనుభవం చాలామందికి లేదు. ఊపిరితిత్తుల విభాగంలో అసలు లేదు.

ఆ కాసేపటిలో తెల్లగౌనుపై పేరు చూపించిన తర్వాత ఆమె నమ్మినవ్వింది. చాల మంది రోగులు నల్లడాక్టరు మాకు వద్దు అనేవారు. పెద్ద డాక్టరు మాత్రము "మీకు వైద్యం కావాలంటే ఆ డాక్టరు చూడాలి లేదా వెళ్ళిపొండి." అని గద్దించి, "బెన్, కొందరి మనస్సులు జాతి ప్రియత్వంతో మకిలిపట్టాయి. నీవు యివేమీ పట్టించుకోకు అనేవాడు. బెన్ పెద్ద గురువైన దైవభక్తి గల తల్లి మాటలు జ్ఞాపకము వచ్చేవి.

"బెన్, అమాయకులుగా ప్రవర్తిస్తారు. వారిలో విజ్ఞానము కల్గేలా నీవే కృషి చేయాలి." అన్నమాట ధైర్యాన్నిచ్చేది. ఎక్కడ పనిచేయాలో అదే ప్రాంతంలో దేవుడే నిర్ణయించి సమర్ధవంతంగా పనులు చేసి అనేకుల ప్రశంసల నందుకొనేవాడు. కొందరు బలహీనంగా చూసేవారు. "బెన్, నీవే బాగా నేర్పరిననుకొంటున్నావా? నీవు చేసే పనులేవీ నాకు నచ్చవు. ఒక్క క్షణంలో నిన్ను ఇక్కడనుండి పంపేయగలను జాగ్రత్త." అనేవారు.

"అంతేనా, యింకా మీరేమైనా చెప్పాలా?" అని చాల సౌమ్యంగా జవాబిచ్చి నవ్వేవాడు. 5వ సంత్సర వైద్యవృత్తిలో మెదడులో కణితలు గూర్చి వివరంగా పరిశోధనలు చేసాడు. ఎలుకలతో, కోతులతో, కుక్కలతో ప్రయోగాలు చేసేవారు. CT Scan, MRI వివరాలు తెలిశాయి.

"బెన్ తీవ్రంగా ఆలోచించసాగాడు. మెదడులో కణితి ప్రయోగించాలంటే, ఎలుక, కోతికాదు. తెల్లకుందేలు సరైనదని, అవి న్యూజిలాండులో ఉంటాయని గ్రహించాడు.

$VX_2$ మెదడులో ఏర్పడతాయని తేలింది. సమర్ధవంతంగా పరిశోధన స్వల్పకాలంలో ముగించిన బెన్ చీఫ్ రెసిడెన్సీలో చేరాడు. అదొక గొప్ప మలుపు చేయి తిరిగిన సమర్థుడైన డాక్టరుగా తేలాడు. కానీ నల్లవారిపట్ల నిరాదరణ బాధించేది. సరే ఆస్ట్రేలియాలో కొంతకాలముండగలమా అని భార్యతో సంప్రదించి వివరాలు సేకరించగ, ఆ ప్రాంతంకూడా జాతిపట్ల తేడాగా చూడడం తెలిసికొని ఆలోచనలో పడ్డారు. డబ్బు చాలదని తెలిసినా దైవ చిత్తానుసారం ఆస్ట్రేలియా వెళ్ళారు.

అందమైన ప్రకృతి వాతావరణంలో క్యాండీ ఫిడేలు ప్రయోగం ఆనందంగా జీవితం సాగింది. బెన్ వైద్యవృత్తిలో క్రొత్త సవాళ్ళు ఎదుర్కోవలసి వచ్చింది.

యిద్దరి రోగులలో ఒకరికి మెదడులో కణితి. చెముడు, ముఖంలో పక్షవాతం వచ్చి పూర్తిగా ఒక

భాగములో అచేతనంగా ఉండడం కూడా వ్యాధిలో భాగంగా బెన్ గమనించాడు. ఆపరేషన్ చేస్తే కొన్ని నరాలు తెగిపోతాయని పెద్ద డాక్టర్లు తెగేసి చెప్పగా, బెన్ వారించాడు. "డాక్టరు గారూ, క్రొత్త పద్ధతులతో నరాలు తెగిపోకుండా ప్రయత్నించాలని ఆశిస్తున్నానండీ." వినయంగా బెన్ తెల్పాడు. గతంలో అమెరికాలో డాక్టర్ లాంగ్ గారి ఆధ్వర్యాన గంటలకొలది నిలబడి చేసే మెదడు ఆపరేషన్ల అనుభవం దేవుని కృపలో అనుగ్రహించబడిందని బెన్ తన జీవితంలో ఆస్ట్రేలియాలో ఒక సంవత్సరంలో వారిచ్చిన ఎక్కువ అవకాశాలు, చేసిన విలువైన విభిన్న ఆపరేషన్లన్నీ విజయపరంపరలో ఎందరితోనే అభినందనలనందుకొనుట దేవుని కృప అని బెన్ కుటుంబం నమ్మి దేవుని స్తుతించే వారు కొందరు బిడ్డలకు బెన్ పేరు నామకరణం చేసుకొనేవారు.

1983 సెప్టెంబరు 12 తేదీ బెన్ తండ్రి కాగల్గాడు. ముగ్గురు కలసి అమెరికా చేరారు. ప్రముఖ జాన్ హాప్కిన్స్ ఆస్పత్రిలో జాతి, రంగు తేడాలెక్కువగా నున్న విధము, అనుభవంతో తెలుసు అయినా ప్రభువు చెప్పిన సందేశం జాతిమత కుల విభేదాలు మరచి అందరూ దేవుని బిడ్డలు గనుక సేవ చేయడం బెన్ కర్తవ్యము ధైర్యంగా చేరాడు.

అమోఘమైన ప్రజ్ఞతో, అనుభవంతో ఆస్ట్రేలియాలో నేర్చుకొనిన మెళకువలతో దేదీప్యమానమైన దేవుని ఎనలేని తలాంతులతో బెన్‌లో నేర్పు ఓర్పు అనేకులలో దాగిన జాతి విభేదాలు దూరమై డాక్టర్ బెన్ చేయి తగిలితే చాలు దేవుని హస్తమే అని నమ్మసాగారు.

ప్రభువుహస్తము నడిపింపు బెన్ స్పష్టంగా చూచేవాడు. ప్రతిరోగిని ముట్టుకొని వైద్యం చేసేముందుగా మిషనరీ డాక్టరుగా కళ్ళు మూసుకొని ప్రార్థించి, రోగిని దేవుని హస్తాలముందుంచి ఆపరేషను ఆరంభించేవాడు. బెన్ అద్భుత హస్తాల మహిమ ఆ ప్రాంతమంతా వార్తలలో ప్రకటించి ప్రముఖ డాక్టరుగా పేరు పొందాడు.

## 6. డాక్టరు బెన్ - గొప్ప ప్రతిభకు అంకురార్పణ - పరిచర్య



బెన్ జీవితంలో గుర్తుంచుకోదగిన పేషంటు పేరు మెరండా. మూడు సంవత్సరాలుగా బాధపడుతున్న పాప కొరకు తల్లిదండ్రులు ఎందరో డాక్టర్లను సంప్రదించి చివరకు బెన్ దగ్గరకు చేరారు.

మెదడు ఆపరేషన్లు 1940 నుండి 1985 వరకు చెప్పుకోదగ్గ సత్ఫలితాలు లేవు. మూర్ఛలలో ఆరంభమైన జబ్బు, మెదడులో తుఫాను రేపేది. మత్తు మందునుపయోగించేవారు. నాల్గవ పుట్టినరోజు నాటికి మూర్ఛల సంఖ్య ఎక్కువైంది. ప్రతిసారి ఆమెను తీవ్రంగా బలహీనపర్చేవి. సరిగ్గా

మాట్లాడలేకపోయేది. రోజుకు 100 పైగా మూర్ఛలు ఎదుర్కొనవలసి వచ్చేది. కుడిభాగం పాడయింది. ఆహారం తీసుకొనలేని అసహాయత కల్గేది.

లూయిస్ టెర్రీ తల్లిదండ్రులు ఎంతో దుఃఖంతో ఉండేవారు. ఎన్నో పుస్తకాల్లో వ్యాధి విషయాలు చదివి తెలుసుకునేవారు. ఎందరినో స్పందించి చివరకు డాక్టరు బెన్ పనిచేసే ఆస్పత్రికి రికార్డు పంపి వారి సలహా మేరకు మెరిండాను ఆస్పత్రిలో ఉంచి, పరీక్షలు కొనసాగించి, ఆపరేషను నిర్ణయించారు. డాక్టరు బెన్ సూటిగా తల్లితో చెప్పారు. "అమ్మా, పాప ఆపరేషన్ చాల క్లిష్టమైనది. బ్రతికితే మంచిదే. కానీ నమ్మకం చెప్పలేము." "సరే డాక్టరు గారు. ఆపరేషన్ లేకపోయినా చనిపోతుంది. ఒక అవకాశంగా చూడండి." తల్లి ఆవేదనతో జవాబిచ్చింది. "పాపా, నీకేమి కావాలమ్మా? ఆపరేషన్ పూర్తవగానే నీకిస్తాను. చెప్పు తల్లీ." అన్న అమ్మ ప్రశ్నకు మరెన్నడూ ఫిట్స్ రాకపోతే అదే చాలమ్మా అంది. ఆరాత్రి డాక్టరు బెన్ పాపదగ్గరకు చేరి పాప ఆట వస్తువుతో ఆడుకొని పలుకరించి ధైర్యం చెప్పి, తల్లిదండ్రులకు మాత్రం నిజంగా ఎంత బాగా ఆపరేషన్ చేసినా ఏమేమి పర్యవసానంగా సంభవించగల అవకాశాలన్నీ మరలా వివరించారు. చివరిగా వారిని దైవాన్ని ప్రార్థించి పూర్తిగా దేవుని చిత్తం మీద ఆధారపడండి అని హెచ్చరించాడు. ప్రతి రోగిపట్ల డా॥ బెన్ అదే పద్ధతి నుపయోగించే వాడు. పరమవైద్యుడైన ప్రభువే అద్భుతాలకు నిలయమని గాఢంగా నమ్మిన వ్యక్తి డా. బెన్. ఆ రాత్రి బెన్ మౌనంగా ప్రార్థించాడు.

"ప్రభూ, మెరండాను నీకు సమర్పిస్తున్నాను. చనిపోయినా బ్రతికినా, నేను చేయగల్గిన సమర్థత నీవిచ్చినదే. నమ్మకంగా పూర్తిచేస్తాను. దయతో సహాయము చేయండి." ప్రార్థన తర్వాత ప్రశాంతంగా నిద్రపోయాడు.

అద్భుతమైన ఆపరేషన్ ఆరంభమైంది. మొదటిగా పుర్రె అడుగు భాగాన సూది దించారు. నరాల్లో రక్తాన్ని పీల్చేగొట్టాలతో సరిచేసారు. పుర్రెలో మరొక పొరను కత్తిరించారు.

చొక్కా బొత్తలంత రంధ్రాలు (6) ఆరు రంధ్రాలు చేసాడు. అవి అర్ధ చంద్రాకారంగా ఉన్నాయి. రంధ్రాలతో తీగెను దూర్చి పుర్రె కొంత భాగాన్ని లేపారు. లోపల మెదడు విపరీతంగా వాచి ఉంది. దానికి మందు పంపి వాపు తగ్గించాడు. సన్నని సూదులు ప్రయోగించి ఆపరేషన్ సాగించారు. చాల గంటలు గడిచాయి. రక్తం చాల పోయింది. పరిస్థితి ఎప్పటి కప్పుడు తల్లిదండ్రులకు తెలిపేవారు బెన్ ఆపరేషన్ చేస్తూ కూడా దేవుని ప్రార్థించి స్తుతించేవాడు.

"ప్రభువా నా చేతులకు నేర్పు నిచ్చి నీ జ్ఞానంతో నన్ను అభిషేకించి, ఎంతో భయంకర వ్యాధి పీడితుల్ని బాగుచేయడానికి నీవు నా జీవితాన్ని సిద్ధము చేసినందుకు నా నిండు కృతజ్ఞతలు. అంతము వరకూ దయతో నన్ను నడిపించు." బెన్ ప్రార్థన వినడానికి ప్రభువెల్లప్పుడూ సన్నిహితంగా నిలిచేవాడు. ఇక వ్యగ్గా అన్ని అమర్చి కుట్లు వేసారు. మరొక సంశయము లేచింది. మరలా ఫిట్స్ వస్తే ఏం చెయ్యాలి? వెలుపలి గదిలో ఆమె తల్లిదండ్రులు ప్రార్థిస్తూ నిరీక్షిస్తూ 10 సుదీర్ఘ గంటలు గడిపారు. ఎన్నో సూదులు, గొట్టాలు ఆమె శరీరాన్ని

నింపేసాయి. చాలా నీరసంగా సోలిపడి ఉంది. ఆపరేషన్ పూర్తయిన కొన్ని గంటల తర్వాత తల్లి ఆత్రంగా బిడ్డను ముద్దాడింది. ఒక్కక్షణం పాప కళ్లు రెపరెపలాడాయి. అమ్మా, నాన్న, నేను మిమ్ములను ప్రేమిస్తున్నాను. సన్నని బలహీన స్వరంతో పలికిన ఆ బంగారు పలుకుల హీనస్వరం అమృతం చిలికిన అనుభూతి కల్గింది. ఆనంద భాష్పాల ప్రవాహాల మధ్య కౌగిలింత చెప్పలేని ఆదరణ నిచ్చింది.

అంత స్వల్ప వ్యవధిలో కోలుకొని మాట్లాడగల్గుట బెన్‌ను కూడ ఆశ్చర్యపరచగా దేవుని ప్రార్థించి స్తుతించాడు. పాపమాటలన్నీ వింటుంది. మాట్లాడగల్గింది. గుర్తించగల్గింది. మెదడులో ఎడమ భాగాన్ని తీసి వేసినను మాట్లాడగల్గుట అనేకులను ఆశ్చర్య చకితులను చేసి ప్రవాహాల వలె చూపరులు విచ్చేసిన వైనము వార్తాపత్రికలలో ముద్రించారు.

ఎవరి నోటిలో నుండైన వచ్చిన ఒకేమాట "దేవునికి మహిమ స్తోత్రం." నెమ్మదిగా మెరండా నడువసాగింది. టీ.వి. ఇంటర్వ్యూలు, ఆపరేషన్ విజయవంతమైన వైనం అంతటా ప్రకటించారు. యీ ప్రగతి అసూయపరులకు అవకాశమని భావించి, యింక పరీక్ష పూర్తి కాని ట్రయినింగులో డాక్టరుగా బహిరంగ ప్రదర్శనలకై తావివ్వక ఒదిగి వినయంతో ప్రభువుకే ఘనత ఆపాదించి మౌనం వహించి ఊరుకున్నాడు.

యీ బహిరంగ పొగడ్తలవల్ల లాభమేమి అని ప్రశ్నించి, అదిదేవుని మహిమ పర్చగల్గితే చాలనేవాడు. ప్రతిసారి, బెన్, తనకు అప్పగించిన పనిలో దేవుని హస్తాన్ని చూచాడు.

30 పైగా పెద్ద ఆపరేషన్లు చేయగా ఒక్కరు చనిపోయారు. అతి చిన్నవయస్సు గల రోగి వయస్సు 3 నెలల జోయిస్ జెనిఫర్ అనే మరొక రోగి 5 నెలల వయసు. జెనిఫర్ తల్లిదండ్రులు చాల అవగాహన గలవారు. జెనిఫర్ ఆపరేషన్ చేసి బెన్ యిల్లు చేరారు. వెంటనే ఆసుపత్రి నుండి ఫోను రాగా వెంటనే తిరిగి జెనిఫర్‌ను చేరాడు. చూస్తుండగానే జెనిఫర్ ప్రభువు చెంత చేరుతుందని తెలిసికొని బెన్ ప్రార్థించసాగాడు.

"ప్రభువా, జెనిఫర్‌ను బ్రతికించి దయచేసి, దయచేసి, దయచేసి బ్రతికించండి." లాభం లేకపోయింది. బెన్ పసిపిల్లవాడిలా రోదించాడు. తల్లిదండ్రులను చేరి వారిని ఆలింగనం చేసుకొని రోదించసాగాడు. చివరికి వారు "డాక్టరు బెన్. మీరెంతో సమర్థవంతంగా మీ పని చేసినట్లుగా మాకు నమ్మకమయింది. ప్రభువు చిత్తము యీ విధంగా నిర్ణయమైతే మనము నిమిత్త మాత్రులమే. ధైర్యంగా ఉందాము." అన్నారు. బెన్ జెనిఫర్‌ను ఎన్నడూ మర్చిపోలేదు. తను కూడా ఒక తండ్రి.


Dr.Ben with his mother Sonya and wife Candy

అభినందనీయుడు, సున్నిత భావాలు గల బెన్ నిజంగా మిషనెరీ డాక్టరు. దేవుడు శ్రద్ధతో మలిచిన అందమైన డా॥ బెన్.

మరొక సంఘటన 1985 బెత్ అనే పాప ఊయల హాయిగా ఊగుతూ పడిపోయింది. బొప్పి కట్టింది. క్రమేపీ ఫిట్స్‌తో ఆరంభమయిన ఆ వ్యాధి బాధించింది.

1979లో సవ్యంగా పూర్తి ఆరోగ్యంతో పుట్టిన అందమైన ఆపాప తీవ్రంగా మూర్ఛలతో నలిగిపోయింది. తల్లి తెలివైన స్త్రీ లైబ్రరీలో పుస్తకాల్లో జాన్‌హాప్కిన్స్ గూర్చి ఆపరేషన్ల ఘన విజయాన్ని గూర్చి చదివి ప్రభావితమై వారిని సంప్రదించగా 1986 సం॥ ఆస్పత్రి పాలైంది. ఏదో సలహా చికిత్స పనిచేయక మూడునెలల్లో నోటి మాట తేడా తెల్సింది. ఆపరేషన్ చేయాలన్నారు. అంతసవ్యంగా ఉందని తలంచారు. పాప స్థితి కోమాకు చేరింది. ఆశ అడుగంటింది. రెండు వారాలుగా తల్లిదండ్రుల ముఖాలు చూడాలంటే దిగులు ఆవరించేది. బెన్ ప్రార్థించసాగాడు. ఆ స్థితిలో వీడియో చూపిస్తూ ఆమెతో మాట్లాడుతూ ఉండేవారు. ఆమెను స్పృశిస్తూ ఉండడం, దగ్గరగా నిల్చి ప్రార్థించడంతో ప్రభువామెను ముట్టారు. అకస్మాత్తుగా ఒకరోజు తెల్లవారు జామున 2 గం॥ సమయంలో "డాడీ, నా ముక్కు దురదగా ఉంది." అని పల్కింది. "ఏమిటి? పాప స్వరమేనా అని ఒక్కసారిగా ఎగిరి గంతేసాడు పాప తండ్రి. గట్టిగా అరచి పాప మాట్లాడగలిగింది అని నర్స్‌తో చెప్పగా అందరూ చేరారు. దూరంగా నున్న డాక్టర్ల బృందం పరుగెత్తి ఆ గదినిండా చేరిపోయారు. సన్నని అందమైన నవ్వు పెదవులపై విచ్చుకొని అందరినీ ఆశ్చర్యంతో ఆనందంతో నింపింది. ప్రతి ఆపరేషనూ ఒక కథగా బెన్ గుండెల్లో జ్ఞాపకంగా, ప్రభుని స్తుతించి ఘనపరచే చరిత్ర మిగిల్చింది. ఆ తర్వాత డాక్టర్లు విమర్శలు, వ్యతిరేకత బెన్‌ను బాధించాయి. ముఖ్యంగా డెనిస్ వ్యాధి సమయంలో కోమానుండి తేరుకున్న ప్రభువు చేసిన అద్భుతం ద్వారా బెన్ నేర్చుకున్న సత్యాలు. దేవుడు సమస్యలలో నుండి పైకి రాలేని స్తితి ఏనాడూ రానీయడు. రెండవదిగా ప్రతి ఒక్కరికీ వారి సామర్థ్యాలు వారి ఉద్యోగ పరిమితులు బాగా తెలుసు. అధికారాన్ని బట్టి, పలుకుబడిని బట్టి వారికే అంతా తెలుసుననే భావాలున్నాయి. అయితేనేమి? కొన్ని వ్యతిరేకతలను ధైర్యంగా ప్రభువిచ్చిన అద్భుత జ్ఞానవరం అనే నేర్పు ద్వారా మరెన్నో క్లిష్టమైన ఆపరేషన్లను ప్రభువుతో సంప్రదించి ఘన విజయాలను చేపట్టే ప్రభువు ఘనపర్చడం బెన్‌కు వెన్నతో పెట్టిన విద్యగా మారింది.

మరొకసారి కారు గుద్దిన ప్రమాదంలో కంటిచూపు సరిలేక ఆపరేషన్ చేయవలసి వచ్చిన చోచో పరిస్థితి ఎమర్జన్సీ ఆపరేషన్ కథ మరపురానిది. రెండుగంటలు మెదడు ఆపరేషన్ జరిగింది. కొందరు డాక్టర్లు వ్యతిరేకించారు. ఏదో తేడా వస్తే తిరిగి ఆపరేషన్ చేసారు. ఏదేమయినా 6 వారాలలో చోచో కోలుకొని 4 సంవత్సరాల వయస్సులో పూర్తి ఆరోగ్యం గల బిడ్డగా చూచి అందరూ దేవుని స్తుతించగల్గారు. చార్లెస్‌కు కారుగుద్ది 10 సం॥ల వయస్సులో చికిత్స ద్వారా కోలుకొన్నాడు.

మరొక పెద్ద ఆపరేషను ముందు 30 మంది వరుసగా ప్రార్థించాసాగారు. క్రెయిగ్ అనే వ్యక్తికి ఆపరేషన్ చేయాలి. బెన్ కూడా ప్రార్థించాడు. బెన్ అమ్మగారు రోగి భార్య సూజన్‌కు తెలుసు. "మీ అమ్మగారేమనేవారో గుర్తుందా? బెన్, ఏ అవసరం కోసమైనా దేవునిని నీవు అడిగితే, పూర్తిగా పొందామని నమ్మాలి. తప్పక నెరవేర్చు దేవుడే మన గొప్ప దేవుడు."



బెన్, "ఆంటీ, మీకు చాలా బాగా గుర్తుంది." అని అభినందించాడు. సూజన్ భర్తకు చాల చరిత్రగల బలహీనతలెన్నో ఉన్నాయి. ఎంతో కాలముగా పరిచర్య చేస్తూ నలిగిపోయింది. అదుపులేని రీతిగా కణితిలు ఏర్పడే జబ్బు. రోగి స్వయంగా బెన్ కోసం ప్రార్థించాడు. "బెన్, నీ చేతులను దేవుడు వాడుకోవాలి. అదే మా అందరి ప్రార్థన." "ఎంతో కష్టమైన ఆపరేషన్ జయకరంగా ముగిసింది. నెమ్మదిగా రోగి కోలుకొని ఆహారం తీసుకొన్నట్లు ఫోను అందుకున్న బెన్ మరొక పర్యాయము దేవుని స్తుతించి ఘనపర్చాడు.

మరొక గొప్ప చరిత్రాత్మకమైన ఆపరేషన్ అతికిన కవలలను విడదీయడం. 22వ ఆపరేషన్ విజయవంతమైనందున వార్తలతో సర్వ ప్రపంచమూ గుర్తించిన గొప్ప విజయం. పాట్రిక్, బెంజమిన్‌లు నేడు ఆరోగ్యంగా సాక్షులుగా నిలిచారు.

"ప్రభువా, బిడ్డలిద్దరూ బ్రతికి చూడగల్గారు. వందనాలు." అన్నాడు. బెన్ చాలాసార్లు కుటుంబ జీవితంలో ఎక్కువ సమయం గడపలేని అసహాయత భార్యను, బిడ్డలను బాధించింది. వారానికి 100 లేదా 120 గంటలు ఆపరేషన్ల సవాళ్లతో జీవించి విశ్వాసము మీద ఆధారపడడం బెన్ జీవిత క్రమము. మిషెనరీ డాక్టరుగా తన అమోఘమైన కృషితో చేయు సేవలు దేవునికి అత్యంత ప్రీతికరమైనదిగా భావించేవాడు. అతని భార్య క్యాండీ మంచి స్నేహితురాలిగా, అతని జీవితానికి మంచితోడుగా అని నమ్మేవాడు. తన కలల ఫలితమే గొప్పగా ఆలోచించు (Think Big). ఏ రంగంలోనైనా రాణించాలంటే యిదే మాట వర్తిస్తుంది. అమెరికాలో యువత వారి అభిమాన సంఘాలలో బెన్ జీవిత చరిత్రను క్విజ్ ప్రోగ్రాముల ద్వారా వ్యాసరచన పోటీల రూపంలో కొనియాడి డాక్టర్ బెన్ నేర్పును శ్లాఘించారు.

భక్తుల జీవిత గాధలు ప్రభావితం చేసి ప్రసన్నులను చేయుననుటలో అతిశయోక్తి లేదు.

వాస్తవ పరిస్థితులనుండే సృజనాత్మకంగా తలాంతులను పదునుపెట్టి గురి చూస్తూ సాగిపోవాలి. చెప్పడం తేలిక. క్రియాత్మకంగా యివన్నీ సాధించాలంటే అనేక కష్టాలను ఎదుర్కోవాలి. సమస్యను చూచి భయపడక శోధించి సాధించటమే ధీరగుణం. దైవబలంతో అవరోధాలపైగా ఎగిరి దూకాలి. అడ్డంకులన్నీ అధిరోహించాలి.

ఎన్ని బాధలు, అవమానాలు ఎదురైనా దేవుని స్మరణ ఎన్నటెన్నటికీ మరువరాదు. దేవునికి అసాధ్యమైనదేదైనా గలదా? కోపాన్ని ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకోవాలి. తల్లిదండ్రుల కష్టాన్ని గమనించాలి. తల్లి ఉపదేశాన్ని తల్లి ఆశయాల్ని గౌరవించాలి. సాటి మానవుల అవసరాల్లో చేయూత నివ్వడానికి సర్వదా

ప్రయత్నించాలి.

జీవితంలో ఏదో ఒకస్థాయికి ఎదిగేలా స్వయంకృషితో దైవనడిపింపులో దేవుని చిత్తానికి ప్రతిక్షణం లోబడి జీవించినప్పుడే జీవితానికి పరిపూర్ణత లభిస్తుంది. అంతేకాదు. మంచి సోదరుడిగా ఎలా ఉండాలో అన్నయ్య పాత్ర ద్వారా నేర్చుకోగల సత్యం యిమిడి వుంది. బెన్ తల్లి పాత్రలో, ఆమె భర్త మోసగాడైన స్థితిలో మతిలేక మానసికంగా వైద్యం చేయించుకుంటూ గుట్టుగా బిడ్డలను పాచిపనులు చేసి పోషించుకొని, భక్తిభావాలెన్నో నేర్చి, మంచి గురువుగా, స్నేహితునిగా ప్రతి అవమానాల్లో, చదువులో వెనుకబడి స్కూల్లో తోటివారు, ఉపాధ్యాయుల అవహేళనల మధ్య ఎలా వ్యవహరించాలో నేర్చిన తీరు ఆకర్షణీయంగా ఆచరణ యోగ్యం కాగలదు.

బిడ్డలను మంచి బాటలో నడపటానికి మంచి హృదయం గల ఒక తల్లిచాలు. పరలోక వారసుల్ని చేయుటయే కాక సమాజసేవలో కన్నీటిమయమైన దుఃఖితులకు చిరునవ్వుగా కారు చీకటిలో కాంతిరేఖగా నిలిచే డాక్టరుగా ఎందరి జీవితాల్లో జీవాన్ని నింపే బిడ్డను చూచి దేవుని స్తుతించి ఘనపర్చిన తల్లి జీవితం ఆదర్శంగా ప్రతి మహిళా గ్రహించగల జీవిత సంగ్రహం. ఆ తల్లి ధన్యజీవి.

మారుతున్న సమాజంలో మనుజులెంతో మారినా, మారని క్రీస్తు ప్రేమలో సాగు జీవితానికి మార్గదర్శకులుగా దేవుని గొప్ప ప్రణాళిక నెరవేరడానికి, అసాధారణ పనులు చేయడానికి సాధారణ వ్యక్తులను ఎన్నుకుంటారనే ఋజువే డాక్టరు బెన్ జీవితం. దీనికై మానవమాత్రుల్ని, ఎన్నికలేని పనిమనిషివి విశ్వాసం మీద ఆధారపడుట నేర్పాడు. ఆమె ఎదుర్కొన్న సమస్యలే ఆమెకు ధైర్యాన్నిచ్చాయి. దూషణ మాటలు, హేళన పలుకులు విని ఆవేశపడక పరిపక్వత లేని, హృదయ సౌందర్యం లేని అసహాయులని, వారిపై జాలిపడేది. అదే మనస్సు బెన్నీకి బలాన్నిచ్చి సమస్యలతో సంరక్షించింది. శక్తివంతమైన స్వభావాన్నలపరచింది.



అధ్యాయము - 2

# బెన్, నాణ్యమైన హస్తాల నేర్పు - దేవుని కూర్పు

దాక్టరు బెన్ కార్సన్ దేవుని పట్ల అచంచల విశ్వాసిగా బాల్యంలో తల్లి భక్తి ప్రభావము వల్ల విజేతగా జీవించగల్గి ప్రగతి సాధించాడు. అతనిలో దేవుడుంచిన తలాంతులను గుర్తించి దానిని పెంపొందించుటకు తల్లి సోన్యా చాల కృషి చేసినది. మట్టిలో మాణిక్యంగా అతి పేదరికంలోనుండి గొప్ప విజయ పరంపరలను సాధించగల్గి జీవిత పయనాన్ని ఆయన ఆనందంగా ఆహ్లాదంగా నేడు కొనసాగిస్తున్నారు. బెన్ బాల్య సంఘటనలన్నీ పై పూతగా ఆదంబరత్వాన్ని, మాయగా కాక స్వచ్ఛతతో నిజాయితీని చాటి చెప్తూ అమాయకత్వం దాగి వుంటాయి. ఆయన తెలియజెప్పే సందేశాలన్నీ దైవభక్తికి నిలయమై, శక్తిగల గొప్ప పనులను చేయగల సమర్థత మనలోనే దాగి వుంటుందంటాయి.

అమెరికా డెట్రాయిట్‌లో కార్సన్ తల్లి సోన్యా, అన్న కర్టీస్‌తో బాల్యంలో గడిపిన ఏకాంతానుభవాలన్నీ ఎంతో మధురస్మృతులుగా ఆహ్లాదకరంగా వర్ణించి చెప్తూ వుంటారు. గతంలో అనుభవించిన పేదరికాన్ని, చదువులో వెనుకబడిన రోజుల్లో ఎదుర్కొనిన అవమానాల్ని తోటివారి అవహేళనలను దేవుడిచ్చిన ఓర్పుతో మౌనంగా భరించానని బహిరంగంగా ఒప్పుకుంటారు. తన తల్లి సమయస్ఫూర్తి, వివేకము, అద్భుతజ్ఞానంతో పుస్తకాల పఠనానికి ప్రోత్సహించిన తీరు, టీవీ ప్రభావానికి దూరంగా కఠినంగా వ్యవహరించుటను బట్టి, గొప్ప దాక్టరుగా నేడు వార్తలలో ప్రజ్ఞగల ప్రముఖునిగా రాణించానని తల్లిని గౌరవించి తెల్పుతారు. బాల్యంలో 5వ తరగతిలోనే ఒక వారంలో చదువగల్గిన పరిమితి దాటి రెట్టింపు పుస్తకాలు చదివి, ఆమెకు చదువు లేకపోయినా రిపోర్టు వ్రాయించేది. సామెతలు 31వ అధ్యాయములో స్త్రీని కొనియాడు వివరాలన్నీ మూడవ తరగతి మాత్రమే చదవగల్గిన దాక్టర్ బెన్ తల్లి మాత్రమే చదువగల్గిన దాక్టర్ బెన్ తల్లి సోన్యాకు సరిగ్గా సరిపడు సత్యాలని చెప్పాలి. నేడు ఆమె బిడ్డలు మా తల్లి ధన్యురాలు అంటూ గవినుల వద్ద కీర్తి లభించుటకు ఆమె సమర్థవంతమైన స్త్రీగా భయభక్తులు గల దైవప్రీతి గల తల్లిగా ఆమెకు సరిలేరెవ్వరూ అనగలము. గతంలో చాలా తక్కువ మార్కులు వచ్చిన సమయంలో ప్రత్యేక కృషితో తరగతిలో ప్రథమస్థానం లభించిన సందర్భంలో విమానం మెల్లగా ఆరంభమై ఆకాశం పైకి ఎగిరిపోవుటకు పోల్చుకున్నారు. నాకయితే పేదరికమంటే పరమ అసహ్యాత ఉండేది. కాని నాకు తప్పలేదు. అయితేనేమి, ఆ స్థితి నాకున్నందు వల్లనే కష్టించి పనిచేయు స్ఫూర్తిని పొందగల్గాను. విలువైన అత్యున్నత జీవిత పాఠాలు నేర్చుకొన్నాను. బెన్ తాను చదివిన స్కూలు చరిత్రలో అత్యున్నత మార్కులతో చరిత్ర సృష్టిస్తూ, ప్రథమ స్థానంలో నిలిచి యేల్ విశ్వ విద్యాలయంలో ప్రవేశం పొంది, ప్రప్రథమంగా సైకాలజీ డిగ్రీ పొందాడు. ఆ తర్వాత మిచిగన్‌లో కళ్ళను గూర్చిన నరాల సర్జరీ కోర్సులో

ప్రత్యేక ఆసక్తిని కనపర్చారు. తనలో ప్రత్యేక ప్రతిభను పెంపొందించుకుంటూ, సునిశిత పరిశీలనా జ్ఞానానికి తను అభ్యసించిన డాక్టరు కోర్సు తనకు గొప్ప ప్రగతిని ధన్యతను ఇచ్చింది. అమెరికాలో సుస్థిరత గల గొప్ప డాక్టరుగా వార్తలలో విశేషంగా ఆకర్షణీయంగా సాక్ష్యాన్ని ప్రచురించు ధన్యత పొందారు. క్రీస్తును నమ్మకంగా ప్రేమిస్తూ రోజూ వాక్యాన్ని ధ్యానిస్తూ నిలిచే కుటుంబము తప్పక దీవించబడుతుందనుటకు డాక్టర్ బెన్ తల్లి భక్తి, ఆమె నేర్పిన జీవిత సత్యం. 1970-1980 మధ్య కాలంలో అమెరికాలో నివసించిన ఆఫ్రికావారిపట్ల విశేష ప్రేమ కనబరచారు. ఆఫ్రికాకు చెందిన అమెరికాలో నివసించే వారిలో ప్రజ్ఞగల డాక్టరు చాలా అరుదు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆసుపత్రిగా పేరున్న జాన్‌హాప్‌కిన్స్ మేరీలాండ్‌లో డాక్టరుగా రెసిడెన్సీ ట్రయినింగులో ప్రవేశించి, ఏ విధమైన ఆటంకాలు లేని ధన్యతతో గొప్ప రిపోర్టు సాధించారు.

ఈ దిగ్విజయము అసమాన ప్రజ్ఞను గ్రహించి అనేకులు ఆశ్చర్య చకితులయ్యేవారు. ఆయన చేతి నిపుణతను, వ్యాధులను నిర్ధారించే ప్రతిభను చూస్తున్న తన తోటి డాక్టర్లు, ఆయన జూనియరు డాక్టర్లు చెప్పే మాట ఒక్కటే. "అహ, అసలు సిసలైన డాక్టరంటే బెన్ పేరే చెప్పాలి." అందరి ప్రేమ మన్ననలు పొందారు. యిదే మనుష్యుల దయతో దేవుని దయతో క్రీస్తు జీవించారన్న మాట బెన్ పట్ల సత్యమైంది. బెన్ అన్న, బెన్ తల్లి సోమ్యాను చాల ప్రేమించేవాడు. వారికి తండ్రి చిన్నతనంలో నిరాదరణ చూపగా తల్లి అక్కున చేర్చుకొని, నాన్న లేని లోటు తెలియకుండా, కష్టించి పెంచిన తల్లి చేతుల్ని బెన్ ముద్దు పెట్టుకొని ప్రశంసించేవాడు. ఒంట రిగా జీవించి బెన్ తల్లి సోన్యా 1950 నాటి కాలంలో తన బిడ్డలిద్దరూ ఏ పరిస్థితులలోనూ అపరాధులుగా నిలువరాదని కోడి తన రెక్కల క్రింద గ్రద్ధ బారినుండి కాపాడుకొనే రీతిగా పొదివి దాచుకొని పెంచుకున్నారు. బెన్ తన 33వ ఏట అమెరికా చరిత్రలోనే అతి చిన్న వయస్సులో ఛీఫ్ డాక్టరుగా ప్రమోషన్లు చేబూనిన ఖ్యాతి చేపట్టుట భక్తిగల దేవుని ప్రేమతో పెంచిన తల్లి వల్లనే సాధ్యమని లోకం గుర్తించింది.

సరిగ్గా డాక్టరు పదవికి న్యాయము చేయగల నేర్పు గలవాడు డాక్టరు బెన్. డాక్టరు బెన్ తలను ఆపరేషను ద్వారా పగులగొట్టి మెదడులో లోపాలను సరిగ్గా గుర్తించి, అవసరమైతే సగము మెదడు మార్చగల సమర్థుడు. మూర్ఛల వ్యాధిగ్రస్తులను చికిత్స చేసి బ్రతికించిన మహానుభావుడు. తన అఖండ ప్రావీణ్యతతో 1987లో జర్మన్ కవల పిల్లలిద్దరి తలలు అతికి ఉండి జన్మించగా ఆ తలలపై క్లిష్టమైన ఆపరేషను నిర్వహించి, సున్నితమైన నిపుణత ప్రదర్శించారు. ప్రపంచమంతా టి.వి.లలో, వార్తాపత్రికలలో యీ ఘనవిజయాన్ని కొనియాడారు. ఆ తర్వాత 10 సంవత్సరాలు గడిచాక అతి అరుదుగా జన్మించిన జాంబియన్ కవలలకు మరొక ఆపరేషన్ చేసి, విజయవంతంగా మరలా వార్తలలో విశేష ప్రజ్ఞగల డాక్టర్ బెన్ ఔన్నత్యాన్ని చాటి శ్లాఘించారు. అదొక మైలురాయిగా ఆయన డాక్టరు చరిత్రలో నిలిచిపోయింది.

2008వ సంవత్సరములో జార్జి డబ్ల్యు. బుష్ అమెరికా ప్రెసిడెంటుగా డాక్టరు బెన్ పరిచర్యలను ప్రశంసిస్తూ, "ప్రెసిడెన్షియల్ మెడల్" బహూకరించారు. గొప్పగా సత్కారము చేసి, సభలో వారి పరిచర్యలను

పొగడారు. క్యూబా వారు కూడా వీరి ఘనతను గుర్తించి సినిమా నిర్మించగా గుడింగ్ జూనియర్ గారు బెన్ పాత్రను ధరించుట విశేషంగా ఆకర్షించింది. ఆ సినిమాకు మంచి పేరు పెట్టారు.



**"Gifted Hands"** నేర్పు, ప్రజ్ఞ గల హస్తాలు. డాక్టరు బెన్ చాల నిరాడంబరంగా జీవిస్తారు. తన ప్రజ్ఞనను గొప్పగా ఎవరైనా ప్రశంసించినపుడెల్లా చాలా వినయంగా జవాబిచ్చేవారు. సామెతల గ్రంథంలో ఘనతకు ముందుగా వినయముంటుంది.

సామెత 3:13, 33 : జ్ఞానము సంపాదించువాడు ధన్యుడు. వివేచన కల్గిన నరుడు ధన్యుడు. నీతిమంతుల నివాసమును దేవుడు ఆశీర్వదిస్తాడు.

సామెతలు 4:6 : జ్ఞానమును విడువక యుండిన యెడల అది నిన్ను కాపాడును.

సామెతలు 6 : 20 : దాని గొప్ప చేసిన యెడల నిన్ను హెచ్చించును. బెన్ జీవితంలో పాటించిన వాక్యము "తల్లి ఉపదేశమును త్రోసివేయకుము. హృదయమున ధరించుము. అది నిన్ను నడిపించును. కాపాడును."

సామెతలు 9 : 10 : యెహోవా యందు భయభక్తులు కలిగి యుండుటయే జ్ఞానమునకు మూలము. పరిశుద్ధ దేవుని గూర్చిన తెలివియే వివేచనకు ఆధారము.

బుద్ధి లేని కుమారుడు తల్లికి దుఃఖము పుట్టించును. సామెతల గ్రంథం ప్రతిదినము తల్లి, అన్నతో రాత్రివేళ చదువుట అభ్యాసం చేసుకొన్నందున ఆ వాగ్దానాలు నెరవేరాయి.

బెన్ మంచి మాటలు ఆదర్శాలు.

"నా పేరు వార్తలలో, టి.వి.లలో మారుమ్రోగుట కన్నా, నా వైద్యాన్ని ఆశ్రయించి వచ్చిన రోగులు మంచి ఆరోగ్యము పొంది, ఆనందంగా జీవించాలని నా కోరిక." పసిపిల్లలను ఆరోగ్యవంతుల్ని చేసి, ఆనంద జీవితముందని చెప్పుటకు, సంతోషిస్తారు. బెన్ భార్య బెన్ జీవితానికి చాల శాంతిని, ఆహ్లాదాన్నందించుటయే కాక తన భర్తను గౌరవిస్తూ 1994వ సంవత్సరములో తన భర్త బాల్యంలో సాధించిన రీతిగా పాఠాలలో, ఆట లలో ప్రగతి సాధించి, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులలో ప్రోత్సాహం కల్గించి, ఉత్సాహవంతుల్ని చేయాలనే ఉన్నత ఆశయాలు కల్గి, కార్సన్ స్కాలర్స్ ఫండ్ సంస్థ స్థాపించారు. ఒక్కొక్క విద్యార్థినీ విద్యార్థులకు 1000 దాలర్లు అనగా రూ.50,000/-లు సొమ్ము వారి ఫీజులకు ఉపయోగపడులాగున సహకారమందుతుంది. యీ



రీతిగా 42 రాష్ట్రాలలో 4,300 మందికి యిప్పటికి ఈ సహాయము లభించుట శ్లాఘనీయము. నేటికీ కార్యక్రమము కొనసాగుతుంది. ఈ ప్రోత్సాహం వలన విద్యార్థులలో చదువుకొని, ప్రగతి సాధించి అవార్డు పొందాలన్న తపన పెరుగుట, ఆసక్తితో చదివి ఉన్నతస్థానాలలో రాణించగల్గుచున్నారు. 50 రీడింగు రూములు నెలకొల్పారు. యీ ప్రత్యేక సదుపాయముల వల్ల విద్యార్థులలో పుస్తక పఠనాభ్యాసము కల్గించుచున్నారు. వీడియో గేమ్స్, మంచి విలువలున్న సినిమా ప్రదర్శనలు, వీటి ద్వారా ఆహ్లాదాన్ని పొందుచూ బెన్ కార్సన్ కుటుంబ సంక్షేమము కొరకు వారు నిరంతరము దేవుని ప్రార్థిస్తున్నారు.

ఈ సంవత్సరము 2011 సెప్టెంబరు నాటికి బెన్ వయస్సు 59 సంవత్సరములు నిండుతాయి. ఎన్నో సంవత్సరాలుగా సర్జరీ డిపార్టుమెంటులోనే అధినేతగా విలువలైన సేవలిందిస్తున్నారు. ఎంతో మంది ఆయన ద్వారా తర్ఫీదు పొంది నేర్పరులగుట విశేషము.

ఒక విచారకరమైన విషయముగా ఆయన తన జీవితాన్ని గూర్చి తెల్పినదేమనగా 2002 సంవత్సరములో ప్రోస్టేటు కేన్సరు వ్యాధివల్ల కాస్త నీరసించారు. ఏదెట్లున్నా, ఒక సంవత్సరములో 300 నుండి 350 మంది పేషెంట్లకు చికిత్స చేయుటలో కృషి చేస్తున్నానన్నారు. బెన్ కార్సెన్‌గార్కి ముగ్గురు మగపిల్లలు సంతానమై, 20 సంవత్సరాలు పైగా వయస్సులో ఉన్నారు. డాక్టర్ బెన్ తన తల్లి వలె మంచి తండ్రిగా పేరుంటుందని నమ్మకము. ఒక డాక్టరుగా ఎన్నో సంఘ సంస్కరణ కార్యక్రమాల్లో లీనమయ్యేవారు. కార్పొరేటు బోర్డులలో సభ్యత్వం కల్గియున్నారు. అమెరికాలో కాస్ట్‌కో షాపులు పేరు గాంచాయి. యీ సంస్థల వ్యవస్థాపకులైన జిమ్ సినెగల్ గారు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా ప్రముఖ ప్రజ్ఞగల డాక్టరు గారికి చేదోడుగా ముఖ్యులుగా ఉండాలని ఆశించి వారికి స్థానమిచ్చారు. ఒక ప్రముఖ ప్రదర్శనలో ముఖ్యవ్యక్తిగా ఆహ్వానించగా తన బాల్యాన్ని, పేదరికంలో తల్లి నేర్పిన భక్తి పాఠాలు వివరాలన్నీ నిస్సంకోచంగా వివరించి ఆసక్తితో శ్రోతలు అభినందన లందుకున్నారు. అక్కడ స్థానికంగా జరిగే క్రైస్తవ సంస్థల కార్యక్రమాల్లో తరచుగా పాల్గొని వారి అమూల్య సహాయాన్నందించుటలో శ్రద్ధ వహిస్తారు. విరామకాలంలో వారాంతరాల్లో ఏదోరీతిగా బహిరంగ కార్యక్రమాల్లో ఆహ్వానించబడి అందరితో సన్నిహితంగా ముచ్చటించే నిరాడంబర వ్యక్తిగా పేరుంది. పుస్తక

రచన వారి అభిలాష గనుక డాక్టరుగా పేరు పొందుటతో పాటు రచయితగానేడు మంచి పేరు పొందారు. మంచి ప్రసంగీకుడు. మంచి క్రైస్తవ విశ్వాసి.

యింతటి గొప్ప పేరు పొందుటలో విశేషమేమిటి అని గ్రహించగల్గితే, ఆయన చెప్పు ఒకే అమూల్యమైన జవాబు ఏదనగా –

"ఏదైనా మంచి పని తలపెట్టాలి. అది ఆరంభించి అది కాలయాపన చేయక ఆరంభించి ముగించాలి. కాలయాపన పనికిరాదు. డాక్టరు బెన్‌కు సంగీతం అంటే చాలా యిష్టం. ఈ వయస్సులో కూడా ఆర్గాన్ వాయించి మంచి పాటల వాయించాలనే గంటకు 6 గంటలు ప్రాక్టీస్ చేయుటకాసక్తి చూపిస్తున్నారు. క్రీస్తుప్రేమను అందించే సంగీతం వాయిద్యాల ద్వారా దేవుని ఆరాధించాలని అభిలాష కల్గి ఉన్నానని తెల్పారు. బైబిలులో మంచి సమరయుని వలె మంచి పనులు చేస్తూ నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమించాలనే ఆసక్తి చూపిస్తున్నారు. అందరూ మేలు పొందాలి. ఆనందించాలనే గొప్ప ఆశయాలు మంచి క్రైస్తవ విశ్వాసులకుంట ాయి. ఆయన చెప్పిన మంచిమాట ఏమనగా "నా జీవితంలో నేను పొందిన విజయాలన్నీ నాకు వేదికగా మారాయి. నేను సాధించిన ప్రగతి విశేషాలే నీకు అపారశక్తినిచ్చి వేదికగా నిలిచి అందరి అభిమానాన్ని పొందు అర్హతనిస్తాయి. అంతేకాదు. చెప్పేది చేయగల్గిన సమర్థుడవైతేనే నీవు చెప్పే సూక్తులన్నీ విని ఆచరించే ఆసక్తి గల శ్రోతల్ని పొందగలము. మంచి క్రైస్తవ విలువలున్న వ్యక్తిగా, మంచి డాక్టరుగా, రచయితగా, వ్యక్తిగా, రోల్ మోడల్‌గా నేడు డాక్టరు బెన్ కార్సన్ గారి జీవితము క్రైస్తవులకే కాదు ప్రపంచంలో ప్రతివ్యక్తికి స్ఫూర్తికాగలదు. ఏదో ఒక రంగంలో ప్రజ్ఞ గలవారిగా నుండుటకై దేవుడు మనకీ విలువైన జీవితాన్నిచ్చారు. క్రీస్తు కోరిన వ్యక్తిగా నిలిచి, క్రీస్తును చూపించాలి. అట్టి కృప అందరికీ అందాలి. ఆమేన్.





జీన్ అనామక స్త్రీ, అజ్ఞానిగా గడిపిన బాల్యం, మూడు పదులు దాటిన పడతి, క్రీస్తు స్వరాన్ని విని జీవాహారమైన క్రీస్తు ఆమె జీవితాన్ని జీవజలనదిగా ప్రవహించే స్వచ్ఛమైన ఊటగా అనేకుల జీవితాలను ప్రభావితం చేసిన సాక్షి మీకు స్ఫూర్తి కాగలదు.

జీన్ కోల్‌మన్ - ఆసక్తి గల విశ్వాసి

**జీన్ అనామక స్త్రీ, అజ్ఞానిగా గడిపిన బాల్యం, 3 దాటిన పడతి, క్రీస్తు స్వరాన్ని విని జీవాహారమైన క్రీస్తు ఆమె జీవితాన్ని జీవజలనదిగా ప్రవహించే స్వచ్ఛమైన ఊటగా అనేకుల జీవితాలను ప్రభావితం చేసిన సాక్షి మీకు స్ఫూర్తి కాగలదు.**

**జీన్ కోల్‌మన్ - ఆసక్తి గల విశ్వాసి**

గలతి 4 : 18 ఎల్లప్పుడు మంచి విషయములతో ఆసక్తి కల్గియుండుట యుక్తమే.

తీతుకు 2:14 ఆయన సమస్తమైన దుర్నీతినుండి మనలను విమోచించి, సత్‌క్రియలయందాసక్తి గల ప్రజలను తన కోసరము పవిత్రపరచుకొని తన సొత్తుగా చేసుకొనుటకు తన్నుతానే మనకొరకు అర్పించుకొనెను.

జీన్, అమెరికా వాస్తవ్యురాలు, ఆమె చాల సాధారణ మహిళ. దేవుని గూర్చిన జ్ఞానము శూన్యం. నిర్లక్ష్యంగా జీవిస్తూ వ్యసనాలకు బలై అశాంతి నిండిన ఆమెలో క్రీస్తు తనపట్ల ఆసక్తిని పెంచి స్వరం ద్వారా మాట్లాడి అంచెలంచెలుగా జీవాహారపు రుచిని చూపించి భక్తిగల జీవితాన్ని కుటుంబాన్ని పొందింది. ఓ స్త్రీ నీ భర్తను రక్షించుకొందువేమో నన్న మాట పాటించి భర్త, బిడ్డలను కేవలము ప్రార్థనాశక్తితో ప్రభువు మార్గాన మళ్ళించుకొని అద్భుత ఆత్మ వరాల వర్షంలో తడిసి క్రీస్తు కొరకు ఆత్మల రక్షణార్థము ఆసక్తితో ప్రభువు సేవలో తరిస్తున్న ధన్యజీవి జీన్.

ప్రభువు ప్రతివ్యక్తిపట్ల ఆసక్తి కల్గి ఉన్నాడు. మన ప్రతిస్పందన, మనము క్రీస్తు యెడల చూపు ఆసక్తిని బట్టి మనలను ఆత్మీయంగా ఫలింప చేయడానికి సర్వదా సంసిద్ధంగా ఉండి ప్రతి అవసరతలో సూటిగా మాట్లాడి గద్దిస్తూ నడిపిస్తూ అనుక్షణం వెన్నంటి ఉండే గొప్ప అనుభవాలన్ని ఆసక్తికరంగా ఉన్నాయి. మన జీవితంలో క్రీస్తుకొరకు ఆసక్తికల్గు విశ్వాసులుగా క్రీస్తురూపంలోకి మలచి అపొస్తలుల కార్యాలు 28 అధ్యాయాలే ఉన్నాయి. ఒక్కొక్క విశ్వాసి 29వ అధ్యాయము కావాలి. చారిత్రాత్మకంగా నిలిచిపోయే సాక్షి జీవితం కావాలని సవాలు చేసిన విశ్వాసి జీన్.

ఉత్సాహ పూరితమైన పరిశుద్ధాత్మ వరాలు అలలవలె ప్రవహించగా ఆత్మపూరితమైన జీవితం జీవించిన వనిత.

నామకార్థపు జీవితంలో లోకాశలలో హడావుడి జీవితం జీవిస్తున్న తల్లిదండ్రుల మధ్య గమ్యం తెలియని అమాయక భక్తిలో గలిబిలి బాల్యం గడిపింది జీన్ కోల్‌మన్. బాల్యంలో జీన్ హృదయం నాస్తికత్వ భావాలు లోలోన చెలరేగాయి. బిడ్డలైనా తప్పక గుడికి వెళ్ళి కాస్త మంచి నేర్చుకోవాలని ఆశిస్తూ జీన్ వాళ్ళ తల్లిదండ్రులు జీన్ మాత్రం గుడికి తప్పనిసరిగా వెళ్ళాలని శాసిస్తూ వాళ్లు యింట్లో పనులు చూచుకొనేవారు. మంచి సమరయుడి కథలో సమరయుని మాత్రమే పొరుగువాడని ఎందుకన్నారు? యాజకుడు లేవీయుడు పట్టీపట్టనట్లు గాయపడిన బాటసారి పట్ల వ్యవహరించగా, బాధ్యతతో ఆదరించి, ప్రయాణములో కాలతీతమైననూ, పూటకూళ్ళ వారింట చేర్చి, తోడుగా నిల్చిన వ్యక్తివలె ప్రతి తల్లిదండ్రులు, బిడ్డలను అసహాయస్థితిలో, గమ్యం తెలుసుకోలేని తికమకతో, గాయపడిన అనుభవాలతో పడియున్న ప్రతిబిడ్డ

కొరకు, ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వారితో కలిసి ప్రార్థించి మాదిరికరమైన జీవితం కొరకు ఆసక్తితో గుడికి క్రమంగా వెళ్లా, తప్పొప్పులను స్వయముగా దగ్గరుండి సరిచేస్తూ నిలచేవారే మంచి తల్లిదండ్రులు.

జీన్ తమ తల్లిదండ్రులు నోరుతెరచి భక్తిభావాలు నేర్పుటలో శ్రద్ధవహించని కారణాన, నామకార్థ జీవితంలో గుడిలో ప్రవేశం కేవలం అందమైన కిటికీలతో క్రీస్తు గొర్రె పిల్లను పట్టుకొని నిలిచిన పటాలు, అర్థంకాని ప్రసంగాలు నోటికి వల్లించడానికి మాత్రమే సరిపోవు కంఠత వాక్యాలు, ప్రార్థనలు, మతమనే ఖాళీ పాత్రవంటి నిర్జీవ పాత్రగా పరిగణించింది. సామాన్యమైన విద్యాభ్యాసంలో మగవారితో స్వేచ్ఛా జీవితంవల్ల చిన్నవయస్సులో చర్చిలో కనపడిన యువకులతో స్నేహం చేయగా ఒక బాప్తిస్టు కుర్రవాడు సరదాగా బాప్తీస్మం తీసుకుందాం అనగానే జీన్ కూడా ఆ అనుభవాన్ని పొందింది. మారుమనస్సు పశ్చాత్తాప విలువలే తెలియదు. స్నేహితుడిని ప్రేమించి పెళ్ళాడాలని ఆశించగా, అతను మరొక అమ్మాయి ప్రేమలో పడి దూరమయ్యాడు. నిరాశలో ఉండే తరుణంలో తనంటే పిచ్చి ప్రేమతో వెంటపడిన జాక్ అనే యువకుడిని పెండ్లాడింది. సాధారణ దాంపత్య జీవితం, జీవనోపాధికై జర్మనీ సైన్యంలో కొన్ని సంవత్సరాలు గడిపి, యుద్ధం బిడ్డల తల్లిదండ్రులుగా అమెరికాలో మేరీలాండు చేరారు. ఎక్కడా స్థిమితమైన మనస్సు లేక చంచల భావాలతో మరలా 1965 సం॥లో ఆస్ట్రేలియా మెల్ బోర్న్ కాన్సులేటుకు తరలివెళ్ళారు.

పరదేశులుగా ఉంటూ ఏనాడూ ఆదివారాలు గుడికి వెళ్ళలేదు. నిద్ర, షికార్లు, స్వంత పనులతో కాలం వ్యర్థపరచేవారు.

క్రీస్తు ఆరోహణమైన గ్రామంలో యిద్దరి శిష్యులతో నడిచి ఎన్నో విషయాలు సంప్రదించినా క్రీస్తును గుర్తుపట్టలేని వారైనట్లు జీన్ జీవితంలో క్రీస్తును వెంబడించి ప్రేమిస్తున్న విషయాన్ని గుర్తించలేదు. రాత్రివేళ నిద్రరాని వేళల్లో దేవుడెక్కడ? ఆయన ఎవరు? నేనెందుకు పుట్టాను? జీవితం యొక్క అర్థము ఏమిటి? యిట్టి శూన్యభావాలు వెంటాడేవి. తిరిగి అమెరికా మేరీలాండు చేరారు. ఏదో తెలియని వెలితి గుండెలనిండా ఏదో భారమున్న భావన. జీవితం అర్థవంతంగా, ఆనందంగా ఏమాత్రం లేకపోగా సిగరెట్లు త్రాగడం ఆరంభించి, ఆ చిరాకు తగ్గడానికి మత్తు పానీయాలైనా, తృప్తిని, నిద్రనిస్తాయనే భ్రమలతో కొనసాగింది. గురిలేదు. నెమ్మదిలేదు. ఆదుకొనేవారు లేరు. భక్తిజీవితం యధాలాపంగా సాగిపోయేది. ఎవరైనా ఆప్యాయంగా పలుకరించి సరిగా మాట్లాడే స్నేహితులు, ఆప్తులు కావాలనే వెర్రి ఆలోచనలు ఒంటరి జీవితంలో కల్గి నిరాశగా ఉండేది.



జీన్ భర్తకు తన 36వ ఏట అకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. ఆస్పత్రి పాలయ్యాడు. జీవితం మరింత బాధాకరంగా అప్పుకోలేని దుఃఖంతో తెలియని రీతిగా దేవుడున్నాడని, జీన్



చాలాకాలంగా అలవాటుగా కూడ ప్రార్థించలేదనే నేరభావం కలిగి జీవితమంటే భద్రపరచుకొనే వస్తువు, జీతాలు, ప్రమోషన్లు యివేమీ జీవితయాశలు కావని దేవుని బాల్యంలో ప్రార్థించిన అలవాటు చొప్పున ప్రార్థన చేయడం ఆరంభించింది. ప్రార్థన చేసే అవసరాన్ని ప్రభువే కల్పించి, స్తుతించడానికి చాలాకాలము పట్టింది. ఆసక్తిగా దేవుని స్వరం విన్నాక, అన్నీ తెలిసాయి. జీవితంలో ప్రతి సంఘటన వెనుక దేవుని అద్భుత హస్తాన్ని చూసే ఆత్మీయ నేత్రాలు ప్రభువు బిడ్డలకు కావాలని జీన్‌బాగా తెలుసుకుంది.

"ప్రభువా దయచేసి నా భర్తను బ్రతికించు. మరణం, జీవం నీ చేతిలో ఉన్నాయి." అంతే తెలుసు. జీన్‌కు అర్థమయిన సత్యమేమనగా టైమ్ బాంబు దగ్గరుంచుకొని బ్రతకడమనగా గుండెజబ్బు దగ్గరుండడమే. ప్రతిదినము ఆరోగ్యంగా జీవించడముఒక వరం. దానికై కృతజ్ఞత చెల్లించాలని అర్థమయింది. ప్రతిదినం క్రమంగా ప్రార్థించసాగింది. "ప్రభూ నా భర్తను నీ చేతిలో ఉంచుతున్నాను." యిదే మాటగా ప్రార్థించడం తెలిసింది. గతంలో పరలోక ప్రార్థన వల్లించిన అలవాటు ప్రార్థన గుర్తుకు వచ్చింది. "మా తండ్రీ" అని దేవుని సంభోధించాలంటే ఆ సన్నిహిత సంబంధము లేదు కదా! పోనీ పరలోకమందున్న అని ఆరంభించగా, అసలు పరలోకం గూర్చి ఏమీ తెలియని స్థితి ఎక్కడుంది? ఎవరుండగలరు? ఏమీ తెలియని అయోమయంగా ఆలోచనలతో సతమతమయ్యేది. ఋణాలు క్షమించు. నాకేమీ పాపాలున్నాయి? జీన్ హృదయమంతా గజిబిజితో నలిగిపోయింది.

యీ ఆలోచనా సరళికి ముగింపు తోచింది. "నేను దేవునిచే సృజింపబడిన ఒక ప్రాణిని నాకొక సృష్టికర్త ఉన్నాడు. ఆయనకు ప్రతి అనుభవం తెలుసు." జీన్ గతంలో కంఠత పట్టిన వాక్యం జ్ఞాపకమొచ్చింది.

హెబ్రీ 11:6 కీర్తన 22:1 యెహోవా నాకాపరి. నాకు లేమి లేదు. యేసు దేవుని కుమారుడు కావచ్చు. అయితే దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన వున్నాడని నమ్మాలి. నమ్మాలి. నమ్మాలి జీన్ హృదయం దేవునికొరకు ఆసక్తి గల్గి సిద్ధపడింది. ప్రతివ్యక్తి దేవుని కొరకు ఒక్క అడుగు ముందుకు వేస్తే ప్రభువు చేయిచాపి, ఒక్కక్షణంలో చేరుకొని సేదతీర్చగలడని జీన్ గ్రహించింది. అది సరిగ్గా 1972 సంవత్సరం. జనవరి 8వ తేదీ రాత్రిసమయము. క్రీస్తు ప్రభువు జీన్ జీవితాన్ని దర్శించి ఆమె ఆలోచనలన్నీ తల్లక్రిందులు చేసి, సరియైన మార్గంలో నడిపించడానికి అడుగు ముందుకువేసి చేయి పట్టుకొన్న రోజు.

విశ్వాసయాత్రలో ఆసక్తితో సాగిపోయిన రోజు.

జీన్ రాత్రంతా నిద్ర లేక ప్రక్కపై అశాంతితో దొర్లి ఏడ్చుకుంటుంది. మెల్లనిస్వరం వినబడింది.

"నీవు ఒప్పుకున్నట్లయితే నీ జీవితము ఆయనే నడిపిస్తారు. ఆయన మాట ఆలకించుము." దేవునిస్వరం వినడం అంటే పరలోకానికి టికెట్టు దొరకడం కాదు. ఎగుడుదిగుడుగా నున్న కఠినమైన బాటలో ఒక్క అడుగు వేయడం దేవుని స్వరం మొదట కలవరాన్ని, ఆతర్వాత మార్పును కల్గించి, ఆ తర్వాత అనుమానం రేకెత్తిస్తుంది..

యిది నిజమా? యిది కలయా? స్వరం అనే పిచ్చి భావాలు కల్గుతున్నాయా అని ఆలోచించసాగింది. లేచి, ఉదయాన్నే పనులు చక్కబెట్టుకుంటూ బట్టలు యిస్త్రీ చేసుకుంటున్న సమయంలో "జీవాహారము భుజింపుము" అనే క్రొత్తమాట విన్పించింది.

ఆ మాట జీన్ తన జీవితంలో విన్న గుర్తు లేదు. ఆమె అత్తగారు విశ్వాసి. గత 13 సంవత్సరాలుగా అత్తగారిచ్చిన బైబిలు ఆ యింటి పాతసామాను పెట్టిన అటకలో ఉందని జ్ఞాపకమొచ్చింది. అత్తగారు తమ ఐదవ వివాహదినం బహుమతిగా యిచ్చి "అమ్మా, జీన్ ఈ బైబిలు నీ జీవితంలో ఒక భాగం కావాలి. యిది దిక్సూచిగా నీ జీవితాన్ని నడిపిస్తుంది. శ్రద్ధగా చదువుకో." అన్నమాటలు పెడచెవిని పెట్టడం జ్ఞాపకమొచ్చి, ఆరోజంతా బైబిలు వెదకి, చివరకు అందుకుంది. గడ్డివామిలో సూది వెదకినట్లు కలవరంతో జీవాహారం అనే మాట ఎలా వెదకాలి? జీవాహారాన్ని భుజించడమేమిటి? ఆలోచనలో పడింది. భర్తతో సంప్రదించింది.

"జీవాహారం సంగతి తెలీదు కానీ నాకాహారం సంగతి చూడు" అన్నాడు. పాతనిబంధనలో ఎంతగానో వెదకసాగింది. చాల పేజీలు చూచిన పిదప, క్రొత్త నిబంధన శ్రద్ధగా ఒక్కొక్క పేజీ చూడాలని ఆలోచన రాగానే యోహాను సువార్త చాలా చక్కగ్గా ఆరంభమయిందని గ్రహించి ఒక్కొక్క వాక్యాన్ని చదవసాగింది. సరిగ్గా యోహాను 6:35 రాగానే సరిగ్గా అదే వాక్యం జీవమొచ్చి నీళ్ళలో చేప ఎగిరినట్లు ఆ వాక్యము ఎగిరి ఆమె ఒడిలో చటాలున పడిన శబ్దానుభూతి కల్గింది. ఉలిక్కిపడింది.

"జీవాహారము నేనే. నా యొద్దకు వచ్చువాడు ఏ మాత్రము ఆకలి గొనడు. ఆమె హృదయ తంత్రులు ఎవరో మీటారు. దేవుడు జీవించుచున్నాడు. మాటలాడు దేవుడు నా దగ్గరనే ఉన్నాడు. స్తోత్రము యేసుదేవా" అంటూ నిద్రలోకి జారుకుంది.

జీన్, ఆమె భర్త జాక్ ఏదో ఒక సంఘానికి చెందాలి గనుక, పండుగ క్రైస్తవులుగా సంవత్సరానికి రెండుసార్లు గుడిని దర్శించేవారు. అదే క్రిస్మస్, ఈస్టరు పండుగ రోజుల్లో మాత్రమే వారికి ఒక్క డాలరు చందా పోస్టులో పంపేవారు ఎవరినన్నా అడిగి జీవాహారం గూర్చి అర్థము తెలిసికోవాలనే ఆసక్తి చెలరేగింది. ఫోనువద్ద అడ్రసు పుస్తకాలు తీసి పాస్టర్ల జాబితాలో మొదట మెతడిస్టు చర్చి ఫాస్టరు గారైన డా॥ బేకరు (రొట్టెలు చేయవాడని అర్థము) తో సంప్రదించదలచి అతనిని చేరి ప్రశ్నించగా అమ్మా ఆత్మీయాహారము నేనే అన్నారు. ఎందుకంటే ప్రతి మనిషి జ్ఞానముతో ఎదుగవలెనంటే ఆ దేవుడిచ్చే జీవాహారాన్ని గ్రహించాలి. ఆయనే జీవాహారము. ఆదియందు వాక్యముండెను. వాక్యమే దేవుడు.

బైబిలు గ్రంథపఠనంలో నీకు దేవుడు మాట్లాడి నేర్పుతారని వివరించారు. అజ్ఞాత వ్యక్తులలోనుండి దేవుడు తన సేవకుల్ని ఎన్నుకుంటాడు.

అతిశ్రేష్టమైన విలువైన వాగ్దానాలమీద బోర్లపడితే వాటిల్లోంచి దాని ఐశ్వర్యాన్నంతటినీ ప్రతి విశ్వాసి కౌగలించుకుంటే అవన్నీ మనవే కదా! కొంచెము పాటి విశ్వాసము మన హృదయాలను పరలోకానికి తీసుకొని వెళ్తుంది. గొప్ప విశ్వాసమైతే పరలోకాన్నే మన హృదయాల్లోకి తీసుకు వస్తుంది. జీన్ ఆలోచనల్లో దేవుడే కేంద్రంగా ఉన్నాడు. తన నిశ్చయతతో కూడిన విశ్వాసం కరువైనప్పుడు ఆధారపడే విశ్వాసమూలంగా జీవించాలని తలంచింది. తనలో మెల్లని స్వరంలో అంతరాత్మ ప్రభోధాన్ని విని ధైర్యపడింది. దేవుని మాటగా నమ్మింది. నన్ను అనుసరించు. నిన్ను సరిచేస్తాను. నీవు సాధించలేని దానిని నీకిస్తాను. ప్రేమ, నిరీక్షన, పరిశుద్ధతలతో నింపుతాను. నా రూపంలోకి నిన్ను మారుస్తాను. ప్రతి బలహీనతను భరించే సత్తువ, ప్రతి దుఃఖాన్ని గెలిచేందుకు నిబ్బరం, వీక్షించిన తర్వాత హర్షించే సూర్యరశ్మి నిస్తాను. అని చెపిప్న క్రీస్తు జీవాహారమై దినదినము పోషిస్తాడనే సత్యనిరీక్షణ జీన్‌లో దృఢంగా కల్గింది.

రోజు దినక్రమంలో పనులు చేసే వేళల్లో స్పష్టమైన స్వరంలో ప్రభువు మాట్లాడేవారు.

"నాతో నడువు. నేను నీతో ఉన్నాను." జీన్ హృదయం ఉప్పొంగిపోగా, సర్వదా దేవుని తలంపులతో నిలిచి, ఏ చెడు ఆలోచనలు చుట్టుముట్టినప్పుడెల్లా గద్దింపు స్వరాన్ని కూడా వినేది.

మత్తయి 5:21, 22. నరహత్య చేయవద్దు. మనస్సు నొప్పించడం పాపమే. కోపపడుట పాపమే. చిన్న పొరపాట్ల పట్ల సున్నితమైన మనస్సాక్షితో ఒప్పుకొని విడిచిపెట్టడం తెలుసుకుంది.

రోమా 6:23 పాపము వల్ల వచ్చు జీతము మరణం అని చదువుగానే చెడు పుస్తకపఠనము, సినిమాలు, కాలయాపన పాపమని తెలిసాయి. జీన్ హృదయం నిర్మలంగా ఉంచుకోసాగిన తరుణంలో వొక విలువైన దర్శనం పొందింది. సిలువలో క్రీస్తు వ్రేలాడు దృశ్యం. పంచగాయాల్లో నుండి ధారగా రక్తము కారడం చూచింది. ఆ సిలువ పక్క ఆ క్రీస్తు గాయపడిన ప్రక్క జీన్ నిలబడినట్లుగా చూచింది.

ఆమె చేతిలో బైబిలు కాదు గాని తన జీవితమంతా వ్రాయబడిన గ్రంథముంచబడింది. 36 సుదీర్ఘ సంవత్సరాల జీన్ జీవితం రికార్డు చేయబడింది. సిలువలో నుండి ధారలుగా ప్రవహించుచున్నది.

నీ రక్తమే నన్ శుద్ధీకరించున్. నీ రక్తధారలే ఇల పాపికాశ్రయము అనే పాట గుర్తుకు వచ్చింది. ఆ రక్తధార పుస్తకంపై పడసాగింది. ఆ గ్రంథంలో వ్రాసిన వ్రాతనంతటినీ ఆ ఎఱ్ఱని రక్తం కడగడం ఆరంభించింది. చివరకు ఆమె చూస్తుండగానే ఆ పేజీలన్నీ హిమము కంటే తెల్లగా మారాయి.

మీ పాపములు ఎఱ్ఱనివైనను గొర్రెబొచ్చువలె తెల్లని హిమమువలె మారును అన్న వాక్యం అర్థం కాసాగింది. నిత్యం జీవించు. దేవుడు నిన్న నేడు రేపు ఒకేరీతిలో ఉండునని గ్రహించింది. తన చిన్ననాటి ఆ పాట రోజుకు 500 సార్లు మనుసార పాడుకొనేది.

"సంతోషము" సంతోషము మేము నిన్ను ఆరాధిస్తున్నాము." ఇక రోజూ జీన్ క్రొత్త జీవితగమనంలో కొట

ొచ్చిన మార్పు కనిపించింది. చాల ఉత్సాహ భరితంగా నిత్యం ఆనందంగా జీవించసాగింది. నిత్యకృత్యాలలో చురుకుదనంతో పాటు వాక్యధ్యానంలో మందంజవేస్తు వాక్యధ్యానంలో క్రొత్త తలంపులతో నింపుకొనేది. క్రీస్తు శిష్యులు అపొస్తలుల కార్యాలలో చేసిన అద్భుతాలు చదివి ఒక్కరోజులో పేతురు మూడు వేలమందిని రక్షించిన అనుభవాన్ని దయ్యాలు వెళ్ళగొట్టడం, రోగులను స్వస్థపరచడంలో వీరి భక్తిని గౌరవించింది.

శిష్యులకు దేవునిసేవలో ఆసక్తిని గమనించింది. ప్రజల అభిప్రాయాలన్నీ వాళ్ళకు అనవసరముగా ఎంచి కేవలము సాక్ష్యమివ్వడానికి శక్తి యివ్వబడిన రీతిని అభిమానిస్తూ తనకు కూడా అట్టి శక్తి యోగ్యత కావాలని ఆసక్తి కల్గి ప్రార్థించింది. జీన్ మోకరిల్లి ప్రార్థించింది. ప్రభువా, నీ శిష్యులకు పెంతుకోస్తు దినాన యిచ్చిన శక్తిని నాకు కూడా యివ్వండి." ప్రార్థన ముగించింది. అంతే గొప్ప మెరుపు పై బడిన భావం కల్గింది. అలల వలె శక్తి బలంగా ఆవరించింది. పెదవులు అప్రయత్నంగా కదిలాయి. హృదయము స్తుతులతో నిండిపోయింది.

సరిగ్గా అది 1972 సంవత్సరము మార్చి 9వ తేదీ ఆత్మ అనగానేమి? దీని అనుభవ మెట్లుంటుందీ ఎవరి గూర్చి వినలేదు. అసలు ఎవరినీ చూడలేదు. ఏ వ్యక్తిని దర్శింపలేను. ఒంటరిగా ప్రార్థనాసమయంలో జీన్‌కు నేర్చిన ప్రార్థనానుభవాలు, ఆత్మీయశక్తి ప్రభావం, ప్రతిఒక్కరి ఆసక్తిని బట్టి ప్రభువే అనుగ్రహిస్తారని ప్రతి విశ్వాసి కనుగొనదగిన నిత్య సత్యము.

జీన్ ఆసక్తిగల విశ్వాసిగా ప్రభువు సేవలో క్రీస్తు శిష్యులు చేసిన సేవ చేయాలని ఆమె అడిగింది. ఆమె పొందింది, ఒక వంటింటికి పరిమితం కాలేదు. నడుము కట్టి క్రీస్తు సేవార్థం పరుగులు తీయు సేవాసక్తితో పని ఆరంభించింది.

ఆ రాత్రితలుపు ఎవరో తట్టారు. తీరా చూస్తే బాప్టిస్టు సంఘ పాస్టరుగారు పరిచయం చేసుకోవాలని వచ్చానన్నారు. జీన్ వెంటనే ఆమెకు ప్రభువు ఆత్మలో బాప్తీస్మమిచ్చారని తెలిసింది. యివన్నీ అర్థంకాని ఆ పాస్టరు గారు సెలవు తీసుకొని గేటుదాటి వెళ్ళిపోయారు. యిన్ని అనుభవాలు పొందిన జీన్ సిగరెట్లు మానలేదు. ప్రభువు మరలా మాట్లాడసాగారు.

"జీన్, నన్ను ప్రేమిస్తున్నావా? నీవు సిగరెట్లు మానాలి. సిగరెట్లు త్రాగాలనే కోరిక రాగానే ఆ పెదవులపై ప్రార్థన ఉంచు. నీ శరీరం నా ఆలయం. అది అపవిత్రత చెందరాదు."

"చిత్తము ప్రభువా. నేను నిన్ను నిజంగా యిష్టంగా ప్రేమిస్తున్నాను." జవాబిచ్చింది.

ఫిలిప్పి 4:13 నన్ను బలపరచు. వానియందే సమస్తము చేయగలను. ఆధారంగా సిగరెట్లపై జయంపొంది ఆ కోరిక నుండి విడుదల పొందింది. జీన్ తన ఆత్మీయ అనుభవాన్ని భర్త జాక్‌కు చెప్పడం ప్రారంభించింది. జాక్ చాల చిరాకు పడేవాడు. జీన్ ఒక విషయం గ్రహించింది. చిన్నపిల్లలకు పదేపదే క్యారెట్లు బలవంతంగా తినిపిస్తే వాంతి చేసుకోవచ్చు. జబ్బు చేయవచ్చు. యిక క్యారెట్లంటే దూరంగా పారిపోయే అసహ్యత కల్గే ప్రమాదముంది.

పందుల ముందు ముత్యాలు పోస్తే విలువ తెలియని రీతిగా బలవంతంగా క్రీస్తు గురించి ఒప్పించడం చాల కష్టమని, ప్రార్థన చేయుట అత్యవసరమని జీన్ గ్రహించి జాక్ రక్షణకై ప్రార్థించసాగింది.

జాక్ మాత్రము, "జీన్, నీకే సరదా లేదు. సినిమా లేదు. హుషారుగా నాతో గడపడం లేదు. భక్తి, జీవం, ఆహారం అంటూ నీ గోల నీదే. నాతో నీ జీవితం సరిపడదు." అంటూ చిరాకు పడసాగాడు. వెంటనే జీన్ ప్రార్థించసాగింది.

రోమా 5:38. వివాహ జీవితం సడలినా ప్రభువా నీ ప్రేమనుండి నన్నేది వేరు చేయదు. నేను నిన్ను వెంబడించాలని నిర్ణయించాను. వెనుతిరుగన్.

I have decided - to follow Jesus

No turning back - No turning back.

పాట పదే పదే పాడుకుంటూ ధైర్యపడింది. సమస్తము కోల్పోయినట్లు కనబడగానే దేవుడు పూనుకున్నాడు. క్రీస్తు ప్రేమ హస్తము శిలువలోనుండి చాచి ఏకాంతంలో ఆయన సేవకై స్పష్టంగా పిలుస్తున్నారనే సత్యం అవగాహన కల్గింది. దైనందిన జీవితపు హడావుడిలోంచి ప్రపంచపోకడల పరుగు పందేలనుంచి పరలోకపు నీడలోకి పరిశుద్ధుని జాడలోకి రమ్మని మెల్లని స్వరం, పిలుపు ఆమెను ఆహ్వానించింది.

ఒకరోజు దర్శనంలో ఒక చిన్న కొమ్మ భూమినుండి పైకివచ్చి కొన్ని ఆకులతో మొక్క తొడిగింది. ఆ చిన్న మొక్క తప్పక తను ప్రార్థించిన భర్త జాక్ నుద్దేశించిందని గ్రహింపు కల్గింది. దైవకాంతి తన భర్తపై పడి ప్రకాశిస్తాడు అని దృఢంగా నమ్మింది. ప్రభువుని ప్రేమించే యితర భక్తులతో పరిచయం కల్గించుకోగా, వారంతా ఆత్మీయాభిషేకమునకు దూరంగా జీవించేవారని గ్రహించి, నిజ క్రైస్తవులేరి? ఎలా దొరుకుతారు? అని ఆందోళన పడసాగింది. ప్రభువు ప్రతిదినము వాక్యం ద్వారా ఆమెతో మాట్లాడేవారు.

"అమ్మా, నీవు బైబిలు ఎక్కువ చదివి తక్కువ తెలిసికొన్నావు." ఈ మాట ప్రతి క్రైస్తవ వ్యక్తి తప్పక గ్రహించాలి. తలకు గుండెకు గల దూరము పధ్నాలుగు అంగుళాలే. తల క్రైస్తవులే. ఎక్కువ గుండె క్రైస్తవులలో భక్తి ఉంది గాని అన్నీ తెలుసుననే క్రైస్తవుల తల బిరుసు ప్రభువే మార్చాలి. బైబిలు చదవడం కాదు. అది చెప్పేది చదివి సందేహపడరాదు. ఒక్కొక్క అధ్యాయాన్ని అర్థమయ్యేలా చదవు 100 సార్లు అర్థమయ్యేంతవరకు చదివి ధ్యానం చేయి." అన్నారు.

విశ్వాస జీవిత పయనంలో ఒక్కొక్కసారి చాల ఒంటరితనమనుభవించేది. మనస్సు విప్పి మృదువుగా ఏకాంతంలో ముత్యాలవంటి మాటలతో ఆదరించేవాడు. ఆ ప్రభువు నీవు ఆదరించే వాడివిగా వుండాలని కోరుకుంటే, ఇతరులకు సానుభూతి చూపించే శ్రేష్టమైన వరాన్ని నీవు ఆశిస్తే శోధనలకు గురైన హృదయాల్లో మాటసాయం మాత్రమే కాక నిజమైన మేలు చేయగల్గే శక్తి కావాటంటే అనుదిన జీవితంలో ఇతరులకు బాధ కల్గించని మృదుహృదయం కావాలంటే ఖరీదైన శిక్షణ కావాలి.

నీవు క్రీస్తులా శ్రమల పాలుకావాలి. ఒక్కరోజు యిద్దరు వ్యక్తులు బైబిలు పట్టుకొని యింటిలో

ప్రవేశించారు. ప్రభువు ఆత్మ బోధించసాగింది " అబద్ధ ప్రవక్తల గూర్చి జాగ్రత్త " మత్తయి 24:21, 1యోహాను 1:41, 2కొరింధి 11:14,15, " నా పేరట వచ్చే వారందరూ నా వారు కారు " అనే భావం బోధ పడింది.

జీన్ తన ఆత్మీయ అనుభవాన్ని చెప్పగానే వారికి నచ్చలేదు. మరలా వారు సాగిపోయారు. వాళ్లు మరొక యిల్లు దర్శించి జీన్ ఆత్మబాప్తీస్మ అనుభవాన్ని దర్శిన్ అనే ఆత్మీయ అనుభవంగల స్త్రీతో చెప్పిన వెంటనే ఫోను ద్వారా జీన్‌తో చర్చించింది. తర్వాత కలిసికొని ఆత్మీయ అనుభవాలపట్ల అమితాసక్తి కనపరచి, పరిచయం పెంచుకొంది. ప్రభువు సర్వ మరలా పలికింది. " ఆత్మలను పరిశీలించు నానామమున వచ్చువారంతా నా ప్రజలుకారు.

"నీవే ఒక సంఘం సుమా " అన్నారు. జీన్ ప్రార్థన " నన్ను వాడుకో ప్రభూ" ఆమె ప్రార్థనలకు జవాబుగా ఎందరో పేరు ఊరు తెలియనివారు జీన్‌తో పరిచయం ఆశించి, ఆత్మీయ అనుభవాలను గ్రహించి ఆత్మీయంగా బలపడేవారు.

అవసరతలోని వారి కొరకు ప్రార్థించడం. ఆసక్తితో వాక్య పరిచర్య చేయడం ఆమెకెంతో భాగ్యమని తలంచేది. బహిరంగ సభల్లో మాట్లాడే అవకాశం వచ్చిన రోజుల్లో జీన్ చాలా భయపడేది.

1 యోహాను 4:8 పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్లగొట్టును.

2తిమోతి 1:7 పిరికి తనముగల ఆత్మను దేవుడివ్వలేదు.

నిర్గమ 4:10 నోటిమాంద్యము గల మోషేను దేవుడు బలపర్చాడు.

దైవాభిషేకముతో ఒక బహిరంగ సభలో పరిచర్య చేయగా ఎందరో ప్రభువు ప్రేమ రుచి తెలిసికొని రక్షణను స్వీకరించారు. కొందరు మీరేమి పొందారో అని అడుగగా తలపై చేతులుంచి ప్రార్థంచగానే ఆత్మ కుమ్మరింపు కల్గి ఆనందించేవారు. జీన్ పరిశుద్ధాత్మతో నింపబడి పరిచర్య చేస్తున్న రోజుల్లో యింటి వద్ద తనపై తటాలున ఎగిరిన పావురము శబ్దము విన్నది. తిరిగి చూడగానే తెల్లని పావురము పక్షులకు ఆహారం పెట్టే పాత్రలో ముక్కుతో గింజలు పొడుస్తూ కన్పించింది.

" ప్రభువా నీకే స్తోత్రము " నా పెరట్లో పరిశుద్ధాత్ముని గుర్తుగా పావురాన్ని పంపినందుకు వందనాలు అంటూ ప్రార్థించింది.

ఎంతో నమ్మకంగా 16 నెలలుగా భర్త జాక్ రక్షణకై ప్రార్థించిన ప్రార్థనా ఫలితంగా ఒక భక్తి గల పాస్టరు పరిచర్యలో జాక్ క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించాడు.

రక్షించబడిన వారు వేదిక మీదికి రావలసిందిగా ఆహ్వానించగానే జాక్ చేతులెత్తి దేవుని స్తుతిస్తూ ముందుకు వెళ్లి నిలిచాడు. క్రొత్త ఆత్మపరలోక వారసునిగా చేసింది. ఈ అనుభవం జీన్ ప్రార్థనా ఫలితమే.

నీవును నీ యింటి వారును రక్షింపబడుదురు ఈ వాక్యాన్ని నమ్మిన జీన్ సాక్ష్యము బలపడింది. జీన్,

జాక్,జీసస్ అనిస్తుతించిండి. జాక్, జీన్ వారి జీవితాలను దేవునికి సమర్పించిన తర్వాత గృహం క్రమపడింది. బాప్తీస్మ అనుభవం విశ్వాసాన్ని దృఢపర్చింది. పరిచర్య ఆరంభించి, పెద్దలకు బోధించే తరగతులకు హాజరయి స్వల్ప వ్యవధిలో ఆత్మీయ అభివృద్ధి పొందాడు.

దేవునివద్ద పరలోకపు నిధి వున్నది. మనము ఎప్పుడు అడుగుతామో యివ్వాలని కనిపెడుతున్నాడు. వెండి బంగారపు వేయికొండల మీది పశువులున్నాయి. ప్రతి విశ్వాసి యేసుతో కూడా అధికారి.

" నన్ను వాడుకో ప్రభువా " అనే జీన్ ప్రార్ధన " మమ్ములను వాడుకో " అని మారింది. కుటుంబములో ప్రార్ధనా సమావేశాలు ఆరంభమయ్యాయి. అనేక యువకులు రక్షణ పొందసాగారు. ప్రేమ, తెలివి, జ్ఞానంతో గల మాటలు జాక్ నుండి ప్రవహింప సాగాయి. అతని కొరకు ధనాన్ని వరించి వన్నె పెట్టుచు తన పవిత్ర సేవకై జాక్‌ను ప్రభువే సిద్ద పర్చసాగారు. పురుగైర అల్పప్రాణిని, బలమైన ఆయుధముగా మార్చగలరు " అని ప్రార్థించేవాడు.

" నన్నునుసరించు వారిని నేను సరిచేస్తాను. నా మాటలు పలికిస్తాను. నా కరుణకు పాత్రుడిగా చేస్తాను. ఈ ధరణికి సహాయకుడిగా చేస్తాను. నీవు ప్రారంభించలేని దానిని నీకిస్తాను ప్రేమ, నిరీక్షణ పరిశుద్ధతలో నింపుతాను. నా రూపానికి నిన్ను మారుస్తాను " యీ మాటలన్నీ జాక్ పట్ల నెరవేర్చారు.

1కొరింధి 5:17 " సమస్తము క్రొత్తవాయెను " జాక్ నిజక్రైస్తవునిగా నిలిచాడు. వారిద్దరి జీవిత యాత్రలో ఆసక్తి నిండి వుంది. అద్భుతాలు సూచిక క్రియలు జరుగుతూ, స్వస్థత ద్వారా దేవుని మహిమ పరచుచున్నారు. మరొక మలుపు. ఆకస్మాత్తుగా 1973 అక్టోబర్‌లో జాక్‌కు గుండెజబ్బు తిరుగబెట్టింది. జీన్ వెంటనే జాక్‌పై చేతులుంచి "రక్తపు గడ్డా, యేసునామములో నిన్ను కరిగి పొమ్మని గద్దిస్తున్నాను. ప్రభువా, నీ స్వస్థత శక్తి జాక్‌పై ప్రవమింప జేయి ఆమెన్ "

జాక్‌ను హోలీక్రాస్ ఆస్పత్రిలో చేర్చారు. 1థెస్సలో 5:18 " ప్రతి విషయములో కృతజ్ఞత చెల్లించండి. మీ విషయములో దేవునిచిత్తము ఈ వాక్యాధారముగా స్తుతించండి. అనే భావంతో జీన్ స్తుతిలో శక్తి పుస్తకము పూర్తిగా చదివి శక్తి పొందింది.

రోమా 8:28 దేవుని సంకల్పం చొప్పున పిలువబడిన వారికి అన్ని సమకూడి జరుగుతాయని నమ్మింది. ఫిలిప్పి 4:4 మరలా చెప్పుదును ఆనందించండి.

యిట్టి వాక్యాన్ని ధ్యానిస్తుండగా జీన్‌లో భయం, ఆందోళన, కృంగుదల కలవరం అవమానం అన్నీ ఎగిరిపోయాయి. పాటలు పాడసాగింది. జాక్ అద్భుతంగా స్వస్థపడ్డాడు.. అక్కడ యూదుల ఎక్కువగా ఉన్న ఆస్పత్రిలో వారి వద్ద యూదులకై దాచిన కరపత్రాలు అందించి దైవసువార్త చాటారు.

"జీన్. నీవు ఆరాధించే చోటుకెళ్ళి ప్రార్థించు." అనే స్వరం వినపడింది. "ప్రభూ, యిక్కడ కూడా నీవు వున్నావు కదా" అని జీన్ జవాబుకు ప్రతిగా "నేను చెప్పుమాట విను వెళ్ళి ప్రార్థించు" జీన్ మాట విని ఆరాధనా స్థలం చేరగానే ఒక యవ్వనస్థుడు ఆత్మపూర్ణుడు పరిచయమయ్యాడు. మరొక స్త్రీ, జీన్ సాక్ష్యము

వినినామె కూడా కలసింది. ప్రభువు తన బిడ్డలను ఒకరినొకరు సన్నిహితులుగా ఎలా చేస్తారో వీరి ముగ్గురి కలయిక స్పష్టమైన జవాబునిచ్చింది.

ముగ్గురూ కలిసి జాక్ స్వస్థతకై ప్రార్థించారు. ప్రతి ప్రార్థనాలకించే ప్రభువు ప్రతి అవసరత తీర్చగలడు. ఆసక్తితో ప్రార్థించడం మనవంతు. ప్రార్థన బ్యాంకు చెక్కులాంటిది. దాన్ని బ్యాంకులో యిచ్చి దర్జాగా డబ్బు తీసికొనవచ్చు.

అది 1:9 దేవుడు పలుకగా ఆ ప్రకారమాయెను.

మనమంతా చావు ఎదురైనప్పుడు పౌలు బాగా జయగీతాలతో, విశ్వాసపు స్థిరతతో, పవిత్రతతో, పొంగిపొరలే వదనంతో అతిశయించేది వరకూ పాడాలి. అవసరపు వ్యవహారాలనే పాపపు భావాలు లోకమనే సమాధి దారిలో మృతిని మోసుకుంటూ మౌనంగా సాగే మానవుల్లారా లోకంవైపు కాక, కన్నులెత్తి దేవుని మహిమను కలకాలం కనుగొనే ఆసక్తి కల్గి ఉండండి.

ప్రార్థించి స్వస్థత పొందామని ఆనందించగానే సైతాను శోధించిన విధంగా జాక్ మరలా తీవ్రంగా గుండెపోటుతో బాధపడగా ఐ.సి.యు.లో చేర్పించారు. బైబిలు ఎత్తలేని నీరసం ఆవహించింది.

"ఎందుకిలా జరిగింది?" బాధపడసాగాడు.

సరిగ్గా 24 గంటల క్రితం 200 మంది మధ్య స్వస్థత సాక్ష్యాన్నిచ్చిన వీరిని సైతాను క్రీస్తును వారు నమ్మిన జీన్‌ను అబద్ధీకులను చేయ వ్యర్థ ప్రయత్నమా?

"దేవుడు కోటాను కోట్ల మైళ్ళలో ఉన్నాడా? సమీపంగా మాట్లాడే దేవుడేడి?" జీన్ ఖంగారు పడసాగింది.

"ప్రభువా, నన్ను ఆదరించి ధైర్యపరచు. నీ దూతలను పంపు." అకస్మాత్తుగా కళ్లు తెరిచి చూసేసరికి ఆ మార్గాన వెళ్తున్న దైవసేవకుడు పాస్టరు స్టాన్లీ కన్పించారు. "మీరిక్కడ ఎందుకున్నారు?" అని అడిగింది. "ఒక రోగికై ప్రార్థించడానికి వచ్చాను. మీరెందుకున్నారు?" అని అడిగాడు. నెమ్మదిగా జాక్ దగ్గరకు తీసుకెళ్ళగా భారంతో ప్రార్థన చేసారు. "మరణమా? ఈ దైవదాసుని మీదనుండి నీ చేయి తీసివేయి. వ్యాధి కల్గిస్తున్న దురాత్మ విడిచిపో" విలువైన ప్రార్థన చేస్తారు.

పరిశుద్ధాత్మ ఉనికి తరంగాలుగా ఆ గదిని నింపేసింది. అందరిలో విశ్వాసం పెల్లుబికింది. ఆనందంతో తేలియాడారు. పాస్టరు స్టాన్ ఉనికి జీన్ మనస్సులో తలచుట్టు ప్రకాశించే కాంతి లేదు. రెక్కలు లేవు గానీ ప్రభువు ప్రార్థన జవాబుగా పంపిన దూత అని స్తుతించింది. మార్కు 11:24 ప్రార్థన చేయునప్పుడు పొందామని నమ్మాలి. "దేవుడు ప్రార్థనల నాలకింపడు." అని ఎవరినీ నీకు చెప్పనీయకు ఎంత మంచి మాట.

ఒకరోజు చిన్నవాడైన జాన్ "అమ్మా, నేను బాప్టిస్టు చర్చికి వెళ్తాను." అన్నాడు. మేము వస్తాము అన్నారు. జీన్ జాక్ ఒక్కసారిగా అంత పట్టుదలతో జాన్ వెళ్ళడం ఆశ్చర్యం కలిగించింది. తీరా చర్చిలో జరిగిన అద్భుత మేమనగా జాన్ ప్రభువును రక్షకునిగా స్వీకరించి వేదిక ఆహ్వానం అందుకొనగా ఆనందంగా

ఆశీర్వాదాన్నందుకున్నారు.

"అమ్మా ఈ సంఘం వారు ఇలా ఆహ్వానించే పద్ధతి నచ్చింది. ప్రభువు నాకు రక్షణ నిచ్చారు" ఆనందంగా జాన్ చెప్పగా అందరూ దేవుని స్తుతించారు.

ఒకరోజు గృహ కూడికలలో జాన్ అకస్మాత్తుగా చెప్పాడు. "అమ్మా, నీటి బుడగలోపల పగిలి బ్రద్దలైనట్లు అనుభవం కల్గింది. చిత్రంగా ఉంది. పరిశుద్ధాత్మ తాకిడి అనుభవించాడు." అన్నారు. అంతేకాదు. నాన్నకు దేవుడు తప్పక స్వస్థత నిస్తారు. వెక్కిళ్ల మధ్య ప్రవచనం చెప్పినట్లు దృఢంగా చెప్పాడు. అందరూ గుడికి వెళ్ళే సమయంలో అమ్మాయి డెబ్బీ ఒక సంవత్సర కాలము యింట్లో స్వంతపనులు చూచుకొనేది. ఎందుకో అకస్మాత్తుగా ఉజ్జీవకూటాలకు హాజైరంది. ప్రసంగీకుడు వేదికపై నుండి "రక్షింపబడిన యౌవ్వనస్థులను క్రీస్తు ఆహ్వానిస్తున్నారు" అని చెప్పగానే డెబ్బీ చెంపలపై కన్నీరు కారగా పశ్చాత్తాపంతో ప్రక్షాళన చేయబడి నూతన జీవితాన్నాహ్వానించి వేదిక చేరింది. సంఘస్తులతో పాటు కలిసింది.

"యేసు సజీవుడు. ఆయన రాజ్యం యీ లోకంలోనే ఉంది. కన్నులు గలవారు గ్రహిస్తారు." ఈ భావాలు ఆమెకు బాగా నచ్చాయి. "యేసే రక్షకుడు. పరిశుద్ధాత్మ బాప్తీస్మమిచ్చువాడు. స్వస్థపర్చువాడు."

ఒకసారి స్నేహితులతో పాటు 700 క్లబ్ వారి టీవి ప్రోగ్రాము చూచిన జీన్ దేవుని ప్రార్థించింది.

"ప్రభువా నన్ను కూడా టీవీలో సాక్షిగా ఉండే అవకాశాన్నివ్వండి." ప్రార్థన జవాబుగా 3 వారాలో ఆహ్వానం అందుకుంది. కుటుంబ సమేతంగా ప్రయాణమయ్యారు. వాళ్ళ ప్రయాణంలో చాల ఆటంకాలు ఏర్పడ్డాయి. సకాలమునకు వెళ్లలేమనే ఖంగారులో పడ్డారు.

1 దినవృ 20:15 "యుద్ధము మీది కాదు దేవునిది సాతాను, యేసు నామమున నిన్ను బంధిస్తున్నాము. దేవుడు మా పక్షంగా ఉన్నాడు." జీన్ భారంతో ప్రార్థించగా ఆ కారు గ్యాసు స్టేషన్‌లో వదిలి అద్దెకారులో క్రొత్తకారులో ప్రయాణించి సకాలానికి గమ్యం చేరారు. గొప్ప రీతిగా సాక్ష్యమిచ్చి దేవుని ప్రేమతో సంతోష సమాధానాలలో నిండిన ప్రభుని స్తుతించి ఘనపరిచారు.

మత్తయి 14:19, 29 యేసు మన జీవపు రొట్టె. ఆయన శరీరము విరుగగొట్టబడి ఆయన జీవము మనకీయబడింది. జనులను పోషించుట ప్రతి విశ్వాసి కర్తవ్యము, బాధ్యత. ఆయన నుండి మనకునూ, మననుండి జనులకు పంచుట, భుజించుట, మరలా మిగులుట ప్రతి శిష్యునికి ఆత్మీయ అవసరతలు తీరడానికి మరింత ఆహారము ఆత్మీయంగా కావాలనే ఒక్కొక్క గంపనిచ్చారు. అదే అర్థం. మనము సాక్ష్యమిస్తూ ఉంటే యింక మనకను అదనంగా సాక్ష్యము పంచడానికి మిగిలే ఉంటుంది.

యెషయా 54:2 సాక్ష్యము విస్తరించాలంటే మన గుడారాలు విశాలపరచాలి. కీర్తన 37:4 అప్పుడే దేవుడు మన హృదయ వాంఛలను తీర్చగలరు.

దేవునికి ప్రథమ స్థానమివ్వాలి. ప్రతి దినము దేవుడిచ్చిన గొప్ప దినము, ఆనందించాలి. ప్రతిదినం జీన్ ప్రార్థన ' నన్ను వాడుకో. ఈ దినం మార్కెట్‌లో గానీ, మరెక్కడైనా నీ సువార్త ప్రకటించు. భాగ్యానియ్యి."

అని అడిగేది. జీన్ ఆసక్తి పౌలు సేవాసక్తి వంటిదే దేవుని సేవపట్ల ఆసక్తిగల బాధ్యతగల వ్యక్తులు కావాలి. దేవుడు నమ్మదగినవాడు. అంతగా నమ్మకస్థులుగా, స్థిరులుగా ఉండాలని, దేవుడు కోరుకుటాడు. విశ్వాసమంటే అంతే. తన ప్రేమభారం తన శక్తి, తన నమ్మదగిన వాగ్ధానాల భారం ఉంచడం కోసం తగిన మనుష్యులకై దేవుడు వెదకుతూనే ఉన్నారు.

ఆధునిక మిషనెరీలైన జీన్ లాక్ మరోభావమిదే. "ఎడారి ఉందా? ఎల్లలులేని సముద్రముందా? ప్రభూ నన్నెక్కడికి పంపుతావు? నరక వలసిన దేవదారు మ్రాను ఉందా? ప్రభూ, నన్ను మాత్రం ఆసక్తిగల విశ్వాసులలో లెక్కించు. ఏ స్థలములోనూన విశ్వాసిని వాడుకోగలడు. ఆస్పత్రిలో, షాపులో, సముద్ర తీరాల్లో ఎక్కడైనా చేయవచ్చు. కొందరిని కొన్ని సమయాల్లో విశ్వాసి చెంతకు చేర్చగలరు. అయితే ఒక్క షరతు. అందుబాటులో విశ్వాసంలో ఆత్మ నడిపింపులో సిద్ధపడి ఉండాలి.

ఒకసారి జీన్ బజారు పనిలో హడావిడిగా ఉన్న సమయంలో ఒక స్త్రీ పలుకరించి "అమ్మా, నా కుమార్తె మెదడు ఆపరేషన్ చెయ్యాలన్నారు. చాలా బాధలో ఉన్నాను. ప్రార్థించండి." అంటూ ప్రాధేయపడ ింది. ఆ పాప పేరు నాన్సీ. ప్రభువు స్వరం పల్కింది. "ఇక్కడే ప్రార్థించు. 22 ఆషాపు ముందే చేతులు కలిపి ప్రార్థించాడు. జీన్‌కి విశ్వాసవరం ద్వారా ప్రార్థనలో స్పష్టమైన శాంతి ఆవరించగ, నాన్సీకి స్వస్థత ఉంది అని గ్రహించటం ఒక పాఠం. తర్వాత నాన్సీ తండ్రి ఫోను ద్వారా నాన్సీ స్వస్థత కల్గింది. అత్యద్భుతం. ప్రార్థనా ఫలితము అని సాక్ష్యమిచ్చాడు. విశ్వాసాభివృద్ధి నమ్మికను బట్టి జీన్, జాక్, బిడ్డలు కలిసి బాప్తీస్మం తీసుకొన్నారు. సున్నితమైన మనస్సాక్షిగల ప్రభువు చిత్తానుసారంగా జీవించుచున్నారు.

ఒకసారి జీన్ ప్రమాదవశాత్తు కారును మరొక కారుతో గుద్దింది. చీకట్లో పెద్ద శబ్దం విన్పించింది.

"నిన్నెవరూ చూడలేదులే." ఫర్వాలేదు అనే సైతాను స్వరానికి లోబడి యింటికి బయలుదేరింది. దారిలో ప్రభువు మాట్లాడారు.

"జీన్, నీవు చేసిందేమిటి? మనస్సాక్షి గద్దించింది. వెనక్కు వెళ్ళి చూడగా ఆ కారు అక్కడే ఉంది. హమ్మయ్య అనుకుంటూ చీటి వ్రాసిపెట్టింది. "అయ్యా, అది నా పొరపాటు. నన్ను సంప్రదించండి."

1 యోహాను 12:1, 1 యోహాను 1:9 పాపములు ఒప్పుకోవాలి దేవుడు నమ్మదగినవాడు.

ఫోను నంబరు వ్రాసి అడ్రస్ వ్రాసిన పేపరు కారుపై ఉంచింది. యిల్లు చేరిన వెంటనే ఫోను వచ్చింది. "అమ్మా, జీన్. మీవంటి మనస్సాక్షి గల వ్యక్తిని అభినందించాలి. ఎంతో నమ్మకంగా మీ పొరపాటు ఒప్పుకొని చీటి వ్రాసారు. వందనాలు అద్భుతము జరిగింది. కారుపై పడ్డ గీత తుడిచి కడిగాను ఏమీ నష్టం కాలేదు. అంతా సవ్యంగా ఉంది. వందనాలు దేవుడు మిమ్ము దీవించును గాక.

విశ్వాసి అతి స్వల్ప విషయాలలో అతి జాగ్రత్తతో మెలగాలి. క్రైస్తవ జీవితం అద్భుతాలతో నిండిఉండాలి. ఒక్కరోజు కూడా దేవుని అద్భుత హస్తం దూరంకారాదు. చిన్న అనుభవం కూడ లేకుండా ఆత్మీయ జీవితం ఉండరాదు. యేసు తోడుంటే అద్భుత జీవితమే పసిపిల్లలు స్వంతంత్రంగా అడుగుతారు.

'అమ్మా నన్ను ముద్దు పెట్టుకో మిఠాయిపెట్టు. మంచి చొక్కా కావాలి." అని అడిగిన బిడ్డను తల్లి ఏనాడూ విసుక్కోకుండా ప్రేమగా పనులు చేయగలదు. దేవుడు కూడా మనలను ప్రేమించి అలాగే యిస్తారని నమ్మాలి. ఎల్లప్పుడు ఆత్మపూర్ణులై యుండాలి. ఒక క్రైస్తవుడు పరిశుద్ధాత్మశక్తి లేకుండా జీవించడం ఒక కారును పెట్రోలే లేకుండా నడిపించడానికి ప్రయత్నించినట్లే.

ఎఫెసి 5:18 "దేవుడిచ్చిన అవకాశాలు వినియోగించడానికి జీన్ ఆసక్తి చూపేది నమ్మిన వానికి అద్భుతములు సూచక క్రియలు వెంబడించుచు నిలిచిఉంటే ఏదీ వెంబడించదు. దీనికై ముందుకు సాగాలి.

మనమే క్రీస్తు శరీరము ఆయన చేతులు, ఆయన పాదములు యేసు అనే శిరస్సు నుండి ఆజ్ఞలు పొందాలి. ప్రతి విశ్వాసి దేవుని స్వరాన్ని గుర్తించాలి. అది నిశ్శబ్దముగా నెమ్మదిగా ఉంటుంది. నీ తొందరలు, నీ భయాలు, నీ దురభిమానము, అసహ్యము క్రోధము గలిబిలి పరిస్తే దేవుని స్వరాన్ని వినలేము.

కీర్తన 46:11 ఊరకుండుడి. నేను దేవుడనని తెలిసికొనుడి. యోహాను 10:27 నా గొర్రెలు నా స్వరము వినును. నేను వాటిని ఎరుగుదును. అవి నన్ను వెంబడించును.

జీన్ దేవుని సుపరిచిత స్వరాన్ని వెంబడించి, క్రీస్తు ఆదేశించిన రీతిగా ఆత్మలకై ఆసక్తితో ఆత్మల జాలరిగా ఆత్మ పూర్ణురాలై, తన కుటుంబ రక్షణలో ప్రముఖపాత్ర వహించి ఎందరినో అపరిచితులను క్రీస్తు ప్రేమకు సాక్షులుగా ఆత్మవరాలు ఫలాలతో నింపబడే రీతిగా శ్రమించి క్రీస్తుచే భళానమ్మకమైన మంచి దాసురాలుగా క్రీస్తు సేవలో సాగిపోవుచున్నది. ప్రపంచమును ఆవరించియున్న శ్రమ కష్టంతో నిండిన దిక్కులేని జీవితాలు చూచి ప్రేమతో చలించువారు దేవునికి కావాలి. తండ్రి ప్రేమను ఎరుగని వారిని ప్రేమించుటకు నేర్చుకోవాలి.

మార్కు 16:17 నమ్మినవారివలన ఈ సూచకక్రియలు జరుగును. ఎందరో నడిచే అద్భుతాలు చూడగలరు. మనము ఆయన గొప్ప సైన్యములో యుద్ధవీరులము. ఆయన రాయబారులము ఆయనతో కూడ అధికారులము. లోకమునకను వెలుగైన మనుష్యులను పట్టు జాలరులము. శిష్యులము.

నేడు క్రైస్తవునిగా ఉండడమే గొప్ప అద్భుతము. దేవుడు మానవుల హృదయాలను తెరచి బైబిలు సత్యాలను గ్రహింపజేసికొనే అవగాహనిస్తున్నాడు. పరలోక ఆహారాన్ని రుచిచూచిన విశ్వాసికి ఈలోక కార్యాలన్నీ సారము లేకుండా పేలవంగా ఉంటాయి. జాన్, జీన్ స్నేహితురాలు.

దేవుడు తప్పిపోయిన గొర్రెలను తన చేతిలోనికి తీసుకోవడానికి మరణాన్ని సాధనంగా వాడగలడు. జోన్‌కు వాక్యమంతా తెలుసు. తల నుండి హృదయానికెక్కించుకోదు. ఎన్నోసార్లు క్రీస్తుపై ప్రేమ నమ్మకాన్ని కల్గించాలని ప్రయత్నించేది జీన్.

ఒకసారిజోన్ తన బంధువు మరణము వల్ల దూరప్రాంతం వెళ్ళి సమాధి కార్యక్రమమునకై వెళ్లవలసి వచ్చింది. జోన్ వ్యాధిగ్రస్తురాలు చక్రాల బండికి పరిమితమైన స్త్రీ. ఆమె తల్లి ఆమెకొరకై యింట్లోకి సహాయకురాలిగా ప్రక్కింటి ఫ్లారెన్సును నియమించింది.

జోన్, ఫ్లొరెన్సు కలిసి కబుర్లు చెప్పుకున్నారు. కాసేపటికి ఫ్లొరెన్సు "తలనొప్పిగా ఉంది." అంటూ కాస్త ఒదిగి మంచం క్రింద పడిపోయింది. "ఏమ్మా, ఫ్లొరెన్సు, ఎలా ఉంది అని తాకి చూస్తే చనిపోయివుంది. జోన్‌కు విపరీతంగా భయం ఆవరించింది. అప్పుడు దేవుడు జ్ఞాపకమొచ్చాడు. "ప్రభువా నన్ను రక్షించు." అని కేకలు వేసింది. "ఇదిగో యగసమాప్తి పర్యంతము ఎల్లప్పుడు నీతో ఉంటాను." అని మెల్లని దేవుని స్వరం. గొప్ప శాంతితో నిండిన హృదయంలో దేవుని స్మరించింది.

"ప్రభువా నేను అసహాయురాల్ని ఒంటరిదాన్ని. మా అమ్మను నాకు తోడుగా పంపు. దయచూపు దేవా." అని ప్రార్థించింది. అదే సమయంలో జోన్ తల్లి సమాధి కార్యక్రమము జరుగుతూ ఉండే సమయములో జోన్ జ్ఞాపకము వచ్చింది. ఒంటరిగా ఎలా ఉందో వెళ్ళి చూడాలని మనస్సు ప్రేరేపింపసాగింది. వెంటనే జోన్ దగ్గరకు కారులో ప్రయాణించి త్వరలోగా చేరింది. జోన్ ఆశ్చర్యపడింది. కాని వెంటనే "అమ్మా, నీవు కావాలని ప్రభువుని ప్రార్థించాను. అందుకని నీవు రాగల్గావు. చూడు ఫ్లొరెన్స్. స్థితి ఎంత అకస్మాత్తుగా ప్రభువు చెంతకు చేరిందో ఆశ్చర్యంగా ఉంది. ప్రభువు మాట్లాడే దేవుడని నాకిప్పుడే తెలిసింది. ప్రార్థన వినే దేవుడు అని నీరాకతో అర్థమయింది." అని జోన్ విశ్వాసాన్ని చూచిన తల్లి ఆనందించింది.

యెషయా 55:8 దేవుని తలంపులు మార్గాలు మన వంటివి కావు. నేడు జోన్ గొప్ప విశ్వాసి, "సంతోషము అనగా యేసును యెరుగటయే." తన చక్రాల బండిపై వ్రాసుకొంది. జీన్ భారంతో జోన్ రక్షణకై ప్రార్థించిన ప్రార్థనా ఫలితమే. మత్తయి 19:26 దేవునికి సమస్తమూ సాధ్యమే. దేవుడు గాలిని పోలినవాడు గాలిని చూడలేము. ఆకులు కదులతాయి. గడికూడ కదలికకు ధ్వనిస్తుంది. ఆయనను చూడలేకపోయినా ఆయన సన్నిధి మనతో ఉంటుంది.

జీన్ పరిశుద్ధాత్మాభిషేకము పొందిన సామాన్య గృహిణి మాత్రమే, కాక ఆసక్తిగల విశ్వాసి గనుక క్రీస్తు ఎవరినైనా వాడుకోవడానికి సిద్ధంగా ఉన్నారనే ఋజువు జీన్ జీవితమే. ఆమె సాక్ష్యము సజీవమై అనేకులను ప్రభువు కొరకు ఆసక్తిగల విశ్వాసులను సిద్ధపరుస్తుంది. ప్రతి వ్యక్తిని వాడుకోవాలంటే అవిశ్వాసము అడ్డురారాదు. నా జీవితమనే అత్తరు బుడ్డిని పగులగొట్టి, నా విశ్వాస పరిమళాన్ని విశ్వమంతా వ్యాపింపజేయి ప్రభూ ఆసక్తిగల విశ్వాసిగా నిన్ను వెంబడిస్తాను." అని ప్రతి క్రైస్తవుడు పలకాలి.

క్రైస్తవ జీవితం చాల ఆహ్లాదకరమైన దీవెనకరమైన యాత్రగా, ఉన్నత శిఖరాలనధిరోహించగలమని, ఉజ్వల మహోదయాన్ని చూడాలనీ, పరలోకం కన్పించేదాకా ప్రార్థించాలని, గడపవలసిన ఆశీర్వాదకరమైన జీవితం తనకు లేదని, కొండల నెక్కడానికి సంకోచించి క్రిందనే పరిగ ఏరుతూ చెత్తలో తిరిగే వారందరిలో జీన్‌లాంటి వారిని ఆసక్తిగా ప్రభువువైపు నడిపించే క్రీస్తు ప్రేమికులు యీ దినాల్లో ఎంతో అవసరం.

ప్రభువు ప్రేమ బలవంతం చేస్తుంది. దుఃఖితులకు చిరునవ్వు నందించేవారు కావాలి. నీ బాష్ప బిందువులు తుడిస్తే, నీ దుఃఖం ఎగిరిపోతుంది. క్రీస్తుతో నీ అనుబంధం చాల గొప్పది అని చెప్పేవారు కావాలి. చదువరీ, నీవా బాధ్యత తీసుకోగల ఆసక్తి ఉందా? సాగిపో.

# మండే జ్వాలలో క్రీస్తు నన్ను తాకెను

**-క్రీస్తుదాస్, అదిలాబాద్**

యేసు నామములో మీకు వందనాలు. అంధకారంలో నశించిపోతున్న నా యెడల దేవునికున్న సంకల్పం కొరకు నేనెంతో కృతజ్ఞుడను. యేసులోని రక్షించే శక్తిని గూర్చి మీతో పంచుకోడానికి దేవుడు నాకిచ్చిన ఈ తరుణము కొరకు ఆయనను వందనములు. 1990 సంవత్సరములో ఆదిలాబాద్‌లో నేను ఫైర్‌మేన్‌గా ఉద్యోగం చేస్తున్నాను. ఒకరోజు అకస్మాత్తుగా దైవసేవకులు ముఖర్జీగారు నా దగ్గరకువచ్చారు. నేను ఫైర్‌స్టేషన్‌లో సెంట్రీ డ్యూటీ చేస్తున్నా. ఆ సమయంలో ఆయన ఎవరో నాకు తెలీదు. 'ఏ ఫైర్ స్టేషన్‌మే కోయి క్రిష్టియన్‌హై' అని అడిగారు. మీ ఫైర్‌స్టేషన్‌లో ఎవరైనా క్రిష్టియన్‌వున్నారా? 'మై హుం క్రిష్టియన్ క్యాహోనా' అన్నాను. నేను క్రిష్టియన్‌ను ఏం కావాలి? అన్నాను. అందుకు నేను దైవసేవకుణ్ణి; మూడురోజుల క్రితమే నేను కుటుంబంతో పాటు అదిలాబాద్ వచ్చాను. నీతో మాట్లాడాలి అన్నారాయన. నా దగ్గరకు పాస్టర్లు తరచుగా వస్తూవుంటారు. దైవజనులు ఎవరొచ్చినా మా ఫైర్‌స్టేషన్ ప్రక్కనే వున్న హోటల్‌కు వారిని తీసుకువెళ్ళి భోజనం పెట్టించి మర్యాదచేసే అలవాటు నాకుండేది. దైవసేవకుల్ని గౌరవించాలని మా నాన్నగారు తాను బ్రతికున్న రోజుల్లో నాకు చెప్పారు. మా నాన్న దైవసేవకులకు తోడ్పడుతూనే చనిపోయారు. నాకు దైవసేవకులంటే ఒక విధమైన ఏహ్యాభావం; ఎందుకంటే నేను గమనించిన సేవకులలో స్వార్ధం తప్ప దైవ ప్రేమను నేను చూడలేదు. కొత్తగా వచ్చానంటున్నారు, ఈయనకు సహాయమేమన్నా కావాలేమో అనుకున్నా. ఏది యేమైనా మా నాన్న గారి మాట నాకు జ్ఞాపకమొచ్చింది. గనుక నేను ఈ కొత్తాయనను హోటల్‌కు తీసుకెళ్ళి, భోజనం ఆర్డర్ ఇచ్చాను. ఆయన భోజనం నిరాకరించారు. ఎంత బ్రతిమిలాడినా ఆయన తిరస్కరించారు. "భోజనం కొరకు నీ దగ్గరకు నేను రాలేదు" అని చెప్పారు. నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. భోజనం నిరాకరించిన సేవకులు యిదివరకెన్నడును నా జీవితంలో నాకు తటస్థించలేదు. నీవు రక్షణపొందాలి, నీ నుండి నేను కోరేది అదే, తర్వాత వస్తాను. నేను త్వరగా వెళ్ళాలి అని చాయ్ మాత్రం తీసుకొని త్వరత్వరగా వెళ్ళిపోయారు.

వెళ్ళిపోతూ ఇలా అన్నారు. మా పెద్దమ్మాయి చావుబతుకుల మధ్య గవర్నమెంట్ హాస్పటల్ల్లో పోరాటంలోవుంది. నేను ఆమెకు వేడి నీళ్ళు కాసుకొని తీసుకెళ్ళడానికి వచ్చాను. నిన్ను చూడగానే మాట్లాడలనిపించింది, అని చెప్పి వెళ్ళిపోయారు. హాస్పటల్ వార్డు, బెడ్ నెంబరు నేను ఆయన్ను అడిగి నోట్‌చేసుకున్నాను. ఆయన వేడి నీళ్ళు తీసుకెళ్ళాలని ఇంటికెళ్ళారు. ఆయన చెప్పింది నిజమేనా అని నేను మా స్టేషన్‌లో పర్మిషన్ తీసుకొని హాస్పటల్‌కు వెళ్ళా. అమ్మగారు స్టూల్ మీద కూర్చొని బెడ్‌పై పడుకొనియున్న తన బిడ్డపై చెతులుంచి ఏడుస్తుంది. ఆ సమయంలో అదిలాబాద్ జిల్లా అంతటా విషజ్వరాలతో అనేకులు చనిపోతావున్నారు. గవర్నమెంట్ హాస్పటల్‌లో ఎక్కడబడితే అక్కడ పేషెంట్లు పడివున్నారు. నిజంగానే ఆ అమ్మాయి చావు బతుకుల మధ్య పోరాడుతూవుంది. ఆయన ఈ సమయంలో నా దగ్గరకొచ్చి నాతో మాట్లాడుతూ తన బిడ్డ పరిస్థితి మర్చిపోయారేంటి? ఈ లోకంలో ఇలాంటి వారుంటారని నేను అసలు ఊహించలేదు. ఈ పరిస్థితి చూచి నిజంగానే నా హృదయం ద్రవించిపోయింది. నేను తెచ్చిన పండ్లు మంచంపై పెట్టి తిరిగి నేను మా ఫైర్ స్టేషన్‌కు వచ్చేసాను. వచ్చానే గాని నాహృదయమంతా కలవరం. మరో ప్రక్క దుఃఖం; తన కుమార్తె పరిస్థితి అలావున్నా నాకు పరిచయంలోని ఆయన నా దగ్గరకు వచ్చి రక్షణ మార్గం గురించి చెప్పి నాకు ప్రార్థన చేసివెళ్ళడమేంటి; మొన్ననే అదిలాబాద్ వచ్చానన్నారు......నా మనసులో అసలు నెమ్మది లేదు. వేరే ఏ తలంపు నాలోకి రావడం లేదు.

రెండోరోజు ఆయన మర్గాల మా ఫైర్‌స్టేషన్‌కు వచ్చారు. అమ్మాయి గురించి ఎలావుందని నేనడుగుతన్నా దాన్ని పట్టించుకోకుండా, నన్ను ఓ ప్రక్కకు తీసుకెళ్ళి ఒక చెట్టు క్రింద నన్ను కూర్చోమని, ఆయన నా ఎదురుగా కూర్చున్నారు. ఈ సారి నేను ఒక బందీవలె ఆయన ఎదుట కూర్చున్నాను. నాపై తెలియని శక్తి పనిచేస్తూ వుంది. ఆ శక్తి నా లోపలికి సహితం వెళ్తూవుంది. ఆయన తిరిగి రక్షణ గూర్చి మొదలుపెట్టారు. ఇంతవరకు రక్షణ గూర్చి గాని, రక్షణయొక్క అవసరతగూర్చి గాని నాతో మాట్లాడిన సేవకులెవరూలేరు. నేను నిజంగానే సాతానుకు బానిసనని నా పాపజీవితం నుండి నేను విడుదల పొందాలని ఆయన చెప్పారు. యేసయ్య తన శక్తి ద్వారా నన్ను విడుదల చేస్తారని; దేవుడు తన కార్యం చెయ్యడానికి సిద్ధంగా వున్నాడని చెప్పి, ప్రార్థనచేసి వెళ్ళిపోయారు. దైవశక్తి నా మనసును

ఆక్రమించుకొంటుంది. గనుక నాకు ఒక విధమైన భయం, ఆందోళన కలుగుతూవుంది. ఇంటికెళ్ళిన నేను ఇక మామూలు మనిషిగా లేను. నాకేమవుతుందో నా కర్థంకావడం లేదు.

ముఖర్జీగారు మరలా మూడోరోజు మా ఫైర్‌స్టేషన్‌లో ప్రత్యక్షమయ్యారు. మరలా నన్ను చెట్టుక్రింద కూర్చోబెట్టారు. నా జీవితంలో ఎప్పుడూ ఎవరికి నేనిలా భయపడలేదు, విధేయత చూపలేదు. ఈ సారి పాపము యొక్క భయంకరత్వం గూర్చి నాకు చెబుతూ తన బైబిలో నుండి కొన్ని వాక్యాలు నాతో చదివించారు. రేపు డ్యూటీకొచ్చినప్పుడు నీతోపాటు నీ బైబిల్ తెచ్చుకో అని ప్రార్థనచేసి వెళ్ళిపోయారు. ఆ మరుసటి రోజు ఆయన తిరిగి వచ్చారు. ముందురోజు బైబిల్ చదవమంటే నేను సరిగా చదవలేకపోయాను. మరలా ఇప్పుడు ఫలానా వాక్యం చదవమంటున్నప్పుడు నేను తడబడుతూ భయం, భయంగా చదువుతున్నాను.

అప్పుడు ఆయన శ్రద్ధతీసుకొని బైబిల్ ఎలా చదవాలి? దానితో పాటు ప్రార్థన ఎలా చెయ్యాలో నాకు నేర్పించడం మొదలుబెట్టారు. ప్రార్థనలో నా పాపములు కొరకు ఎల్లా పశ్చాత్తాపపడాలో నాతో పలికించారు. ఆయన చెప్పిన ప్రతీది ప్రార్థనలో నేను చెబుతున్నాను. దేనిని నిరాకరించలేక పోతున్నాను. "నా దగ్గరుకు మీరు అసలు రావద్దు" అనడానికి నాకు నోరు రావడంలేదు. ఆయనకు నేను ఎదురు చెప్పలేకపోతున్నాను. ఆ సమయంలో నేను నా పాపముల విషయం పశ్చాత్తాపపడుతున్నాను. నాకు తలవని తలంపుగా నా కళ్ళల్లో నుండి నీరు కారుతుంటుంటే నేను ఆపుకోలేకపోతున్నాను. ప్రతిరోజూ దేవుని సేవకులు నా దగ్గరకు రావడం, రాగానే ఆయనతోపాటు చెట్టు క్రిందకు నడవడం, ఆయన నన్ను కూర్చోబెట్టి పశ్చాత్తాపంలోకి నడిపించడం...నాతో పనిచేసే ఫైర్‌మెన్‌లందరూ ఈ డైయిలీ ఎపిసోడ్ చూస్తూనేయున్నారు. నేను మోకరించి ప్రార్థనచెయ్యడం వారికి చాలా వింతగాను ఆశ్చర్యంగాను వుంది. ఈలోపు ముఖర్జీగారి అమ్మాయి బాగుపడి ఇంటికొచ్చేసింది.

నేను డ్యూటీ సమయాల్లో నా తోటివారితో పేకాట ఆడేవాణ్ణి, సారాత్రాగేవాణ్ణి, అప్పుడప్పుడు మహారాష్ట్ర వెళ్ళి మట్క ఆడేవాణ్ణి, గాని ఇవన్నీ అప్పుడు నాకు దూరమైపోయాయి. నాతోటి వారెవ్వరూ నన్ను ఇప్పుడు ఈ చెడుకార్యక్రమాలకు పిలువలేకపోతున్నారు. నేను మట్కా ఆడటానికి మహారాష్ట్ర

వెళ్ళలేకపోతున్నాను. దైవసేవకులు ప్రతీరోజు రెండు లేక మూడు గంటలు నాకు వాక్యం చెప్పి నాహృదయ పరిస్థితిని గూర్చి నాతో మాట్లాడి ప్రార్థనచేసేవారు. బైబిల్ వాక్యాల్లో వున్న శక్తి నాలో పనిచేస్తుంది. అది నా కఠిన హృదయాన్ని మెత్తనచేస్తుంది. అంతవరకు నాలో దాగివున్న ప్రతీ పాపం ఒక్కొక్కటిగా నాకు గుర్తుకు వస్తున్నాయి; నాలో వేదన కలుగుతుంది. నేను చేసిన దొంగతనాలు నా హృదయంలో నుండి బయటకొచ్చాయి. ఒకసారి నేను పేకాట ఆడుతుండగా ఎదుటవున్నవాని జేబులోనుండి ఆరువందల రూపాయలు క్రిందపడ్డాయి. నేను పేకముక్కలతో పాటు నోట్లు తీసి, పేకముక్కను దానిస్తానంలోను...నోట్లు నా జేబులోను, వేసుకున్నాను. ఆ డబ్బును నేను ఆ సంవత్సరం క్రిస్మస్ ఖర్చులకు వాడేసుకున్నాను. ఆ తర్వాత ఆ సంగతి పూర్తిగా నేను మర్చిపోయాను. గాని ఈ సమయంలో దేవుని ఆత్మ నాలో క్రియజరిగిస్తుండగా నేను ఆ స్నేహితునికి ఆ విషయం తెలియజేసి క్షమాపణ కోరుకొని ఆ డబ్బు అతనికిచ్చివేసాను. ఫైర్‌స్టేషన్‌లో (మట్టిని తవ్వే) పార వుండేది. దాన్ని నేను దొంగిలించి మా ఇంట్లో పెట్టుకున్నాను. ఈ దొంగతనాన్ని మా ఆఫీసర్ వద్ద ఒప్పుకొని ఆ పారను తెచ్చి మా స్టేషన్‌లో పెట్టేసాను.

నా భార్యకు విరుద్ధంగా నేను చేస్తున్న వ్యభిచార పాపాన్ని నేను ఒప్పుకోలేకపోతున్నాను. గాని ఈ విషయం దేవుడు తన సేవకులకు బయలుపరిచాడట, ఆయన నన్ను అడిగినప్పుడు నేను ఒప్పుకోక తప్పలేదు. వ్యభిచారపాపం నన్ను గ్రుడ్డివానిగా చేసింది. నా భార్యను నేను బహు క్రూరంగా హింసించేవాన్ని. ఆమెను నేను కొడుతున్నప్పుడు ఆమెకు గాయాలయ్యేవి; రక్తం కారుతున్నా నేను లెక్క చేయకుండా ఆమెను అలాగే వదలి పాపం చెయ్యడానికి ఒక పిచ్చివానివలె వెళ్ళిపోయేవాన్ని. నా పాపం విషయం నేను బహులోతుగా పశ్చాత్తాపపడి, నా భార్యను కన్నీటితో క్షమాపణ కోరుకున్నాను.

ఏటేటా దసరాపండుగకు ఫైర్‌మెన్‌లందరము దసరా మాముళ్ళు వసూలు చేసుకొనేవారము. అది తప్పు అని దైవసేవకులు చెప్పగా దాన్ని తీసుకోవడం విరమించుకున్నాను. సినిమా చూడ్డం నాకు ఎంతో యిష్టం. దాన్ని వదిలించుకోవడం నాకు చాలా కష్టమైపోతావుంది. దైవసేవకులెంత చెప్పినా నేను విధేయత జూపలేకపోతున్నాను. ఒకసారి ఎంతో ఆతృతతో సినిమాకు వెళ్తుండగా నాకు

ఏక్సిడెంట్ అయ్యింది. ఆ సమయంలో దేవుని ఆత్మ నన్ను తాకి సినిమా అంటే అసహ్యం పుట్టించగా నాలో సినిమా పట్టుతెగిపోయింది.

ఇంతకుముందు ఆదివారములు ఆరాధనలకు వెళ్ళే అలవాటు నాకు లేదు, గాని ఇప్పుడు ముఖర్జీగారు తాను అద్దెకు తీసుకున్న యింట్లోనే ఆరాధన ప్రారంభించారు. నాతో పాటు కొంతమంది వచ్చేవారు. ఆరాధనలకు వెళ్తూ దేవున్ని ఆనందంగా ఆయన సన్నిధిలో గడపడం అలవరచుకొన్నాను.

నేను నేట్ డ్యూటీ చేసే రాత్రుల్లో మా ఫైర్‌స్టేషన్‌లో పడుకోవటానికి నాకు చాలా భయంగా వుండేది. ఎందుకంటే నేను పడుకోగానే ఒక దయ్యం నా మీదపడి నన్ను రాత్రంతా వేధించేది. ఆ భయంతో నాతోటి ఫైర్‌మెన్‌ల మధ్య పండుకొనేవాణ్ణి. అయినా ఆ దయ్యం నాపైకు వచ్చి నాపై దాడిచేసి నాకు ఊపిరి సలపకుండా చేసేది. నేను చచ్చిపోతానేమో అనే భయంతో ఉండేవాణ్ణి. నా పాపాలు యేసు వద్ద ఒప్పుకొన్నాను, తన సిలువరక్తంలో నన్ను కడుగమని నేను ప్రార్థించుకోగా ఆ తర్వాత ఆ దయ్యం నా మీదకు తిరిగి ఎన్నడు రాలేదు. నాకు శాంతి, సమాధానం దొరికింది. యేసుక్రీస్తు నా పాపాల కొరకు సిలువపై శ్రమపడి, మరణించి తిరిగి లేచుట ద్వారా నా పాపాలకు  నాతో యెషయా 53వ అధ్యాయం చదివించినారు. దాన్లో "మన యతిక్రమక్రియలను బట్టి అతడు గాయపర్చబడెను. మన దోషములను బట్టి నలుగగొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది" (5 వచనములు) దైవసేవకులు బైబిల్ వాక్యాలు నాతో చదివించడం ద్వారా నేను నూతనసృష్టిగా మార్చబడ్డాను. నాలో క్రొత్తదనం ప్రవహించింది. సైతాను బంధకాలు నానుండి తెగిపోయాయి. నాలో కలిగిన ఈ నూతన మార్పు నా భార్య, చెల్లి, మా వదినలో కూడా పనిచేసి వారు కూడా రక్షణపొందారు. నా పేరు దాస్; నేను క్రీస్తుదాస్‌గా మార్చబడి, బాప్తీస్మం తీసుకున్నాను. దైవసేవకులు ఫైర్‌స్టేషన్‌కు వస్తుంటే ఫైర్‌మెన్‌లందరు ఆయనకు భయపడేవారు. వాళ్ళందరుకూడా చెట్టుక్రిందకు వచ్చి కూర్చుని సేవకులు చెప్పే వాక్యాలు వినేవారు. అంతేగాక ప్రార్థనలో కూడ ఎకీభవించేవారు.

నేను రక్షణ పొందిన తరువాత దేవుడు నా జీవితంలో ఎన్నో మేళ్ళు చేసారు. నా చిన్న కొడుక్కి మూడు సంవత్సరాలు వచ్చినా మాట్లాడేవాడుకాదు. దైవసేవకులు ప్రార్థనచేయగా దేవుడు ఆశ్చర్యంగా నాకుమారుని నాలుకను

సడలించాడు. మా అబ్బాయి స్పష్టంగా మాట్లాడ్డం మాకెంతో ఆనందం కలిగించింది.

నేను దైవసేవలో పాలుపొందాలనే బలమైన తలంపులు నన్ను పట్టుకొన్నాయి. కొంతకాలానికి నేను లీడింగ్ ఫైర్‌మెన్‌గా ట్రాన్స్‌ఫరై అసీఫాబాద్ వెళ్ళవలసొచ్చింది. ఇంతవరకు సైతానుకు దాసుడుగా వున్న నన్ను నీ దాసునిగా వాడుకో అని ప్రార్థన చేసుకొని, ఏసయ్య సువార్తను చెప్పుకొంటూ ఇంటింటిని దర్శించడం ప్రారంభించాను. అలా వెళ్తూ ఓరోజు పోచయ్య వి.డి.ఓ. గారి గృహానికి వెళ్ళాను. వారి భార్య పుష్పలత బహుభయంకరమైన కడుపునొప్పితో బాధపడుతూవుంది. నేను ఆమెకు ప్రార్థనచెయ్యగా ఆమెకు కొంత వరకు తగ్గింది. ఆమెకు దైవజనులు ముఖర్జీ గారు తెలుసునని చెప్పింది. హైదరాబాదులో ఆయన చెబుతున్న వాక్యం విని ఆమె మార్పు పొందిందని కూడా చెప్పింది. ఆమెకు కడుపునొప్పి తిరిగి ఉధృతంగా కాగా ఆమె డాక్టర్ దగ్గరకు వెళ్ళింది. ఆయన మూడు వేల రూపాయలు తీసుకు రమ్మన్నాడట. ఆ తర్వాత ఆపరేషన్ చేస్తానన్నాడు. ఈమె ఇలా ప్రార్థన చేసుకొంది; దేవా! నన్ను ఈ నొప్పినుండి విడుదల చేస్తే ఆ మూడువేల రూపాయలు ఖర్చుపెట్టి అసీఫాబాద్‌లో ముఖర్జీగారితో మూడు రోజులు మీటింగ్స్ పెట్టిస్తాను. నాకు సహాయం చెయ్యి! దేవుడు ఆమెను ముట్టి స్వస్థపరిచాడు. ఆమె దేవునికి చేసుకొన్న మొక్కుబడి ప్రకారం మేము అసీఫాబాద్‌లో మీటింగుల ఏర్పాటు చేసి ముఖర్జీగారిని ఆహ్వానించాము. పుష్పలత అంతవరకు 15 సంవత్సరములు నుండి ఇతర దేవతలకు పూజలు చేస్తూ వచ్చింది. ఎందుకంటే వారి రెండో అమ్మాయి గత పదిహేను సంవత్సరాలుగా మానసికరోగి; గనుక రాత్రింబగళ్ళు ఈ కుటుంబములో నెమ్మదిలేదు.

దైవసేవకులు కూటాల్లో ఈ కుటుంబంతో పాటు దైవాత్మ ద్వారా ముట్టబడ్డ వారికి, బాప్తీస్మములు ఏర్పాటుచేసారు. పుష్పలత, సలోమిగా మార్చబడి బాప్తీస్మం తీసుకొంది. మానసిక రోగిగావున్న తన కుమార్తె స్వర్ణకుకూడా బాప్తీస్మం మివ్వాలని ఆమె కోరింది. ఆశ్చర్యంగా స్వర్ణ తనతంట తానే వచ్చి వాగులో బాప్తీస్మానికి నిలువబడింది. దైవసేవకులు విశ్వాసంతో ఆమెకు బాప్తీస్మం ఇవ్వగా వెంటనే ఆమెకు స్వస్థత చేకూరింది. ఆవూరి వారికి "మీరు యేసుప్రభువును ప్రార్థన చేసుకోవాలి" అని ఆ అమ్మాయి చెబుతుంటుంటే ప్రభువు నామము ఆ ఊర్లో మహిమ పర్చబడ్డది.

నేను ప్రస్తుతం జెన్నారం అనే ఊరికి ప్రమోషన్‌పై ఫైర్‌ఆఫీసర్‌గా వచ్చాను. నాకున్న ఒకేఒక్క కోరిక ఏమంటే దేవుని కొరకు నా జీవితాన్ని పూర్తిగా

సమర్పించుకొని ఆత్మలను సైతాను పీడ నుండి విడుదల చెయ్యాలి. ప్రభువును ఎరిగినవారు దయచేసి నా కొరకు ప్రార్ధన చేయమని కోరుతున్నాను.

◆◆◆

# నిత్య రక్షణ

## -యేసురత్నం, వరంగల్

నా జన్మస్థలం ములకనూరు, కరీంనగర్ జిల్లా. నా పేరు రామస్వామి. మాది నిరుపేద కుటుంబం; అందువలన నా బాల్యప్రాయంలోనే నన్ను నా తల్లిదండ్రులు ఒక ఆసామి దగ్గర పాలేరుగా వుంచారు. ఆ రోజుల్లో ఇండియా మిషన్ వారు మోషే, కాంతమ్మ అనే దంపతులను సేవకొరకు ములకనూరు పంపారు. రోజంతా నేను పనిచేసి రాత్రులు వారింటివద్ద గడిపేవాణ్ణి. కాంతమ్మగారు నాకు అక్షరాలు నేర్పించారు. అందువల్ల ఒకసారి క్రిస్మస్ పండుగలో నన్ను బైబిలు చదవమన్నప్పుడు నేను చక్కగా చదివాను. నేను చదవడం వినిన శ్రీనివాసరెడ్డి దొర అనే ఆయన నన్ను వెంటనే పాలేరుతనము మాన్పించి స్కూల్‌లో మూడవ తరగతిలో చేర్పించారు. నేను మంచి మార్కులతో 9వ తరగతి పాసయ్యాను. గాని చెడుసహవాసం వల్ల నేను పాపమునకు బానిసనై చదువులో 10వ తరగతి తప్పి ముందుకెళ్ళ లేకపోయాను. నా తల్లిదండ్రులు విగ్రహారాధికులు. నాకు ఊహతెల్సినప్పటినుండి ఏ విగ్రహమునకు నేను మొక్కలేదు. 1965 వ సం॥ మరణమునుండి దేవుడు తప్పించినాడు. ఒకసారి రామగుండం రైల్వేస్టేషన్‌లో కదులుతున్న ట్రైయిన్ ఎక్కేసాను. అది లేడిస్ కంపార్ట్‌మెంట్; డోరు వేయబడి వుంది. ఎంత అరచినా లోపలివారు డోరు తీయడం లేదు. అప్పుడు నాకు దేవుడు జ్ఞాపకమునకు వచ్చినాడు. నాకు చాలా భయము వేసినది, ఎందుకంటే నేను ఎక్కిన ఆ ట్రైయిన్ కాజీపేట స్టేషన్‌లో తప్ప మధ్యలో ఏ స్టేషన్‌లోను ఆగదు. అది నాకు తెలుసు. గనుక నాకు శక్తి యున్నంతవరకు బయట వ్రేలాడాలి. ఆ తరువాత ఎక్కడైన నేను పడిపోయి ముక్కలు ముక్కలు కావలసినదే; గాని కృపగల దేవుడు నన్ను మరణానికి అప్పగించలేదు. నా పట్ల ఆయనకు ఒక ఉద్దేశ్యముంది. కారణం లేకుండానే 3వ స్టేషన్ రాకముందే బండి ఆగిపోయింది. అప్పుడు వ్రేలాడుతున్న నేను వెంటనే దిగి వేరే కంపార్ట్‌మెంట్ ఎక్కి కాజీపేట చేరుకున్నాను. దేవునికి వందనములు.

హనమకొండలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో సెక్రటరీగా పనిచేసిన జన్ను మత్తయి గారి కుమార్తెను నేను వివాహము చేసుకొన్నాను. నా మామగారు నా పెండ్లిలో నాకు ఒక బైబిల్ బహూకరించారు. గాని దానిలో ఏముందో నాకు గాని

నా భార్యకు గాని తెలీదు. నేను వరంగల్‌లో సేల్స్‌మెన్ ట్రయినింగ్ పొంది సూపర్ బజార్ షాప్‌లో సేల్స్ అసిస్టెంట్‌గా పనిచేసాను. నాకు బ్రాంది త్రాగడం అలవాటైపోయింది. సినిమాలకు బానిసనై వ్యభిచారపు మనసుతో మృగంవలె జీవించేవాడిని. నా బంధువులతో పాటు వరంగల్‌లో వున్న భద్రకాళి గుడికి వెళ్ళి ఆ గుడిచుట్టు ప్రదక్షిణం చేసి ప్రసాదాలు తింటూ వుండేవాడను. నా భార్యను కొడ్తూ ఆమెను అసలు లెక్కచేసేవాడను కానేకాదు. నా కుటుంబం అయోమయ స్థితిలో వుండేది. నేను వయసులో పెద్దవాడనై నడివయసు దాటిపోతున్నా ఎక్కువగా పాపంలో కొనసాగాలనే కోరికలు నాలో వుండేవి. నా పిల్లలు వయసుకొచ్చినా నాలో ఏ గ్రహింపు లేక ఒక పశువువలె జీవించుచుండెడివాడను. క్రిస్మస్ నెలలో మా బస్తీలో ఉన్న చర్చివారు మాకు ఒక కానుకల కవరు పంపేవారు. దాన్లో కొంత డబ్బుపెట్టి వారికి పంపేవాడ్ని అంతకు మించి నాకు భక్తి నేర్పించినవారెవ్వరూ లేరు. నా జీవిత యాత్రలో అకస్మాత్తుగా ఒక మలుపు రావడం చాలా ఆశ్చర్యం. నేను పాపంలో నశించిపోయి పాతళంలోకెళ్ళడం దేవనికిష్టం లేదు. ఆయన తన మహాప్రేమను ఎన్నికలేని వాడనైన నాపై కుమ్మరించుట నాకు కలా నిజమా! అన్నట్లుంది.

అవి క్రిస్మస్ దినాలు (1991) మా ఇంటి ప్రక్కనే వున్న రామచందర్ పంతులుగారు అకస్మాత్తుగా నాయింటికొచ్చి “పాస్టర్ ముఖర్జీగారట మన పక్కింట్లో వాక్యం చెబుతున్నారు. ఆయనలో దైవభక్తి వున్నట్లుంది. నీవు కూడ తప్పక వినాలి రా” అని నన్ను తనతోపాటు అక్కడికి తీసుకువెళ్ళారు. నేను ఆ యింట్లో ప్రవేశించగానే ఒక వింతైన పరిశుద్ధ వాతావరణం నన్ను చుట్టుకొంది. నాలో తెలియకుండానే దైవభయం కలుగుతుంది. దైవసేవకులు వాక్యం చెబుతూ పాపము గూర్చి వివరిస్తున్నప్పుడు నాలో కూరుకొనివున్న పాపాలు నాకు జ్ఞాపకంవస్తూ నాలోని దుఃఖంను ఆపుకోలేకపోతున్నాను. వాక్యం అయిపోయింతర్వాత మా ఇంటికి వెళ్ళాను గాని నాలో నాకు తెలియని భయం పట్టుకొంది. నేనేం చేస్తున్నానో నాకు అర్థం కావడంలేదు. ఆ రాత్రి నాకు నిద్రపట్టలేదు. ఆ దైవజనుడు ఆ రాత్రి ఆ ఇంట్లోనే మకాం వేశాడు. మరుసటి రోజు ఉదయం ఎలాగైనా ఆయనకు దొరక్కుండా దూరంగా వెళ్ళిపోదామని ప్రయత్నంలో మా యింటి గడపదాటి బయటకి అడుగుపెట్టేలేపల ఆయన నా యింటికి రానే వచ్చేసారు. నాకింకా కంగారు ఎక్కువై,

దొరికిపోయిన దొంగవలె ఆయనకు లొంగిపోయానన్నట్లయి పోయింది. నన్ను నా పిల్లలనూ చాపమీద కుర్చోమని, నన్ను బైబిల్ తీసుకురమ్మన్నారు. పెండ్లిలో చాపమీద మా మమగారు నాకిచ్చిన బైబిల్ జ్ఞాపకమొచ్చింది. అప్పటికి ముప్పై సంవత్సరాల తర్వాత ఆ బైబిల్‌ను వణుకుతూ నేను నా చేతుల్లోకి తీసుకొన్నాను. ఇంతకుముందు కూడ మా ఇంటికి పాస్టర్లు వచ్చేసారు కాని నన్ను మా యింట్లో బైబిల్ వుందా అని ఎవ్వరూ మమ్ములను అడగలేదు. కాని ఈయన నాతోపాటు నా ప్రక్కన మమ్ములను అడగలేదు. కాని ఈయన నాతోపాటు నా ప్రక్కన చాపమీద కూర్చొని బైబిల్ తెరిచి దానిలో వున్న కొన్ని వాక్యలను నాతో చదివించి వాటిని వివరించి చెప్పినప్పుడు నా హృదయం పూర్తిగా పగిలిపోయింది. దేవుని వెలుగు నాలో ప్రవేశించినందువల్ల నాలో పాపభయంకరత్వం ఎంతవుందో అప్పుడు నాకర్థమయ్యింది. నేనెంతో అసహ్యంగా నాకు కనబడుతున్నాను. యేసుప్రభువు యొక్క సిలువ బలి నా పాపాలకు ప్రాయశ్చిత్తార్థమైనదనీ ఆయన కార్చిన రక్తంలో నా పాపాలు త్వరగా కడిగివేసుకోవాలనే ఆతృత నాలో కలిగింది.

నేను అంతవరకు చేసిన నా పాపాలు ఒక్కొక్కటి వరుసగా నా కన్నులతో చూడగలుగుతున్నట్లనిపించింది. నేను నా చిన్నతనంలో మామిడికాయలు, చెఱకు దొంగతనం చేసాను. బాల్య ప్రాయంలోనే అపవిత్ర కార్యములకు నేను బానిసయ్యాను. ఇవన్నీ దేవుని సన్నిధిలో నేను ఒప్పేసుకొన్నాను. ఉద్యోగంలో నేను తప్పుడు లెక్కలు వ్రాసాను. ఆ తర్వాత వాటిని నా అధికారులతో ఒప్పుకొని సరిచేసుకొన్నాను. కొంతకాలం కంట్రోల్ షాప్ (Fair Price Shop) లో కూడ నేను పనిచేసాను. ఆ సమయంలో సరుకులు ఎక్కువ ధరకు అమ్ముతూ తూకములో తక్కువ తూచేవాన్ని, ఇటువంటి అన్యాయములన్నిటిని విషయమై పశ్చాత్తాపపడి, వాటిని ఒప్పుకొని నా హృదయమును క్రీస్తు రక్తంలో శుభ్రం చేసుకొన్నాను.

నా భార్యకు విరుద్ధంగా చేసిన వ్యభిచార జీవితము విషయంలో లోతుగా పశ్చాత్తాపపడ్డాను. నా విరోధులందరి దగ్గరకు నేను వెళ్ళి వారితో సమాధానపడి నాలోని ఆయాసములన్నిటిని నే హృదయములోనుండి తీసువేసుకొన్నాను. దేవుని సేవకులైన ముఖర్జీగారు ప్రతి ఆదివారం సాయంత్రములు వరంగల్‌లోని శంకర్‌విలాస్ వెనుక వాక్యము చెప్పేవారు. ఆ వాక్యం ద్వారా నేను మరియెక్కువగా దేవుని విషయమైన జ్ఞానమును తెలుసుకొని బలపడినాను. ప్రతి దినము కొన్ని

గంటలు దేవుని సన్నిధిలో గడుపుతున్నప్పుడు నాలో అంతవరకు నన్ను ప్రేరేపించే దుష్ట శక్తులు నన్ను విడిచిపెట్టి పోవుట నేను గమనించాను. ఇంతకుముందు నాకు ఉపవాసముండుట తెలీదు. గాని దేవుడు నా పాపములను క్షమించమని నేను ప్రాధేయపడి ఉపవాసములతో ప్రార్థించుచున్నప్పుడు దేవుడు నా పాపాలను క్షమించానని యెషయా 45:17 ద్వారా 4-3-1992న నాతో మాట్లాడినారు. అప్పటినుండి నేన్నడును కనీవినీ ఎరుగని సంతోషము, సమాధానము నాలోకొచ్చాయి. నేను చేస్తున్న ఉద్యోగంలో మనసాక్షికి విరుద్ధమైన కార్యములు తప్పక చెయ్యవల్సివస్తుంది. దైవసేవకులు నన్ను నా ఉద్యోగము రాజీనామా చెయ్యమన్నారు. నేను వారికి విధేయతచూపి నా ఉద్యోగమును వదిలేసాను. ఆ సమయంలో వరంగల్‌లో దైవసేవకులు సమర్పణ బుక్‌షాప్ తెరచి నన్ను దానిలో వుండమన్నానరు. నేను ఉద్యోగమునకు రాజీనామా చేసిం తర్వాత మా యింటివారితో సహా చాలమంది నన్ను చులకనగా ఎంచడం ప్రారంభించారు. గాని దేవుడు నాకు ఏమియు తక్కువ చెయ్యలేదు. ఏ కష్టములేకుండా నాకు మా ఆఫీస్ నుండి రావలసిన ప్రోవిడెండ్ ఫండ్ సేంక్షనై వచ్చింది. దేవునికివ్వవలసినది దేవునికి ఇచ్చి మిగతాది నా భార్య చేతిలో వుంచినాను.

నేను సమర్పణ పత్రికను వరంగల్, హనుమకొండ, కాజీపేట్ త్రినగరములోని చందాదారులకు ఇస్తున్నాను. అంతేగాక క్రొత్తవారికి కూడా పరిచయం చేస్తూ దేవుని సేవాభివృద్ధికి తోడ్పడుతున్నాను. మా స్వగ్రామము ములకనూరు, కరీంనగర్ జిల్లా. సమర్పణ పత్రికను ఆ గ్రామంలో వున్న మా బంధువులకు ప్రతిసారి వ్యక్తిగతంగా ఇచ్చి వారికి ప్రార్థనచేస్తున్నాను. మా అన్నగారు రక్షణపొంది, గొల్లపాలెంలో బాప్తీస్మం తీసుకొన్నారు. వారు పత్రిక చదవడం ద్వారా ఆత్మీయంగా మేలు పొందుతున్నారు. మమత అనే నా మనుమరాలు సమర్పణ పత్రిక చదువుతుండగానే దేవుని ఆత్మద్వారా బలముగా తాకబడి, మారుమనస్సు పొందింది. అంతేగాక ఆమె తన ఇద్దరు చెళ్ళెళ్ళను రక్షణలోనికి నడిపించుకొంది. వారిద్దరు కూడ సేవా తర్ఫీదులో వున్నారు. ఇప్పుడు సమర్పణ సేవా Samarpana Ministries ఆధ్వర్యములో జరుగుచున్న దైవారాధనలలోను, సేవలోను క్రమంగా పాల్గొందుచున్నాను. నా కొరకు ప్రాణమర్పించిన ప్రభువుయొక్క సేవలో నేను కూడ నా ప్రాణమర్పించిన ప్రభువుయొక్క సేవలో నేను కూడా నా

ప్రాణమర్పింపవలెనని కోరిక కలిగియున్నాను నేను ఇంకా నేర్చుకోవలసిన విషయములెన్నోవున్నవి. నా కొరకు నా కుటుంభము కొరకు దయతో ప్రార్థించవలెనని కోరుచున్నాను.

◆◆◆

# పత్రికతో పశ్చాత్తాపం

## -మమత,రాయకల్, కరీంనగర్ జిల్లా.

యేసు నామంములో మీకు నా హృదయపూర్వక వందనములు. యేసు లోని ఆత్మీయ అనుభూతిని రుచిచూడ్డానికి దేవుడు నాకనుగ్రహించిన గొప్ప తరుణం కొరకు నేనెంతో సంతోషిస్తున్నాను. సమర్పణ పత్రికయే నా చేతుల్లోకి రాకపోతే నేనీరోజు నశించిపోయి వుండేదాన్ని. నాపేరు మమత. మాది కరీంనగర్ జిల్లా. ముల్కనూర్ దగ్గర రాయకల్ గ్రామం. మా గ్రామంలో మంత్రజ్ఞులు, చిల్లంగితనం చేసేవారు చాలామంది వున్నారు. దరిదాపు అందరూ త్రాగుడుకు బానిసలే. యేసును నమ్ముకొన్న వారు ఒక్కరు కూడ మా ఊర్లో లేరు. యేసుక్రీస్తు ఆలయం అక్కడ ఒకటీలేదు. మా అమ్మది ప్రక్కనున్న ముల్కనూరు గనుక నేను మా అమ్మమ్మ వద్ద వుంటూ చదువుకుంటూ ఉండేదాన్ని. నేను పదో తరగతి చదువుకొంటున్న రోజుల్లో ఓ వింతైన కలగన్నాను. ఓ ప్రశాంత వాతావరణంతో కూడిన ప్రాంతం. చుట్టూ నీళ్ళు. ఆ ప్రాంతమంతా చక్కని చెట్లు, తోటలు నేను తన్మయురాలనయ్యాను ఎంతో ఇష్టపడ్డాను గాని, ఇలాంటి ప్రాంతం ప్రపంచంలో ఎక్కడుంటాది? నేను ఇంటర్ చదువుతూవుండగా అదే కల నాకు మరల రెండు సార్లు వచ్చింది. ఆ కలలో ఉ రకలు వేస్తున్న మహాసముద్రం; ఇవేమీ నాకెప్పుడూ తెలియదు. నాకేమి ఆశ్చర్యమేసిందంటే...మరోసారి అదే కల.......నీరు, తోటలు, (ఆ చెట్లు సర్వే చెట్లని తర్వాత తెలిసింది) ముల్కనూర్‌లో మా అమ్మమ్మ యింటి ప్రక్కనే మా బంధువురాలు సుజాతక్క ఉంటుంది. ఆమె ఎప్పుడూ ప్రార్థన చేసుకుంటూ వుండేది. ఆమె దగ్గరకు నేను అప్పుడప్పుడూ వెళ్తూవుండేదాన్ని. ఆమె వద్ద సమర్పణ అనే పత్రిక నేను చూసాను. ఒకసారి ఆ పత్రిక చదివి మర్లా తెచ్చిస్తానని అడిగి ఇంటికి తీసుకువెళ్ళాను. నేను ఆ పత్రిక మొట్టమొదటి సారిగా తెరచిన వెంటనే దైవాత్మ నన్ను దైవభయంకూడ ఆవరించింది. మొదటిపేజీ చదువుతుండగానే నాకళ్ళలోనుండి నీళ్ళు తిరిగి క్రిందకు దిగజారుతూనేవున్నాయి. పేజీలు తిరగేస్తుండగా చీకటితోవున్న నా హృదయంలో వెలుగు ప్రకాశించింది. ఒక్కొక్కలైను చదువుతుంటే నా హృదయంలో వున్న మలినం తేటతెల్లంగా నాకు కనిపిస్తూవుంది. అది నాకు అసహ్యంగా వుంది. అంతవరకు పశ్చాత్తాపమంటే ఎంటో నాకు తెలియనే తెలియదు. ఆ పత్రికను నేను చదువుతుండగా నేను నేరాలుచేసి, దోషిగా ఓ బోనులో

అవమానంతో నిలువబడిన దానిలా వున్నాను. నేనెలా తప్పించుకోగలను? ఎవరు నన్ను విడిపిస్తారు? ఆ తర్వాత సుజాతక్క దగ్గరకెళ్ళి అడిగాను. ఈ పత్రిక ఎక్కడ్నుంచి వచ్చింది? ఈ పత్రికకు ఎంత మూల్యం చెల్లించినా అది తక్కువే! అక్కచెప్పింది వరంగల్‌లోనుండి తన చిన్నాన్న యేసురత్నంగారు క్రమంగా తీసుకొచ్చి ఇస్తున్నారు. ఔను ఆయన నాకుకూడ బంధువులే నాకు తాత అవుతారు. ఆమెకు చిన్నాన్న. యేసురత్నం గారు ముఖర్జీగారి సేవా పరిచర్యలోనే రక్షణపొంది అదే సేవలో పరిచర్యచేస్తున్నారని తెల్సుకున్నాను. గాని నేను చదివిన సమర్పణ పత్రికలోవున్న దైవవాక్యం నన్ను బలంగా పట్టుకుంది. ఒక విధమైన వేదన నా అంతరంగంలో కలుగుతూ వుంది. నాలో పాప భారముందని నేను తెలుసుకున్నాను. నా ఆవేదన ఎలా తీరుతుందో నా కర్థంకాని పరిస్థితిలోనేనుపడ్డాను. కన్నీటితో ముఖర్జీగారికి ఫోన్ చేసాను. నా పరిస్థితి ఆయనకు చెప్పుకొని ప్రార్థన చెయ్యించుకున్నాను.

అకస్మాత్తుగా ఒక వార్తవిని నేను ఎంతో ఆశ్చర్యపడిపోయను. ముల్కనూర్ యూత్ అసోసియేషన్ వారు ముఖర్జీగారిని యూత్ మీటింగుకు స్పీకర్‌గా ఆహ్వానించారు. తలవని తలంపుగా అది 2005 ఏప్రియల్ 14 తేదీ. సరిగ్గా యీ సమయంలోనే ఆయన మావూరు రావాలా! నిజంగానే దేవుడు చేసే కార్యములు మన ఊహకు అందని గొప్పవియు యూత్ మీటింగులో ముఖర్జీగారు దానియేలు గ్రంధము గురించి చెబుతూ ప్రార్థనను మనము ఎంత చేస్తే అంత బేంక్‌లో ఆదాచేసుకొన్నట్లే అని చెప్పారు. అంతేగాక మీటింగులో పశ్చాత్తాపం, మారుమనసు గురించి వాక్యం చెప్పినప్పుడు ఆయన నాకు సలహాలు ఇచ్చి నాకు ప్రార్థన చేసారు. ముఖర్జీగారితోపాటు కొంతమంది సమర్పణ బృందం కూడా ఆ కూటానికి వచ్చారు. వారు కొంతమందితో పరిచయం చేసుకొని మాట్లాడారు. వారు కొన్ని సమర్పణ పత్రికలు తీసుకొచ్చారు. నేను అంతవరకు దాచుకున్న 150 రూపాయలతో కొన్ని పత్రికలు కొనేసుకున్నాను. సరిగ్గా అదే రోజు నాకు పెండ్లి సంబంధమొచ్చింది. మాయింటి వారందరికి ఆ సంబంధము ఇష్టమే. నాకు అర్థమయ్యిందేమంటే ఈ వివాహముకు నేను ఒప్పుకుంటే నేను మారుమనస్సు పొందడానికి నాకు అవకాశముండదు. మొత్తంమీద నా మనసు అటుపనిచెయ్యకుండా దేవుడు పనిచేస్తున్నాడు అనిపించింది. ఈ బంగారు తరుణం నేను చేజార్చుకోకూడదు అని తలచి ప్రార్థనలో దిగాను. ముల్కనూర్‌లోనే ముఖర్జీగారు ఇంకా రెండు రోజులు

సేవచేసారు. యేసురత్నంగారిది ముల్కనూరు గ్రామమే. ఆయన తన రక్షణ సాక్ష్యమును మాతో పంచుకున్నారు. సమర్పణ బృందంవారితోపాటు దైవసేవకులు వెళ్ళిపోయారు గాని దైవసన్నిధి నన్ను వదలిపెట్టడంలేదు. నేను ప్రార్థన చెయ్యడం ఆయన సన్నిధిలో గడపడం నేర్చుకొన్నాను. నాలో ఉబికి వస్తున్న కన్నీటితో నా హృదయం మెత్తబడుతూవుంది.

నేను దైవసేవకులతో ఫోన్‌లో మాట్లాడుతూ ప్రార్థన చెయ్యమని కోరుతూవున్నారు. చినగొల్లపాలెంలోవున్న ప్రార్థన బృందంకూడ నా కొరకు ప్రత్యేకంగా ప్రార్థిస్తున్నారని తెలుసుకొని నేనెంతో ఉత్తేజింపబడ్డాను. నాకు దేవుడు విరిగిన మనసును ఇచ్చాడు. నాలో మొదలైన దుఃఖం ఆగడంలేదు. చినగొల్లపాలెంలో మే నెలలో జరిగే వేసవి రిట్రీటుకు దైవసేవకులు నన్నుకూడ రమ్మన్నారు. అక్కడ ప్రార్థనలు చేసుకోవచ్చు, దేవుడు నీతో మాట్లాడుతాడు అని దైవసేవకులు నాతో చెప్పారు. గాని మా అమ్మా నాన్న నన్ను కూటములకు వేరే ఊరు పంపరని నాకు తెలుసు. ఈ విషయంలో తిరిగి నేను దైవసేవకులకు ఫోన్‌చేసాను. “నమ్ముట నీవలననైతే నమ్మువానికి సమస్తము సాధ్యమే” అనే వాక్యాన్ని చెప్పి నేను చేస్తున్న ప్రార్థనలను నమ్మమన్నారు. ఆయన చెప్పిన ఆ వాక్యాన్నే అనగా “నమ్ముట నీవలననైతే నమ్మువానికి సమస్తము సాధ్యమే” పదేపదే ఆ వాక్యాలనే ధ్యానించుకుంటూ నేను ఎలాగైనా చినగొల్లపాలెం వెళ్ళాలని ప్రార్థనలుచేసుకున్నాను. పండుకున్నప్పుడు కూడ ఆ వాక్యమే వల్లించుకునేదాన్ని. దైవసేవకులకు మరలా ఫోన్ చేసాను. అప్పుడు ఆయన అసలు విషయానికొచ్చారు. ఆయన ఇలా అన్నారు. “యేసు నీకొరకు సిలువలో వ్రేలాడి, రక్తం కార్చాడని నమ్ముతున్నావా? అని అడిగారు...ఔను నమ్ముతున్నాను అన్నాను. ఆయన నిన్ను రక్షిస్తారని నమ్ముతున్నావా అని మరలా అడిగారు..నమ్ముతున్నాంకుల్ అన్నాను. అప్పుడు నేను నా రక్షణ గూర్చి ప్రార్థించడం మొదలుపెట్టాను.

అంతేగాక నేను కొన్నుకున్న సమర్పణ పత్రికలను ఒక్కొక్కటి చదవడం ప్రారంభించాను. పత్రికలు చదువుతుండగా నా హృదయంలో ఇంతవరకూ నాకు తెలియని వేదన మొదలైంది నా కన్నీరు ఇంకా ఎక్కువైంది. నేను చినగొల్లపాలెం రిట్రీటుకు వెళ్ళడానికి ఇంకా కొన్నిరోజులేవున్నాయి. గాని నేను అక్కడకు బయలుదేరకముందే దేవుడు నన్ను దర్శించడం ఆరంభించాడు. చిననాటినుండి

నేను చేసిన పాపాలు నా ముందు నిలబడ్డాయి. ఇవన్నీ దేవునికి అయిష్టమని నాకు ఇంతకుముందు తెలియదు. వీటన్నింటినుండి నేను ఎలగైనా విడుదలపొందాలి. నేను ఆహారం తినలేకపోతున్నాను; ఉపవాసంతోనే నేను ప్రార్థన చేసుకొంటున్నాను అప్పుడప్పుడు అందుబాటులోవున్నా. సుజాతక్కతో కలిసి ప్రార్థన చేసుకుంటున్నాను. ఒకసారి నాకు ఒక అనుమానం వచ్చింది. నేను చేసే ప్రార్థనలు దేవుడు వింటున్నాడు అనే ధైర్యం నాకు కలిగింది.

సరిగ్గా నేను చినగొల్లపాలెం రిట్రీటుకు బయలుదేరుతున్న సమయంలో అకస్మాత్తుగా నాకు జ్వరం సోకింది. నాకు ప్రయాణం చెయ్యడానికి శక్తి సరిపోవడంలేదు. మర్లా దైవసేవకులకు నేను ఫోన్ చేసాను. ఆయన "నమ్మిట నీవలననైతే నమ్మువానికి సమస్తము సాధ్యమే" ఇంతకుముందు చెప్పిన వాక్యమే చెప్పి, ప్రార్థన చేసారు. ఆ ప్రార్థనను నమ్మి దేవుని కృపవలన నేను సమస్యలను జయించగలిగాను. మా అమ్మ నాన్నలు నన్ను ఆపలేదు. ప్రయాణానికి కావలసిన డబ్బు దేవుడే సమకూర్చాడు; శక్తిని ఇచ్చాడు. ప్రయాణంచేసి గొల్లపాలెంలోకి ప్రవేశించడానికి ఏరు దాటే పడవ ఎక్కగానే నాకు రెండుమూడు సార్లు వచ్చిన కలలు జ్ఞాపకానికొచ్చాయి. కలలో నేను చూసిన నీళ్ళెలా వున్నాయో పడవలో ఏరు దాటుతున్నప్పుడు సరిగ్గా అవి అలాగేవున్నాయి. సమర్పణ కేంద్రానికి వెళ్తున్నప్పుడు వాతావరణమంత నేను కలలో చూసినట్లేవుంది. నాకు కనబడినట్టే అక్కడ అవి అలానే వున్నాయి. నా ఆశ్చర్యానికి అంతులేదు. చినగొల్లపాలెంలోని తోటల్లో ప్రార్థనచేసుకోడం నాకు చాలా విచిత్రమనిపించింది. నిజంగా దైవసేవకులు నాతో మాట్లాడి యెషయా 53 అధ్యాయం ధ్యానించుకోమన్నారు. దానిలో యేసు మన విమోచన కొరకు పొందిన మరణ శ్రమలను గూర్చి వుంది. నా కన్నీరు ఆగడం లేదు. ఆ సమయంలో నాకు తెలియకుండానే మగత నిద్రలోకి జారాను. దాన్లో నాకు ఒక దర్శనం కలిగింది. దైవ సేవకులు ముఖర్జీగారు నాతో ఇలా అన్నారు. "నీవు స్థిరమైన గట్టిపునాదిని వెయ్యాలి అప్పుడే నీవు కట్టబోయే కట్టడం ఎప్పుడూ కూలిపోదు" నాకు మెలకువ వచ్చింది. నాతో ఇంకా మాట్లాడు అని నేను దేవున్ని అడిగాను. దేవుడు నాకు యెషయా 44:22 చూపించాడు. "మంచు విడిపోవునట్లుగా నేను నీ యతిక్రమములను తుడిచివేసియున్నాను, నిన్ను విమోచించియున్నాను". ఈ వాక్యం చదివినప్పుడు దేవుడు నాకు పాపక్షమాపణ

దయచేసాడు అనే గ్రహింపు కలిగింది. నాకు కలిగిన యీ నూతనజన్మ అనుభవం కొరకు నా హృదయం ఆయన యెడల కృతజ్ఞతతో నిండిపోయింది. ఆ తర్వాత నాకు మరలా ఏ దర్శనం కలిగింది. ఆ దర్శనంలో దైవసేవకురాలు విజయాంటి "మమతా! నీ మీద గొర్రెపిల్ల రక్తం ప్రోక్షింపబడింది" అన్నారు. అదే సమయంలో దైవసేవకులు ముఖర్జీగారు కాంతి వంతమైన వర్చస్సుతో నాతో ఇలా అన్నారు. "నీకు రక్షణవచ్చింది. నీవు నీ బంధువుల యింటికి వెళ్ళవద్దు. పెళ్ళిళ్ళకు, ఫంక్షన్‌లకు వెళ్ళవద్దు" అన్నారు. ఆయన నన్ను రక్షించుకోడమే గాక తన పరిశుద్ధమైన సేవకు ప్రత్యేకించుకొన్నారని తెల్సుకొని చాలా ఆశ్చర్యపడ్డాను.

నేను చినగొల్లపాలెంలో సమర్పణ కేంద్రంలోనే నేను సేవా తర్ఫీదులో వున్నా. మాటిమాటికి మా యింటికి వెళ్ళాలనిపించేది. నాలో పనిచేస్తున్న పరిశుద్ధాత్మను నేను ఎదిరించచకూడదని నాకుగ్రహింపయ్యింది. దేవుడు నన్ను ఎన్నుకున్నాడు. ఆయన ఎన్నికను నేను తేలిగ్గా ఎంచకూడదనుకున్నాను. నన్నుయింటికి తీసుకెళ్లు ప్రభువా అని నేను ప్రార్థన చేసాను. "నేను నిన్ను ఐగుప్తు నుండి తీసుకొచ్చాను. ఐగుప్తుకువైపుకు చూడవద్దు" అని దేవుడు మాట్లాడారు. నేను మారుమనసు పొందిన తర్వాత దేవుడు ప్రతి చిన్న విషయంలో నాతో మాట్లడ్డం నాకు సంతోషంగావుంది. ఆయన నా ప్రార్థనలను విని తగిన జవాబును నాకు ఇస్తున్నారు. ఒకసారి మా తమ్ముడు మరణావస్తలోవుండగా సమర్పణ సహవాసంలో వున్న కేంద్రములన్నిటిలో మా తమ్ముని కొరకు దైవసేవకులు ప్రార్థనలు చెయ్యించారు. దేవుడు మరణ పడక నుండి మా తమ్ముని తప్పించాడు. ప్రస్తుతం మా ఇద్దరు చెల్లెళ్ళు కూడా మారి సేవా తర్ఫీదులో వున్నారు. మా తల్లిదండ్రులుకూడా మారాలని దయచేసి ప్రార్థించమని ప్రభువును ఎరిగిన వారిని బ్రతిమాలు చున్నాను.

◆◆◆

# మృత్యుకోరలలోనుండి

**–బ్లెస్సి, ఉట్నూరు, అదిలాబాద్ జిల్లా.**

నా పేరు సరస్వతి. మాది ఊట్నూరు. అదిలాబాద్ జిల్లా. యేసుప్రభువును ఎరుగక ముంది నేను విగ్రహారాధన చేసేదాన్ని మా నాన్నకు ఇద్దరు భార్యలు. రెండో ఆమెకు పూనకం వస్తుంది. మా చుట్టుప్రక్కల గ్రామల నుండి ప్రజలు ఆమె వద్దకు వచ్చి వారి సమస్యల్లో పరిష్కారం కొరకు అడుగుతూంటారు. ఆమెకు పూనకం వచ్చినప్పుడు ఆమె ఏమి చెబితే అది వారు చెయ్యాల్సిందే.

మా తమ్ముడు 10వ తరగతి చదువుతుండగా ప్రేమ పిచ్చిలోపడి పురుగులమందు త్రాగి చనిపోయాడు. ఆ బాధను నేను తట్టుకోలేక నేను కూడ చనిపోవాలని నిర్ణయించుకొన్నాను. అప్పట్లో నేను నా ఇంటర్మీడియట్ ముగించాను. కొన్ని రోజుల కొరకు గుంటూరులోవున్న మా అత్తమ్మవాళ్ళ యింటికెళ్ళి తిరిగి మా ఊరు వెళ్ళే బస్‌లో వచ్చేస్తున్నాను. గుంటూరు నుండి బయలుదేరిన ఆ బస్ విజయవాడలో ఆగింది. ఓ అక్కయ్య మా బస్ ఎక్కి అటూ ఇటూ చూస్తావుంది. నేను కూర్చున్న సీటు ప్రక్కన కాళీగావుంది. ఆమెను "అక్కయ్యా కూర్చో" అన్నాను. ఆమె కూర్చుంది. ఒక్కదానివే వెళ్తున్నావా అంది. ఔను అన్నాను. ఆమెతో ఇంకా ఇలా అన్నాను. "మా తమ్ముడు చనిపోకపోతే నాతోపాటు వచ్చివుండేవాడు" అన్నాను. ఆ అక్కయ్య నాతో మనం ఎప్పటికైనా ఒంటరిగా ప్రయాణం చెయ్యాల్సిందే. మనతే ఏసయ్య తప్ప ఎవ్వరూరారు అంది. బస్ కదుల్తూవుండగా తన పేరు ప్రిస్కిల్లా అని చెప్పి సమర్పణ పత్రిక ఇచ్చి దిగిపోయింది. ఆ సమయంలో ఆ అక్కయ్య చెప్పిన ఆ కొన్ని మాటలు నన్ను ఎంతగానో ఆదరించాయి. నేను చనిపోవాలనుకున్న సమయంలో కొంత జీవాన్ని పోసినట్లనిపించింది. ఆ కొద్ది సమయంలో ఒక వింతైన అనుభవం నాకు దొరికింది. ఆ అక్కయ్య కొంతకాలం చినగొల్లపాలెంలో సేవా తర్ఫీదులో ఉందట. నేను ఇంటికెళ్ళింతర్వాత ప్రిస్కిల్లా అక్కయ్య నాకు ఫోన్ చేసి దైవసేవకులతో మాట్లాడమని చెప్పింది.

నా సమస్యలగురించి ఎంతో మంది క్రైస్తవులకు నేను ఉత్తరాలు వ్రాసాను గాని ఏ ఒక్కరూ నాకు జవాబు వ్రాయలేదు. దైవసేవకులు ముఖర్జీ అంకుల్‌కు

ఫోన్ ద్వారా నా సమస్యలు చెప్పి మా తమ్ముని పోగొట్టుకున్నాను అతని వద్దకు నేను కూడ వెళ్ళిపోవాలనుకుంటున్నాను లేదా మీరు ప్రార్థనచేసి మా తమ్ముని్ని తిరిగినాకు ఇవ్వండి అన్నాను. ఆయన ఫోన్‌లో నాకు ధైర్యంచెప్పి ప్రార్థనచేసారు. కొన్ని రోజుల తర్వాత ఊట్నూర్‌లోని మా యింటికొచ్చారు. ఆయన నాతో మాట్లాడి నాకు ప్రార్థన చెయ్యగానే, నాలోనికి జీవం ప్రవహించినట్లనిపించింది. ఆ రోజుల్లో దైవ సేవకులు నాకు ఫోన్ ద్వారా వాక్యం చెప్పి బలపర్చేవారు. ఎంత చెప్పినా నేను చివరకు నా తమ్ముడ్ని తిరిగి నాకు దయచెయ్యమని ఏసయ్యకు ప్రార్థన చెయ్యండి అని అంటూనేవున్నా. ఎంత చెప్పినా నేను చివరకు నా తమ్ముడ్ని తిరిగి నాకు దయచెయ్యమని ఏసయ్యకు ప్రార్థన చెయ్యండి అని అంటూనేవున్నా. ఆ సమయంలో నాకు కరీంనగర్‌లో ఇంజనీరింగ్ సీటువచ్చింది. గనుక నేను జాయిన్ అయ్యాను.

మా తమ్ముని గూర్చిన మనసు నన్ను వదిలిపెట్టడంలేదు. ఆ సమయంలో దైవసేవకులు ముఖర్జీగారు నన్ను విజయవాడలో జరుగుతున్న కూటాలకు నన్ను ఆహ్వానించారు. ఆ మీటింగుల్లో దైవవాక్యం వింటుండగా పరిశుద్ధాత్మ కార్యం నాపై పనిచేసింది. యేసే నిజదేవుడు అనే గ్రహింపు నాలో కలిగింది. ఆ కూటాల్లో యేసును నమ్ముకున్న కొందరు తమ పాపములను ఒప్పుకొని తమ వ్యర్థమైన జీవతమునుండి ఎలా విడుదల పొందారో వారు తమ సాక్ష్యములు చెబుతుండగా నాలా దేవుని కార్యము ఆరంభమైంది. యేసు నామములో వున్న శక్తిని గూర్చి నేను తెల్సుకొని ఆ నామములో ప్రార్థన చెయ్యడం మొదలు పెట్టాను. నాలో అంతవరకు పనిచేస్తున్న సాతాను ప్రభావము నన్ను విడిచిపెట్టింది.

యేసు నన్ను ఎంతగానో ప్రేమించాడు. సిలువపై నా పాపాల కొరకు ఆయన రక్తం కార్చాడు, బలైయ్యాడు అని నేను తెలుసుకొన్నాను. ఆ సమయంలో అంతవరకు చనిపోయిన నా తమ్ముని విషయంలో నన్నుపీడించి నేను చనిపోవాలని నన్ను వత్తిడి చేస్తున్న ఆ భయంకర తలంపు నుండి నేను విడుదలపొందాను. దేవుడు లేడు నన్నెవ్వరూ ఆదరించేవారు లేరు అనే తలంపులు నాలో నుండి బయటకు వెళ్ళిపోయాయి. నన్ను రక్షించ సమర్థుడైన జీవంగల దేవుడు ఉన్నాడు అని తెల్సుకున్నాను. పరలోకరాజ్యం ఉందని యేసురక్తం ద్వారా తమ పాపములనుండి శుద్ధిచేయబడ్డవారు అందులో నిరంతరం ఆయనతో జీవిస్తారు

అని తెల్సుకొని సంతోషించాను. దేవుని బిడ్డలందరు నన్నెంత ప్రేమిస్తున్నారో చూచి నేను పరమానందంలో ముగ్ధురాలనయ్యాను.

దేవుడు నా పాపములను నాకు చూపించారు. నేను మా పక్కింటివాళ్ళ ఇంట్లో చిన్న ప్లేట్ దొంగతనం చేసాను. మా యింట్లో అద్దెకుంటున్న అత్తమ్మవాళ్ళ డబ్బులు ఎనిమిది రూపాయలు దొంగతనం చేసి, వాళ్ళు నన్ను అడిగితే నేను తియ్యలేదని అబద్ధం చెప్పాను. గాని దేవుడు నా పాపాన్ని నాకు తెలియచేయగా వాళ్ళదగ్గరకెళ్ళి ఆ డబ్బువారికిచ్చేసి క్షమాపణ అడిగాను. నా స్నేహితురాలు ప్రసూన అనే అమ్మాయి మీద చాలా ఆయాసం ఉండేది. నేను కన్నీటితో ప్రార్థన చేసుకొని ఆమెను క్షమాపణ అడిగాను. దేవుడు ఆమెపై నాకున్న ఆయాసమును తీసివేశాడు. అప్పటినుండి దేవుడు తన ఆత్మ ద్వారా నాతో మాట్లాడ్డం ప్రారంభించాడు. దైవసేవకురాలు విజయాంటి నాతో వ్యక్తిగతంగా మాట్లాడారు. దేవుడు నీతో మాట్లాడుతారు. ఒంటరిగా వెళ్ళి ప్రార్థనచెయ్యి అని ఆమె నాతో ఆమె చెప్పారు. అప్పుడు దేవుడు ఈ వాక్యం చూపించాడు. "నీ దయనొందిన స్త్రీలలో రాజుల కుమార్తెలున్నారు. రాణి ఓఫీరు అపరంజితో అలంకరించుకొని నీ కుడిపార్శ్వమున నిలుచుచున్నది. కుమారీ! ఆలకించుము ఆలోచించి చెవియొగ్గుము. నీ స్వజనమును నీ తండ్రియింటిని మరువుము. ఈ రాజు నీ ప్రభువు అతడు నీ సౌందర్యమును కోరినవాడు. అతనికి నమస్కరించుము" కీర్తన 45:9-11.

విజయవాడ మీటింగులు ముగించుకొని తిరిగి నేను కరీంనగర్ మా కాలేజీహాస్టల్‌కు వచ్చాను. నేను ఇంతకుముందువలె కాక హాస్టల్ మిద్దెమీదికి వెళ్ళి ప్రార్థన చేసుకోడం ప్రారంభించాను. నేను కన్నీటితో ఉన్నాను. నాలో పశ్చాత్తాపం ఉబికి వస్తుంది. ఆ సమయంలో నాకు ఓ దర్శనం కలిగింది. ఆ దర్శనంలో "యేసయ్య ఒక దారిలో వెళ్తున్నాడు నేను ఒక్కదాన్నే ఆ దారిలోవున్నాను. యేసయ్య నాతో-కుమారీ! నీ పాపములు క్షమించబడియున్నవి, తిరిగి పాపము చెయ్యకు అని మాట్లాడారు. నాకు మరో దర్శనం కలిగింది. ఆ దర్శనంలో "పరలోకరాజ్యం సమీపించియున్నది, మారుమనస్సు పొందుడి" అని నేను సువార్త ప్రకటిస్తున్నాను.

మరోసారి దేవుడు నా దర్శనంలో "నేను నిన్ను ఏర్పరతుకొనియున్నాను. నీ దుఃఖమునకు ప్రతిగా రెట్టింపు ఆనందతైలమునిచ్చి నిన్ను సంతోషింపజేసెదను.

చివరివరకు నా కొరకు నమ్మకమైన సాక్షిగా ఉండు" అని చెప్పారు.

దేవుడు నాతో మాట్లాడుతుండగా నా హృదయం తేలికవడం నేను గమనించాను. నేను విగ్రహారాధన పూర్తిగా మానివేసాను. సినిమాలు నాకు అసహ్యంగా వున్నాయి. ఇంకొక దర్శనంలో యేసయ్య రొట్టె, ద్రాక్షరసం నాకు ఇచ్చారు. ఆ సమయంలో నేను మహా ఆనందాన్ని అనుభవించాను.

చినగొల్లపాలెంలో మే నెలలో వేసవి రిట్రీట్ జరుగుతాది రమ్మని దైవసేవకులు కబురుచేసారు. అదేసమయంలో మానాన్న నా వద్దకు వచ్చి చిన్నమ్మకు బాబుపుట్టాడు పురుడు పోసారు చనిపోయిన మీ తమ్ముని రూపాన్ని నేను మిక్కిలి ప్రేమించిన (చనిపోయిన) తమ్ముని రూపాన్ని నేను ఇప్పుడు పుట్టిన తమ్మునిలో చూడవచ్చు, అనే శోధన ఒక వైపు నన్ను లాగుతావుంది. అయినా నేను కన్నీటితో ప్రార్థన చేసుకొన్నాను. "నా దర్శనంలో విజయాంటీని అడుగుతున్నాను అంటీ! నేను ఇంటికివెళ్ళాలా గొల్లపాలెంలో జరిగే మీటింగ్స్‌కు రావాలా? అంటీ నాతో ఇలా చెప్పారు. "నీవు ఇంటికి వెళ్ళొద్దు మీటింగ్స్‌కి రావాలి" ఆ ప్రకారమే నేను గొల్లపాలెం రిట్రీట్‌కు వెళ్ళాను. అక్కడ దైవసన్నిధిని అనుభవించాను. పరలోక సంతోషమంటే ఏంటో తెల్సుకున్నాను. ఆ సంతోషంతో 11-5-2006లో నీటి బాప్తిస్మం తీసుకున్నాను. అప్పటినుండి నేను సరస్వతిని కాను నా పేరు బ్లెస్సి అని మార్చుకున్నాను. దేవుడు అక్కడ "నీకు వెలుగువచ్చియున్నది; లెమ్ముతేజరిల్లుము, యెహోవా మహిమ నీమీద ఉదయించెను. యెషయా 60:1 అనే వాక్యం ద్వారా నాతో మాట్లాడారు.

ఆ సమయంలో దేవుడు, మా యింటి దగ్గర జరిగిన అన్యాచారములో పాలుపొందకుండా నన్ను ఆపాడు. మా నాన్నకు గొల్లపాలెం నుండి ఫోన్ చేసాను. యేసయ్య కూటాలకు గొల్లపాలెం అనే ఊరుకు వచ్చాను అని చెప్పాను. మా నాన్న ఏవడా దేవుడు అంటూ అనేక రీతులుగా యేసయ్యను దూషించాడు. "తండ్రీ మా నాన్నను నీ ఆధీనంలో ఉంచండి" అని ప్రార్థన చేసుకున్నాను. దేవుడు నాకు ఈ వాక్యం చూపించి నన్ను బలపర్చారు. "మహోన్నతుడైన దేవునికి, నా కార్యము సఫలము చేయు దేవునికి నేను మొఱ్ఱపెట్టుచున్నాను. ఆయన ఆకాశమునుండి ఆజ్ఞయిచ్చి నన్ను రక్షించును. నన్ను మ్రింగగోరువారు దూషణలు పలుకున్నప్పుడు

దేవుడు తన కృపా సత్యములను పంపును” కీర్తన 57:2-3.

ఆ తర్వాత మా నాన్న ఊట్నూరు నుండి కరీంనగర్ మా హాస్టల్‌కు వచ్చారు. ఆ రోజు ఆదివారము నేను ఆ సమయంలో హాస్టల్‌లో లేను. ఆదివారం ఆరాధనకు మంచిర్యాల వచ్చాను. దీనికిముందు నేను “ప్రభువా! నాకు శ్రమలు వస్తే నన్ను మరణానికి అప్పగించవద్దు అని ప్రార్థించాను. దేవుడు 116 వ కీర్తన ద్వారా మాట్లాడాడు. “నా ప్రాణమా యెహోవా నీకు క్షేమము విస్తరింపజేసియున్నాడు. తిరిగి నీ విశ్రాంతిలో ప్రవేశింపుము. మరణమునుండి నా ప్రాణమును, కన్నీళ్ళు విడువకుండా నా కన్నులను, జారిపడకుండా నా పాదములను నీవు తప్పించియున్నావు కీర్తన 116:7-8. దేవుడు తన స్వరం ద్వారా “నీకు సమాధానము కలుగజేసి ఆయన నీ ప్రాణమును విమోచించియున్నాడు” అని నాతో మాట్లాడాడు. నేను హాస్టల్‌కు తిరిగివెళ్ళకుండా ఇంటికెళ్ళాను. నా కోసం కరీంనగర్ వచ్చిన మానాన్న హాస్టల్ నుండి తిరిగి వచ్చారు. నాకు ఏమి జరుగుతాదో అని భయపడుతున్నాను. మీ దుఃఖము సంతోషముగునని దేవుడు నాతో మాట్లాడారు.

నా గురించి మా యిల్లంతా కలవరం కలవరంగావుంది. నేను చేసిన నేరం నేను యేసయ్యను నమ్ముకున్నాను. మా నాన్న నన్ను కొట్టారు, తిట్టారు. ఇక నేను భరించలేను; నేను బ్రతికినా నా యేసయ్యకోసమే చనిపోయినా యేసయ్యకోసమే అని యాసిడ్ త్రాగేసాను. త్రాగేసి దేవుని సేవకులు ముఖర్జీగారికి ఫోన్‌చేసాను. అంకుల్ నేను యేసయ్య దగ్గరకు వెళ్ళిపోతున్నాను. అన్నాను. వెంటనే ఆయన నావద్దకు హన్నా అనే ఆంటీని పంపారు. నేను ఊట్నూరు గవర్నమెంట్ ప్రభుత్వ హాస్పత్రిలో చేర్చబడ్డాను. ఆమె ఆస్పత్రికి వచ్చి నాతో మాట్లాడుతావుంది, గాని నాకేమి అర్థం కావడంలేదు. ఆమె నన్ను ధైర్యపర్చి ప్రార్థన చేసింది. గాని మా నాన్న మా గ్రామ పెద్దలు కలసి ఆమెకు ఏదో హాని తలపెట్టి దీని విషయం పంచాయితీ చేసారు. గాని ఆ రాత్రి దేవుడు ఆమెను తప్పించాడు. 24 గం॥ బ్రతికితే నేను బ్రతికినట్లే లేకపోతే చనిపోవచ్చు. అని హాస్పటల్ డాక్టర్స్ చెప్పారు. ముఖర్జీ అంకుల్ కూడ నా వద్దకు వచ్చి ఎవరూ చూడకుండా నాకు ప్రార్థనచేసి వెళ్ళారు. ఆ సమయంలో ఎవరూ ఏ హాని చేయ్యకుండా దేవుడు అంకుల్‌ను తప్పించారు. దేవుడు నాతో మాట్లాడినట్లే నన్ను మరణం నుండి తప్పించారు. నిజముగానే నా ప్రాణాన్ని దేవుడు విమోచించాడు. నేను మా హాస్టలకు

వెళ్ళిపోయాను. గాని మా హాస్టల్ సీనియర్స్ ఒకరాత్రి నన్ను రూంలో కూర్చోబెట్టి 8గం॥ నుండి 11 గం॥ వరకు దేవుని విషయమై వేధించారు. యేసయ్యను నేను ఎలాగైనా వదిలిపెట్టాలని బలవంతం చేసారు. కొన్ని పురాణాలలోవున్న సంఘటనలు దేవతల కథలు నాతో చెప్పి నన్ను కూడా వారితో పాటు వల్లించాలని వేధించి, బాధించారు. అసలు నీవు ఆ దేశంలో ఎందుకు పుట్టావు అని అనేక దుర్భాషలతో నన్ను కొట్టాడానికి మీదకు వచ్చారు. వాళ్ళందరితో ఒక్కటే మాట నేను అన్నాను. “మీరు నన్నేంచేసినా నేను యేసయ్యను వదిలిపెట్టను” ఆ సమయంలో వారికేంచెయ్యాలో తొయ్యక నన్ను వదిలిపెట్టి ఒకరివెంట ఒకరు వెళ్ళిపోయారు.

ఆ రాత్రి దర్శనంలో ఓ దైవజనుడు నాతో ఇలా చెప్పారు. “నీవు ఆరు శ్రమలను జయించావు. ఏడవ శ్రమ రాబోతుంది దాన్లోను నీవు జయంపోదుతావు. కొన్నిదినాల తర్వాత ఆయన నాకు ప్రార్థన చేసారు.

కొన్ని దినాల తర్వాత మా నాన్న నా విషయం తెల్సుకోడానికి హాస్టల్‌కు వచ్చారు. హాస్టల్ విద్యార్థులు మా నాన్నకు “మీ అమ్మాయి బైబుల్ చదువుతుంది. ప్రార్థన చేసుకొంటుంది” అని చెప్పారు. ఆయనకు ఉన్నకోపం ఎక్కువై, రౌద్రుడై నా బైబిల్ నా దగ్గరనుండి లాక్కొని దానిని మొత్తం చింపివేసి పడేసాడు. మా హాస్టల్‌వాళ్ళందరు మా నాన్న బైబిల్ చింపేస్తుంటే నన్ను పరిహాసం చేసి గేళిచేసారు.

నేను క్రిందికి వచ్చి ఆ కాగిత ముక్కలనన్నీ ఏరుకున్నాను. నా దర్శనంలో మరో శోధన రాబోతుంది అని దేవుడు చూపించారు నేను బహుగా ప్రార్థన చేసుకున్నాను. మా నాన్న నన్ను బాసర అనే సరస్వతి పుణ్య క్షేత్రంకు తీసుకెళ్లాలని బహు ప్రయత్నం చేసారు. మా చెల్లి వాళ్ళతో నాకు అబద్దంగా ఫోన్ చెయ్యించి నన్ను మా ఇంటికి రప్పించారు. గాని నేను బహుగా ప్రార్థించుకొన్నాను. దేవుడు ఆ రాత్రి నేను శోధనను జయించినట్లు నాకు చూపించారు. మరుసటిరోజు మా నాన్న వాళ్ళు ఏమీ మాట్లాడకుండా వెళ్ళిపోయారు.

పూనకం పూనిన మా చిన్నమ్మ మొదట్లో చీకటి క్రియలతో నన్నుభయపెట్టేది. గాని నేను ప్రార్థన చేయగా ఇప్పుడు నేను ఇంటికొస్తున్నప్పుడు ఆమె నాకు భయపడేటట్లు దేవుడు చేసాడు. నన్ను చంపాలని ఓ సర్పమును పంపగా ఆ

పాము నేను మాయింట్లో ఉండగా అది నా దగ్గరకు వచ్చి నన్ను ఆశ్చర్యంగా రక్షించాడు. దేవునికే స్తోత్రం కలుగుగాక!

ఆ దేవుని మహాకృపవల్ల ముగ్గురు చెల్లెళ్ళు రక్షింపబడ్డారు. స్వప్న, కెజియా, దివ్య; ప్రస్తుతం వారు గొల్లపాలెంలో దైవసేవలో వుంటున్నారు. నా దర్శనంలో "నేను దొంగవలెవచ్చుచున్నాను గనుక నీవు సిద్ధంగా ఉండుము" అని దేవుడు నాతో చెప్పాడు. మరియు "మనుష్యకుమారుని యెదుట నిలువబడుటకు శక్తిగలవారగునట్లు ఎల్లప్పుడును ప్రార్థనచేయుచు మెలకువగా ఉండుడి అని కూడ చెప్పారు. ప్రభుని ఎరిగినవారు మా యింటివారందరూ యేసయ్యను తమ రక్షకునిగా అంగీకరించాలని మారుస్సుపొందిన మేము నలుగురము అంతము వరకు దేవునికి నమ్మకముగా ఆయన సేవలో వుండాలని మా కొరకు ప్రార్థన చేయ్యండి.

◆◆◆

# చీకటిలో నుండి వెలుగులోకి

**-అరుణ, రాయకల్, కరీంనగర్ జిల్లా.**

నాపేరు అరుణ. మాది కరీంనగర్ జిల్లా, వెంకటాపూర్ గ్రామం, నా యెడల దేవునికున్న సంకల్పం కొరకు నేనెంతో కృతజ్ఞురాలను. మాది విగ్రహారాధన కుటుంబం. నేను 10 సం॥ల వయస్సులో ఉండగానే చదువు నిమత్తం నా తల్లిదండ్రులకు నేను దూరంగా ఉండవలసివచ్చింది. ఆ సమయంలో ఒంటరితనంతో బాధపడవలసివచ్చింది. ఒకసారి నాకు ఎందుకో భయం కలిగింది. ఆ సమయంలో నా కుటుంబ సభ్యులు ఇది చదువుకుంటే నీకు ధైర్యంగా ఉంటుందని ఒక పుస్తకం నాకు బహూకరించారు. అది మేము పూజించే దేవతలకు సంబంధించిన పుస్తకం కాదు. అది బైబిల్. దేవుని కృపవలన నిజదేవునికి నేను ప్రార్థించడం మొదలెట్టాను. బైబిల్‌లోని వాక్యాలు నేను చదువుతున్నప్పుడు నాకు ఏమి అర్థమయ్యేవి కావు. నాకు 15 సం॥ల వయసొచ్చే సరికి యౌవనకాలములో చేరవలసిన పాపములు నా జీవితంలో చేరిపోయాయి.

నేను 10వ తరగతిలో వుండగా నాకు టైఫాయిడ్ జ్వరం వచ్చి మంచంలో కదలలేని స్థితిలో పడివున్నాను. ఆ సమయంలో ప్రార్థించుకోగా కదిలేస్థితిలోలేని నేను చాలా దూరం నడవగలిగాను. ఈ సంఘటన నాకు ఆశ్చర్యాన్ని కల్గించడమే కాక, ఈ ఆశ్చర్యకరుడైన దేవున్ని తెలుసుకోవాలనే కొంత ఆశను కల్గించింది. దేవునికి ఇష్టంలేనివి వదిలివేసి, దేవుని కొరకు జీవించాలనే బలమైన ఆశ నాలో ఉండేది. కానీ పాపకోరికలను వదలలేక వాటికే బానిసనైపోయాను.

నేను కరీంనగర్‌లో డిగ్రీ చదువుతున్న రోజుల్లో దేవుడు ఒక దర్శనం అనేకసార్లు నాకు చూపించారు. నేనుండే హాస్టల్‌లో కొందరం కలసి ప్రార్థించుకొనేవారం. మమ్ముల్ని దేవునిలో నడిపించే దైవసేవకులెవరూ మాకు లేరు. ఈ దర్శన భావం తెలుసుకోవాలని నా స్నేహితురాల యొద్దనుండి తెచ్చుకున్న 'సమర్పణ పత్రిక' పై వున్న ఫోన్ నెంబరుతో దైవసేవకులు ముఖర్జీ గారికి ఫోన్ చేసాను. ఆయన నాతో మాట్లాడి నా వివరాలు అడిగి తెలుకున్నారు. అయితే ఒక ప్రశ్న వేశారు. ' నీ పాపములు ఒప్పుకున్నావా?'. కొంత తడబడుతూ ఆ...గుర్తున్నవి

ఒప్పుకున్నాను అన్నాను. ఈ దర్శన భావం ప్రభువు నిన్ను తన సేవకు పిలుస్తున్నారు. అని చెప్పి, ఒకసారి మంచిర్యాల (అదిలాబాద్ జిల్లా) లో జరుగుతున్న ఆదివారపు ఆరాధనకు రమ్మని ఆహ్వానించారు. కరీంనగర్‌లోనే ఇంజనీరింగ్ చదవుతున్న బ్లెస్సి అక్క నన్ను, నా స్నేహితురాలిని ఆదివారం ఆరాధనకు తీసుకొని వెళ్ళింది. ఆమె ట్రైయిన్‌లో కొన్ని సాక్ష్యాల పుస్తకాలు నాకు ఇచ్చి వాటిని చదవమంది. అవి చదువుతుండగా దేవుడు నా గ్రహింపును తెరిచాడు. రక్షణ పొందినవారు తమ బాల్యకాలపాపములు మొదలుకొని అన్నింటిని ఏలా ఒప్పుకొని, సరిచేసుకున్నారో చదువుతుంటే నా పాపములు నాకు గుర్తుకువచ్చాయి. ఆరాధన ముగిసిన తర్వాత దైవసేవకులు ముఖర్జీ గారిని ఇలా అడిగాను. “దేవుడు తన సేవకు నిన్ను పిలుస్తున్నాడని నాతో అన్నారు కదా! ఇప్పుడేనా? నేనింకా చదువుకొనవచ్చునా?” అని అడిగాను. దానికి ఆయన ఇలా జవాబు ఇచ్చారు. “ముందు నీ హృదయం మారాలి” ఆ మాట నన్ను ఆలోచింపజేసింది. ఎందుకంటే నా దృష్టికి నేను సరిగానే ఉన్నాను అని అనుకుంటున్నాను. దీనికి ముందు సుమారు 6 నెలల క్రితం నా కాలు ఫ్రాక్చరై నేను పడకలో ఉండవలసి వచ్చింది. ఆ సమయంలో దేవుని గురించి ఎక్కువగా తలంచుటకు వీలుకలిగింది. ఒకరోజు నేను నా ఇద్దరు స్నేహితులతో కలసి అర్థరాత్రి వరకు ప్రార్థించుకొనుచుండగా దేవుడు ప్రవచనం ద్వారా మాతో మాట్లాడారు. ఆయన తన అపారమైన ప్రేమను తెలియపరుస్తూనే, అనేకమైన హెచ్చరికలు చేసారు. నీవు చేసిన తప్పులకే నీ కాలుకి దెబ్బతగిలింది. “గాయపరుచు వాడను స్వస్థపరచువాడను నేనే” ద్వితీ 32:39; అని చెప్పి, ఆ సమయంలో ఆయన నన్ను స్వస్థపరిచాడు. నాకు కనుబొమ్మలు కత్తిరించే అలవాటు ఉండేది. ‘నీ కనుబొమ్మలు కత్తిరిస్తే నీ కనుగుడ్లు పెరికివేస్తాను’ అని దేవుడు హెచ్చరించాడు. నాకొక అబ్బాయి అంటే ఇష్టం ఉండేది. అతనితో ఫోన్‌లో మాట్లాడేదానను. అతనితో ఇంకొకసారి మాట్లాడితే నీ మీదికి శాపం రప్పిస్తాను, అబద్ధాలు మాట్లాడవద్దు; ఎవ్వరిని మోసపుచ్చవద్దు, నీవు నా సేవచెయ్యాలి. నీవు శ్రమలు అనుభవించుటకు సిద్ధముగా ఉండాలి. మీరు “తల్లిదండ్రులను గౌరవించాలి; నాకు ఇష్టం లేనివి చేయమన్నప్పుడు తప్ప మరెప్పుడు వారిని ఎదిరించకూడదు” అని హెచ్చరిస్తూనే “మిమ్ముల్ని ముట్టిన వాడు నా కనుగుడ్డును ముట్టినవాడు” జెకర్యా 2:8 అని వాగ్దానం ఇచ్చారు. సినిమాలు చూడవద్దు అని దేవుడు చెప్పాడు. సినిమాలు చూడడం

మానివేశాను. మరెన్నడు సినిమాల జోలికి పోకుండ దేవుడు నా మనస్సు త్రిప్పివేశాడు. నా హృదయంలో ఓ అబ్బాయిని విగ్రహంలా ఉంచుకున్నాను. దేవుడు నన్ను మందలించి అతనివైపున్న నా ఇష్టాన్ని తీసివేసాడు.

నేను త్వరగా చనిపోతాననే తలంపులు నన్ను ఏలుబడిచేసేవి. దేవుడు నాకు ఆయుష్షును ఇచ్చియున్నానని చెప్పారు. అలంకరణపై ఆడంబరాలపై ఆశను దేవుడు నాలోనుండి తీసివేసాడు. అటు తరువాత వదలలేక సతమతమవుతున్న అనేక రహస్యపాపముల విషయములో దేవుడు తన జయంను నాకు ఆపాదించారు. దేవుని కృపవలన ఎక్కువగా వాక్యం చదువుకోవడం, ప్రార్థించుకోవడం నాకు అలవడింది. ఇది జరిగిన కొద్దిదినములకే రాఖీ పండుగ వచ్చింది. నేను ఎవరికీ రాఖీ కట్టనని చెప్పాను. మా చిన్నమ్మ కొడుకులు నా చుట్టు చేరి ప్లీజ్ అక్క మా కొరకు ఒక్కసారి యేసయ్యను క్షమించమని అడుగు. కట్టు అక్క అంటూ బ్రతిమిలాడసాగారు. అందరు కలసి పెద్దవాళ్ళతో సహా, నా హృదయం వారికి ఎలాగైనా లోబడేలా బ్రతిమిలాడారు. దేవుని సహాయంతో నేను ఎవరికీ రాఖీని కట్టలేదు. వారితో నేను ఇలా అన్నాను. నేను యేసయ్యను ఇంతవరకు ఎంతో బాధపెట్టాను. ఇక తెలిసి బాధపెట్టలేను. తరువాత మా అమ్మ నాపై చాలా కోప్పడింది. ఏమిటి క్రొత్తగా ప్రవర్తిస్తున్నావు. నీవు ఆ దేవుడు కావాలా మేము కావాలా చెప్పు అంటూ నిలదీసింది. కొన్ని రోజులు నేను ఎంతో దుఃఖపడవలసి వచ్చింది. హాస్టల్ నుండి వచ్చేటప్పుడు బొట్టుపెట్టుకొనకుండా రావద్దని హెచ్చరించింది. నేను నా స్నేహితులతో కలసి ప్రార్థించుకొన్నాను. దేవుడు నా ఇంటివద్ద కొంత అనుకూల వాతావరణం కలుగజేసాడు. నేను ఉండే హాస్టల్‌లో కొంతమందిమి కలసి ప్రతిరోజు ప్రార్థించుకొనేవారం, మా హాస్టల్ వార్డెన్ నన్ను ఎంతో ప్రేమించేది. హిందూ కుటుంబముల నుండి వచ్చినవారు యేసయ్యను ప్రార్థించునట్లు ప్రోత్సహిస్తున్నానని తెలిసి కొందరు నన్ను ద్వేషించడం ఆరంభించారు. దేవుడు నా ప్రవర్తన మార్చాడు. దేవుని నిమిత్తం నాకు కొంత శ్రమ కలిగినను ఓర్చుకొనుటకు ఆయనే నాకు కృప చూపుతున్నాడని నేను గ్రహించాను.

యేసు ప్రభువును తెలుసుకున్న తరువాత పాపములు చేయకూడదు అని మాత్రమే నాకు తెలుసు. దరిదాపు నాకు తెలిసినవారందరిది ఇదే అభిప్రాయం. కానీ చిన్ననాటి నుండి మనం చేసిన పాపములు ఒప్పుకొని, వాటిని సరిచేసుకోవాలనే

ప్రాముఖ్యమైన విషయం 'సమర్పణ సాక్ష్యములు' అనే పుస్తకాలు చదువుతుండగా గ్రహింపు అయింది. ఇప్పుడు నాలే ఉన్న లోటు నాకు స్పష్టంగా కనిపిస్తుంది. ఆ తర్వాత ఒక ఆదివారం మంచిర్యాలలో జరుగు ఆరాధనకు వెళ్ళాను. మంచిర్యాల నుండి కరీంనగర్‌కు వచ్చిన తర్వాత నా ఆధీనములో నేను లేను. నాకు గుర్తుకువచ్చిన పాపములను నేను ఒప్పుకొంటూ, నాతో మాట్లాడు ప్రభువా అని దేవున్ని వాక్యం అడిగాను. "ఏలయనగా న్యాయముచేయుట యెహోవానగు నాకిష్టము. ఒకడు అన్యాయముగా ఒకని సొత్తు పట్టుకొనుట నాకసహ్యము. సత్యమును బట్టి వారి క్రియాఫలమును వారికిచ్చుచు, వారితో నిత్యనిబంధన చేయుదును" యెషయా 61:8. ముఖర్జీ అంకుల్ నాకు "ఓపికతో ఫలించు" అనే పుస్తకాన్ని ఇచ్చారు. దాన్ని చదువుతుండగా నేను చేసిన అనేక పాపములు గుర్తుకువచ్చినవి. వాటిని సరిచేసుకొనుటకు దేవుని ఆత్మ నన్ను ప్రేరేపించింది. మా స్కూల్ హాస్టల్ నుండి తెచ్చుకున్న బెడ్‌షీట్స్, మరికొన్ని వస్తువులు హాస్టల్ యాజమాన్యము తిరిగి ఇచ్చి, నేను యేసు ప్రభువును నమ్ముకొన్నానని వారికి చెప్పి వారిని క్షమాపణ అడిగాను. నేను లైబ్రరీ నుండి ఒక రికార్డు దొంగలించాను. చదువుకోడానికి కథల పుస్తకము తెచ్చుకొని లైబ్రరీకి తిరిగి ఇవ్వలేదు. నేను పశ్చాత్తాపపడుతున్న ఈ సమయంలో వారిని క్షమాపణ అడుగుతూ మేడమ్‌కి ఉత్తరం వ్రాసి వాటి వెల చెల్లించాను. నా చిన్నతనంలో నా తరగతిలో ఒక అమ్మాయివి 50 రూ॥ మరొక అమ్మాయివి 10 రూ॥ తీసాను. వారిని క్షమాపణ అడిగాను. మా మామయ్య తన పెళ్ళి కార్డును తన స్నేహితునికి పోస్ట్ చేయమని డబ్బులు ఇచ్చారు. తగిన సమయంకు నేను పోస్టు చేయలేకపోయాను. ఆయన అడిగితే భయపడి అబద్ధం చెప్పాను. తరువాత ఆయనను క్షమాపణ అడిగి డబ్బులు తిరిగిఇచ్చాను. ఇలా మరికొన్ని విషయాలు సరిచేసుకొనుటకు దేవుడు నాకు సహాయం చేసాడు. ఒక్కొక్కటి దేవుని కృపవల్ల నేను సరిచేసుకోగలిగాను. నాలో కొంతభారం తొలగింది. అయితే మా ఇంటి చుట్టుప్రక్కల వారిని క్షమాపణ అడుగుటకు నాకు ధైర్యం సరిపోవడంలేదు. నేనిలా ప్రార్థించుకున్నాను. ప్రభువా వారికి మీరు తెలియదు. నేను వారిని క్షమాపణ అడిగితే నన్ను గేలిచేస్తారు. నేను వారి దగ్గర నా తప్పులను ఒప్పుకోను మీ దగ్గరే ఒప్పుకుంటాను అని దేవున్ని బ్రతిమిలాడసాగాను. దేవుడు ఈ వాక్యం చూపారు. "మనుష్యులు కీర్తించిన ఆయన కార్యమును మహిమపరచుటకై నీవు జాగ్రత్తపడుము"

యోబు 36:24. ఆ తర్వాత మాటిమాటికి ప్రార్థించుకుంటూ ఒక్కొక్కరి దగ్గరికి వెళ్ళి క్షమాపణ అడిగేసాను. ఒకసారి మా పొలం ప్రక్కన వున్న వేరేవాళ్ళ చెట్టువి మామిడి కాయలు కోసాను. ఆ చెట్టు యజమానిని కలుసుకొని క్షమాపణ కోరాను. మా చిన్నమ్మవాళ్ళను, ప్రక్కింటివాళ్ళకు దేవుని ఆత్మ ప్రేరేపించగా అనేక విషయాలు సరిచేసుకొనుటకు దేవుడు నాకు సాయంచేసాడు. నన్ను గేలిచేస్తారేమో అని నేను భావించినట్లు వారు నన్ను గేలిచేయలేదు. గానీ సానుకూలంగా స్పందించారు.

2009 సం॥లో నన్ను ముఖర్జీ అంకుల్ మే రిట్రీట్‌కు సిద్ధపడమని చెప్పారు. ఆ సమయంలో నేను ఇంటివద్ద ఉన్నాను. అమ్మవాళ్ళు ఏలాంటి మీటింగ్స్‌కు నన్ను పంపించరు. కానీ నాకు ఎలాగైన రిట్రీటుకు పంపమని ప్రార్థించుకోగా దేవుడు నాకు ఉపాయంను ఇచ్చాడు. దేవునికి స్తోత్రం. దేవుని కృప వలన నేను చినగొల్లపాలెం వెళ్ళగలిగాను. దేవుడు నాకిచ్చిన ఈ తరుణం ఉపయోగించుకొని ఏలాగైన రక్షణపొంది, బాప్తీస్మం తీసుకొని తిరిగి వెళ్ళాలనే చినగొల్లపాలెం పట్టుతో వెళ్ళాను.

గొల్లపాలెం వెళ్ళిన తర్వాత దేవుడు నాకు ఈ వాక్యం చూపారు. "నీవు సమృద్ధిగల చోటికి మమ్ము రప్పించియున్నావు." కీర్తన 66:12. రిట్రీట్‌లో చెప్పిన వాక్యం ప్రతీది నా కొరకే అన్నట్లు ఉండేది. అయితే నా స్థితిని ఆ ఆవరణలో దేవుని యొద్ద ఒప్పుకొంటున్నాను. కానీ సేవకులతో మాట్లాడుతున్నానుగాని నేను ఇష్టపడలేదు. నేను సేవకులతో మాట్లాడుతున్నానుగాని నా అంతరంగ స్థితిని పూర్తిగా ఒప్పుకొనుటలేదు. నా మాటలు పూర్తిగా తగ్గింపుతో కూడినవిగా లేవు. మా ఇంటి ప్రక్కనే తాయత్తులు కట్టేవారున్నారు. ఇంతకుముందు వారి దగ్గర నేను ఎన్నో తాయత్తులు కట్టించుకున్నాను. మేము వేములవాడలో ఉన్న గుడికి తరచుగా వెళ్ళేవాళ్ళం. అక్కడ గుండంలో స్నానాలు ఆచరించేవారం ఇవి సేవకులతో చెప్పగా ఆయన నాపై నూనె రాసి ప్రార్థన చేసారు.

ఆ సమయంలో దేవుడు నాకు ఈ వాక్యం చూపారు. "వాడు అగ్నితో సగము కాల్చియున్నాడు, కొదువ సగముతో మాంసమువండి భక్షించియున్నాడు. తిని తృప్తిపొందగా చలి కాచుకొనుచు ఆహా చలి కాచుకొంటిని వెచ్చగ ఉన్నది అని అనుకొనుచు. దానియెదట సాగిలపడుచు నమస్కారము చేయుచు నీవే నా దేవుడవు నన్ను రక్షింపుమని ప్రార్థించును" యెషయా 44:16,17. ఈ సారి నేను వింతగా

ప్రవర్తించాను. బైబిల్ తెరచి, కంటికి కనబడిన అనుకూలమైన వాక్యాలు నోట్‌చేసుకొని వాటిని సేవకులకు చూపించాను. ఆయన నన్నేమి అనలేదు ఇంకా ప్రార్థన చేసుకోమని చెప్పారు. అయితే ఆ రాత్రి కూటంలో సేవకులు వాక్యం అందిస్తుండగా సూటిగా వాక్యం ద్వారా నాతోనే దేవుడు మాట్లాడుతున్నట్లుంది. నీకు ఒకదాని తర్వాత మరొకటి మంచివాక్యం వచ్చేవరకు తీయమని ఎవరు చెప్పారు? అలా చెయ్యడం వెర్రితనం, నీవు సేవకులను మోసం చేయాలనుకుంటున్నావా? అంటూ గద్దింపుతో నేను చేసినవన్నీ స్టేజీమీద చెప్పబడుతుండగా, ఇక నేను దేవుని సంప్రదింపులకు లోబడకుండ ఉండలేకపోయాను. దేవుడు తన సేవకుల ద్వారా తన గద్దింపుతో నాకు సహాయం చేసాడు. పరిశుద్ధాత్మ ద్వారా నేను తాకబడ్డాను. దేవుని దగ్గర, దేవుని సేవకుల యొద్ద నా పాపములు కక్కివేసాను. మరుసటి రోజు దైవ సేవకురాలు విజయాంటి యొద్ద హృదయము తెరచుటకు, నా పాపములు ఒప్పుకొనుటకు దేవుడు నాకు సాయంచేసాడు. నేను ఉండిన హాస్టల్‌లో నా స్కూల్ యూనిఫామ్ ఎవరైన తీస్తే నేను మరొకరిది తీసేసుకొనేదానను. అవసరంను బట్టి అబద్దాలు మాట్లాడేదాన్ని; దానికి తగినట్లు నటించేదానను. నన్ను ఎవరు అనుమానించలేక పోయేవారు. నా హృదయంలో ఉన్న ఖాళీని ఎలా పూడ్చాలో తెలియక అల్లరిగా వ్యవహరించేదానను. దేవుని యెదుట నేనెంతో మురికిగా ఉన్నానని ఆ సమయంలో నాకు గ్రహింపయ్యింది. నాకు గుర్తుకువచ్చిన ప్రతీ పాపాన్ని నేను ఒప్పుకొన్నాను. యేసయ్య పవిత్ర రక్తం మాత్రమే నన్ను శుద్దీకరించగలదనే లోతైన గ్రహింపులోకి నేను వచ్చాను. అప్పుడు దేవుడు ఈ వాక్యం ద్వారా నాతో మాట్లాడారు. నీ భక్తి నీకు ధైర్యము పుట్టింపదా! నీ యదార్థప్రవర్తన నీ నిరీక్షణకు ఆధారము కాదా? జ్ఞాపకము చేసుకొనుము. నిరపరాధియైన యొకడు ఎప్పుడైన నశించెనా? యదార్ధవర్తనులు ఎక్కడైన నిర్మూలమైరా? యోబు 4:6,7.

దేవుని సంప్రదింపులు నాలో క్షుణ్ణంగా జరిగిన తర్వాత 2009 మే 7వ తారీఖున నీటి బాప్తీస్మం తీసుకున్నాను. దేవుడు నన్ను క్షమించగా ఎంతో సంతోషించాను. సేవకులు మరియు మందిరావరణంలో ఉండే సహోదరీలు నాపై చూపిన దైవ ప్రేమ నన్నెంతో ఆదరించింది. మీటింగ్స్ నుండి హైద్రాబాద్ తిరిగి వచ్చిన మరుసటి దినమే నేను ఎంట్రెన్స్ ఎగ్జామ్ వ్రాయాల్సొచ్చింది. ప్రయాణ అలసటచేత చదవలేకపోయాను. కానీ దేవుని కృపవలన హాస్టల్‌లోవుండి కష్టపడి

చదువుకున్నవారికంటే ఆయన సన్నిధిలో సమయం గడిపివచ్చిన నాకు దేవుడు మంచి మార్కులు ఇచ్చారు; అంతేగాక నాకు మంచి కాలేజ్‌లో సీటుకూడా వచ్చింది.

ఆ తర్వాత ఇంటికి వెళ్ళిన తర్వాత వనభోజనాలకు వెళ్తున్నామని నా కుటుంబ సభ్యులు నాతో అన్నారు. ఇది అన్యాచారం కాబట్టి నేను రానని నా తల్లిదండ్రులకు చెప్పగా వారు ఒప్పుకోలేదు. ముఖర్జీ అంకుల్‌కి ఫోన్ చేసి నా పరిస్థితి వివరించాను, ఆయన నాకు వాక్యం చెప్పి నన్ను బలపరిచారు 'ప్రభువా ఈ విషయంలో నా తల్లిదండ్రులకు నేను లోబడకుండా సహాయం చేయమని బహుగా ప్రార్థించుకున్నాను. ఇంటికి వచ్చిన బంధువులు ఒకరి తర్వాత ఒకరు నువ్వురాకపోతే మేమెలా వెళ్తాము అంటూ, మా అమ్మతో కలిసి సుమారు రెండుగంటలు బ్రతిమిలాడారు. వారికి నేను ఏమాత్రం లోబడకుండా దేవుడే నాకు సహాయం చేసాడు. ఇక వారు విసిగిపోయి నా చదువు మాన్పించేస్తాం; ఇంట్లోనుండి బయటకు పొమ్మని నన్ను బయటకు త్రోసేసారు. బయటకు వెళ్ళకుండీ మా చిన్నమ్మ ఆ సమయంలో అడ్డుకుంది. చివరకు నన్ను ఇంటివద్ద వదిలి వాళ్ళు వెళ్ళవలసిన చోటికి వెళ్ళిపోయారు. దేవునికి స్తోత్రం.

నేను హైద్రాబాద్‌లో ఓ కాలేజ్‌లో ఎమ్.సి.ఎలో జాయిన్ అయ్యాను. ప్రేయివేట్ హాస్టల్‌లో ఉండేదానను. అదే హాస్టల్‌లోని మా సినియర్స్ వారు బయటకు ఎక్కడకు వెళ్ళినా నేను తప్పక వారితోపాటు రావాలని, రాకపోతే జరిగే పరిణామాలు వివరించి భయపెట్టాలని చూసారు. దేవుడు నాకు ఈ వాక్యం గుర్తుచేశాడు. "అల్లరితో కూడిన ఆటపాటలు...చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరు" గలతీ 5:20. నేను రావడం లేదని వారికి అర్థమయినప్పుడు వారు నాతో వాదానికి దిగారు. నువ్వు ఒక్కదానివే క్రిష్టియన్‌వని నీ అభిప్రాయమా? నువ్వు ఎందుకు వ్యత్యాసంగా ఉంటావు. అని ప్రశ్నించారు నేను ఇచ్చిన సమాధానాలు వారికి రుచించలేదు. నీ మాటలు చదువుకునే అమ్మాయిలా కాక ముసలివారి మాటల్లా వున్నాయి, అంటూ రకరకాల మాటలతో నన్ను ఇబ్బందిపెట్టేవారు. ఈ అమ్మాయిని ఎలాగయిన మార్చాలి అనేవారు. దేవుడు ఈ వాక్యం ద్వారా నన్ను ధైర్యపరిచాడు. "నేను మేనే మిమ్మును నోదార్చువాడను, చనిపోవునరునికి, తృణమాత్రుడగు నరునికి నీవు ఎందుకు భయపడుదువు" యెషయా 58:12. తరువాత మరెన్నడు వాళ్ళు నా జోలికి రాలేదు. నన్ను ఇబ్బందిపెట్టలేదు.

నేను చిన్నప్పటి నుండి వ్యతిరేకతలంపులతో బాధ పడేదాన్ని నా పరిస్థితి, నా తలంపులను సేవకులతో చెప్పుకొన్నాను. సేవకులు ప్రతి విషయానికి వాక్యాన్ని ఎత్తి చూపారు. "ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి"......." 2కొరింథీ 10:5. "విశ్వాసములేకుండా దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యం" హెబ్రి 11:6. అని చెప్పారు. నీ హృదయంలోకి ప్రతిదినం పరిశుద్ధాత్మను ఆహ్వానించాలని మరియు వివేచనను అనుగ్రహించు దేవా అని ప్రార్థించుకోవాలని చెప్పారు. యేసయ్యా! మీరు నాలో ఉండి తలంచండి నాలోవుండి మాట్లాడండి నాలోవుండి వినండి అని ప్రార్థించుకోమని నేర్పారు. సేవకులు చెప్పిన సలహాలు తీసుకొన్నాను. దేవుడు నాలో మార్పు కలుగజేయడం ఆరంభించాడు. ఒకసారి నేనిలా అనుకున్నాను. నాకేదైన సమస్యలుంటే కేవలం ప్రార్థించుకోవాలి అనుకొని, ఇలా నిర్ణయం తీసుకొని గొల్లపాలెంలో జరిగే పౌర్ణమి మీటింగ్స్‌కి వెళ్ళాను. నేను వెళ్ళి మీటింగ్‌లో కూర్చోగానే సేవకులు సరిగ్గా ప్రసంగంలో ఈ మాటలు చెప్తున్నారు. నీవు సేవకులకు నీ విషయాలు చెప్పొద్దు, ఆయనను విసిగించవద్దు అని నీవు అనుకుంటున్నావా? కాని నిన్ను నీవు యాజకునికి కనబరచుకో అని దైవవాక్యం చెబుతుంది; దేవుడు నీ సమస్యల్లో, బలహీనతల్లో జయిమిస్తాడని చెప్పారు. వెంటనే నా నిర్ణయం మార్చుకున్నాను. దేవుని వాక్యం చొప్పున ఏయే విషయాలలో సేవకులతో పంచుకొని నేను ప్రార్థించుకున్నానో చాలా మట్టుకు దేవుడు ఆ సమస్యలన్నిటిని తీసివేసాడు. దైవసేవకులు నన్ను పత్రికసేవ కొరకు ప్రార్థించుకోమన్నారు. దేవుడు దర్శనం ద్వారా తన అంగీకారంను తెలిపారు. దేవుని కృపవలన సమర్పణ పత్రికలు రోజూ ఇతరులకు పరిచయం చేయగలగుతున్నాను. ఒక్కొక్క పత్రికను నేనితరులకు పరిచయం చేసినప్పుడు దేవుడు వారిలో మార్పును తీసుకువస్తున్నాడు. సంపాదకీయం పేజీలో తప్పకుండా కనిపించే వాక్యం **"నన్ను బలపరుచు వానియందే నేను సమస్తమును చేయగలను"** ఫిలిప్పి 4:13. నా ఆలోచన పంథాను మార్చివేసింది. నేను ఏమి చేయలేను, నాతో ఏమి కాదు, అనే వ్యతిరేక తలంపులు పోయి, క్రీస్తు సహాయంతో నేను సమస్తం చేయగలను అనే ఘనమైన తలపులు నాకు ఇవ్వబడ్డాయి.

ఒకసారి ఎమ్.సి.ఎ.ఎగ్జామ్స్ జరుగుతున్నాయి. ఒకరిద్దరు తప్ప దరిదాపు అందరు కాపీలు రాస్తున్నారు. దేవుని కృపవలన నేను కాపీ చెయ్యకుండా తప్పింపబడ్డాను. నేను మారుమనస్సు పొందక మునుపు కాపీలు వ్రాసానా అని

అనుకున్నాను. మా మేడమ్స్ ఈ అమ్మాయి కాపీ కొట్టదు అని పొగిడిన విషయాలే నాకు గుర్తుకువస్తున్నాయి. ఎగ్జామ్ నుండి వచ్చిన తర్వాత మార్చి-ఏప్రిల్ 1994 పత్రిక చదివాను. ఈ పత్రిక ఇదివరకు కొన్నిసార్లు చదివాను కాని ఈ సారి వ్యత్యాసంగా ఉంది. అందులో బ్రదర్. జసఫ్ తన టీచర్‌ను ఎలా మోసం చేసాడో చదువుతుండగా నేను చేసినవి నాకు గుర్తుకు వచ్చాయి. ఇంటర్‌లో ఫిజిక్స్ మేడమ్ నన్ను, మరికొందరు స్నేహితులను నమ్మి స్లిప్ టెస్టులు ఏ స్థలంలోనైనా కూర్చుండి వ్రాయుటకు అనుమతించేవారు. పైగా మిగిలిన వారి పేపర్లు మాతోనే దిద్దించేవారు. మేము మాత్రం చూసుకుంటూ వ్రాసి మేడమ్ మోసం చేసేవాళ్ళం. వాటి కొరకు పశ్చాత్తాపపడునట్లు దేవుడు నడిపించాడు.

గొల్లపాలెంలో ఇవ్వబడే సందేశాల ద్వారా మరియు పత్రికల్లో నేను చదువుకొంటున్న అంశాల ద్వారా అనేక విషయాలు నన్ను నేను సరిచేసుకోడానికి దేవుడు నాకు సహాయం చేస్తున్నాడు. దేవుడు ఒకసారి ఈ వాక్యం ద్వారా నాతో మాట్లాడాడు. “నేను మిమును గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలములో మీకు నిరీక్షణ కలుగునట్లు అవి సమాధానకరమైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు ఇదే యెహోవా వాక్కు. మీరు నాకు మొఱ్ఱపెట్టుదురేని మీరు నాకు ప్రార్థన చేయుదురేని నేను మీ మనవి ఆలకింతును” యిర్మియా 29:11,12. దేవుడు నా ప్రార్థనలకు జవాబులనిస్తున్నాడు. దేవునికి స్తోత్రం నేను హైద్రాబాద్‌లో దైవసేవలో పాల్పొందుతున్నాం. నేను ఇతరులకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు నా కొరకు ప్రార్తించండి.

◆◆◆

# 27. బర్మా ప్రవేశం

**- గొంపాన పీటరుగారు**

గతంలో భక్తిగా జీవించినను అవసరాలకు అన్యునిగా మారిపోయి అప్పారావుగా పేరు మార్చుకున్నాడు.

**రంగూన్ ప్రవేశము:-**

రంగూన్‌లో లూయిా స్ట్రీట్‌లో ఒక అందమైన దేవాలయం ఉంది. దానిపేరు ఇమ్మానుయేలు బాప్టిస్టు చర్చి. ఆ సంఘకాపరి తెలుగువాడు, రెవ. తాడికొండ జోసెఫ్ గారు. గొప్ప విశ్వాసి. వారి సద్బోధన, సత్ప్రవర్తన, సత్‌శీలత రూపము, అభినందించగల వ్యక్తి. పీటరు ఆలయంలో ప్రవేశించి ఆరాధనలో పాల్గొనగానే గతం జ్ఞాపకంరాగా, మిషనెరీ కాంపౌండులో సువార్త పరిచర్యలు, సండేస్కూలు పాటలు, ఎన్.డి.ఏ బెల్ గారి బైబిలులో సందేశాల సారాంశమంతా జ్ఞాపకం రాగానే గట్టిగా ఏడ్చి పశ్చాత్తాప భావంతో నలిగిపోయాడు. తన తల్లిదండ్రులు, తోబుట్టువులతో కలిసి జీవించిన గత ఆనందంతో తృప్తితో నిండిన జీవితం మరలా నాకు వస్తుందా రాదా అని బాధపడ్డాడు.

"ఒకని మార్గము వానికి యదార్థముగా కనిపించును గాని చివరకు అది మరణమునకు నడిపించును" యీ వాక్యము యదార్థము. తప్పిపోయిన గొఱ్ఱె విషయంలో ఒక గొఱ్ఱె తప్పినందున 99 గొఱ్ఱెలను వదలి వెదికి కనుగొనిన ఉపమానములు జ్ఞాపకమునకు వచ్చింది. ఆరాధన ముగిసిపోగా అందరూ యిళ్ళకు వెళ్ళు వేళలో ఆలోచిస్తూ ఒంటరిగా దేవాలయంలో నిలిచిన పీటరును పాస్టరు సమీపించి పలుకరించాడు.

బాబూ నీ పేరేమి? అని అడుగగానే అప్పారావని తెల్పాడు. అతనిలోని తత్తరపాటును గ్రహించి భారతదేశంలో మీదే ప్రాంతము? ఏ గ్రామము? అని తిరిగి ప్రశ్నించారు. పీటరు చెప్పేది నిజము కాదని తెలుసుకొని కనీసం నీవు క్రైస్తవుడివేనా? అని అడుగగా కాదండి నేను హిందుమతస్తుడనన్నాడు. పాస్టరు వెంటనే నాకు నీవు తెలుసు. మీది ఎలమంచిలి అనియు మీ తండ్రి కొంపాన అబ్రహాము గారని గుర్తుంది అన్నారు. ఒక్కసారిగా బిత్తరపోయాడు. మీ అన్నయ్య నేను కలిసి కాకినాడలో సెమినెరి ట్రయినింగ్‌లో ఒకే తరగతిలో నుండి

చదువుకున్నాము అని తెల్పారు. వెంటనే తన గతములో జరిగినదంతా పశ్చాత్తాపంతో ఒప్పుకొని వివరించాడు. అయ్యా, మీరు చెప్పిన సందేశము నాలో మార్పు కల్గించింది. నేను రబ్బరు తోటలో కూలివానిగా పనిచేసుకుంటున్నాను. ఇకనుండి క్రమంగా మీ సంఘంలో చేరి దేవునినే వెంబడించుటకు నిర్ణయించుకున్నానని తెల్పారు. నిజమైన రక్షణానందంలో నీటి బాప్తీస్మము ద్వారా సంఘ పరిచర్యలో సహకరించసాగాడు. అంతలో రెండవ ప్రపంచ యుద్ధారంభం అయినందున స్వంత ప్రాంతానికి తరలి వచ్చాడు. మార్గంలో ఆహారం లేక 3 రోజులుగా బాధపడుచూ నిషిద్ధమయిన మిలట్రీ ప్రాంతంలో చేరాడు. పాటలు పాడే ప్రావీణ్యత కల్గియున్నందున శ్రావ్యంగా పాటలు పాడసాగాడు. ఆ పాటలకు ఆకర్షితులైన సర్ధార్జీలు అతనిని ఆదరించి వారికి వంటవానిగా పనికల్పించి ఆదరించారు.

బర్మాపైకి జపాను దాడులు ఆరంభమయ్యాయి. ప్రాణభయముతో ఆస్తులు వదలి బర్మానుండి భారతదేశం తరలి వచ్చే సమయంలో నాలుగు సార్లు మరణం అంచులు తాకి బ్రతికి బయటపడ్డాడు. బాంబుల ధాటికి తట్టుకోలేక చెక్కల కట్టడంలో తలదాచుకొన్నాడు. చూట్టూ రక్తం ఏరులై పారియుండగా మోకరించి ప్రార్ధించాడు. అప్పుడే క్యాంపులో జవానులు పీటరును వెదకుచు బ్రతికి యుండుట చూచి ఆశ్చర్యపడ్డారు.

మరొకసారి జోళ్ళు కొందామని షాపుకు వెళ్ళగా శత్రువులు కత్తితో పొడుచుటకు కత్తి చూపించగా ఆనందంతో నవ్వుట గమనించి బూటుతో త్రోసి వెళ్ళిపోగా మరణం నుండి దాటి సజీవునిగా నిలుచుట ప్రభువు దయయని స్తుతించాడు. మరొకసారి మిలటరీ ట్రక్కు నుండి రక్షింపబడ్డాడు. క్యాంపువారు అరణ్య ప్రయాణంలో వారి ఆహారము అడవి జంతువులే. సైనికులు వేటాడి తెచ్చి మిగిలిన వారిని పోషించేవారు.

ఆద్రా అనే కొండ గ్రామంలో కొండ దేవతకు బలినిచ్చేవారు ఎదురయ్యారు. పీటరును బంధించి కొయ్యకు కట్టి దేవతకు బలియిచ్చు క్లిష్ట సమయంలో ఆపత్కాలములో నమ్మదగిన సహాయకునికి ఎలుగెత్తి మొట్టపెట్టాడు. ఆ తర్వాత స్వకీయులందరినీ తలంచుకొని దేవున్ని క్షమాపణ కోరాడు. ఇక ఆనందంగా మరణించడానికి సిద్ధమై అందంగా నవ్వాడు. వెంటనే కొండపెద్ద ఆలోచించాడు. మిలటరీ జవానులు పీటరుమరణిస్తే వారి గూడాన్ని నాశనం చేయగలరని తలంచి

అతనిని వదిలిపెట్టారు. గూడెం రెండు భాగాలయింది. కొందరు చంపాలని, మరికొందరు విడుదల నివ్వాలనే పోరాటంలో కొండదొర పీటరుపై దయగలిగి పారిపొమ్మన్నాడు. ఒకని ప్రవర్తన దేవునికిష్టమైతే దేవుడే శత్రువులను మిత్రులుగా చేస్తాడు.

చివరకు నా స్వంతయిల్లు చేరి తల్లిచేతి భోజనం తినాలని చాలా ఆశించాడు. చిట్టచివరకు ఆతృతతో నాగాల్యాండ్ కొండలమీదగా కలకత్తా దాటి మద్రాసు రైలు ఎక్కి ఎలమంచిలి చేరుప్రయత్నం చేసాడు. కన్నీరు ప్రవహించసాగింది. అనేక సంవత్సరాలు కష్టాల కడలిలోనుండి దూరతీరాలు దాటి చుక్కాని లేని నావవలె తిరిగి అలసిపోయి ఆ శ్రమలన్నీ మరిచి తల్లి ఒడిలో సేదతీరాలని ఆశించాడు.

తన బలహీనతలు, పాపాలకు కుమిలి ఏడ్చాడు. చివరికెప్పుడో యిల్లు చేరగా తప్పిపోయిన కుమారున్ని చేర్చుకున్న రీతిగా పీటరును కౌగిలిలో చేర్చుకున్నారు. వారి ఆనందానికి అవధులు లేవు. దొరబంగ్లా వద్దనున్న తండ్రికి పీటరు రాకను గూర్చిన వార్తను తెలుసుకొని పరుగున వచ్చి పీటరును ఆలింగనం చేసుకొని ఆనందబాష్పాలు రాల్చాడు. గొప్ప వేడుకగా అంతా సంబర పడ్డారు. ఎన్నో ప్రాంతాలు తిరిగి ఎన్నో భాషలు మాట్లాడగల్గి జ్ఞానవంతుడయినందున ఆనందంతో దేవునికి కృతజ్ఞత వేడుటకు ప్రార్థనలు జరిపారు.

**ఉద్యోగము – వివాహము:–**

పీటరు జన్మము వింతైనది కాటిలో చితిలోనుండి బ్రతికిన తల్లి శారాకు పుట్టిన బిడ్డను దేవుని సేవకు సమర్పించుకున్నారు కాని వారి అన్న తండ్రి సలహామేరకు పూనా దగ్గర చౌవాలాలి మిలట్రీ వెహికల్ రిపేరింగు సెంటరుకు మెకానికల్ వర్క్‌షాప్ ట్రయినింగు తర్వాత పర్మినెంటు ఉద్యోగిగా పనిచేసి పేరుప్రతిష్ఠలు సంపాదించాడు.

యుక్త వయస్సులో నుండగా పీటరునకు తన మేనమామ కుమార్తె దయామణితో వివాహము నిశ్చయం చేసారు. తెరపల్లి వారు ఆర్థికంగా పరమార్థికంగా పేరు ప్రతిష్ఠలు గల ఆదియ్య కొండమ్మ దంపతులకు ఐదుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులలో నాల్గవ కుమార్తె పేరునకు తగినట్లు దయగలది. దేవుని దయ మనుష్యుల దయలో జ్ఞానవంతురాలిగా విద్యాబుద్ధులు కల్గిన ప్రావీణ్యత గలది. ఉత్తమ ఉపాధ్యాయినిగా మంచి పేరుపొందింది.

సామెతలు 19:14 "గృహము వత్తమును, పితరులు యిచ్చిన స్వాస్థ్యము. సుబుద్ధి గల భార్య యెహోవా యొక్క దానము".

మంచి భార్య దొరికిన వారికి మేలు దొరికినట్లు పీటరునకు దయామణి లభించుట దేవుని చిత్తము. ఘనంగా జరిగిన వివాహానంతరము భార్యను వదిలి పీటరు మిలటరీ ఉద్యోగంలో ప్రవేశించవలసి వచ్చింది. యిక యుద్ధం ముగిసి స్వేచ్ఛతో ఆనందించే రోజులు వచ్చాయి.

అగ్రిమెంటు ప్రకారము 1946లో మిలట్రీ ఉద్యోగము విరమించి సివిల్ ఉద్యోగం వెదుకుకొను అవసరత కల్గింది. ఆ తర్వాత భార్య సి.బి.యం స్కూలు విశాఖపట్నంలో ఉద్యోగిగా నుండగా అల్లిపురంలో క్రొత్తగా కాపురము పెట్టారు. పీటరు ఫిట్టరుగా సింధియా కంపెనీలో ఉద్యోగంలో ప్రవేశించారు. ఆనందంగా కొనసాగిన వివాహజీవితంలో చాలాకాలము సంతానం లేనందున ఆలోటుతో దిగులు చెందారు.

కీర్తనలు 127లో వాగ్ధానాలపై ఆధారపడి గర్భఫలము యెహోవా యిచ్చు బహుమానమని కనిపెట్టుట కారంభించారు. విశాఖలోనున్న ఆంధ్రా బాప్టిస్టు చర్చికి క్రమముగా వెళ్ళేవారు. ఆ తర్వాత వారిని దీవించి మరొక సంఘ నిర్మాణానికై ప్రభువు సిద్ధపర్చారు.

కల్వరి బాప్టిస్టు చర్చి అవతరణ:- గతంలో పీటరు గారి కుటుంబము చర్చికి వెళ్ళాలంటే సౌకర్యము లోపము వల్ల వర్షాకాలములో క్లిష్టపరిస్థితిగా నుండేది. ఆదివారం ఆరాధన లేనప్పుడు జీవాహారము నందుకోలేక చాలా దు:ఖపడేవారు. అట్టి పరిస్థితులో పీటరుగారు ఆత్మల భారము గలవారై స్థానిక పెద్దలను సంప్రదించి రెవ. జాన్‌హార్ట్, రెవ. టింపినీ, శ్రీ ఎ.జి. ఇశ్రాయేలు గారు ప్రోత్సహించగా సి.బి.యం స్కూల్లోనే ఆరాధనలను ఆరంభించారు. 3 నెలలో వందమంది సభ్యులు చేర్చబడ్డారు.

**ప్రభువు దర్శనమిచ్చి సేవకై పిలుచుట:-**

ప్రార్థనా పరుడైన పీటరుగారు ఒకరోజు 1948 అర్ధరాత్రి సమయంలో ఏకాంతంగా మేడపై ప్రార్థించు సమయంలో ప్రభువు దర్శించారు. మానవుల రక్షణకొరకై సిలువలో రక్తము కార్చి శ్రమపడుసన్నివేశాన్ని చూచారు. ఆయన

హృదయం పగిలింది. పశ్చాత్తాపంతో ఎలుగెత్తి ప్రార్థించగా యిరుగు పొరుగువారు వచ్చి చేరారు. ఏదైనా గొడవ జరిగిందని భ్రమపడ్డారు. పీటరు గార్కి అన్య భాషలు మాట్లాడే వరాన్ని ప్రభువందించారు. సౌలు పౌలుగా మారినట్లు పీటరు గారు గతంలో హింసించిన దూషకుడను హింసకుడనని క్రీస్తు సిలువ వద్ద ఒప్పుకున్నారు.

ఇక జీవించేది నేను కాదని ఆయనలో ప్రభువే జీవించాలని తలంచారు. మోషే 40 రోజుల ఉపవాస అనుభవం ద్వారా ముఖం ప్రకాశించిన రీతిగా రూపాంతర అనుభవాన్ని పొందారు. ఆ అనుభవాలన్నీ భార్య దయామణితో పంచుకొని దేవున్ని స్తుతించారు. మరుసటి రోజు ఉద్యోగమునకు వెళ్ళుచుండగా గతంలో దర్శనము వెంటాడగా "ప్రభూ, నీ కొరకు సంపూర్ణ సేవార్థం ఉద్యోగము వదలి ఆత్మల భారంతో సేవ చేయుచూ నిన్ను ప్రేమిస్తానని చెప్పుకొనుచూ ప్రార్థించగా ప్రభువు మృధు మధుర స్వరం పీటర్ ఫాలోమీ (Follow me) అని, నన్ను వెంబడించు అని మూడు సార్లు విన్పించింది.

పేరుపెట్టి పిలిచావా ప్రభూ అని పరమానంద భరితుడయ్యాడు. గతొస్త్రంలో బైబీలులో నున్న పేతురును గలలియ సముద్ర తీరాన పేతురూ, నన్ను ప్రేమిస్తున్నావా అని ముమ్మారు ప్రశ్నించినట్లు వెంబడించమని ముమ్మారు తెల్పారు అని పదే పదే తలపోసుకొనుచూ నుండగా తన చెవిలో మారుమ్రోగిన రీతిగా వెంబడించు అనే పదం తనను కలవరపర్చింది. తన జీవనోపాధి ఎట్లు? ఎలా ఆరంభించాలో తెలియలేదు.

అంతోని చర్చిడీకను గారు కన్పించగా వేదాంత విద్య చదువు విధానమేమని ప్రశ్నించారు. ఆ రోజు సెలవు పెట్టి కాకినాడ జగన్నాయక పురంలో సెమినెరీ బోర్డు సంప్రదింపులు జరుగనై యున్నదని తెలుసుకొని త్వరపడ్డారు. ఆ ప్రాంతంలో విశాఖ మెషనెరీగారైన స్వర్ణ దొరగారు పీటరును చూచి పలుకరించారు. సెమినెరీలో చేరాలంటే 8వ తరగతి పాసయి వుండాలి. పీటరు గారు 7వ తరగతి మాత్రమే చదివారు. చాలా కలవరంతో మరలి వచ్చి మిషనెరీ గారిని సంప్రదించాలని బంగ్లాకు వెళ్ళి కనిపెట్టు సమయంలో ఒక కరపత్రం కన్పించింది. (Dont Wait) జాప్యం చేయకు అనే కరపత్ర సారాంశం. ఆశ్చర్య పర్చింది.

దైవ సేవ చేయుటకు విద్యార్హతలు ప్రధానం కాదు. క్రీస్తు విద్యలేని

పామరులైన చేపలు పట్టు వారిని తర్ఫీదుచేసి లోకాన్ని తల్లక్రిందులు చేయు వారిగా మార్చలేదా? అందుకని వెంటనే సేవ ప్రారంభించు. యీ మాటలు ధైర్యము నివ్వగా మిషనెరీ గారిలో చెప్పగా రేపు ప్రార్థించి చెపుతానన్నారు. ఆసక్తి అంతా నీరుగారిపోయింది. అదే రోజుల్లో భక్తసింగ్ గారు ఫాక్స్ ద్వారా సేవలో ఉజ్జీవ సభలు జరుగుచుండగా వారిలో చేరాలనే ప్రేరణ కల్గింది. అదే సమయంలో ఆకస్మిక అనారోగ్యం వల్ల హెర్నియా ఆపరేషన్ కొరకు కె.జి.హెచ్ ఆస్పత్రిలో నుండగా పైకి చూస్తూ ప్రార్థించే అవకాశం కల్గింది. ప్రభువా నేను ఏ సంస్థలో ఎట్లు సేవచేయాలో మీరే తెలుపండి. అయోమయ స్థితిలో కృంగియున్నానని మొఱ్ఱపెట్టాడు. కనీసం ఉద్యోగం చేస్తూ సేవ చేయమని నీ చిత్తమేమో సూటిగా తెలుపండి అని కూడా ప్రార్థించాడు.

ప్రభువు దయామయుడు. ప్రార్థనలకు జవాబిచ్చు కృపగలవాడు. గనుక "వెంటనే నీ దైవ గ్రంధాన్ని తెరిచి సంఖ్యాకాండము 30:2 చదువుకో" అని తెల్పారు. "ఒకడు యెహోవాకు మ్రొక్కుకొనిన యెడల లేక తాను ప్రమాణము చేసిన యెడల అతను తనమాట తప్పక తననోటినుండి వచ్చిన దంతయు నెరవేర్చవలెను" యీ మాటను బట్టి పీటరుగారు తన సేవచేయు నిర్ణయములో వెనుకంజ వేయరాదని నిర్ణయించుకున్నారు.

ఆ తర్వాత ఒకరోజు మేడపైకి వెళ్ళి ప్రార్థించాలనే ప్రేరణ కల్గింది. అతి నీర్సంగానున్నారని భార్య ఆటంక పర్చిననూ వెళ్ళి ప్రార్థించసాగాడు. ఉద్యోగం వదిలి అన్ని అవసరాలకు ప్రభువా నీపై ఆధారపడి జీవించగలనా? అనే సంశయాన్ని తెలియజేయగా వెంటనే మెల్లని స్వరంతో ప్రభువు మాట్లాడారు.

దానియేలు 5:10 చదువు అన్నారు. "పేతురూ, పేతురూ ప్రభువు ప్రేమ మనలను నీతిమంతులుగా భావించును గదా. ప్రేమతో రెండుసార్లు నన్ను పిలిచారని సంతోషించి వెంటనే మోకరించి కృతజ్ఞతతో ప్రార్థించాను.

దానియేలు 5:10 "నీ తలంపులు నిన్ను కలవరపరచనీయకుము. నీ మనస్సు నిబ్బరముగా యుండనిమ్ము" అని వ్రాయబడి ఉంది. వెంటనే సేవ చేయాలనే ఆశతో ఉద్యోగమునకు రాజీనామా ఇచ్చినప్పుడు పెద్ద ఉద్యోగము వదులుకుంటే ఎలా బ్రతుకుతావని దొరగారు బాధపడ్డారు. నా ప్రభువు పిలుపుకు నేను లోబడాలని తెల్పాను.

దారిలో బాప్టిస్టు మిషనెరీ గారైన క్వర్కు దొరగారు ఎదురయ్యారు. పీటరుగారి మొండి విశ్వాసమునకు, దృఢ నిశ్చయతకు ఆశ్చర్యపడి సింధియా బాప్టిస్టు చర్చిలో సేవకునిగా 20రూ జీతములో పనిచేయవచ్చుననియు ఆ స్కూలులో 8వ తరగతి చదివి సెమినెరీలో చేరితే మంచి సేవకునిగా జీవించవచ్చునని మంచి సలహానిచ్చారు. అదే దేవుని సంపూర్ణ చిత్తంగా లోబడి పీటర్, ఫాలోమి అనే మాట తలంచుకున్నారు.

చివరకు 8వ తరగతి పాసైన తర్వాత అనుభవము గల క్వాలిఫైడ్ పాస్టరుగా ఘనమైన సేవను ఆరంభించాలంటే వేదాంత విద్య పూర్తికావాలి. నెల్లూరు జిల్లాలో రామాయి పట్నంలో అమెరికన్ బాప్టిస్టు వారి వేదాంద కళాశాలలో చదివేందుకు కౌన్సిల్ వారు ఆమోదము తెలిపారు. భార్య దయామణి టీచరు ఉద్యోగానికి రాజీనామా చేసింది. యిద్దరూ కలిసి వేదాంత విద్య నిమిత్తము దూరప్రాంతాలకు తరలివెళ్ళారు.

వేదాంత విద్యలో మతము, పాత క్రొత్త నిబంధనలు, సువార్త పత్రికలలో విశేషాలన్నీ నేర్చుకొనేవారు. ఇంగ్లీషు కూడా నేర్పించగా ఆసక్తితో పాటలు, ఆరాధనా క్రమాణ్ని వ్యక్తిగత సువార్త బోధన ఉదయంకాల ఆరాధనలన్నీ ఎంతో శ్రద్ధతో పాటించారు. సెమినెరీ విద్యార్థులంతా ఖర్చులకై అప్పుచేసారని అధికారులు గ్రహించినప్పుడు పీటరు దంపతులకు ఎంతో ఆశ్చర్యం కల్గించిన రీతిగా అప్పుచేసేవారు కారు, అందరికీ అప్పుల పుస్తకంలో పేర్లుంటే వీరికి జీవగ్రంథంలో పేర్లుంటాయని ప్రశంసలందుకున్నారు.

**సంతానము పొందు ధన్యత:-**

పీటరు దంపతులకు 7 సంవత్సరాలు గడిచిననూ బిడ్డలు లేనందున దిగులుతో ప్రార్థించేవారు. తోటివారి బిడ్డలు నాన్నా అని పిలిచినప్పుడు ఒక రోజు ప్రభువా నేనెప్పుడు తండ్రిని కాగలను? నాకు బిడ్డ కల్గితే సేవచేయించగలనని ప్రార్థించాను. ఆ రోజు ప్రార్థనలో ప్రభువు స్వరంతో మాట్లాడి, అబ్రహాము శారాలను మరిచిపోయారా అని విన్పించింది. వెటనే సాష్టాంగ పడి ప్రార్థించి నేను నమ్ముచున్నాను ప్రభువా అని దేవున్ని స్తుతించారు. ఆ తొమ్మిది నెలల తదనంతరము మగ బిడ్డను పొందగా గొప్ప వేడుక జరిపి విందుచేసి దేవునికి కృతజ్ఞతలు తెల్పారు.

రామయ్య పట్నంలో సాలిపేటలో చాలామంది రౌడీలుండేవారు. వారికి సువార్త చెప్పడానికి తెగింపు లేనిసువార్తికులలో ప్రత్యేకంగా పీటరుగారు ధైర్యంగా వెళ్ళేవారు. అక్కడి ప్రజలు హేళన చేస్తూ రాళ్ళు విసిరేవారు. ధైర్యంలో యేసురత్నం అనే తోటి విద్యార్థిని వెంటబెట్టుకొని నాలుగు రోడ్డులు కలిసిన చోట శ్రావ్యంగా గొంతెత్తి పాట పాడారు. ఎందరో చేరి శ్రద్ధగా వినసాగారు. ఒక రౌడీ వెధవ ముందుకు వచ్చి యేసు సముద్రంపై నడుచుట కాదు గాని నిన్ను సముద్రంలో ముంచితే నడుస్తావా అని సవాలు చేయగా, సరే చేస్తానని, క్రీస్తు శక్తిగలవాడని సవాలు చేయగా అందరూ ఆశ్చర్యంతో మెత్తబడ్డారు. స్వేచ్ఛగా సేవ చేసారు.

1953వ సంవత్సరం వేదాంత విద్య ముగించక ముందే అనేక ఆహ్వానాలు అందాయి. స్వంత ప్రాంతంలో సేవ చేయాలని ఆశించారు. ఘనమైన వీడ్కోలు తర్వాత వీరి ప్రాంతం చేరారు. సెమినెరీ చదివే రోజుల్లో పీటరు గార్కి కడుపులో పుండుండుట వల్ల ఆపరేషన్ చేయగా కొన్ని భాగాలు కోసివేయగా జీవితాంతం సగం అన్నపు సంచితో జీవించారు. ఆపరేషన్ చేసిన రోజుల్లో డాక్టర్లు నర్సులు పీటరు గారు మరణించగలడని చెప్పుకొనగా విన్నారు. ఒంగోలు ఎ.బి.యం ఆస్పత్రి పడకపై పేతురుగారు ప్రార్థించారు.

"నీ సేవకు పలిచావు కదా! ప్రభువా చనిపోతానంటున్నారు. నిన్ను చూచి చనిపోతానయ్యా" అన్నారు. వెంటనే ప్రభువు ఒక దర్శనాన్నిచ్చారు. ఒక్కసారిగా గది మిక్కిలి ప్రకాశవంతంగా మారింది. కాళ్ళవైపు టక్ మనే శబ్ధము విన్పించింది. లేచి చూడగా ఒక బంగారు నిచ్చెన కన్పించింది. ధగధగ మెరుస్తున్న నిచ్చెన పై నుండి ఎవరో దిగుచున్న శబ్ధం విన్పించింది.

క్రీస్తు ప్రభువే స్వయంగా కన్పించారు. "పేతురూ, నన్ను నీవు చూచావా అని అడిగారు". చూచాను ప్రభువా అని జవాబివ్వగా "సరే నా గురించి అందరికీ చెప్పు" అన్నారు. ఆయన తర్వాత ప్రసంగాలు చేయునప్పుడు నేను యాకోబు కంటే తక్కువ వాడను కాను అని చెప్పేవారు.

**సేవా వివరాలు:-**

ప్రప్రథమంగా సి.బి.యంలో పనిచేయాలని ఆశించి సబ్బవరం సంఘకాపరిగా పనిచేసారు. పరిసర గ్రామాలలో కూడా సేవచేసారు. ఆ తర్వాత

10 నెలలలో కంచరపాలెంలో పనిచేయుటకు ఆహ్వానం అందుకున్నారు. స్థానిక పోలీసులకు సువార్త నందించి పలుగ్రామాలలో సేవచేసారు.

ఒకపోలీసు ఉద్యోగి భార్య రహస్యముగా ఆరాధనలో ఆత్మీయ మేలు పొందుచూ ఉండేది. భర్తచే దెబ్బలు తినేది. ఒకరోజు తుపాకీతో కాల్చడానికి సిద్ధపడ్డాడు. నన్ను కాల్చు పర్వాలేదు నా ఆత్మ దేవున్ని చేరును అని ధైర్యంగా జవాబిచ్చింది. ఆ క్షణం ఆ పోలీసు చేతులు బలహీనం కాగా కూలిపోయాడు. వెంటనే క్రీస్తు శక్తి ఆవరించింది. మారు మనస్సు పొందాడు. పోలీసు ఆవరణములో ఒక సంఘం నిర్మించారు. సేవలో సహకరించారు. యిట్టి సేవాఫలితాలు అనేకముగా పీటరుగారి పరిచర్యలో నిలిచిపోయాయి. నమ్మకంగా సేవచేసిన గొప్ప క్రీస్తు అనుచరుడు.

గోపాల పట్నం, కొత్త వలసలో బాప్టిస్టు చర్చి స్థాపించి సంఘనిర్మాణానికి ప్రయాసపడ్డారు. వారు నివసించిన అల్లపురంలో కల్వరి బాప్టిస్టు చర్చి వీరి సేవకు సాక్ష్యంగా నేటికి నిలిచియున్నది. చాలా ప్రయాసకోర్చి నిర్మించిన గొప్ప దేవాలయము అని పేరు వచ్చింది.

ఎన్నో గృహదర్శనములను చేస్తూ సంఘ సభ్యులను అభివృద్ధి పర్చారు. 1983వ సంవత్సరంలో సంఘనిర్మాణము తర్వాత 1986లో రిటైర్‌మెంటు తీసుకొనగా క్వర్కు మెమెరియల్ బాప్టిస్టు చర్చివారు ఆనరరీ పాస్టరుగా నుండాలని కోరారు. సేవకు పూనుకున్నారు. కావలి, ఒంగోలు, గుంటూరు ప్రాంతాలలో వందలాది గ్రామాలు దర్శించి వాక్య పరిచర్య చేసారు.

రె.వ బ్లాంచర్డు గారు ప్రోత్సాహంతో చేయగల్గారు. అనేక పదవులను నిర్వహించారు. ఎవాంజలిజం సెక్రటరీ గాను, బోర్డ్ ఆఫ్ మినిస్ట్రీస్ ఛైర్‌మెన్‌గా, క్రిష్టమస్ హెూమ్స్ డైరక్టరుగా, 6 సంవత్సరములు రామచంద్రాపురము హాస్టల్ కన్వీనరుగా, 3 సంవత్సరములు కృష్ణా, గోదావరి నార్తరన్ అసోషియేషన్‌లో అరకు, పాడేరు, చింతపల్లి ప్రాంతాలలో సువార్త జరిపించారు. ప్రభువులో నిద్రించే రోజు వరకు వివిధ రీతులుగా సేవ కోనసాగించారు.

సి.ఎస్.వి. బ్రాంచి సంఘకాపరిగా కూడా పనిచేసారు. శ్రీకాకుళం టౌనులో ఒక సంవత్సరం సేవ చేసారు. పెంతుకొస్తు సంఘం యానాంలో ఒక గృహంలో

ప్రార్థించగా దయ్యం వదిలిపోయింది. అనేక ప్రాంతాలలో వాక్యాన్ని పాటల రూపంగా మార్చి కాళ్ళ గజ్జెల చిందులతో మంచి గొంతుతో పాడి సువార్త బోధించేవారు. వీరి సేవలో అనేకుల బాప్తీస్మం ద్వారా క్రీస్తును స్వీకరించారు. అవిరామంగా సేవచేసి అనేక వివాహాలు జరిపించారు.

ముఖ్య ప్రసంగీలుకులా ఆహ్వానించబడేవారు. అనేక ప్రాంతాలలో సన్మాన సభలు జరిగించి ఘనపర్చారు. గండపెండేరములు గజారోహణ కాకున్ననూ ఉచిత రీతిగా శాలువాలు, సన్మాన సభలు, పూల మాలలతో సన్మాన గీతాలతో గౌరవించారు.

**అంతిమయాత్ర:–**

పీటరు గారి పెద్ద కుమారుడు జాన్ పీటరు గారిలో పట్నాయక్ గారు వేదాంత విద్యాభ్యాస సమయంలో పీటరుగారు వారికి అధ్యాపకునిగా బోధ చేసేవారు. వారి కాపురము ఆ ప్రాంగణంలోనే ఉండేది. ఒకరాత్రి అస్వస్థతకు గురైనారు. విశాఖలో గోల్డెన్ బాబ్జీ పోర్టు ఆస్పత్రిలో చేర్చారు. కడుపులో, పేగులలో అస్వస్థతగా నున్నదని డాక్టర్లు తెలిపారు. ఆ తర్వాత మరొక ఆస్పత్రికి తరలించారు. ఎ.యం.జి. ఆస్పత్రిలో రక్తస్రావము ఆరంభమైంది. కుటుంబ సభ్యులంతా చేరి ప్రార్థించారు. ప్రతి ఒక్కరి తలపై చేతులుంచి దీవించి ప్రార్థించారు. క్రీస్తునందు నిలిచియుండుడి అన్నారు. కుటుంబమంతా స్తుతిగీతాలు పాడుచుండగా 1999 అక్టోబరు 30వ తేదీ సాయంత్రం 4 గం॥ ప్రాంతంలో ప్రశాంతంగా ప్రభుసన్నిధిని చేరారు.

ఆ మరణ సమయంలో దూరప్రాంతంలో నున్న సబ్బవరం బైబిలు కాలేజీ విద్యార్థులలో ఒకరు మోషే అందరితో కలిసి ప్రార్థించు సమయంలో ప్రవచనాత్మకంగా అరే, తాతయ్య చనిపోయారు అని అరిచాడు. అందరూ విశాఖ వెళ్ళాలని నిర్ణయించారు. అప్పటికే భౌతిక దేహాన్ని స్వగృహం తరలించారు. అధిక సంఖ్యలో జనాలు చేరారు. రాజకీయ నాయకుని కన్నా గొప్పవారని స్థానికులు ఆశ్చర్యం కల్గించే రీతిగా అంతిమయాత్ర సాగింది. ప్రభువు సేవ ఘనంగా చేసి ప్రఖ్యాతి గాంచిన దైవజనుడు పీటరుగారు.

కుటుంబ వివరాలు:– పీటరుగారికి నలుగురు బిడ్డలు కల్గారు. వీరి సన్మానాన్ని భార్యకు చెందాలని గౌరవించేవారు. స్వంత ఆస్థి సంపాదన కాక ఆత్మల సంపాదన

పట్ల శ్రద్ధ వహించారు. ఒకే కుమార్తె ఉన్నత పదవి చేపట్టారు. కుమారుడు మాత్యు పీటరు,జాన్‌పీటరు దైవసేవలో నున్నారు. ఉత్తమ తండ్రిగా పిల్లల్ని ప్రయోజకుల్ని చేసారు. ఎందరో దైవజనులకు ఆశ్రయమిచ్చారు. ఆయన ఆస్తిని నమ్ముకోలేదు. సిలువ భరించి మృత్యుంజయుడైన క్రీస్తు కొరకు పాటుపడ్డారు. ఎన్నో సంఘాలు స్థాపించారు. వీరి జీవితం ఎందరో క్రైస్తవులకు ఆదర్శం. ఆయన గొప్ప సంఘ సంస్కర్తగా చరిత్ర గలవారు. గొప్ప ప్రసంగీకుడు. ఆదర్శమూర్తి.

చిరస్మరణీయుడు:-

భక్తుల జీవిత గాధలు నేటి తరానికి గొప్ప స్ఫూర్తినిస్తాయి. క్రీస్తును నమ్మకంగా వెంబడించి అవిరామంగా అకుంఠిత దీక్షతో అచంచల విశ్వాసంలో క్రీస్తు మెల్లని స్వరం ద్వారా ఆయన చిత్తం స్పష్టంగా తెలుసుకొని ఆఖరి క్షణాల వరకు ప్రభువు సేవలో తరించిన గొప్ప దైవజనుని గూర్చి ప్రతి వ్యక్తి తెలుసుకొని వారి సాక్ష్యము ద్వారా స్ఫూర్తిని పొంది ఉత్తమ విశ్వాసులుగా సేవలో కొనసాగాలని నా ఆకాంక్ష. నా వ్యక్తిగత జీవితం వీరి జీవిత గాథ ద్వారా ప్రభావితం చెందిందని సాక్ష్యమివ్వగలను.

“తలుపులు తెరిచి యుండగానే కాలనుపాయముగా నుండగా క్రీస్తుకొరకు సమయము సద్వినియోగించు”.

# సత్యసాధన - అక్షయ నిధిగా జీవితాన్ని సార్ధకము చేసుకొన్నాను

**- రెవ.గొంపాన పీటరు గారి జీవితం**

యిర్మియా 1:4 "గర్భములో నిన్ను రూపింపకమునుపే నిన్ను ఎరిగితిని. జనులకు ప్రవక్తగా నిన్ను నియమించితిని"

నా పరుగు కడముట్టించితిని. నీ కొరకు నీతి కిరీటము ఉంచబడియున్నది అని ధీమాగా జీవితం జీవించి చూపించిన విశ్వాసి పీటరుగారు.

కొంతమంది మనుష్యులు బ్రతికుండి చస్తారు. కొందరు చచ్చి బ్రతుకుతారు. చిరస్మరణీయులై వారి జీవిత విధానము ఎందరికో స్ఫూర్తినిస్తుంది. వారి ఆనవాళ్ళు ముఖ్యము. కెనెడియన్ బాప్టిస్టు మిషనులో గొప్ప సేవచేసిన వ్యక్తిగా వారి సాక్ష్యము చాలా గొప్పదిగా గుర్తించుకొనదగినది.

ఒక పాస్టరుగా క్రమశిక్షకుడుగా ఒక ప్రోత్సాహకునిగా ఒక శ్రమజీవిగా సంఘస్థాపకునిగా కృషి చేసారు. వీరికి సుమధుర కంఠము దేవుడు వరంగా నిచ్చారు. మంచి వాగ్గేయకారులు. వీరి మాటలు ముత్యాల స్వరాలు. చలాకిగా నుండేవారు. వీరి ప్రార్ధనా జీవితం విశిష్టమైనది.

బాల్యము - పరిచయము:- అది 1889వ సంవత్సరము. విశాఖజిల్లా ఎలమంచిలి తాలూకా మాటూరు గ్రామము. పచ్చని పొలాలతో చెరువులతో ప్రకృతి అందాలు నిండినదై కొంగల మాటూరు అని పిలువబడేది.

పొన్నాడ అప్పన్న గారి కుమార్తె పైడమ్మ భర్త కన్నయ్య ఆదర్శ దంపతులుగా గుర్తించబడేవారు. ఆమె గర్భవతియై శిశువునకు జన్మనిచ్చు వేళలో మరణము పాలైంది. ఆమెను శ్మశాన వాటికకు తరలించి కన్నయ్య చితికి నిప్పు అంటించే వేళలో అగ్నిసెగ వేడికి ఒకవింత సంభవించింది. చల్లబడిన పైడమ్మ శరీరం వేడెక్కింది. క్షణంలో కదిలింది. ఆమె సజీవంగా నిలిచి బిడ్డను ప్రసవించింది. ఆ ఊరంతా ఆశ్చర్యపడ్డారు. ఆ రోజుల్లో దైవసేవకు అంకితమైన మిషనెరీలు ఆంధ్ర ప్రాంతాలను దర్శించి గణీయ సేవలు చేసేవారు. మిస్‌ముర్రే, మిస్‌ముక్కీస్ గారు

కూడా ఆఊరు దర్శించి వింతను చూచారు. తెల్లగా దేవదూతలను పోలిన మిషనెరీలను చూడాలని జనాలు చేరారు. క్రీస్తులోకాన్ని ప్రేమించారు. పైడమ్మ కడుపులో బిడ్డను ప్రేమించి జీవమిచ్చారు. చనిపోయిన లాజరును, నాయీను విధవరాలి కుమారుడిని బ్రతికించిన క్రీస్తు మార్గము, సత్యము, జీవమైన నిజదైవము. ఆయనను నమ్మండి అని సువార్త బోధించారు. కన్నయ్య పైడమ్మ క్రీస్తును వెంటనే అంగీకరించి మొదటిగా క్రైస్తవులయ్యారు. వీరి పేర్లు అబ్రహాము శారాగా మార్చారు. వీరికి 12 మంది సంతానము కల్గారు. మిషనెరీలతో కలిసి సేవకు సహకరించేవారు. వీరి ఏడవ సంతానంగా పీటరు గారు జన్మించారు. ఆరోజుల్లో విపరీతమైన కరువు ఆరంభమైంది. యెహోషువా వలె నేనును నా కుటుంబము కూడా దేవున్ని సేవిస్తామని నిర్ణయించుకున్నారు.

**విద్యాభ్యాసము:-**

సామర్లకోట మిషన్ బోర్డింగు స్కూల్లో ఎలిమెంటరీ స్కూలు పూర్తిచేసి ఎలమంచలి స్కూల్లో ఏడవ తరగతి వరకు చదివారు. పాటలు పాడుతూ మురళి కూడా వాయించేవారు. ఏబెల్ గారు వీధి ప్రసంగాలు చేస్తే పీటరుగారు పాటలు పాడేవారు. పీటరుగారు తండ్రి శిక్షనకు లోబడుట కష్టముగా భావించారు. 12 మంది పిల్లలు. సరియైన భోజనము ఉండేది కాదు. యెహోవా నా కాపరి నాకు లేమి లేదనే మాట మరిచిపోయారు. చెడుస్నేహాలు ద్వారా కాలయాపన చేయుట ద్వారా తండ్రి శిక్షించగలడని భయపడి దాక్కొనేవారు. చివరకు యిల్లు వదలి విశాఖలో మామగారైన తెరపల్లి అబ్రహాము గారి యిల్లు చేరగా తిరిగి యింటికి పంపించేశారు. ఎలమంచలి వెళ్లాలని రైలు వెదికే సరికి హౌరామెయిల్ ఎక్కుటవల్ల కలకత్తా చేరారు. చేతిలో డబ్బులేదు. ఆకలితో బాధపడుచూ ఉండగా ఎలమంచలి స్కూలు మాష్టారు కనిపించి భోజనం పెట్టించి ఆకలి తీర్చారు.

ఆ తర్వాత అబద్ధాలు చెప్పుచూ పేరు అప్పారావని చెప్పుకొనుచు, దొరికిన పనులు చేస్తూ ఆకలి తీర్చుకొనేవారు. మెల్లగా అపహాస్యకుల సహవాసం, నాటకాలు వేయుట, జూదం, త్రాగుడు అలవాట్లకు లోనయ్యారు. ఒకసారి జైలు పాలయ్యాడు.

ఒకనాటి తండ్రి యింటిలో ఆనందము మరలా లభించగలదా? అని అలోచించాడు. ఒకని మార్గము వానికి యదార్ధముగా కన్పించును గాని చివరకు మరణమునకు నడిపించును అనేమాట సత్యమని గ్రహించాడు. తప్పిపోయిన గొర్రెకోసం క్రీస్తు వెదకిన ఉపమానము జ్ఞాపకము వచ్చింది.

ఒకరోజు పాస్టరుగారు పీటరును తేరిచూచి, గుర్తుపట్టి ప్రశ్నించాడు. నా పేరు అప్పారావని అబద్ధం చెప్పాడు. పరిస్థితి గ్రహించిన పాస్టరుగారు వెంటనే "మీది యలమంచిలి కదా! మీ తండ్రిగారు గొంపాన అబ్రహాం కదా! అని అడిగారు. మీ అన్నయ్య నేను పాస్టరు కోర్సులో కలిసి చదివాము అని తెల్పారు. ఇక అబద్ధాలు చెప్పలేక తన జీవిత గాధనంతా తెల్పాడు. పాస్టరుగారి నిస్వార్థ సేవా ఫలితంగా పీటరులో చాలా మార్పుకల్గింది. పశ్చాత్తాపంతో కన్నీరుకార్చి పాపాలన్నీ దేవుని ఎదుట ఒప్పుకొని రక్షణానుభవం పొందాడు. మంచి విశ్వాసిగా పాస్టరుగార్కి అనుచరుడుగా మారాడు.తన పేరు పీటరు అనియు క్రైస్తవుడనని పూర్తిగా మర్చిపోయాడు.

బర్మా ప్రయాణము:– సర్దాగా తిరుగుట కలవాటయినందున బర్మా ముఖ్యపట్టణము రంగూన్ చేరాడు. బర్మా ప్రజలు చాలా చురుకైనవారు. సమయము వృధాగా పోనీయరు. టెలిఫోన్ డిపార్టుమెంటులో కొంతకాలము పనిచేసి తర్వాత హొటలు పనిలో కుదిరాడు. 1939 సంవత్సరం నాటికి రబ్బరు తోటలో పనిచేసాడు. చాలామంది పనివారు తెలుగు వారుండేవారు. రంగూన్‌లో మంచి క్రైస్తవ దేవాలయము ఉండేది. ఇమ్మానుయేలు బాప్టిస్టు చర్చిలో చాలామంది ఆరాధనలో పాల్గొనేవారు. ఆ సంఘకాపరి పేరు తాటికొండ బోసెఫ్‌గారు. సద్బోధన, సత్ప్రవర్తన, సత్‌శీలత గలవారు. ఒకసారి పీటరు ఆలయానికి వెళ్ళి గత జీవితాన్ని జ్ఞాపకము చేసుకున్నారు. గతంలో ఏబెల్‌గారితో వీధి ప్రసంగాల్లో పాటలు పాడుట, సండేస్కూలులో చురుకుగా పాల్గొనుట జ్ఞాపకం వచ్చాయి.

◆◆◆

# 10. ఆపత్కాలములో నమ్మదగిన సహాయకుడు క్రీస్తే

– డానియేల్

**కీర్తనలు 91:2 "ఆయనే నా ఆశ్రయము, నా కోట, నేను నమ్ముకొను నా దేవుడు".**

డానియేల్ గారు 60 సంవత్సరముల వయస్సు గలవారు. పుస్తక రచయిత అయిన అనేక అంశాలపై రచనలు చేసారు. క్రొత్త నవలలు వ్రాసే పనిలో ఉ న్నారు. గతంలో విద్యాభ్యాస సమయంలో **Tunis** ట్యూనిస్ అనే ఉత్తర ఆఫ్రికా ప్రాంతం వెళ్ళవలసి వచ్చింది. అది సాహసోపేతమైన ప్రయాణం. డేవిడ్ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఐరోపా వెళ్ళాలని తన విద్యాభ్యాసం ముందు సర్దాగా వెళ్ళమని తెల్పారు. అయినా ఒంటరిగా అన్యప్రాంతంలో ఎలా బ్రతుకుతాడో అనే ఆందోళనతోనే ఉండేవారు. అతని వయస్సు కేవలం 20 సంవత్సరములు మాత్రమే కాని క్రొత్త అనుభవాలు ధైర్యం కల్గిస్తాయని ఆశించాడు. అతను మొదటిగా అమెరికాలో న్యూయార్క్ చేరాడు. ప్యారిస్ వెళ్ళాలి, ఆఫ్రికా వెళ్ళాలి. భాషరాని ప్రాంతం కదా! తెలిసినవారెవరూ లేరనే బెంగ గుండెల్లో సుడులు తిరుగుతూనే ఉంది.

అంతలో ఒక వ్యాన్ అతని ముందుగా ఆగింది. బాబూ, నీ వెక్కడికి వెళ్ళాలి? అని విమానాశ్రయంలో విశ్రాంతిగా నుండగా ప్రశ్నించారు. రాత్రికి నేను ప్యారిస్ వెళ్ళాలి. ఈలోగా ఈ ప్రాంతం చూడాలని ఆశిస్తున్నానన్నాడు. వెంటనే అతని వాహనంలో తీసుకొని వెళ్ళి తెలియని ద్వీపప్రాంతంలో వదిలేసాడు. ఏమిటిలా చేసావని అడుగగా నేను యిలాగే చేస్తానన్నాడు.

బాబూ, నీవు ఈ కార్ దిగాలి అన్నాడు. ఏమీతోచని అయోమయంతో తికమకపడ్డాడు. చివరికి రోడ్డును చేరి ఎవరైన సహాయపడగలరేమోనని కనిపెట్టసాగాడు. ఎన్నోవందల కార్లు దాటిపోయాయి. ఎవ్వరూ ఆపకపోతే ఎలా అని చింతించసాగాడు. మౌనంగా మనస్సులో దేవున్ని ప్రార్థించాడు. ప్రభువా, ఏదో రీతిగా నేను రాత్రికి ప్యారిస్ వెళ్ళేమార్గం సిద్ధపర్చండని వేడుకున్నాడు. అనుక్షణం ప్రార్థన లాలకించే ప్రభువు వెంటనే తన దూతలకాజ్ఞాపించి రక్షించు రీతిగా మరొక కారులో డ్రైవరు ఆప్యాయంగా డానియేలును పిలిచాడు. ఏ ప్రాంతంనుండి

వచ్చారండీ అని డానియేలును ప్రశ్నించగా ఆఫ్రికానుండని తెల్పాడు. ట్యూనిషియా ప్రాంతం వాడని తెలిసి ఆశ్చర్యపడ్డాడు. తాను వెళ్ళవలసిన ప్రాంతమదే.

తనను నమ్మిన వారికి సంకల్పముతో పిలిచిన వారికి సమస్తము సమకూడి జరుగుతాయనే సత్యం గ్రహించి మనస్సులో దేవుని స్తుతించాడు. కారులోని వ్యక్తి డ్రైవరు కాదుగాని ప్రముఖ డాక్టరనియు, గతంలో ప్యారిస్‌లో పనిచేసి సరిగ్గా ఒకనెల క్రితమే న్యూయార్కులో మన్‌హాటన్‌లో డాక్టరుగా పనిచేస్తున్నానని తెల్పాడు. నమ్మలేని సత్యాలను గ్రహించి దేవుడే డాక్టరు గార్ని తన ప్రయాణంలో మెళుకువలన్నీ తెలుసుకోవాలని ప్రత్యేక ప్రణాళిక కల్గియున్నాడని నమ్మాడు. అయ్యా, మీరు నాకోసం సిద్ధపర్చిన ప్రత్యేక వ్యక్తి అని నమ్ముతున్నాను. రెండు ప్రాంతాలను గూర్చి వివరాలన్నీ తెలుసుకొని ఆ ప్రాంతంలో కలుసుకొని సహాయం చేయు స్నేహితులను పరిచయం చేస్తానని డాక్టరు అభయమిచ్చారు.

**Kevin Donka** కెవిన్ డొంకా వేటి వయస్సు 50 సంవత్సరాలు. **(Illinouse)** ఇల్లినోయిస్‌లో నివసిస్తూ కుటుంబము, ఆరోగ్యము, జీవిత పురోభివృద్ధికై కృషి చేస్తున్నారు. కొన్నిసార్లు సెలవుదినాలు ఆహ్లాదంతో పాటు విషాదం కల్గిస్తాయి. హృదయములో సంతోషంగా ఆనందించే సమయాలకు ఏ కాలము పరిమితము కాదు. జీవితంలో రహస్యానుభవాలు దాచగల్గుటకు స్పందించే హృదయం చాలు. ప్రతి వ్యక్తిలో దాగిన జ్ఞానావగాహాలు, అత్యంత ఆహ్లాదంగా గడిపిన మధుర క్షణాలు, చక్కని పాట, ఆట, నృత్యాలు కుటుంబంతో కలిసి గడిపిన క్షణాలు మరపురానివి.

కెవిన్ జీవితంలో ఒక క్రిస్మస్ నాటి చేదు జ్ఞాపకాలు మర్చిపోలేదు. ఎందువల్లననగా అతని తండ్రి తోబుట్టువులు చేయని నేరాన్ని ఆపాదించి మాట్లాడడం మానసికంగాను శారీరకంగాను బాధించింది. ఒంటరివాడైన కెవిన్ బావగారితో వ్యాపారాల ఒప్పందంతో బాధకల్గింది. ఎవరూ తన గోడు విన్పించుకోలేక పోతున్నారు. తన కుటుంబాన్ని తండ్రి యింటికి తీసుకొని వెళ్ళే ప్రయత్నం మానుకొన్నాడు.

కెవిన్ పిల్లలకు పెద్దవారి గొడవలేమీ తెలియదు. సంతోషకరమైన సమయము బాధతో నిండిపోవునని బాధ ఒకప్రక్క బాధకల్గించుటతో పాటు, యీ

మనస్సు ఆయాసాలన్నీ ఏరీతిగా రూపుమాపాలో ఆలోచించసాగాడు. **Power of Prayer & Power of for given** గూర్చి ధ్యానించసాగాడు. ఏ పరిస్థితి స్వంతానికి తీసుకొని బాధపడరాదని చదివిన పుస్తకం నేర్పింది. కెవిన్ తన ఉద్యోగంలో ఎందరికో నలిగిన కృంగిన వారిని దృఢపర్చగల్గినను తన స్వంత విషయంలో చేతకాని వాడయ్యాడు.

సరిగ్గా క్రిస్మస్ ముందుగా వచ్చిన శనివారం రోజు కుటుంబమంతా కలిసి మంచి పార్టీలో సర్దాగా నున్న సమయంలో, మనమంతా తాతగారింటికి వెళ్ళడంలేదని చెప్పి పిల్లలను నిరుత్సాహపర్చుట ఎలా అని ఆలోచించాడు. అంతలో 6 సంవత్సరాల కుమార్తె మరియ, డాడీ వచ్చిచూడండి అని ఖంగారుగా అరిచింది. నేను క్రిస్మస్ కొరకు సిద్ధపరుచుకున్న పాట ఎలా పాడానో చూడండని అడిగింది. ఆమె ఆనందంతో ఏకీభవిస్తూ కెవిన్ నవ్వుతూ సరేనమ్మా అన్నాడు. ఆ పాటలో ఒక వచనం కెవిన్‌ను ఆకర్శించింది.

"**My loneli ness is killing me** " నా ఒంటరితనము నన్ను బాధిస్తుంది.

మరియ పాటలో **loneli men** బదులుగా **Onely ness** అని పాడింది. అమ్మా, నీవు తప్పుగా పాడావు అనగానే యిదే నా కిష్టమైన పద్ధతి అని జవాబిచ్చింది. **"Your Only ness is killing you Dadi"** డాడీ, నీ ఒంటరి తనము నిన్ను బాధిస్తుందండీ అన్న మరియ మాటలు నన్ను ఆలోచింప జేసాయి. ఆ రాత్రి భార్యతో జరిగిన సంఘటన తెల్పాడు. నిద్రరాని వేళ దేవునితో సంభాషణ అనే పుస్తకంలో కూడా నే నెవర్ని? ప్రేమ వ్యక్తులలో ఎట్టి ప్రభావం చూపగలదు? యీ పుస్తకంలో క్షమ, ప్రేమ గూర్చి స్పష్టంగా వ్రాయబడిన అంశాలలో ఒంటరితనాన్ని ప్రేమ కనపర్చుటలో తొలగించ వచ్చుననే నిర్ణయం కెవిన్ మనస్సులో కల్గింది. ఆ తర్వాత రోజు కెవిన్ తన తండ్రితో మాట్లాడి క్రిస్మస్ వేడుకకు కుటుంబంతో వస్తున్నానని తెల్పాడు.

"డాడీ, నీ మనస్సులో నాపై కోపం తీసివేసుకో. క్షమ, ప్రేమ కావాలి. ఆనందంగా గడుపుదాము సరేనా" అని తెల్పాడు. ఎంతో సంతోషకరమైన అనుభవం సరే బాబూ అన్నాడు. కెవిన్ ఒంటరి తనము బాధించడం పూర్తయింది.

పసిపిల్లల నోటినుండి విజ్ఞానం వెలువడి బోధ తెల్పుతుందని గ్రహించాడు. చిన్న సంఘటనలు గొప్ప మార్పును తేగలవు. యీ అనుభవాలలో లోతైన సత్యాలు, ఉన్నతమైన వాస్తవ మార్పులు కల్గుట సహజము.

ఒకసారి ఒకపాప రంగుతో పటము గీస్తుండగా "పాప ఏమీ చిత్రిస్తున్నావు? అని ప్రశ్నించగా, దేవుని బొమ్మ గీస్తున్నానని తెల్పింది. దేవుడెలా వుంటాడో ఎవరికీ తెలియదు నీ కెలా తెలుసు? అని అడుగగా నన్ను ఈ పటాన్ని పూర్తి చేయనీయమ్మా అంది. పసి పిల్లలలో దృఢవిశ్వాసం గొప్పది.

మరొక సందర్భంలో పసిపిల్లలు నేర్పిన పాఠాలు చాలా విలువైనవని గ్రహించగలము. ఒకసారి మార్గరేటు ఒక పాప పొరపాటు చేస్తే గద్దించింది. ఆ పాప బిగ్గరగా ఏడ్చుట కారంభించింది. పాపా ఏడ్పు ఆపివేసేయి. నేను నిన్ను క్షమించానులె. ఊరుకో అంది. ఆ పాప తల్లి కళ్ళల్లోకి సూటిగా చూస్తూ "నీ మాటలు క్షమించానని చెప్తున్నాయి గాని, నీ కళ్ళు మాత్రం క్షమించలేదని గ్రహించాను." అన్నది యీ చిన్న తేడాను పెద్దవారు గ్రహించలేక పోయినా చిన్న బిడ్డలు చూడగలరు, అంతేకాదు స్పష్టంగా చెప్పగలరు. నేడు మార్గరేట్ గారు వారి సాక్ష్యములో, ప్రసంగములో యీ సంఘటన వివరిస్తూనే ఉంటారు. జీవితంలో ప్రేమ, దేవుని సన్నిధి నిజ జీవితంలో ఎంతో ప్రత్యేక స్థానము కల్గియుంటాయో పసిపిల్లల పలుకులలో చూడగలము.

◆◆◆

# 11. యేసు నామంలో అద్భుత స్వస్థత సాధ్యమే

– ఫ్రెడ్అనీ

**మత్తయి 6:10 “నీ నామము పరిశుద్ధ పరచబడును గాక”.**

**Fred** అనే వృద్ధులు 74 సం॥ముల వయస్సులో అమెరికా ఓహాయి (**Ohio**) లో నివసిస్తున్నారు. అనేక వివేకాల్ని కల్గించే అంశాలను ముద్రించే పత్రిక నడుపుతున్నారు. ఎందరో జీవితాలను ప్రభావితం చేస్తూ ఆధ్యాత్మిక సత్యాలను బోధిస్తూనే ఉన్నారు. ఆయన స్వీయానుభవం వివరణ నా జీవితంలో ఎన్నో అనుభవాలలో క్రీస్తుపట్ల సరియైన విశ్వాసం లేకుండా డబ్బు పరపతితో గడిపిన సంవత్సరంలో చాలాసార్లు గుండె జబ్బుతో బాధపడేవాడ్ని. ఒకరోజు మరణావస్తలో జారెడు కుర్చీలో నుండి డాక్టరు చెప్పిన మాటల్ని మననం చేసుకుంటున్నాను. మరణానికి అతి సమీపంగా ఉన్నావన్న డాక్టర్ల మాటలు నిజమే. నేను విడాకులిచ్చిన నా భార్యా బిడ్డలకు డాక్టరుగారు నేనిక మరణించే స్థితిలో నున్నానని, ఒకసారి వచ్చి పలుకరించితే మంచిదని సలహానిచ్చారు. వారంతా వచ్చిచూచి పలుకరించారే గాని నిలిచి సేవలు చేయదలంచలేదు. మారుటి కుమారుని పట్ల చాలా క్రూరంగా ప్రవర్తించేవాడిని. 1975వ సంవత్సరంలో కేవలము 38సం॥ల వయస్సులో గుండెజబ్బు ప్రప్రధమంగా సంభవించింది. నా తల్లిదండ్రులిద్దరూ గుండె జబ్బుతోనే మరణించారు. అక్క కూడా డయాబిటీస్ వ్యాధితో కృంగి కృషించి మరణించింది. ఆమె వయస్సు సరిగ్గా 44సం॥లు మాత్రమే. గత 6 సంవత్సరాలలో రెండుసార్లు బైపాస్ సర్జరీ జరిగింది. పనిపాట లేక ఆర్థికంగా నలిగిపోయాను. నా దగ్గర నా భార్య ఆనీ ఉండి సేవలు చేస్తూనే ఉంది. నా నీర్సపరిస్థితిలో టివి శబ్దం చాలా చిరాకు కల్గించగా “ఆపండి, ఆ శబ్ధం వినలేను అని గట్టిగా అరిచాను” పరిస్థితి గ్రహించి టివి తగ్గించింది. ఎందుకో దేవుడిని తలంచాలనిపించి ఓ దేవా, నేనీ స్థితిలో యీ రీతిగా కుర్చీకి, మంచానికి పరిమితమై కూర్చోలేక పోతున్నాను అని వాపోయాను. కాస్త ప్రక్కకు తిరిగి కూర్చోవాలంటే విపరీతమైన నొప్పి ఆరంభమైంది.

నా రక్తంలో ఆక్సిజన్ లేనందున అవయావాలన్నీ నీర్సంగా మారాయి. అతని ఉనికి చిన్న గదికి పరిమితమయింది. బయట తిరుగలేడు. ఎవరినీ దర్శించలేను. చిన్నకిటికీ గుండా బయట ప్రపంచం చూచి దు:ఖ పడసాగాను.

మెల్లగా అతి కష్టంగా లేచి బాత్‌రూమ్‌కి వెళ్ళడం క్లిష్టంగా తోచేది. టివి చూడడం విసుగ్గా ఉండటం వల్ల నవలను చదువుటలో ఆసక్తి కనపర్చేవాడిని. రాసన్న (**Roseanna**) నా రెండవ భార్య క్రీస్తును నమ్మిన విశ్వాసి గనుక ఆత్మీయ పాఠాలు బోధించే ప్రయత్నం చేసేది. నేను మరణ పడకపై నున్నాను. గతంలో క్రీస్తును ప్రేమించలేదు. యిప్పుడు క్షణాల్లో మారుమనస్సు పొందే అవకాశం లేదు. బాల్యంలో స్నేహితులతో చర్చికి అప్పుడప్పుడు వెళ్ళేవాడిని. మా యింట్లో ఎవరికీ చర్చికి వెళు ళ్ళట అలవాటు లేనందున క్రీస్తును గూర్చి నా కేమీ తెలుసుకొనే అవకాశం కలుగలేదు. అప్పుడప్పుడూ త్రాగేవాడిని.

నా భార్య భక్తితో క్రీస్తును ప్రార్థించుట గమనించేవాడిని. ఆ రోజు ఆధ్యాత్మికంగా మేల్కొల్పే ఉజ్జీవ సభలకు వెళ్ళడానికి నా భార్య నా అనుమతి కోరింది. అనీ, నేను ఒంటరిగా ఉండలేను. ఏదైనా మత్తుపానీయం అందించు అని అడిగాను. నీకు త్రాగుడు మంచిది కాదండి అన్నది. అప్పటికే బయట తుఫాను రాగల వాతావరణంలో అనీ బయటకు వెళ్ళకుండా నిర్బందించసాగాను. ఆమె సరేనని కోటువిప్పి టివి చూడాలని రిమోటు పట్టుకొన్నది. నేను బాధలో టివి చూడకుండా కళ్ళు మూసుకున్నాను. ఆ క్షణంలో యాధృచ్ఛికంగా గొప్ప వెలుగుతో నిండిన బంతి టివి స్క్రీన్‌పై భాగంలో కదలాడింది.

అది ఎంతో కాంతితో అతి తేజోవంతంగా ప్రకాశించుచూ నా కళ్ళు మిరుమిట్లు కొల్పాయి. నా కళ్ళు మరింత మూసుకొని పోయి ఉండగా ఆత్మీయ నేత్రాలతో చూడగల్గానని తర్వాత గ్రహించాను. నా భార్య ఆనీ విజ్ఞాపన, ప్రార్థన ఫలితంగా యీ దర్శనం నాకు లభించిందని ఆ తర్వాత గ్రహించగల్గాను. ఆ బంతి కేంద్రభాగము నారింజరంగులో నుండగా దాని చుట్టూ వలయాకృతిలో తెల్లని కాంతి ప్రకాశించింది. కాస్త తోకచుక్క వంటి కాంతికూడా కన్పించింది. ఆ క్షణం తేరి చూడడం తప్ప ఏమీ చేయలేకపోయాను. ఆ క్షణము ఆ బంతి ఒక్కసారిగా చిట్లిపోయింది. విచ్ఛిన్నమయింది. శబ్దం ఏమాత్రం రాలేదు. ఆ పగిలిన బంతినుండి చిన్న చిన్న కాంతికణాలు గదినిండా నిండిపోగా, ఒకచిన్న కణం నా కళ్ళను క్షణంలో తాకింది. వెంటనే నా రొమ్మును తాకిన ఆ కాంతి కిరణముతో నిండిన చిన్న ముక్క తాకిన వెంటనే విస్ఫోటక శక్తి నాలో ఉద్భవించి నాలో గొప్ప శక్తి ఆరంభం కాసాగింది.

నా శరీరం క్షణంలో జీవితంలో వెచ్చని ఉనికితో ఉత్తేజాన్ని పుంచుకున్నది. వెంటనే నా భార్యను ప్రశ్నించాను "ఆనీ నీవు బంతి కాంతివంతంగా ప్రకాశించి పగిలిన ముక్కలు గదంతా విరజమ్మిట చూడగల్గావా? మనం బ్రతికి ఉన్నామా మరణించామా అని చర్చించుకున్నాము. యిద్దరం కలిసి గదంతా కలియచూచాము కుర్చీలు ఖాళీగా ఉన్నాయి. అంటే మేము లేచినడుస్తున్నామని గ్రహించాము. ఆ క్షణంలో నేను లేచినడవ గల్గానని నేనే గ్రహించుకోలేని స్థితిలో గబగబా మెట్లుదిగి వీధిలోనికి ప్రవేశించ గల్గాను. నాకు చల్లనిగాని, ఆకుల సవ్వడి స్పష్టంగా తెలుస్తుంది. ఆ ప్రాంతంలో వీధిలో యిద్దరు నిలిచి మాట్లాడుకొనుట చూచి వారిని చేరాను.

తుఫాను ఆరంభమయిందా? ముగిసిందా? అని ప్రశ్నించాను. ఏదో శక్తి ఆమూలనుండి తాకిందని మేము నివసిస్తున్న కిటికి చూపిన వ్యక్తులను ఆశ్చర్యంగా చూచి తిరిగి మెట్లు ఎక్కి ఆనీని చేరాను. వెంటనే ఆశ్చర్యంగా చూస్తున్న నా భార్య అనీ "ఫ్రెడ్ నీవు ఏం చేస్తున్నావో ఏమి చేయగల్గుచున్నావో గమనించావా? మంచం పై నుండి బాధలో ప్రక్కకు కూడా తిరగలేని నీవు ఎంచక్కా నడిచేస్తూ మెట్లు ఎక్కి దిగి వీధిని చేరి తిరిగి వచ్చావు తెలుసా? అని ఆశ్చర్యం ఆనందంతో తెల్పింది. అప్పటికి గానీ, నా స్థితి తెలుసుకోలేకపోయాను. నా శరీరంలో నొప్పి, బాధ, నీర్సం అంతా ఎగిరిపోయింది.

నా డాక్టరు దగ్గరకు వెళ్ళి పరీక్షించుకోగా నా శరీరంలో ఏ వ్యాధి లక్షణాలు గానీ, బాధగానీ లేదని తెల్పి చాలా ఆశ్చర్య పడ్డాడు. యేసునామంలో అద్భుతాలు జరుగుట పరిపాటి గనుక ఆ వెలుగుశక్తి నన్ను స్వస్థపర్చిందని వారంతా గ్రహించారు. నా జీవితం శక్తితో నిండి సామాన్య ఆరోగ్యంతో నా పనులను కొనసాగించుకో సాగాను. నాలో కోపం చిరాకు పూర్తిగా సమసిపోయాయి. యితరులను నొప్పించే మాటల్ని చాలించాను. నా భార్య విశ్వాస జీవితాన్ని అంగీకరిస్తూ ఆమె నాతో తెల్పిన ఆత్మీయ సత్యాలు వినుటకు బైబీలును పఠించి ప్రార్థించుట కారంభించాను.

నా స్వస్థతను గూర్చి సాక్ష్యమిస్తూ కొన్ని పుస్తకాలు ప్రచురించుట కారంభించి అనేక ఆత్మీయ సత్యాలు నిండిన సందేశాలను ప్రచురించి క్రీస్తుకు గొప్ప సాక్షిగా జీవిస్తున్నాను. హల్లెలూయ. మన స్నేహితునిగా దేవునితో స్నేహం చేయుటలో మెళకువలు ఏడు మెట్లుగా నేర్చుకొనగలము. అవి

1. **Know God** – దేవున్ని తెలుసుకోవాలి
2. **Trust God** – దేవున్ని నమ్మాలి
3. **Love God** – దేవున్ని ప్రేమించాలి
4. **Embrace God** – దేవున్ని ఆలింగనము చేసుకోవాలి
5. **Use God** – దేవున్ని ఉపయోగించుకోవాలి
6. **Help God** – దేవునికి సహాయం చెయ్యాలి
7. **Thank God** – దేవునికి కృతజ్ఞత తెల్పాలి

అవగాహన, నిజాయితి, బాధ్యత యివన్నీ అవలంభించాలి. మన యెదురుగానున్న వ్యక్తులు సహాయ పడేవారిని నమ్మలేకపోతే కనబడని దేవున్ని ఎలా నమ్మగలము? మనము నమ్మిన స్నేహితుని నుండి దేవుడు సర్వదా మన హృదయంలో గుసగుసలు చెప్పినట్లు సలహాలనిస్తూ కీడునుండి అవమానాల నుండి తప్పించి సంరక్షిస్తారు.

నేడు అద్భుతాలు నిజ జీవితంలో ప్రతిదినము ఎదుర్కొంటూనే ఉంటాము. గమనించలేము. అకస్మాత్తుగా సంభవించే వెలుగు దర్శనము లేదా శీతాకోక చిలుక దర్శనము వంటివే అని గ్రహించి దైవసన్నిధి అనుభవించాలి. చాలాసార్లు ఉపేక్షించి మర్చిపోతాము. ఫ్రెడ్ అనీ మాత్రం దైవసన్నిధి వల్ల మాత్రమే అద్భుతాలు సాధ్యమని నమ్మారు. ఈ అద్భుతాలు మానవ జీవితంలో చాలా అవసరమే. చాలామంది సిగరెట్లు త్రాగుతారు. కేన్సరు ఎందుకు వచ్చిందో గ్రహించలేరు. మాంసం బాగా తింటూనే ఉంటారు. రక్తనాళాలు మూసుకుపోతే ఆశ్చర్యపడతారు. జీవితమంతా కోపం, పగతో జీవిస్తారు. గుండెజబ్బు వస్తే ఎందుకని? అంటారు. ఎన్నో గొడవలు ఒత్తిళ్ళకు లోనై పక్షవాతం ఎదుర్కొని బాధలోనే ప్రశ్నించగలరు. కొందరు మరణించే వరకూ దిగులు చింతలతో నలిగిపోతూనే వుంటారు.

అసాధ్యాలన్నీ దేవుని దృష్టిలో చాలా సుళువుగా సాధ్యము కాగలవు. కొన్ని అద్భుతాలు పెద్దవి కొన్ని చిన్నవి వుంటాయి. ఆశ్చర్య రీతిగానే జరుగుతాయి. ఆలస్యంగా జరుగుతాయి. కొన్ని సులభంగా వివరించవచ్చు. అన్ని అద్భుతాలు స్వస్థతకానవసరం లేదు. మరణించుట కూడా అద్భుతం కాగలదు. దానియేలు అనుబంధంలో అపరిచితుని సహాయం అద్భుతమే. ప్రభూ, ఉత్తమమైన అద్భుతాన్ని ప్రతివారికి అందించండి. నీ చిత్తంలో చేయగలవు. ఆమెన్. ప్రతివ్యక్తి అద్భుతంగా

కాంతివంతమైన వింత దర్శనాలు పొందాలని కాదు. మెల్లని స్వరంతో మాట్లాడగా అద్భుతం ఎదుర్కొనవచ్చును. ఒక విశ్వాస సహితమైన నీతిమంతుని ప్రార్థన దీవెన లభించగలదని నమ్మాలి.

ప్యారిస్, ఆఫ్రికాలో దర్శించే గొప్పస్థలాలు ప్రముఖ వ్యక్తుల పరిచయాలన్నీ దానియేలుకు చాలా ఆనందం కల్గించాయి. చివరకు ప్యారిస్ చేరి డాక్టరుగారు చెప్పిన స్నేహితులను కలుసుకొని సంతోషంగా గడిపి చివరకు ఆఫ్రికాలో విద్యాభ్యాసంలో మంచిగా రాణించాడు.

ఒక్కసారిగా యీ అనుభవాలను బట్టి ఊహించిన దానికంటే ఎంతో ఆధ్యాత్మికతను, వివేకాన్ని, జ్ఞానాన్ని డాక్టరుగారి పరిచయం ద్వారా పొందగల్గినందుకు మనస్ఫూరా దేవుని స్తుతించాడు. కొన్ని సంఘటనల్ని గమనించిన రీతిలో కొనసాగిపోతాయి. గాని ప్రతి అనుభవంలో దేవుని అద్భుత హస్తముందని గుర్తించి దేవుని స్తుతించుట మన కర్తవ్యము. ప్రతి సంఘటనకు ప్రత్యేకత, అర్థముంటుంది. గమనించుకొని జీవించాలి అదే ఉత్తమ జీవితాదర్శనము.

దానియేలు ఎన్నో ఉత్తరాలు కృతజ్ఞత తెల్పుచూ వ్రాసినను జవాబురాలేదు. తన జీవితంలో ఎన్నడూ డాక్టరును చూడలేదు. ఆ ఒక్కరోజులో కొన్ని గంటలు కలిసి గడిపిన క్షణాలు తన జీవితమంతా వెంటాడి ఎంతో వివేకాన్ని ఆధ్యాత్మిక మేల్కొల్పు కల్గించగా దేవుని స్తుతించి అనేకులకు సాక్ష్యమిచ్చాడు.

జీవితం కొనసాగుచుండగా ఆ జీవితమే విలువైన పాఠాలు బోధిస్తుందని వెర్నర్ తెల్పారు. (**Werner**) 5 పదాలున్న ఈ జీవిత సత్యమునెన్నడూ మరువరాదు. **God is on our Side** దేవుడు మన పక్షంగా ఉన్నారు. జీవిత గమనంలో అవగాహన కావాలి. అదే మెళుకువ కల్గి జీవించుటకు తాళం చెవిగా నుండగా అది సృజనాత్మక శక్తికి పునాదిగా నిలుస్తుంది. అద్భుత సాక్ష్యాలు వినేకొలది విశ్వాసం అభివృద్ధి కాగలదు. అవి మన జీవితంలో అద్భుతాలకు దోహదము కాగలవు.

ఒకే పాటను విన్న యిద్దరి శ్రోతల భావాలు విభిన్నంగా ఉండవచ్చు. ఏ ఒక్కరూ నీకు పరిచయం కాగల్గుట యాదృచ్ఛికంగా సంభవించదు గానీ, త్వరితగతిన జరిగిపోయిందనలేము. జీవితం ఒక చాన్స్‌గా జరిగేది కాదు. ఎన్నో అనుభవాల సంపుటి. నీ ఉద్దేశాలు సఫలమగుటకే నీకీ అనుభవాలను దేవుడందిస్తున్నారు.

◆◆◆

# 13. క్రీస్తు సజీవుడని నమ్మాను

**– గారీ వింటర్**

**యిర్మీయా 33:3 "నాకు మొఱ్ఱపెట్టుము నేను మీకుత్తరమిచ్చెదను".**

నాపేరు గారీవింటర్. ప్రత్యేక తెగకు చెందినవాడుగా ఆర్ట్ స్టోరులో పనిచేస్తున్నాను. గతవారం నేను షాపులో పనిచేసేవేళలో నా ముందున్న వ్యక్తిని వదిలిపెట్టి ఒంటరిగా వెళ్ళు అనే సందేశము అందుకున్నాను. ఆశ్చర్యపడుతూ ఆ వ్యక్తికి క్షమాపణ చెప్పి ఆదిదేవుని సందేశమయి వుంటుందని నమ్మి ప్రత్యేక స్టోరుగదికి ఏకాంతంగా చేరాను. నా తలలోనుండి వచ్చినట్లుగా స్వరం వినబడింది. "పెన్ పేపరుతో సిద్ధంగా ఉండు" అనే ఆదేశాన్ని అంగీకరించాను. ఆ స్వరం ఆజ్ఞాపించిన, ఆయన వ్రాసిన విషయాలేమీ అర్థం కాలేదుగానీ, ఏదో ఒక అర్థము దాగి వుంటుంది. మరియు అతిప్రాముఖ్యమైన సందేశము కాగలదని స్పష్టంగా నమ్మాను.

అదే స్వరం మరలా చెప్పిన దేమనగా, నీవు యీ సందేశాన్ని వ్రాసింది ఎవరికొరకని నేను నిశ్చయించానో నీకు అతను పరిచమం కాగలడు. అతనిని చూడగానే నేను చెప్పి వ్రాయించిన విషయాలు అతని కోసమేనని స్పష్టంగా తెలిసికోగలవు. మొదటిసారి షాపులో జేసన్ ప్రవేశింపగానే స్వరంలో చెప్పిన సందేశంలో వ్యక్తి జేసన్‌గా గుర్తించాడు. నీ కొరకు నేనొక సందేశాన్ని వ్రాసియుంచాను. నాకది అర్థంకాలేదు. మా తాతగారికి చూపించగా నీకు కలిసిన సరియైన వ్యక్తిని చూడగానే నీకు సమస్తము అర్థంకాగలదని తెల్పాడు.

నేను ఒక అందమైన కవరులో అతి శ్రేష్టమైన సందేశాన్ని దాచి కనిపెడ్తున్నాను. నేను నిన్ను చూడగానే అదే స్వరం మరలా నన్ను హెచ్చరించి సందేశము ఎవరికై వ్రాయించానో ఆ వ్యక్తి నీ ముందున్నాడు అన్నారు. ఔను నేను కూడా నిన్ను చూడగానే ఏదో మాట నాతో చెప్పుటకాసక్తి చూపుచున్నానని స్పష్టంగా అర్థమయింది. ఎంతో ఆప్యాయంగా బద్రంగా దాచిన కాగితపు చుట్టను బద్రపరిచిన కవరుతో సహా అందించాడు. యిద్దరూ కరచాలనము చేసుకొన్నాక ఆ పేపరు దాచిన పట్టా రిబ్బను విడదీసి తెరిచిచూచారు. అది క్రొత్త స్నేహితుడందించిన అపురూపమైన బహుమతిగా స్వీకరించాడు. ఆ వ్రాసిన పదాల సారాంశమేమనగా

1. నిజాయితీతో గొప్ప భక్తిశ్రద్ధలతో నా ఆత్మ ఆనందిస్తూ నాకు యిష్టమైన నా భక్తుడైన ఈ వ్యక్తికీ అద్భుత బంగారు గోడగల దర్శనాన్ని చూపించాను. వింతైన కాంతి ఆ చీకట్లో వెలుగును నింపింది. ఆ కాంతి విలువ నా దూతలకే తెలుసు. నా కిష్టమైన వ్యక్తులకు భూమిపై నివసిస్తూ నా ప్రేమను కనుగొని నా ప్రేమలో అభివృద్ధి చెందగలరు. ఆ ప్రేమ ఉన్నతమై చిరుమందహాస రూపంలో, కన్నీటి రూపంలో నిండి గుండెల్లో గుబులంతా, భయమంతా తీసివేసి నిత్యప్రశాంతత నిస్తుంది. జీవిత సత్యాలు తెలిసికోగలరు. గతగాయాలను జ్ఞాపకం తెస్తుంది.

అది హృదయాల్లో కల్గించిన ఆహ్లాద అనుభవాల్ని ఎలా దాచుకోవాలో నేర్పిస్తుంది. అందుకే ఈ దర్శనం గుర్చి ఆలోచిస్తున్నప్పుడు అతనికి కన్నీరు వచ్చింది. అదే నాపట్ల అపారప్రేమ. అందుకే నా పరలోక దర్శన మీ వ్యక్తికిచ్చాను. నా కొరకు బలమైన సాక్షిగా జీవిస్తాడు. అదేనాకు పరమానందం. ఈ సందేశం అందించుటకు ఎన్నో సంవత్సరాల తర్వాత నిన్ను ఎన్నుకున్నాను. నన్ను ప్రేమించి నా ప్రేమను పొందింది. నా దీవెన మీతో ఉంటుంది గాక. యిద్దరూ కన్నీటిని తుడుచుకొని అత్యానంద భరితులయ్యారు. ఎవరూ అర్థం చేసుకోలేకపోయినా యిక కన్నీరు రాదు. ఆనందమే అని జేసన్ తలంచాడు. మన జీవిత పరమార్థమొకటే అయివుండాలి. మనము పొందిన దేవుని ప్రేమను యితరులతో పంచుకోవాలి. ఆ సంఘటన తర్వాత జేసన్ తన జీవిత పరమార్థాన్ని గ్రహించాడు. ఆ ఆశయము తన జీవిత పర్యంతము వెన్నంటి ఉంది. ప్రపంచానికి ప్రేమ శాంతి చాలా అవసరం గనుక అది అందించాలని తలంచాడు. నమ్మిక చాలా అవసరము. జ్ఞానం ప్రతి వ్యక్తిలో దాగి ఉంటుంది. అందరమూ ఒకటే. ఒకరినొకరము నమ్మకముతో ఉండాలి. దేవుడు నిన్ను నన్ను నిర్మలంగా ప్రేమిస్తున్నారు. నీ పని పూర్తికాగానే నిన్ను పరలోకానికి ఆహ్వానిస్తారు. బాల్యంలో స్నేహితులతో ఊహాలోకంలో ఆడేవాడు. ఆ స్నేహితులే 30 సంవత్సరాల తర్వాత కలిసి ఆనందం పంచారని నమ్మాడు.

◆◆◆

# బిల్ కోల్‌సన్

**లూకా 13:12 "నీ బలహీనతలనుండి విడుదల పొందియున్నావు".**

అది ఆగష్టు నెలలో బంగారు కాంతి వెదజల్లిన ఉషోదయంలో నదీప్రాంతంలో పచ్చని ప్రకృతి ఆహ్లాద వాతావరణం కల్గించింది. నేను నా బాబుతో కారులో ప్రయాణిస్తూ చుట్టూ దృశ్యాలను ఆశగా తిలకించే మధురమైన భావాలతో గమనించిన గొప్పదృశ్యం నన్ను ఆశ్చర్య పర్చింది. యింద్రధనస్సులో రంగులను మించి రెపరెపలతో విన్యాసాలతో నృత్యం చేస్తున్న సీతాకోక చిలుకల సందడి గమనించాము. బద్ధకంగానున్న మమ్ములను వెలుగుతో ప్రేమతో నింపగా క్రీస్తు ఉనికి సన్నిధి అనుభవంలోకి వచ్చింది. ఒక్కక్షణం తేరిచూడగా తెల్లని వస్త్రాలతో గంభీర వదనంతో నిలిచిన క్రీస్తు సీతాకోక చిలుకలను ఆహ్వానిస్తూ ఆప్యాయంగా చేయిచాపిన దృశ్యాన్ని చూచాను. నారింజరంగు, నలుపు, ఎరుపు, పచ్చ, తెలుపు రంగులతో నున్న ఆ కీటకాలన్నీ క్రీస్తు చేతులలో వ్రాలిపోయిన మనోహర దృశ్యం వాస్తవమా నా ఊహయా అని క్షణం ఆలోచించాను. ఏది ఏమైనా ఆ దృశ్యంతో నాలో గొప్ప ప్రశాంతం నెలకొన్నది.

నేనుకూడా క్రీస్తు చెంతకు చేరిన అనుభూతి కల్గింది. అది నా కళ్ళముందునుండి చెరిగిపోలేదు. నా ఊహలలో దర్శనాలు కల్గాయని తలంచగానే ఒకింత నిరుత్సాహం కల్గింది. ఒకవేళ ఈ దర్శనం నిజమైతే, నేను క్రీస్తుతో నిలిస్తే ఎంత బాగుంటుందో! అని తలంచుకున్నాను. ఆ క్షణంలో ప్రార్థించాలనిపించింది. ప్రభువా, నా తలంపులు నాలో పుట్టకమునుపే సమస్తము ఎరిగియున్నావు, నీ కన్నులు నన్ను గమనిస్తూనే వున్నాయని నా నమ్మిక. నాకీభావం వాస్తవము చేస్తూ ఏవైనా నీ ఉనికిని సూచించే గొప్ప నిదర్శనాన్ని నాకు చూపించగలరా? నేను ఎక్కువకాలము కనిపెట్టకుండా నీ ఆధ్యాత్మిక ధ్యానం చేసే యీ క్యాంపు సమయంలో నీవే నిన్ను నాకు కనపర్చుకోమని వినయంతో వేడుకుంటున్నాను ఆమెన్" నా ప్రార్థన ముగించిన వెంటనే తప్పక ప్రభువు నాకు దయచేయుననే గట్టి నిశ్చయత కల్గింది. హన్నా ప్రార్థించిన వెంటనే నిశ్చయతతో యిల్లు చేరిందని నాకు జ్ఞాపకం వచ్చింది.

అదే సాయంత్రం కొందరు విశ్వాసులమంతా ద్వీపప్రాంతంలో చేరాము. నదీతీరాన టెంటులు వేసారు. చల్లని పిల్లగాలులు వీస్తూ చక్కని సూర్యకాంతితో సుందర దృశ్యాన్ని, నీలి ఆకాశాన్ని చూస్తూ దేవున్ని స్తుతించసాగాము. ఆ పిక్‌నిక్ బల్ల సమీపాన్న కూర్చొని యుండగా, నేనెన్నడూ చూడని ఆకృతితో పెద్ద సీతాకోక చిలుక గతంలో చూచిన రంగులతో నాకు సమీపంగా నిలిచింది. ఎక్కడినుండి వచ్చిందో తెలియదు నా ముఖం ముందు అందంగా విన్యాసాలనభినయిస్తూ నిలిచిన దృశ్యము నాకు సమీపంగాను, నాపై టెంట్‌పై తిరుగులాడుచూనే ఉంది. అది దూరం పోలేదు.

నా చిన్న కుమారుడు టెంటులో నిద్రలోనే ఉన్నాడు. నేను ఆ సీతాకోక చిలుకను పలుకరిస్తూ "ఆహా! ఎంత అందంగా వున్నావు? నన్ను చూడు. నా దగ్గరకు రా! అని పిలిచాను. నా చేయి చాచి ఉంచగానే బెదిరిపోక క్షణంలో నా అరచేతిలో వ్రాలిపోయి నాకు అతి సన్నిహితంగా నిలిచింది. అది నారింజరంగు, నలుపు కలబోసిన రెక్కలతో నా చేతిలో నుండగా నేను దానితో సంభాషించిన వైనాన్ని నా కుమారుడు టెంటులో నుండి తలెత్తి చూచి ఆశ్చర్యపడ్డాడు. కొన్ని గంటల క్రితం ప్రయాణ సమయంలో యిద్దరము చూచిన సీతాకోక చిలుకల గుంపు జ్ఞాపకం వచ్చింది. నా హృదయం దేవుని పట్ల కృతజ్ఞతతో నిండింది. నేను ఏదైనా స్పష్టమైన గుర్తుతో దేవుని ఉనికి అనుభవం కావాలని కోరాను కదా!

యిదే రీతిగా హృదయపూర్తిగా ప్రార్థించిన ప్రార్థనలు ఆలకించే దేవుడు మనకు అతి సమీపంగా వున్నాడని గ్రహించిన బిల్ కోల్‌సన్ అనుభవం కూడా ఆశ్చర్యం కల్గించగలదు. బిల్ లెహి **(Lehi Utah)** లో నివసిస్తున్నారు. విశ్వాసుల సంఘంలో గణనీయ సేవలందిస్తున్నారు. ఒకసారి అతని తండ్రి చాలా వృద్ధుడయినందున మరణ సమయంలో ఊపిరి సరిగ్గా అందక చాలా అవస్థలు పడుతూ ఉండేవాడు. అతని భార్య అతిప్రేమతో 62 సంవత్సరాలు నమ్మకంగా ప్రేమించి సేవలందించేది. గత 72 గంటలు ప్రాణము పోదు, నిలువదన్నట్లు అసహాయస్థితిలో పెనుగులాడుట బిల్ చాలా దు:ఖపడ్డాడు.

క్యాన్సరు వ్యాధి బాధించిన తండ్రి కీమో రేడియేషన్ల ఒత్తిడితో చాలా సంవత్సరాలు నలిగిపోయాడు. దేవుడే నాలో నిరాశాభావాన్ని తొలగించి మంచి

ధైర్యాన్ని ప్రసాదించగా యిక ఎన్నటికీ ఆత్మహత్య చేసుకొనే తలంపులు రానీయలేదు. నేడు నా గతాన్ని తలస్తే ఆయన చేసిన ఉపకారాలన్నిటికి ఎంతగానో కృతజ్ఞతలను తెల్పి దేవున్ని ఆరాధిస్తాను. నాలో నిరీక్షణను నిరంతరము నిలుపుకోగల్గాను. నా జీవితంలో నేటికి 24 విభిన్న దేశాలు పర్యటించాను.

నా జీవితానికి సంబంధించిన విషయాలను సాక్ష్యం రూపంలో విడియో టేపులు, టివి ప్రోగ్రాములు, పుస్తకాల ద్వారా ప్రపంచంలో మారుమూల ప్రాంతాలలో ఉన్న వారికి తెలియపరుస్తున్నాను. నా సాక్షిజీవితం ద్వారాఎందరో అభాగ్యులు నిరీక్షణ కల్గి జీవించగల్గుచున్నారు.

నేనిప్పుడు జాగ్రత్తగా ఆలోచిస్తే, అనాలోచనగా ఆత్మహత్యా ప్రయత్నం చేసాను. దానివల్ల నా జీవితంలో ఎంతో ప్రగతి సాధించి అనేక లక్షలమంది జీవితాల్లో ఆశావాదం కల్గించి నిరీక్షణకు సరియైన నిర్వచనమివ్వగల్గిన ధన్యత పొందాను. అసాధారణ గుర్తింపు పొందిన నేను ఆత్మహత్య ద్వారా గొప్ప అనుభవాలను జారవిడుచుకొనే పరిస్థితి కల్గేదని తలంచి దేవుని స్తుతిస్తాను. చావు అనే గోతినుండి నన్ను లేవనెత్తి దయనుకృపను జీవకిరీటముగా వేయును. ఆకారణమున దేవసంస్తుతి చేయవే మనస్సా అని పాడుకోగలను.

◆◆◆

# మోకాళ్ళ జీవితములో దేవుని చిత్తాన్ని గ్రహించి సాక్షిగా జీవించు ధన్యత కల్గింది.

– ఎలీషా (జయరామరెడ్డి) కాళేపల్లి

పిలిప్పీ 4:19 "కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసు నందు మహిమలో మీ ప్రతి అవసరము తీర్చును".

పరిచయము:–

ఆంధ్ర రాష్ట్రములో చిత్తూరు జిల్లాలో పెనుమూరు అనే పట్టణము దగ్గర దాసరపల్లి గ్రామవాస్తవ్యులైన హిందూ మతానికి చెందిన కాళేపల్లి చెంగారెడ్డి, ఇందిరమ్మ గార్లకు 5మంది సంతానములో రెండవ కుమారుడు జయరామరెడ్డి. మారు మనస్సు తర్వాత ఎలీషాగా పేరు మారింది. 1940వ సంవత్సరంలో జన్మించారు. వ్యవసాయము ప్రధాన వృత్తిగా జీవించేవారు. యేసుక్రీస్తు పేరే తెలియని ప్రాంతములో బాల్యము నుండి వ్యాధి గ్రస్తుడుగా పుట్టినను 8వ ఏట కుష్టువ్యాధి సోకింది. చికిత్స ద్వారా స్వస్థత లభించలేదు. రోజూ తలనొప్పి, జలుబు, ఒళ్ళు మంటలు, కంటిచూపు లోపంతో బాధపడేవాడు.

యుక్త వయస్సులో పొగత్రాగుట, కిళ్ళీలు వాడుట, సినిమాలు చూచుట మొదలగు వ్యసనాలుండేవి. చివరకు తిరుపతి దేవస్థానము ఆస్పత్రిలో చేరాడు. అక్కడ నుండి పారిపోయి, మరింత దురలవాటులైన వ్యభిచారము ద్వారా రోగములతో పీడించబడ్డాడు. గజ్జితో శరీరము క్షీణించగా సాధువులతో ఐక్యమయ్యాడు. చివరకు దాసరపల్లికి తిరిగి చేరాడు. మనస్సు కుదురుగా ఉంచుకోలేక మద్రాసు పారిపోతూ మార్గంలో గాయపడ్డాడు. మద్రాసు స్టేషనులో నిద్రించే వేళలో దొంగలు తనవద్ద వస్త్రాలు సొమ్ము తీసుకెళ్ళారు. ఆ తర్వాత ఢిల్లీ పారిపోయాడు. 18 సంవత్సరాల వయస్సులో దేవుడే లేడని తలంచి భిక్షాటనతో గడిపాడు. ఆత్మహత్య చేసుకోవాలని ఆశించాడు. క్రైస్తవుల మతం విదేశీయులదనియు ఆ సందేశాలకు దూరంగా ఉ ండేవాడు. ఆ రోజుల్లో బాపట్లలో ఉప్పులూరి ప్రసాదరావు గారనే దైవజనుని ద్వారా స్వస్థతలు జరుగుచున్నవని తెలిసి ఆయనను చేరాడు. ప్రార్థన ద్వారా తాత్కాలిక స్వస్థత కల్గింది. పూర్తి మార్పునకై ఆశించనందున చివరకు క్షయవ్యాధికి గురయ్యాడు.

1960వ సంవత్సరములో దైవజనుడైన ప్రసాద్‌గారు కబురు చేసి ఉజ్జీవ సభలకు రమ్మన్నారు. ప్రసాదరావు గారు జయరామ్ గార్కి దైవ వాక్యాన్ని బోధించారు.

ప్రకటన 1:8 "అల్ఫాయు ఓమేగాయు నేనే" దేవుని ప్రేమ ఎంత గొప్పదో, త్యాగపూరిత మైనదో, దానిని నిర్లక్ష పరిస్తే ఎటువంటి ఉగ్రత పాలగునోనని దేవున్ని గూర్చి ఆయన ఔనత్యాన్ని గూర్చి వివరించారు. సిలువ దృశ్యాన్ని వర్ణించగా జయరామ్ హృదయంలో సంచలన మారంభమయింది. సిలువ ప్రేమను తృణీకరించి ఉగ్రత పాలగుటను గూర్చి కలవరపడి వెంటనే మోకరించి పాపములన్ని ఒప్పుకొనుట కారంభించెను. తన పాపాలన్నీ తన కళ్ళముందుగా సినిమా రీళ్ళవలె తిరుగుట కారంభించగా కన్నీళ్ళతో పాప ప్రక్షాళన జరుగుటచేత తేలికైన మనస్సుతో లేచి దేవున్ని స్తుతించాడు.

1వ తిమోతి 1:15 వ వచనములలోని దైవ వాక్యము ద్వారా రక్షణ స్థిరత్వం లభించింది. ఆ తర్వాత 21-2-1960వ తేదీ, విశాఖలో తాడిచెట్ల పాలెంలో నీటి బాప్తీస్మము పొంది బాప్టిస్టు సంఘ సభ్యునిగా ఎలీషాగా పేరు మార్చుకున్నారు.

గతంలో ఎన్నో వ్యసనముల ఫలితంగా టి.బి వ్యాధి ముదిరినందున 1961వ సంవత్సరములో నర్సాపురంలో డాక్టరు కె. వందనం గారు వైద్యం చేయగా బ్రతుకుట కష్టమన్నారు. ఎట్లైనా మరణించ వలసి వస్తుంది గనుక చనిపోతే మంచిదని తలంచి ప్రార్థించుట కారంభించాడు. దయగల దేవుడు ప్రార్థనలన్నీ ఆలకించువాడు గనుక దీనంగా చేసిన ప్రార్థనా ఫలితంగా అద్భుత స్వస్థత నిచ్చారు. డాక్టరు గారు ఆశ్చర్య పడి దేవున్ని ఘనపర్చారు. నేటికిని జయరాము స్వస్థత పడిన మంచమున్న ఆస్థలము అనేకులు చూచి వీరి సాక్ష్యాన్ని బట్టి దేవున్ని మహిమ పర్చుట ఆశ్చర్యకరము.

సేవా వివరాలు:-

యిర్మియా 1:10 "కట్టుటకును, నాటుటకును నిన్ను నియమించి యున్నాను".

ప్రభువు సేవకై పిలుపునిచ్చి వాక్యం ద్వారా స్థిరపర్చబడిన తర్వాత లెమిన్స్ ఎవాంజిలికల్ సహవాసంలో 16 సంవత్సరాలుగా సేవను కొనసాగించారు.

విశాఖపట్నంలో తాడిచిల్లు పాలెం వద్ద మాల కొండపై దాదాపు 10 నిండు సంవత్సరములు దివారాత్రము ఉపవాసముఉండి కన్నీటి ప్రార్థనతో గడిపేవారు. ఆయన ఆకలితో నుండి యితరుల కడుపు నింపేవాడని ఆ ఊరివారు సాక్ష్యమిచ్చేవారు. వీరి యదార్థత, దీక్షతో చేయు నిస్వార్ధ సేవను సహించలేక ఆ ప్రాంతాన్ని విడిచి పొమ్మని ఆయన నివసించు యింటిని పీకివేసారు. ఆయన ప్రార్థించినప్పుడు దయ్యాలు వణుకుచు పారిపోవుట, రోగులు స్వస్థపడుట సూచక క్రియలు కనబడుట ద్వారా అనేకులు ప్రభువును రక్షకునిగా స్వీకరించేవారు.

**సేవ ప్రారంభ దినాలు - అద్భుతాలు:-**

ఎలీషా గారి ప్రార్థనా బలముతో అనేకులు ఆత్మీయంగా బలపడేవారు. త్రాచుపాములు ఎక్కువగా నున్న ప్రాంతమైనందున పాము కాటుకు గురైన వారు చొంగలు కార్చుచు వచ్చి స్వస్థత పొందేవారు. మాంత్రికులు రక్షింపబడి వారి పుస్తకాలు పరికరాలు కాల్చివేసేవారు. జీవరత్నం అనే వ్యక్తి చావు బ్రతుకులలో నుండగా ప్రభువు పరిశుద్ధాత్మ ద్వారా "ఎలీషా, నీవు వెళ్ళి ప్రార్థించుము. అతను బ్రతుకును" అని తెల్పారు. అతనిని సమీపించి 40 నిమిషాలు ప్రార్థించగానే పైకిలేచి కూర్చొని స్వస్థతపొంది ఆహారము తీసుకొనెను. ప్రార్థనాత్మలో గిద్యోనువలె అద్భుతములు జరుగుట, వర్షము ఆగుట వంటి అద్భుతాలు చూచి అనేకులు సువార్తపట్ల ఆకర్షితులయ్యేవారు. ఎలీషాగారు తాను సిద్ధపర్చుకున్న భోజనాన్ని పేదవారికి పంచేసి తాను ఉపవాసముండేవారట. ఆయన దాతృత్వము గొప్పదని అనేకులు సాక్ష్యమిచ్చేవారు.

వివాహము:- ఎలీషాగారికి 1964వ సంవత్సరము మేరీ అనే యువతితో వివాహ కారిక్రమము జరిగింది. ఒక్క సంవత్సరంలో ఒక కుమార్తె పుట్టి మరణించింది. ఆ తర్వాత 1960వ సంవత్సరంలో రెండవ కుమార్తె మేరీ సుగుణ జన్మించింది. ఆ తర్వాత మశూచికము ద్వారా భార్య మరణించింది. అనేక చేదు అనుభవాలు నెదుర్కొన్ననూ ధైర్యంతో సేవ కొనసాగించారు. ఆర్థిక లేమితో చాలా బాధపడేవారు. నరసాపురములో హాస్టలులో కుమార్తెను చేర్పించారు. వారి స్వకీయులుండు ప్రాంతం కోనేరుపేట చేరగా క్రీస్తును అంగీకరించినందున అన్యులైన తల్లిదండ్రులు, సోదరుడు ఆస్తి నీకిచ్చేది లేదని దూషించి తరిమివేసారు. దేవున్ని ప్రార్థించి విశ్వాసముతో ఆధారపడుటకు నేర్చుకొన్నారు.

గూడ్స్ షెడ్ వద్ద కుష్టురోగులను ప్రేమించి వారికి పరిచర్య చేసేవారు. తన సేవాకాలంలో కుష్టురోగులను ఆదరించినందున ఆయనను చిన్నచూపు చూచినను సంతోషముతో భరించారు. గతంలో రక్షణానుభవం పొందుటకు కృషిచేసిన ప్రసాదరావు గారు ఎలీషాగారి స్థితిని గ్రహించి ఒంటరివాడిగా నున్నాడని ఒక మంచి కుటుంబంలో నున్న గాంధారమ్మను రక్షణలోనికి నడిపించి వివాహమునకు సిద్ధపరచి రెండవ వివాహము జరిపించారు. బాప్తీస్మము ఇప్పించిన తర్వాత పరిశుద్ధం అని పేరు మార్చారు. ఆమె నిగర్వి. చదువు లేకపోయినను మంచి అవగాహన, ప్రేమగల వ్యక్తి. కష్టజీవి. భర్తకు బాగా సహకరించేది. కోనేరుపేట సెంటరులోని తాటాకుల షెడ్‌లో వాళ్ళ సంసార జీవితం ఆరంభించబడెను. మొదటి భార్య కుమార్తెను బాగా ప్రేమించింది. సైతాను ప్రేరేపించగా ఒకవ్యక్తి ఆయన సేవను బలత్కారంగా పరిగ్రహించగా కట్టు బట్టలతో, భార్యా బిడ్డలతో క్రొత్త ప్రాంతం చేరారు. ధవళేశ్వరంలో నివసిస్తూ ప్రతి విషయంలో దేవునిపై ఆధారపడి విశ్వాసము ద్వారా ఉపవాసము ఉండి, కన్నీటి ప్రార్థనలతో సేవ ప్రారంభించారు. కొండపై గతంలో స్మశాన వాటికలో దయ్యాలుంటాయని తెల్పారు. ప్రభువు యిదే స్థలములో సేవను కొనసాగించమని చెప్పగా ఆత్మలను సంపాదించగల వన్న వాగ్ధానాన్ని నమ్మి స్థిరపడ్డారు. సంసార జీవితంలో వస్తువులే లేవు. సరియైన ఆహారము లేదు. "నాన్నా ఈ రోజు కూడా ఆహారం లేదా? అని ప్రశ్నించే బిడ్డకు జవాబివ్వలేని అశక్తుడయ్యారు. ఎవరో గోధుమ పిండి యివ్వగా జావగా చేసి ఆకలి తీర్చారు. పుచ్చుకొనుట కన్నా యిచ్చుట ధన్యమని తలంచేవారు. ఎలీషా భార్య నర్సాపురం ఆస్పత్రిలో మగబిడ్డను పొంది తిరిగి యింటికి వచ్చు మార్గంలో దారి ఖర్చులు లేనందున ప్రార్థించారు. అకస్మాత్తుగా తెలియని ప్రాంతంలో ఒక మనియార్డరు 20రూ లు అందుకొని అనుదినం పోషించే దేవున్ని స్తుతించారు. పాలు కొనుటకు డబ్బులు లేనప్పుడు ప్రార్థించి సమయోచిత సహాయాన్ని పొందేవారు.

యెషయా 49:23 "రాజులు నిన్ను పోషించు తండ్రులు గాను, రాణులు నీకు పాలిచ్చు దాదులు గాను ఉండెదరు".

సేవారంభములో భార్య భర్తలిద్దరితో ఆరంభించిన సేవ చాలాకాలము గడిచిననూ సభ్యులు చేరలేదు. ప్రార్థించేవారు. వేలమందికి తల్లిగా మారగలవని

ఎలీషా గారికి ప్రవచనాత్మకంగా తెల్పారు. వారు ప్రార్థించే సమయంలో దయ్యాలు మాట్లాడుట వినేవారు. ఎలీషా గారి పేరు చెప్పగానే దయ్యాలు పారిపోయేవి. అంత శక్తిగల ప్రార్ధనచేసేవారు. సేవలో విమర్శలు, నిరాశలు ఎదురయ్యాయి. అయినా ధైర్యముగా వాక్యాన్ని నమ్మి ముందుకు సాగిపోయారు.

యెషయా 56:7 "నా మందిరము సమస్త జనులకు ప్రార్ధనా మందిరమనబడును". ఈ వాక్యాధారంగా 1976 డిసెంబరు 5వ తేదీ (House of Prayer) హవుస్ ఆఫ్ ప్రేయర్ అను పేరుమీద సేవ ఆరంభించారు. క్రొత్తగా స్వయంగా ఆరంభించిన సేవ డాక్టరు పి. విజయకుమార్ గారి ప్రోత్సాహంతో కొనసాగింది. ప్రభువు యొక్క దర్శనముల ద్వారా సేవ బలపర్చబడింది.

సేవలో అభివృద్ధి:-

ఎలీషాగారు సేవ ఆరంభించిన స్థానములో ఉప్పర్లు అనే తెగ నివసించేవారు. వారు పూర్తిగా విగ్రహారాధికులు. భిన్న ఆచారాలు పాటించేవారు. త్రాగుబోతులుగా నుండేవారు. వీరికొరకు భారంతో ప్రార్థించగా వారంతా రక్షింపబడి సంఘంలో చేర్చబడిరి. వారిలో ఒక కుర్రవాడు 'ఎండ్రిన్ కొట్టిన పొలములో తాటికాయ రాలగా తిన్నాడు. వెంటనే స్పృహ కోల్పోయి నోటినిండా నురగలు వచ్చాయి. ఎలీషాగారు ప్రార్థించగా తక్షణము స్వస్థత లభించింది.

ఆ కుటుంబీకులు, సన్నిహితులు వెంటనే ప్రభువును ఆశ్రయించి వాక్యం విని రక్షింపబడ్డారు. వారిలో ఒక స్త్రీ తిండిపోతుగా నుండేది. ప్రతిరోజూ 1 కె.జి పందిమాంసము, 3 ముంతల కల్లు త్రాగేదట. ఆమె కూడా క్రీస్తుయొక్క స్వస్థతా శక్తిని ఆశ్రయించి మారుమనస్సు పొంది పేరు మరియమ్మగా మార్చుకొనినది. ఆమె అనేకులను తమ జాతివారిని రక్షణలోనికి నడిపించగా సంఘము అభివృద్ధి చెందింది. ఆ జాతి పిల్లలకై 1979 సం॥లో అబ్రహాము గారి సహకారంతో స్కూలు ఏర్పాటు చేసారు.

ఒకసారి ప్రయాణము చేస్తున్న ఎలీషాగార్కి ఒక కుష్టురోగి భిక్షాటన చేస్తూ ఎదురుపడ్డారు. ఎలీషాగారు జాలిపడి కొంత పైకము అందించారు. అతని పేరు గురుమూర్తి. విజయవాడ వాస్తవ్యులు. వృతి మేదరవాడు. కుష్టురోగం వచ్చినందున

స్వకీయులచే తృణీకరింపబడ్డాడు. గతంలో సాలూరు కుష్టు ఆస్పత్రిలో వైద్యం చేయించుకొనిననూ స్వస్థత లభించనందున మార్గంలో ఎలీషా గారిని కులుసుకోగల్గాడు. ఎలీషాగారు తన వద్దనున్న నూనెను తీసుకొని ప్రార్థించి అతని ఒంటికి పూసి ప్రార్థించారు. పుండ్లు తగ్గి స్వస్థత లభించింది. శారీరక స్వస్థత కన్నా ఆత్మీయ స్వస్థత, రక్షణానుభవం, ప్రార్థన, వాక్య ధ్యానమునకు అధిక ప్రాధాన్యత నిచ్చేవారు. అతను పూర్తిగా రక్షణానుభవము పొంది బాప్తీస్మము తీసుకొని మోషేగా పేరు మార్చుకొని సంఘపరిచర్య కొనసాగించారు.

మరొక వ్యక్తి క్రీస్తును అంగీకరించిన అనుభవము ఏదనగా నారాయణ అనే లాంచి డ్రైవరునకు పక్షవాతం వచ్చింది. డాక్టర్లు సహాయపడలేక పోయారు. ఎలీషా గారి ప్రార్థనను ఆశ్రయించగా స్వస్థత లభించింది. స్నానం చేయుచూ స్వయంగా క్రిందపడిన సబ్బును తనే తీసుకోగల్గినాడు. అతను జాన్‌గా మారి సేవ చేయసాగాడు.

మరొక వ్యక్తి సత్యరావు అనే పల్లెటూరి అబ్బాయికి రెండు చేతులు కాళు ్ళ పడిపోగా పనిచేయలేని స్థితికి చేరాడు. ఆ కుంటివాని తల్లి కొంచెము విశ్వాసంతో ఎలీషాగారి ప్రార్థనాత్మగల స్వస్థతా వరంను గూర్చి విని, పిల్లవాడ్ని రిక్షాలో తీసుకువచ్చి అతనికి ప్రార్ధన చేయించింది. ఆత్మవశుడై ప్రార్థించి చేతులు పట్టి మందిరములో నడిపించగా శృంగారమను దేవాలయములో వెండి బంగారాలు లేవుగాని యేసునామంలో నడువుమని చెప్పగా అతను స్వస్థత పొందినాడు. అతనికి స్వస్థత లభించగా అనేకులు దేవున్ని వెంబడించగల్గారు.

మరొక రైల్వే ఉద్యోగి భార్యకు మతిస్థిమితము లేనందున ప్రార్ధన కోరాడు. ఆయనకు మూత్రపిండములో రాళ్ళున్నందున వైద్య పరీక్షలు, స్కానింగులు చేయించుకొని ఆపరేషన్‌కు సిద్ధపడ్డాడు. ఎలీషాగారి స్వస్థతా ప్రార్థనల ద్వారా గొప్ప స్వస్థత పొందడం చూసి డాక్టర్లు ఆశ్చర్యపడి, ఏ వైద్యం చేయించుకున్నావని ప్రశ్నించగా, నేను నమ్మిన ప్రభువు దైవజనుని ప్రార్థన ద్వారా నన్ను ముట్టి స్వస్థపరిచెనని తెల్పి దేవున్ని ఘనపర్చారు.

ఒకసారి ధవళేశ్వరంలో ఉన్నత కుటుంబంలో శ్రీ మహావిష్ణువనే వ్యక్తి పోస్టలు డిపార్టు మెంటులో ఉద్యోగి. భార్య అనంతలక్ష్మి సాయి బాబా భక్తురాలు.

భర్త సనాతనాచారము గల భక్తితో విగ్రహ పూజ చేసేవాడు. ఎముకల టి.బి. వల్ల క్షీణించసాగాడు. మందులు వాడినను స్వస్థత రాలేదు. ఒక విశ్వాసి ద్వారా ఎలీషాగారి ప్రార్థనలకు వచ్చారు. ప్రార్థనతో, ప్రభువు దర్శనము ద్వారా స్వస్థత లభిస్తుందని అభయమిచ్చారు గనుక ఫలానా రోజు నీ డ్యూటీలో చేరగలవన్నారు. అతనికి స్వస్థత లభించిన తర్వాత పౌలు రూతుగా భార్యాభర్తలు పేరు మార్చుకొన్నారు. మద్దాల డేవిడ్ రాజుగారి కుమారుడు శ్రీను అనారోగ్యంతో రక్తం కక్కేవాడు. 31/2 లక్షలు ఖర్చుపెట్టారు. దైవజనుని ప్రార్థన వల్ల స్వస్థత లభించింది.

మరొకసారి ఒక మాంత్రికునికి 7 దయ్యాలు పట్టినవి. ఎలీషాగారు ప్రార్థించగా "మేము కాలిపోతున్నాము" అని పారిపోయాయి. అర్జునరావనే విగ్రహారాధికుడు మాంత్రికునివలె జీవించాడు. అతని గ్రామము వేమగిరి. బేరేజీలో పనిచేసేవాడు. భూతవైద్యులు అతనిని బాగుచేయలేకపోయారు. చర్చికి వెళ్ళమని సలహాయిచ్చారు. తనకు తానే బాప్తీస్మం తీసుకున్నాడు. శాంతి కరువై ఆత్మహత్యా ప్రయత్నం చేసాడు. ఎలీషాగారు మీటింగులు జరుగుచున్నవనే కరపత్రాన్ని చూచి ప్రార్థనకు వచ్చాడు. గొప్ప ప్రార్థనా భారంతో ప్రార్థించగా గొప్ప స్వస్థత పొంది పేరు మార్చుకున్నాడు. అబ్రహాముగా రక్షణ పొంది కుటుంబాన్ని రక్షించుకున్నాడు.

మరొక కుటుంబములో భార్య పైడమ్మకు కాళిదయ్యం పట్టింది. ఉపవాసముండి ప్రార్థించగా విడుదల పొంది వారి పేర్లు అబ్రహాము శారాగా మార్చుకున్నారు.

సేవా ఫలితాలు:- ఎలీషా గారి సేవ ప్రారంభములో సుబ్బాయమ్మ పేటలో నిర్మించబడిన చిన్న మందిరమును మార్చి రుద్రయ్య గారి ఆవరణానికి మారారు. దినదినము సేవ విస్తరింపబడింది. దేవుడు ఈ పరిచర్యకిచ్చిన నీ వలన యవ్వనులు కన్యకలు బాలురు ఏలికలు విరగగొట్టబడెదరు అను వాగ్దానము యొక్క నెరవేర్పు చూచారు. ప్రస్తుతము 300 మందికి పైగా సండేస్కూలు బిడ్డలు ఉన్నారు. 8 మంది టీచర్లు ఉన్నారు. ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నది.

ఆత్మల భారముతో ప్రార్థించేవాడు. ఒక సంవత్సరములో 3సార్లు ఉజ్జీవ సభలు ఏర్పాటు చేయబడుచున్నవి. అనేకులు మోటారు పంపు వంటి వస్తువులు

బహుమతిగా అందుకున్నారు. నేటికి 20 కేంద్రాలలో సేవ కొనసాగుతుంది. సేవ గొప్పగా విస్తరింపబడింది. ఎంతసేవ జరుగుచున్ననూ నిత్యావసరాలతో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. భోజనం కరువై ప్రయాణ ఖర్చులు లేక సరియైన వస్త్రాలు లేని సమయాల్లో సమయోచితంగా వారికి బట్టలు, భోజనము, అవసరమైనవన్నీ తగిన సమయంలో దేవుడే వ్యక్తుల ద్వారా అందించి అద్భుతములు జరిగించేవారు.

వీరిసేవ వివిధ ప్రాంతాలలో విస్తరించింది. సాలూరు, జిగిరామ్, కాతేరు, కొవ్వూరు, హంసవరము, రాజమండ్రి, హైదరాబాద్, మిర్తిపాడులో తొర్రేడు, పాచిపెంట, చేబ్రోలు, ఏలేశ్వరము, కండ్రిక, దండు కేశవరం, విజయనగరము, ముంబాయి, భిలాయ్, సునాచేడ, విజయవాడ, అమలాపురం, చంద్రవరం, నాగార్జున సాగర్, విశాఖ, శంఖవరం, నరసాపురం ప్రాంతాలలో విశ్వాసుల ఆహ్వానాల మేరకు మీటింగులు జరిపించేవారు. వివిధ ప్రాంతాల్లో విశ్వాసులు ఆహ్వానము మేరకు మీటింగులలో గొప్ప అద్భుత స్వస్థతలు, రక్షణానుభవాలు, సైతాను శక్తులనుండి విడుదల ద్వారా ప్రభువు మహిమపర్చ బడ్డారు. దీనుడైన దైవజనుడు ఎలీషాగారు ఘనమైన సేవ చేసారు.

ఒకపేదవాడు అనామకుడైన చిన్న వ్యక్తి సమర్పణ జీవితం వల్ల వేలమందికి ఆశీర్వాదం కల్గింది. "తుప్పుపట్టుట కంటే అరిగిపోవుట మేలు" అని గ్రహించి దేవుని రాజ్యవ్యాప్తికై తనకున్నదంతా ఖర్చుచేసి ఎన్నో ఆత్మలను వెలిగించారు. వీరి సంతానం దీవించబడింది. యిద్దరు కుమారులు గిద్యోను, జాషువా, కుమార్తెలు మేరి, జెమీమా, అందరూ కలిసి హౌస్ ఆఫ్ ప్రేయర్ దేవుని పరిచర్యను కొనసాగిస్తున్నారు. ప్రియ చదువరీ, నీ జీవితాన్ని సంపూర్ణంగా దేవునికి సమర్పిస్తే నిన్ను కూడా అనేకులకు ఉపకారిగా దీవించి గొప్ప వ్యక్తిగా మార్చగలరు. ప్రభువు యొక్క పరిచర్యలోనే నిజమైన తృప్తి, ఆనందం ఉందని తెలుసుకొనుము. ప్రభువు మిమ్ములను దీవించును గాక. ఆమెన్. కొవ్వొత్తి కరిగితేనే కాంతి వస్తుంది.

ముగింపు: దైవజనుడు మోకాళ్ళ, కన్నీటి ప్రార్థనలో కరిగితేనే ప్రకాశిస్తాడు

◆◆◆

# నేనే మార్గము సత్యము జీవమని తెల్పిన క్రీస్తును నా రక్షకునిగా స్వీకరించాను

**– శ్రీ గణేషన్ కృష్ణ స్వామి**

యోహాను 14 :6 "నేనే మార్గమును సత్యమును జీవమును, నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు".

పరిచయము:– నా బాల్యము పూజారుల గృహములో విగ్రహారాధనకు ప్రాధాన్యత గల కుటుంబములో జీవించాను. దాదాపు 48 సంవత్సరాలుగా నిజ దేవుని శక్తిని ఎరుగక గపిపేసాను. శాంతిలేక అపవిత్రత నిండిన జీవితాన్ని గడిపాను. తీర్థయాత్రలకు పూజా వేడుకలకు చాలా సొమ్ము వ్యర్థపర్చేవారము. వ్యాధులు సంభవించగా డాక్టర్ల చుట్టూ తిరిగేవారము. గొప్ప గొప్ప పూజారుల చుట్టూ తిరిగి ఆరాధించేవారము. ఎంతకాలముగా సనాతనాచారాలతో జీవించిననూ శాంతి లేనందున క్రైస్తవ స్నేహితుల పరిచయంతో బైబీలు గ్రంథము యొక్క ఔనత్యాన్ని గ్రహించాను.

గొప్ప ఆత్మీయ వరాలు పొందిన దైవజనుల సువార్త బోధనల ప్రభావము వల్ల ఏకైక మార్గము క్రీస్తును అనుసరించుట ద్వారా పరలోకం చేరగలమనియు గొప్ప శాంతి లభిస్తుందని అనుభవం ద్వారా కనుగొన్నాను.

గతంలో వాస్తును నమ్మేవాడిని. ప్రభుని నమ్మిన తర్వాత నా కుమారుని జీవితంలో నిద్రలో అనారోగ్య స్థితి మెరుగయింది. మంచి యిల్లు కొనుక్కోగల్గాము. మందులు వేయకుండానే ప్రార్థన ద్వారా అద్భుత స్వస్థతలెన్నో పొందాము. నేను చేస్తున్న ఇంజనీరింగు గవర్నమెంటు కాంట్రాక్టు పని మానుకున్నాను. ఎందుకనగా లంచాల వ్యవహారాలన్నీ నాకు అసహ్యంగా తోచింది. దేవుని ఆశీర్వాదాలు పొందాలంటే లంచాలుతో పనిలేని ఉద్యోగము నెలవారీ జీతాలు పొందే రీతిగా నిర్ణయించుకొని, నిజాయితీగా పని చేయుటకు నిర్ణయించుకోగల్గాను.

దేవున్ని నమ్మకంగా సేవిస్తే దేవుని ఆశీర్వాదాలు లభించి, కుటుంబ క్షేమము, నిజమైన శాంతి, ఆరోగ్యాలు, లభించాలంటే యితరుల కొరకు నమ్మకంగా విజ్ఞాపన చేయుట చాలా అవసరమైనదని గ్రహించాను. కొంత సొమ్ము వెచ్చించి ఒక చిన్న

గృహము నిర్మించి ప్రార్థనా గోపురంగా నిత్యమూ యితరుల అవసరాలు తీరుటకు ప్రార్థించే అనుకూలత కల్గించాను. ప్రది సోమవారము 8 నుండి 9 **PM** వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నాము. ప్రతిదినము కుటుంబ ప్రార్థనలో వాక్య పఠనము, ప్రార్థన వల్ల మాలో ఐక్యత, అనురాగము పెరిగాయి. అందరూ ప్రశాంతంగా నిద్రించి మంచి దర్శనాలను పొందుచూ ఆదర్శమైన క్రైస్తవ కుటుంబంగా సాగిపోతున్నాము. మీకీ శాంతి కావాలా? క్రీస్తే మార్గమని ఆశ్రయించు స్నేహితుడా! శాశ్వతమైనది ప్రేమ, యెహోవా తండ్రి ప్రేమా. హల్లెలూయ.

◆◆◆

# బాడిగ సోమయ్యగారి సేవా ఫలితాలు

– అమెరికా

**నా సేవా జీవితంలో కొన్ని అనుభవాలు:–**

1. 1981లో హైద్రాబాదులో పాతబస్తీలో సువార్తకు సంబంధించిన పత్రికలు పంచుతున్నాము. నేను అందరికి ఇచ్చుకుంటూ ముందుకు వెళ్ళిపోతున్నాను. నా వెనుక ఒకతను నేను ఇచ్చిన పత్రికలన్నీ తను తీసుకుంటూ నా వెనుక వచ్చినాడు. తను తీసుకున్న పత్రికలన్నీ చించి నా ముఖాన కొట్టి దున్నపోతులా ఉన్నావు. పనిచేసుకుని బ్రతికేదానికి ఇదేం పనిరా? ఎవరికి పుట్టావురా? ఈ మతం గురించి చెబుతున్నావు? అని తిట్టి కొట్టడానికి మీదకి వచ్చాడు. నేనేం మాట్లాడలేదు. నా కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి. చిన్నప్పటి నుంచి ఒక్కమాట పడకుండా పెరిగిన వాడిని. దేవా గొప్పదేవుడవని నీ పని చేస్తున్నాను. ఇతను ఇంత అవమానపరచి మాట్లాడుతున్నాడు అని బాధతో అక్కడి నుంచి కొంతదూరం వెళ్ళేటప్పటికి ఒకాయన నన్ను పిలుస్తున్నాడు.

   సార్ లోపలికి రండి అని పిలిచాడు. నేను కొంచెం భయంగానే లోపలికి అడుగుపెట్టాను. ఇంట్లో యేసుప్రభువు కేలండర్ కనిపించింది. హమ్మయ్య ఈయన మన మనిషే అని సంతోష పడ్డాను. ఆయన అన్నాడు. సార్ మేము భార్యా భర్తలం ఇద్దరం టీచర్లము. మేము చెయ్యలేనిదేవుని పని మీరు చేస్తున్నారు. చాలా సంతోషం. మా కొరకు ప్రార్థన చేయండి. అని బ్రూకాఫీ ఇచ్చి ప్రార్థన చేయించుకుని కానుక చేతిలో పెట్టాడు. సంతోషం కలిగింది. అక్కడ అవమానం. ఇక్కడ ఘనత. నా బిడ్డ బాధపడు తున్నాడని దేవుడు వెంటనే ఓదార్పు కలుగజేసాడు.

2. 1983లో కృష్ణాజిల్లాలో, గుంటూరు ప్రాంతంలో సువార్త పత్రికలు ఇంటింటికీ పంచిపెట్టాము. జతలు జతలుగా వెళ్ళి ప్రతి గ్రామం, ప్రతి ఇంటికి పత్రికలు ఇచ్చేవారం. కొత్తగా పెళ్ళైన వాళ్ళు పోస్ట్‌మేన్ వచ్చాడేమో, మా ఆయన దగ్గరనుంచి ఉత్తరం వచ్చి ఉంటుందని పరిగెత్తుకుంటూ వచ్చేవారు. పత్రికను తీసుకుని నిరాశతో వెళ్ళేవారు. అలా ఉదయాన్నే లేచి తయారయి ఒక ఊరికి వెళ్ళి పత్రికలు ఇస్తున్నాము. కృష్ణాజిల్లాలో ఈర్లపాడు అనే చిన్న

గ్రామం ఉంది. ఆ గ్రామంలో ఒక వీధిలో ఆదాము అనే అతను ఒకవైపు, నేను ఒకవైపును పత్రికలు పంచుతున్నాము. చాలా సేపటి నుండి తిరుగుతున్నాము. ఉదయం నుంచి కాఫీ గానీ టీ గాని లేవు. అది చాలా చిన్న ఊరు కావటం వలన టీ దుకాణం లేదు. అయ్యా నీ పని చేస్తున్నాము. ఉదయం నుంచి ఏమీ త్రాగలేదు. కొంచెం కాఫీ అన్నా ఇప్పించవా అని మనసులో దేవుడిని వేడుకున్నాను. రెండిళ్ళు దాటగానే పెద్ద స్థలంలో ప్రహరీగోడ ఉంది. మధ్యలో చిన్న పాక ఉంది. ఆ పాకలోనికి వెళ్ళి పత్రిక ఇచ్చి వెనుదిరిగి నాలుగు అడుగులు వెయ్యగానే ఆ పాకలో ఆయన బాబూ కాఫీ త్రాగుతావా? బెల్లం కాఫీ త్రాగుతానంటే పోసిఇస్తా అన్నాడు. అలాగేనండీ ఇంకో ఆయన కూడా ఉన్నాడు మేమిద్దరం చెరిసగం త్రాగుతాము అని సంతోషముగా చెప్పాను. ఇది నువ్వు త్రాగయ్యా. ఆయనకు వేరే పోస్తాను అని పెద్దగ్లాసుడు బెల్లం కాఫీ ఇచ్చాడు. ఆ కాఫీ చూడగానే ఏడ్చాను. ఇప్పుడే నిన్ను అడిగాను. వెంటనే ఇచ్చావు తండ్రీ అని కన్నీటితో దేవునికి స్తోత్రం చెల్లించాను.

3. ఒకసారి వట్టిమల్ల అనే ప్రక్క గ్రామంలో ప్రార్థన పెట్టి రాత్రిపూట నేను, నాతో కొంతమంది తిరిగి వస్తూ ఉండగా కొంతమంది సడన్‌గా మా ఎదుటకు వచ్చి మమ్ము ఆపి ఒక దగ్గర కూర్చోబెట్టి చాలా ప్రశ్నలు వేసారు. ఈ గుడి కడుతున్నారు మీకు డబ్బు ఎక్కడనుండి వస్తుంది? అని అడిగారు. ఒక్క కూలీని కూడా పెట్టుకోకుండా శరీరకష్టంతో సంఘస్తులమంతా కలిసి చేసుకుంటున్నాము. సిమెంట్‌కు, రేకులకు దేవుని బిడ్డలు తలాకాస్తా సాయం చేస్తున్నారు. అంతే కాని విదేశాల నుంచి మాకు ఒక్క రూపాయి కూడా రాదు అని చెప్పాను. అన్నీ విన్నాక దేవుడు ఉన్నాడో లేదో మాకు తెలియదు కాని త్రాగుబోతులు చాలామంది మారి దేవుని మార్గంలో నడుస్తున్నారని తెలిసింది. అందును బట్టి నిన్ను అభినందిస్తున్నాము అని షేక్‌హాండ్ ఇచ్చి వెళ్ళిపోయారు.

మొదట మట్టిగోడలు, పై కప్పు పెంకుతో వేసుకున్నాము. సంఘస్తులతో కలిపి మన్ను తొక్కాము. గోడలు పెట్టడానికి మన్ను ముద్దలందించాము. అడవికి వెళ్ళాము. వారిని ఉత్సాహపరచటానికి వారితో

కలిసి పని చేసాము. జనం ఎక్కువయి ఆ మందిరం సరిపోక వేరొక పెద్ద మందిరం రేకులతో కట్టుకున్నాము. అది కూడా సరిపోక ఈ మధ్యలో ఇంకో 8 గజాలు స్లాబ్‌పోసి పెంచాము. ఈ పెద్ద వయసులో కూడా ఇంకా ఆయన పనిలో వాడబడుతున్నాము. అందును బట్టి దేవునికి స్తోత్రము.

4. 1983 లో హైద్రాబాదులో పత్రికలు పంచుతున్నాము. అన్ని వీధులకు అన్ని ఇళ్ళకు ఇస్తూ వెళుతున్నాము. కొంతమంది యువకులు మా కొరకు కాపుగాసి ఒకచోట మమ్ములను పట్టుకుని చేతిలోని పత్రికలు, భుజానికి ఉన్న సంచి ఇవ్వమని అడిగారు. నేను ఇవ్వలేదు. నాతో ఉన్న సహోదరుడు ఇచ్చేసాడు. నా చేతిలోని పత్రికలు లాక్కొని, నా భుజానికి ఉన్న సంచి గుంజి నన్ను బాగా కొట్టారు. నేను మాట్లాడ కుండా నిలబడ్డాను.

యదార్ధముగా చెబుతున్నాను. వాళ్ళు కొట్టిన దేబ్బలలో ఒక్కదెబ్బ కూడా నాకు తగలలేదు. నా మీద పడిన దెబ్బలన్నీ నా ప్రభువే భరించాడని నేను తెలుసుకున్నాను. నా నిమిత్తము మిమ్మును నిందించి, హింసించి మీ మీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునపుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి అన్న ప్రభువు మాటల్ని గుర్తు చేసుకున్నాను. తెల్లవాళ్ళ మతం బోధించటానికి మీకు సిగ్గులేదురా అని తిట్టుకుంటూ వాళ్ళు వెళ్ళిపోయారు.

5. మేము ఏ ఊరు వెళ్ళాలన్నా నడిచే వెళ్ళాలి. అడవిలో చాలా దూరం నడిచి వెళ్ళే వాళ్ళం. ఒకసారి రుద్రాంగి అనే ఊరు వెళ్ళి ఆ రాత్రి అక్కడ ప్రార్ధన పెట్టి తిరిగి వస్తున్నాము. ఉదయం బయలు దేరాం. ఉదయం నుంచి ఏమీ తినలేదు. సఋగుల అనే ఊరికి వచ్చేటప్పటికి మాకు విపరీతమైన ఆకలి, నీర్సం వచ్చింది. నా భార్య ఆకలికి తట్టుకోలేకపోతుంది. మాతో ఉన్న ఒకామె మా అక్కది ఈఊరే. వాళ్ళ ఇంటికి వెళదాం రండి అని తీసుకు వెళ్ళింది. వాళ్ళ అక్క కూలిపనికి వెళతానికి అన్నం వండుకుని, రోటిలో మిరపకాయల పచ్చడి నూరుకుని ఉంచుకుంది. ఆకలితో ఉన్నామని తెలిసి ఆ పచ్చడి వేసి అన్నం పెడితే ఏ కోడికూర అంత బాగోదు అనిపించింది.

ఇంకొకసారి జనగాల అనే గ్రామంలో ఒకాయన దేవుని నమ్ముకున్నాడు. ఆయన వదినకు దెయ్యం పట్టింది. చాలా కేకలు వేస్తూ అంతా పిచ్చి పిచ్చిగా చేస్తుంది. మేము వెళ్ళిన కొత్తలో చాలా మంది

దెయ్యాలతో బాధపడేవారు. ప్రార్థన చేస్తే ఆ దెయ్యాలు పోయేవి. ఇప్పటికీ దెయ్యాలు పట్టిన వాళ్ళను గ్రామస్తులు తీసుకు వచ్చి ప్రార్థన చేయించుకుని వెళుతూ ఉంటారు.

అయితే ఆ జనగాల ఆమెను మా ఊరు తీసుకు వచ్చి ప్రార్థన చేయిస్తానని వాళ్ళ మరిది అంటే ఆమె మామగారు ప్రార్థన చేస్తే దెయ్యం పోతుందా? మంత్రగాళ్ళను పిలవండి అని కోప్పడ్డాడట. అంతలోకి మేము వెళ్ళాము. మమ్మల్ని చూసి వాళ్ళు చాలా సంతోషపడ్డారు. అయ్యోసారు! మేము మీ దగ్గరకే వద్దామను కుంటున్నాము. మీరే వచ్చారు. చాలా సంతోషం. మా వదినకు దెయ్యం పట్టి అంతా పిచ్చి పిచ్చిగా చేస్తుంది. ప్రార్థన చెయ్యండి అని చెప్పారు. మేము ప్రభువు నామమున ప్రార్థన చేశాము. ఆ దెయ్యం వెళ్ళిపోయింది. వాళ్ళ మామగారు ఆశ్చర్యపోయాడు. మంత్రాలు లేవు, కోడిలేదు, కల్లులేదు, వేపమండలు లేవు, కొట్టడాలు లేవు. ఏమీ లేకుండా దెయ్యం ఎలా పోయిందో ఆయనకు అర్థంకాలేదు. ప్రార్థనలో ఇంత శక్తి ఉందా అని ఆశ్చర్యపోయాడు. సంతోషంగా ఆరేయ్ సార్‌కి కోడిని కోసి భోజనం పెట్టండ్రా అని అన్నాడు. వాళ్ళు కోడిని కోసారు అందులో పెద్దకారం ముద్దపడేసారు. నోట్లోముద్ద పెట్టుకుంటే కారం నషాళానికి అంటుకుంది. ముద్ద ముద్దకి చెంబెడు మంచినీళ్ళు త్రాగినా ఆ మంటకు అన్నం తినలేకపోయాము. దగ్గర దగ్గర 20 కిలోమీటర్లు నడిచి వెళితే ఆ రాత్రి అన్నంలేదు. ఇంట్లో కోడిపేను ఉందని కొట్టంలో మంచం వేశారు. అది చలికాలం. అడవిలో చిన్న పల్లెటూరు అది. కొట్టంలో విపరీతమైన చలితో తెల్లవార్లు నిద్రపట్టలేదు. వాళ్ళ మామగారు కూడా ప్రభువు నందు విశ్వాసముంచి బాప్తీస్మం పొందారు.

ఇలాంటివి ఎన్నో అనుభవాలు. అన్నంలో నీళ్ళుపోసుకుని తిన్నా రోజులు ఉన్నాయి. బిస్కెట్లు తిని పడుకున్నా రోజులు ఉన్నాయి. చూస్తూ చూస్తూ ఉండగా కొద్దిదూరంలో బస్సు వెళ్ళిపోతే గంటలు గంటలు బస్సుకోసం కూర్చున్నా రోజులు కూడా ఉన్నాయి. ప్రతి అడుగుకి, ప్రతిదానికి లెక్కకట్టి జీతం ఇచ్చే దేవుడు ఉన్నాడు. దేవుడు న్యాయవంతుడు. ఎవరి జీతం వారికే ఇస్తాడు. మనుష్యుల లెక్కలు తప్పు అవుతాయేమో గాని దేవుని లెక్క ఎప్పటికీ తప్పుకాదు.

6. వట్టిమల్ల గ్రామంలో ప్రార్థన పెట్టి కొండాపురం అనే గ్రామానికి వచ్చి అక్కడ కూడా (రాళ్ళు కొడతారు ఒడ్డు వాళ్ళు) వాళ్ళ ఇంటికి వచ్చి ప్రార్థన పెట్టాలి. వట్టిమల్లలోనే బాగా రాత్రి అయింది. కొండాపురంలోని వాళ్ళు నా కొరకు ఎదురు చూస్తారని మళ్ళీ ఆ ఊరు బయలుదేరాము. అప్పుడు మాకు ఫోన్లు లేవు, సెల్‌ఫోన్లు లేవు. వాన మొదలైంది. కటిక చీకటి. నడుచుకుంటూ నేను ఇంకొక సహోదరుడు వెళుతున్నాము. దారి కనబడటం లేదు. ఎటునడుస్తున్నామో మాకు అర్థం కావటంలేదు.

ఇది ఏదారి అయిఉంటుంది అని ఊహించుకుంటూ అడుగులు వేస్తున్నాము. పొలాల గట్లు, ముళ్ళతుప్పలు అని అర్థం అయింది. అప్పుడప్పుడు మెరిసే మెరుపుల వెలుగులో దారి వెతుక్కుంటూ నడిచాము. కొండాపురానికి ప్రక్కన వాగు ఉంది. ఆ వాగులోకి వచ్చాము. హమ్మయ్య ఊరి దగ్గరకు వచ్చామని ఊపిరి పీల్చుకున్నాము. అంత కటిక చీకటిలో, జోరున వానలో అరికాలికి ముళ్ళుగాని, ఒక పాము గాని మమ్మల్ని అంటకుండా దేవుడు కాపాడాడు. ఆ రాత్రి ఎంత ఇబ్బంది పడ్డామో. ఆ సంఘటన నేను మరచిపోలేను. అలా తడుచుకుంటూ వచ్చి ఆ రాత్రి ఒడ్డువాళ్ళ ఇంటిలో ప్రార్థన పెట్టాము.

7. కొండాపురంలో (నిమ్మపల్లికి ప్రక్కఊరు) అక్కడ ఒకాయన గురించి నేను తప్పక వ్రాయాలి. ఆయన పేరు గంగారెడ్డి. నాకు ఆయన పరిచయమయ్యేటప్పటికి భార్య చనిపోయింది. బిడ్డ చనిపోయింది. జనరేటర్లు బాగుచేసేవాడు. ఒంటరి వాడయి పట్టించుకునే వాళ్ళు లేక విపరీతంగా త్రాగుడుకు అలవాటు పడ్డాడు. గమ్యం లేని జీవితం. ఎక్కడ బడితే అక్కడే కాలం గడిపేవాడు. భోజనం కూడా వండిపెట్టే దిక్కులేదు. మా ఇంట్లో ట్రాన్సిస్టర్ (రేడియో) పాడయింది. నీకేమన్నా తెలిస్తే బాగుచెయ్యమని అడిగాను. మా ఇంటికి వచ్చాడు. రేడియో బాగుచేసేటప్పుడు దేవుని మాటలు కొన్ని చెప్పాను. దేవుడిని నమ్ముకో. నీ జీవితాన్ని బాగుచేస్తాడు. నీకు రక్షణ ఇస్తాడు అని కొన్ని దేవుని వాక్యాలు చెప్పాను. అన్నీ విన్నాడు. కొంత దేవుని యందు విశ్వాసం కలిగింది. మా పరిచయం పెరిగింది. దేవునిలో బలపడ్డాడు.

1979లో స్కైలాబ్ అనేది అంతరిక్షంలో నుండి కరీంనగర్,

నిజామాబాదు జిల్లాల మీద పడుతుందని వార్తలు వచ్చాయి. అందరూ భయపడ్డారు. ఏ రోజు పడుతుందని చెప్పారో అంతకు ముందే తనకు బాప్తీస్మము ఇమ్మని గొడవ చేసాడు. ఓపిక పట్టు ఇస్తాము అని స్కైలాబ్ పడుతుందన్నా రోజున దేవుని మందిరంలో ప్రార్థనలోనే ఉన్నాము. మాతోపాటు ఆయన కూడా ప్రార్థనలోనే కూర్చున్నాడు. శాస్త్రజ్ఞులు ఆ స్కైలాబ్ సముద్రంలో పడేలా చేసారు. ఆ వార్త రేడియోలో విని ప్రజలంతా చాలా సంతోష పడ్డారు. మేము దేవునికి స్తోత్రాలు చెల్లించాము. అంత భయంకరమైన త్రాగుబోతు త్రాగుడు మానివేసాడు. ప్రార్థన చేసుకుంటున్నాడు. నిమ్మపల్లి మందిరానికి వస్తున్నాడు. వాళ్ళ ఊరిలో ఒక్కరు కూడా ప్రభువుని నమ్ముకున్న వారు లేరు. నేను నా భార్య, కొంతమందిమి పెట్రోమాక్స్‌లైటు పట్టుకుని వెళ్ళి వీధిలో నిలబడి పాటలు పాడుతుంటే ఆ ఊరి ప్రజలు యేసు దేవుని కథ చెబుతారంట అని, చాపలు తెచ్చుకుని వేసుకుని కూర్చుని వినేవాళ్ళు. అలా అలా వాక్యం వెదజల్లినపుడు అది ఫలించి అనేకులు ప్రభువు తట్టు త్రిప్పబడ్డారు.

అక్కడ చిన్న సంఘం ఏర్పడింది. గంగారెడ్డి ఆయన స్థలంలోనే గుడి కట్టుకోమన్నాడు. ఆయనకు దేవుడు యోబుకు పోయిన దానికన్నా రెట్టింపు ఇచ్చినట్లుగా భార్యను, ఇద్దరు పిల్లల్ని ఇచ్చాడు. వడ్లమిల్లు, పిండిమిల్లు పెట్టుకున్నాడు. ఆయనను దేవుడు ఆశీర్వదించి అభివృద్ధి చేశాడు. తెగిన గాలిపటంటా ఉండే ఆయనకు దేవుడు కుటుంబాన్ని, ఒక పనిని ఇచ్చాడు. గంగారెడ్డి నాకు సేవలో ఎంతో సహకరించాడు. నాకు కుడిభుజంలా ఉ ండేవాడు. ఎక్కడికి వెళ్ళినా ఇద్దరం వెళ్ళేవాళ్ళం. అతని కుటుంబం దేవుని సేవలో వాడబడింది. కూతురికి పెళ్ళి చేసాడు. కొడుకు యోహాను రెడ్డి సేవకుడయ్యాడు. టి.వి. ప్రసంగీకుడయ్యాడు. గంగారెడ్డి భార్య ఈ మధ్యలోనే చనిపోయింది. ఆయన కుటుంబం గురించి ప్రార్థన చెయ్యండి.

8. ఒకరోజు గంగారెడ్డి, నేను ప్రక్క ఊరిలో ప్రార్థన పెట్టి తిరిగి వస్తున్నాము. అంతకు ముందు పోలీసు వాళ్ళు ఎన్‌కౌంటర్‌లో అయిదుగురిని చంపారు. ఆ సంఘటన కొండాపురం దగ్గర జరిగింది. పోలీసులు క్యాంపు వేసారు. పోలీసులు రాత్రిపూట గస్తీ తిరుగుతున్నారు. వెంకట్రావు పేట అనే ఊరిలో

ప్రార్థన పెట్టి రాత్రి కొండాపురం తిరిగి వస్తున్నాము. ఒక మూల తిరిగే సరికి హాండ్సప్ అని వినబడింది. మేము వెంటనే ఆగిపోయాము. ఒక పోలీసు ఆయన గన్ మాకు గురిపెట్టి చేతులెత్తండి అన్నాడు. ఇద్దరం చేతులెత్తి నిలబడ్డాము. ఎవరు మీరు. ఎక్కడ నుండి వస్తున్నారు అని అడిగాడు. ప్రక్కన ఊరిలో ప్రార్థన పెట్టి వస్తున్నామని చెప్పాము. మా భుజానికి సంచులున్నాయి. అవి తీసుకుని చూసాడు. అందులో బైబీలు తప్ప ఏమీ లేవు. ఈ రాత్రిదాక ఏమిటయ్యా బాబు అన్యాయంగా కాల్చివేద్దును. ఎన్కౌంటర్ జరిగిందని మీకు తెలీదా? ప్రార్థన ఉంటే త్వరగా ముగించుకుని ఇల్లు చేరుకోవాలి. ఎవరో అనుకుని కాల్చేస్తే ఏమయి పోయేవాళ్ళు అని కోప్పడ్డాడు.

దేవుడు ఆ రాత్రి అలా కాపాడాడు. నా భార్యను కూడా తీసుకుని అనేక సార్లు అడవుల్లో ప్రయాణం చేసినప్పుడు అప్పటి యస్.ఐ గారు మీరు వెళితే వెళ్ళారు. ఆమెను కూడా అలా అడవుల్లో నడిపిస్తున్నారు. మేము వెళ్ళాలంటేనే భయపడతాము. మీరు భయపడకుండా అలా తీసుకు వెళతారేమిటండీ అనేవారు. నేను, నా భార్యా అనేక సంవత్సరాలు కాలినడకన సంఘస్తులతో ఏ ఊరంటే ఆ ఊరు వెళ్ళిపోయే వాళ్ళం. దేవుడే కాపాడతాడు అని నమ్మేవాళ్ళము. దేవుడు ఎప్పుడు ఏ అపాయము జరగనివ్వలేదు. దేవునికి స్తోత్రం. నా 36 ఏళ్ళ సేవాజీవితంలో ఎన్నో ఎన్నెన్నో అనుభవాలు. అవన్నీ వ్రాయలేను. దేవుని చేతుల్లో వాడబడ్డాము అనే తృప్తి మాకుంది. పెద్ద పెద్ద చదువులు చదవలేదు. బైబిలు కాలేజీ చేయలేదు. ఏ తెలివి లేని మమ్మల్ని దేవుడు తన సేవలో అద్భుతంగా, ఘనంగా వాడుకుని అనేక సంఘాలు కట్టించుకున్నాడు. ప్రస్తుతం నేను నా భార్య అమెరికాలో మా అబ్బాయి దగ్గర ఉండి గ్రేస్ విజయమ్మ గారి ప్రోత్సాహంతో ఈ సాక్ష్యం వ్రాస్తున్నాను. యేసు క్రీస్తు అందరికి ప్రభువు. మనలనందరిని ఆశీర్వదించును గాక.

◆◆◆

# ప్రేమా స్వరూపియగు క్రీస్తు నన్ను స్వస్థపర్చి రక్షించారు.

**– శ్రీమతి రమణమ్మ (విశాఖపట్నం)**

**హెబ్రీ 13:5 "నిన్ను ఏమాత్రము విడువను, ఎడబాయను".**

ఈసాక్ష్యం వ్రాయటానికి దేవుడు ఇచ్చిన ఈ అవకాశాన్ని బట్టి దేవునికి స్తోత్రములు. నా పేరు రమణమ్మ. నేను బరంపురంలో హిందూ కుటుంబంలో జన్మించాను. మా తల్లిదండ్రులకు నేను మొదటి సంతానాన్ని. అమ్మపేరు మాణిక్యం. నాన్నపేరు నరసింహ మూర్తి. మేము నలుగురం సంతానం. నాన్న వ్యాపారం చేసేవారు. విగ్రహారాధికుల కుటుంబంలో పుట్టాను. కాబట్టి నేను కూడా భక్తిశ్రద్ధలతో పూజలు చేసేదాన్ని. మేము పెరుగుతున్నాము. మా నాన్న వ్యాపారంలో దెబ్బతినటం కొన్ని అనుకోని చిక్కుల్లో, కేసుల్లో చిక్కుకుని ఆస్తి కోర్టులో ఉండిపోవటం, ఆర్థికంగా చాలా దెబ్బతిన్నాము. మా అమ్మ చాలా బాధపడుతూ ఉండేది. మాకు పెళ్ళిళ్ళు కాలేదు. మేము ముగ్గురం ఆడపిల్లలం. ఒక తమ్ముడు. మా ఆడపిల్లల పెళ్ళిళ్ళు ఎలా చెయ్యాలా అని మా అమ్మ నాన్న చాలా వేదనపడుతూ ఉండేవారు. అన్యాయస్తులు, దుర్మార్గులు వలన మేము చాలా నష్టపోయాము.

ఇలాంటి పరిస్థితుల్లో హిందూ కుటుంబంలో నుండి రక్షింపబడిన మంచి భక్తురాలు, ప్రభువు సేవకురాలైనటువంటి గంగరాజమ్మగారు మా అమ్మకు పరిచయమయ్యారు. ప్రభువు గురించి చెప్పి ఆయనను వేడుకుంటే మీ సమస్యలు తీరతాయని, మీ పిల్లలకు పెళ్ళిళ్ళు అవుతాయని ప్రభువుని మనస్ఫూర్తిగా వేడుకుంటే మీకు ఆయన తప్పక సహాయం చేస్తాడని ఆమె చెప్పింది. మా అమ్మ ప్రభువు నందు విశ్వాసంఉంచి గంగరాజమ్మ గారిని ప్రార్థన చెయ్యమని అడిగింది. ఆమె మా కుటుంబం గురించి సర్వశక్తుడైన ప్రభువుకు ప్రార్థన చేసింది. మా నాన్నకు యేసుప్రభువు అన్నా, ప్రార్థన అన్నా ఇష్టముండేదికాదు. మా అమ్మ రహస్యంగా ప్రార్థన చేసుకుంటూ ఉండేది. ప్రార్థన చెయ్యటం మొదలు పెట్టిన నాటినుండి మా పరిస్థితుల్లో మార్పు వచ్చింది. దేవుడు సమయానుకూలంగా సహాయం చేస్తున్నాడు.

మా ఆడపిల్లలకు మా ఆస్తి గొడవల్లో ఉందని కట్నం ఇచ్చుకోలేరని సంబంధాలు కూడా రావటం కష్టం అయింది. ప్రభువు దయవల్ల నాకొక సంబంధం కుదిరింది. ఆయనది విజయనగరం. ఆయనపేరు వెంకట్రాజు. ఆయన ఇన్‌కమ్

టాక్స్ ఇన్‌స్పెక్టర్‌గా జాబ్ చేసేవారు. మాకు వివాహమయింది. నాకు ప్రభువంటే ఇష్టమని నేను పూజలు చేయ్యనని మా వారికి చెప్పాను. ఆయన పూజలు చెయ్యమనేవారు కాదు. చర్చికి తీసుకువెళ్ళేవారు కాదు. నేను ఇంట్లోనే ప్రార్థన చేసుకుంటూ ఉండేదాన్ని. మాకు ఒక అమ్మాయి. ఆమె పేరు సుధావాణి. మావారి ఉద్యోగం పెద్దదే. అయినా జీతం అంతా జల్సాలకు, త్రాగుడుకు ఖర్చు పెట్టేసేవారు. క్లబ్బులకు, జాతకాలు చూపించుకోవటం కోసం వచ్చిన జీతం వచ్చినట్లు ఖర్చుపెట్టేసేవారు. నా గురించి మా అమ్మాయి గురించి ఆలోచించేవారు కాదు. బంధువులెవరినీ రానిచ్చేవారు కాదు. నేను మా అమ్మాయి భవిష్యత్తు గురించి ప్రార్థన చేస్తూఉండేదాన్ని.

నాకు ఒకసారి కలలో మా అమ్మాయి పెళ్ళి చర్చిలో జరుగుతున్నట్లుగా కలవచ్చింది. అలాగే మా అమ్మాయికి సురేష్ అనే అబ్బాయి పరిచయం అయ్యాడు. అతనినే పెళ్ళిచేసుకుంది. సురేష్ తల్లిదండ్రులు దేవుని సేవకులు. సురేష్ తల్లిదండ్రులను ఒప్పించి వాళ్ళ సమక్షంలోనే వాళ్ళ చర్చిలోనే పెళ్ళిచేసుకున్నాడు. ఆ పెళ్ళి చాలా ఘనంగా జరిగింది. మా వారికి చర్చిపెళ్ళి అంటే ఇష్టంలేక నేను మా వారు పెళ్ళికి వెళ్ళలేదు. నా ప్రార్థన వ్యర్థంకాలేదు. సురేష్ మంచివాడు. కొడుకులాంటి అల్లుడిని దేవుడు నాకు ఇచ్చాడు. నా భర్తకు హార్ట్ ఎటాక్ వచ్చి నిద్రలోనే చనిపోయారు. 2003లో నేను బాప్తీస్మం తీసుకున్నాను. నేను ఒంటరిదాన్ని అయ్యాను. కూతురు అల్లుడు మలేషియాలో కొంతకాలం ఉండి ఇప్పుడు అమెరికాలో ఉంటున్నారు. మా అల్లుడు గారు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్.

దేవుడు మమ్మల్ని విడిచిపెట్టలేదు. పిల్లల్ని ఎంతగానో ఆశీర్వదించాడు. వారికి ఇద్దరు పిల్లలు. వారు కూడా దేవుని పనిలో వాడబడుతున్నారు. నాకు ఈ మధ్యకాలంలో రొమ్ముకు గడ్డ వచ్చింది. అది నొప్పిలేదు. షుగరు ఉండటం వలన అలా వచ్చిందిలే అనుకున్నాను. దానిగురించి పట్టించుకోలేదు. ఒకరోజు అది పగిలి బాగా బ్లడ్ వచ్చింది. ఆ సమయంలో మా అమ్మాయి నన్ను చూడటానికి అమెరికానుండి వచ్చింది. మా అమ్మాయి కంగారుపడి డాక్టర్ దగ్గరకు తీసుకువెళ్ళింది. పరీక్షలన్నీ చేసి రొమ్ముకేన్సర్ అని, థర్డ్‌స్టేజీలో ఉందని చెప్పారు. చాలా భయపడ్డాము. బాధపడ్డాము. విశాఖపట్నంలో ఉంటున్నాను. గాంధీ కేన్సర్

హాస్పటల్‌లో ఆపరేషన్ జరిగింది. అందరూ చనిపోతాననుకున్నారు. దేవుడు నన్ను కాపాడి బ్రతికించారు. ఇప్పుడు నా ఆరోగ్యం దేవుని కృపవలన బాగుంది. మా జీవితంలో ఆయన చేసిన మేళ్ళన్నీ వ్రాయాలంటే లెక్కకు మించి ఉన్నవి. ఈ చిన్న సాక్ష్యం వ్రాయటానికి దేవుడు నన్ను బ్రతికించి ఉంచాడు. గ్రేస్ విజయమ్మ గారికి మా ప్రత్యేక వందనాలు.

◆◆◆

# స్వస్థపరిచి క్రీస్తు నన్ను రక్షించారు

- డాక్టర్ ఎన్. విజయ్ డానియేల్

**నిర్గమా 15:26 "నిన్ను స్వస్థపర్చు యెహోవాను నేనే".**

ఈయన జన్మస్థలము విశాఖపట్నం. తల్లి క్రిష్టియన్, తండ్రి హిందూ కుటుంబమునకు సంబంధించిన వారు. డాక్టర్ యన్. వి. భాస్కర్రావు, లిల్లీ భాస్కర్రావు గారి అయిదుగురు సంతానములో కనిష్ట పుత్రుడు యన్. విజయ్ డేనియల్. తండ్రి పిల్లల డాక్టరు, తల్లి నర్సింగ్ సూపరింట్. విజయ్ 11వ నెలలో విపరీతమైన జ్వరముతో బాధపడెను. ఒకరోజు తండ్రి యన్. వి. భాస్కరరావు గారు కె.జి.హెచ్‌కి డ్యూటీకి వెళ్ళేముందు కుమారుని టెస్ట్ చేయగా లివరు, స్ప్లీను ఎన్‌లార్జ్ అయినట్లు తెలిసికొని వెంటనే ఎక్స్‌రే, బ్లడ్ టెస్ట్‌లు చేయగా ఎక్స్‌రేలో హార్ట్ ఎన్‌లార్జ్ (గుండె పెరగడం) అయినట్లు, బ్లడ్ రిపోర్ట్‌లో బ్లడ్ క్యాన్సర్ అని తెలిసింది. పరిస్థితి తెలిసికొన్న తల్లిదండ్రులు ఒకరినొకరు ఓదార్చుకొంటూ కన్నీటి పర్యాంతమయ్యారు.

విజయ్ తండ్రిది అన్య కుటుంబము గనుక అన్యదేవతలకు, దేవుళ్ళకు మ్రొక్కేవారు. బ్లడ్ క్యాన్సర్ చివరి దశకు వచ్చి ఇంక కొన్ని గంటల్లో విజయ్ చనిపోతాడనగా క్రైస్తవురాలైన తల్లి తన భర్తకు రక్షకుడైన యేసు గురించి చెప్పి దేవుడు తప్పకుండా మన బాబును బ్రతికిస్తారని, ఒక్కసారి బైబిల్ తెరచి చదవమని, దేవుడు మాట్లాడే దేవుడని చెప్పినపుడు డాక్టర్ భాస్కర్రావు గారు బైబిల్ తెరిచి చూడగా "నీవు లేచి రేయి మొదటి జామున మొర్రపెట్టుము. నీళ్ల కుమ్మరించినట్లు ప్రభువు సన్నిధిలో నీ హృదయమును కుమ్మరించుము. నీ పసిపిల్లల ప్రాణము కొరకు నీ చేతులను ఆయన తట్టు ఎత్తుమని" విలాపవాక్యాలు 2:19 ద్వారా దేవుడు మాట్లాడగా వాడుచున్న మందులన్నింటినీ ఆపి వెంటనే విజయ్ మంచం చుట్టూ కుటుంబమంతా కలిసి చేతులెత్తి కన్నీటితో ప్రార్థించారు.

అప్పటికే జ్వరముతో కోమాలోకి వెళ్ళిపోయిన విజయ్ గురించి వాని తల్లిదండ్రులు కుటుంబమంతా కలిసి యేసయ్యా నీ చిత్తమైతే బాబుని బ్రతికించు

అని ఏడుస్తూ రోజుకి మూడుసార్లు ప్రార్థించగా అద్భుతంగా విజయ్‌కి జ్వరము తగ్గి కోమాలో నుండి స్పృహలోకి వచ్చేసరికి విజయ్ తండ్రి యేసుక్రీస్తు మీద ఇంకా నమ్మకంతో ప్రార్థించుచుండగా నెలరోజులు గడిచేసరికి లివరు, స్ప్లీను, హార్ట్ నార్మల్ సైజ్‌కి రావడము బ్లడ్ కేన్సర్ సెల్స్ కూడా లేకపోవడంతో ఆ రిపోర్ట్సు అన్నీ ముంబాయ్‌లో ఉన్న కేన్సర్ హాస్పిటల్‌కి పంపించగా వాళ్ళు కూడా బ్లడ్ కేన్సర్ లేదని నిర్ధారించారు. ఇట్టి గొప్ప అద్భుతాన్ని చూచిన విజయ్ తండ్రి యేసయ్యని తనసొంత రక్షకునిగా అంగీకరించారు.

ఒకరోజు విజయ్ తల్లి, కొంత మంది నర్సింగ్ స్టూడెంట్స్‌తో కలిసి ప్రార్థించుటకు కూడుకొనగా ఒక అమ్మాయి విజయ్‌ని దేవుని సేవ కొరకు పిలుస్తున్నట్లు నాకు స్వరము వినబడుచున్నదని చెప్పగా తల్లి ఆశ్చర్యపడి చిన్నప్పుడు కుమారుని వ్యాధిని గూర్చి చెప్పి ప్రార్థించెను. విజయ్ తల్లిదండ్రులు తన చిన్న వయస్సు నుండే దేవుని భయభక్తులతో పెంచడం వలన తన 12వ ఏట కుటుంబారాధనలో విజయ్ పరిశుద్ధాత్మ శక్తిని పొందుకొని విశాఖలో ఉన్న హెబ్రోన్ హౌస్ ఆఫ్ ప్రేయర్ సంఘములో మొట్టమొదటి సారిగా మాట్లాడెను. తన తల్లిదండ్రులు అనేక స్థలాలకు, సంఘాలకు విజయ్‌ని తీసికొని వెళ్ళి అనేకులకు బాబుని గూర్చి సాక్ష్యం చెప్పేవారు.

ఒకరోజు కుటుంబ ప్రార్థనలో పరిశుద్ధాత్ముని అభిషేకము పొందుకొని భాషలు మాట్లాడుతూ తల్లిని, తండ్రిని, అన్నని, ముగ్గురు అక్కలను పేర్లు పెట్టి పిలచి ఎలా ప్రార్థించాలో, ఎలా ఉండాలో, పరిశుద్ధాత్మ దేవుడు ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ హెచ్చరిస్తుండగా రాత్రి 9:30 నుండి తెల్లవారుజామున 5:00 వరకు జరిగెను. అప్పటి నుండి ప్రతిదినము ఎడతెగక కన్నీటితో దేవుని సన్నిధిలో ప్రార్థించుచుండెను.

విజయ్ కాలేజీ చదివే రోజుల్లో దేవుని పట్ల ఆసక్తి తగ్గి దేవుని సన్నిధిలో ప్రార్థించుటకు సమయం గడిపేవాడు కాదు. ఒకరోజు అనగా 1999 మార్చి 5వ తారీఖు రాత్రి 9:30కి విజయ్ తన తండ్రిని క్లినిక్ నుండి తీసుకొని రావడానికి వెళ్తుండగా రెండు నిమిషాల్లోనే భయంకరమైన యాక్సిడెంట్‌కి గురయ్యాడు. తలకి దెబ్బ తగిలి ఎడమ చెవి ఐదు ముక్కలై వ్రేలాడుతూ విపరీతమైన రక్తం కారుచుండగా

చుట్టు చేరినవారు వెంటనే విజయ్‌ని ప్రేమా హాస్పిటల్‌కి తరలించారు. తన తండ్రి వచ్చి పరీక్షించి కె.జి. హెచ్‌లో ఐ.సి.యు.లో మూడు రోజులు అబ్జర్‌వేషన్‌లో పెట్టారు. ఇంతలో బ్రెయిన్ స్కాన్ తీయగా ఫ్రాంటల్ బోను చిట్లి నరాలు దానిలో చిక్కుకొని బ్రెయిన్ ఎడమవైపు రక్తం ధారలు కారుతుంది. బి.పి. 90/60, పల్స్ 58కి తగ్గిపోవడంతో విజయ్ పరిస్థితి భయంకరంగా ఉంది. విజయ్ ఇక బ్రతకడని డాక్టర్లు చెప్పేశారు. విజయ్ ఐ.సి.యు.లో ఉండగా ప్రాణం కోల్పోయాడు. తన అనుభవం తన మాటల్లోనే – "నేను చనిపోయాను. నా బెడ్ చుట్టూ కొంతమంది నిలువబడుట చూస్తున్నాను. నేను ఎత్తైన స్థలము నుండి చూస్తున్నట్లుంది. నాకు చాలా భయమేసింది. నేను భయపడుతూ అనుకొన్నాను. నేను చనిపోయానేంటి? దేవుడు నన్ను వాడుకొంటానని చెప్పారు కదా! అంతే ఆ తరువాత నాకేమైందో గుర్తులేదు"

ఆ సమయంలో తన గురించి 26 సంఘాలలో అనేక మంది దైవజనులు ప్రార్థన చేశారు. యాక్సిడెంట్ అయిన ఆ రాత్రే తన సంఘకాపరియైన యం.ఎ.పాల్ గారు వచ్చి రాత్రంతా తన గురించి ప్రార్థన చేశారు. మూడవ దినము డాక్టరు మరలా బ్రెయిన్ స్కాన్ చేయగా వాళ్ళంతా ఆశ్చర్యపోయారు. బ్రెయిన్‌లో రక్తస్రావం ఆగిపోయింది. దేవుడు విజయ్ పట్ల ఎంతో ఆశ్చర్యకరమైన అద్భుతాన్ని చేసారు. అప్పుడు డాక్టర్స్ ఇక విజయ్ ప్రమాదం నుండి బయటపడ్డాడు. కానీ కోమా నుండి బయటకి రావడానికి నాలుగు నెలలు పడుతుందన్నారు. కానీ దేవుని యొక్క మహాకృపను బట్టి 21 రోజులకే కోమా నుండి బయటపడ్డాడు. దేవుడు సంపూర్ణంగా ఆశ్చర్యకరమైన రీతిలో విజయ్‌ని స్వస్థపరిచాడు. తరువాత ఒకరోజు విజయ్ తల్లి డ్యూటీకి వెళ్ళినపుడు ఒక సహోదరి మీరు పెద్దబ్బాయిని సమర్పించుకొన్నారట కానీ దేవునికి చిన్న కుమారుడు కావాలట అని చెప్పినపుడు ఆమె ఆశ్చర్య పడింది.

ఒకరోజు రాత్రి దేవుని సన్నిధిలో విజయ్ ప్రార్థిస్తుండగా "నీవు నీ ప్రజలను గూర్చియు, జనములను గూర్చియు, ఆయా భాషలు మాట్లాడు వారిని గూర్చియు మరలా ప్రవచింపనగత్యమని" నాతో చెప్పిరి (ప్రకటన 10:11). ఈ వాక్యము ద్వారా తన పరిచర్య గురించి మాట్లాడారు.

తరువాత విజయ్ దేవుని పరిచర్య చేస్తూ తన చదువు ముగించుకొని

ఇటలీ దేశంలో యంగ్ సైంటిస్ట్‌గా ఉద్యోగమునకు వెళ్ళెను. అక్కడ విజయ్ దేవుని సన్నిధిలో వ్యక్తిగతంగా అనేక దినములు గడుపుట మొదలు పెట్టెను. ఒకరోజు విజయ్ రాత్రి ప్రార్థనలో అనేక గంటలు గడిపిన తరువాత దేవుడు తనను సేవకు పిలుస్తూ అనేక విషయాలు మాట్లాడెను. దేవుని యొక్క పిలుపు నందుకొని, మాటకు విధేయుడై సేవ చేయటం మొదలు పెట్టెను.

ఒక ఆదివారము విజయ్‌ని ఒక చర్చిలో దేవుని వాక్యం బోదించుటకు పిలిచారు. అక్కడ నిలువబడి వాక్యం బోధించుచుండగా దేవుని యొక్క అభిషేకం విజయ్ మీద బలంగా కుమ్మరించబడుచుండగా సంఘమంతా ఆత్మాభిషేకంతో ఏడవడం ప్రారంభించారు. అప్పుడు విజయ్ దేవుని యొక్క స్వరం విన్నాడు. దేవుడు తనతో "నిన్ను ఈ విధంగా వాడుకోబోతున్నాను" అని మాట్లాడెను. దేవుడు విజయ్ ద్వారా ఇటలీ, జర్మనీ దేశంలో ప్రొఫెసర్లు, సైంటిస్ట్‌లు, సామాన్య ప్రజలందరితో మాట్లాడుతూ దేవుడు తన ద్వారా అనేకమైన అద్భుతాలు చేయడం మొదలు పెట్టెను. విజయ్‌తో దేవుడు తన ద్వారా తన రెండవ రాకడ గురించి మాట్లాడుచుండగా తన కుటుంబ సభ్యులందరూ, తన స్నేహితులందరూ దేవుని రాకకు సిద్ధపాటు గురించి విజయ్ ప్రతి దినము ప్రార్థిస్తూ, నశించిపోతున్న వారి గురించి తన హృదయంలో చాలా భారం కలిగియుండెను. ఒకరోజు దేవుడు తనను ఇండియా వెళ్ళమన్నప్పుడు లక్షల జీతాన్ని వదులుకొని తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఇండియా వచ్చాడు. ఇండియాలో అనేక స్థలాల్లో, సంఘాలలో తన సాక్ష్యం చెప్తూ, వాక్య పరిచర్య చేయుటకు దేవుడు తనను బహుబలంగా వాడుకొనుచున్నారు. దేవునికి స్తోత్రములు.

"యేసు ప్రభో నీకు స్తోత్రము. స్తోత్రము లెల్ల కాలము భాసిల్లు గాక ఆమెన్"

◆◆◆

# నా కృప నీకు చాలునని ప్రభువు తాను కోరినట్లు సేవలో సహాయం చేసారు

- కృపమ్మ. కె. గిద్దలూరు

యెషయా -12:3 "కావున మీరు ఆనందపడి రక్షణాధారములైన బావులలో నుండి నీళ్ళు చేదుకొందురు".

పరిచయము:-

మేము గిద్దలూరులో పోసుపల్లి గ్రామంలో 1938వ సంవత్సరంలో జన్మించాను. అది ప్రకాశం జిల్లా. మా నాన్న ఫారెస్టు డిపార్టుమెంటులో గార్డుగా పనిచేసేవారు. పేరు కొమ్ముల ఆనందం. అమ్మ పేరు మరియమ్మ. దైవభక్తి గల దంపతులు. మేమున్న గ్రామము సనాతన ఆచారాలు గల్గి విగ్రహాలను పూజించేవారము. క్రైస్తవులు అరుదుగా కన్పించేవారు. అసలైన దేవుడెవరో, క్రీస్తు ఎవరో తెలియని జనాంగంగా జీవించేవారు.

మా నాన్న ఆత్మల జాలరిగా ఆత్మల భారంతో దైవసేవకులను పిలువనంపించి మీటింగులు నిర్వహించేవారు. సువార్త దండయాత్రుల కొనసాగేవి. ఒకమందిరాన్ని కూడా కట్టించేరు. మా తల్లి దండ్రులకు ఏడుగురు సంతానం కాగా వారిలో ముగ్గురు అన్నదమ్ములు, ముగ్గురు అక్క చెల్లెళ్ళు వుండేవారు. నేను మూడవ సంతానంగా జన్మించాను. గతంలో మా అమ్మకు పెండ్లయిన చాలాకాలము వరకు సంతానం లేదట.

ఒకరోజు చింతపండు చితగగొట్టు సమయంలో నిద్రవచ్చినప్పుడు కల దర్శనంలా కన్పించిందట. దావీదు కీర్తన 136వ పేరుపెట్టు అనేమాట విన్పించిందట. ఆ తర్వాత మా అక్క పుట్టింది. నేను పుట్టేవరకూ ఆ దర్శనం, ఆ మాట జ్ఞాపకం రాలేదట. ఆ తర్వాత కృపాదానమ్మ అని పేరుపెట్టగా స్కూలు రికార్డులో కృపమ్మగా మార్చారట. నా విద్యాభ్యాసము బేస్తవారి పేట బోర్డింగ్ స్కూల్లో జరిగింది. అది మిషనెరీల ఆధ్వర్యంలో సి.ఎస్.యం. హైస్కూలులో క్రమశిక్షణ కఠినంగా వుండేది. ప్రతి ఉదయం సాయంకాలం

ప్రార్థనా సమయం వుంటుంది. ప్రతి విద్యార్థులంతా కంఠతా వాక్యము చెప్పాలి. సరిగ్గా చెప్పకపోతే వాటా భోజనము తగ్గేది. చర్చిలో పాటలు పడేవారము. దొరలు వచ్చి బోధ చేసేవారు.

నేను 7వ తరగతిలో నుండగా ఒకసారి దొరగారు 1కొరింథి 13వ అధ్యాయము ఎవరైనా అప్పగించగలరా అని అడిగారు. నేను వెంటనే చేయిఎత్తాను. నేను బాగా నేర్చుకొన్నందున గ్రుక్కతిప్పుకోకుండా చెప్పడం ప్రారంభించాను. చప్పట్లు ఆగకుండా కొట్టి అభినందించి మంచి బైబిలు గ్రంథాన్ని బహుమతిగా యిచ్చారు. అదే గ్రంథము నా జీవితకాలమంతా ఆదరించి నడిపించింది. ఆ దినాల్లో బేస్తవారి పేట ప్రక్క గ్రామంలో రావిపాడులో దైవజనుడు భక్తసింగు గారు మీటింగులు జరుపుటను గూర్చి విన్నాము.

చుట్టుప్రక్కల గ్రామాల నుండి జనాలు గుంపులుగా కూడి వస్తున్నారని తెలుసుకొని బోర్డింగు పిల్లలందరినీ తీసుకొని వెళ్ళారు. మా అమ్మ నాన్నగార్లు కూడా వచ్చారు. అదే ప్రప్రథమంగా వారిని చూచి చాలా సంతోషించాను. మంచి యవ్వనంలో ఎత్తుగా సన్నంగా ప్రశాంతమైన ముఖంతో కన్పించారు. నాలుగు రోజులుగా ప్రసంగాలు చేసాక చివరిరోజు బాప్తీస్మాలిచ్చారు. నాకారోజుల్లో రక్షణ, బాప్తీస్మమును గూర్చి ఏమీ తెలియదు.

నేను కూడా బాప్తీస్మం గురించి ప్రత్యేక క్లాసులకు హాజరయ్యాను. చివరకు నీటిబాప్తీస్మం తీసుకున్నాను. 1956 వరకు హాస్టలు జీవితం నాకు చాలా అనుభవాలిన నేర్పింది. ఎవరితో గాస్పిలు చేయుట కిష్టపడక హాస్టలు వార్డినుగా నున్న మేడము గారితో చనువుగా నుండేదాన్ని. నా అక్క నాతోపాటు బోర్డింగులో నున్ననూ ఆమెకు స్నేహితులెక్కువగా నుండేవారు. అమ్మ మాత్రం నన్ను చాలా ప్రత్యేకంగా కనిపెట్టి చూచేది. మా అన్నయ్య మగపిల్లల హాస్టలులో నుండేవాడు. 8వ తరగతి పబ్లిక్ పరీక్షలు పాసయ్యాను. ఎక్కువ చదవాలని ఆశించిననూ ఆర్థిక స్థితి సరిగా లేనందున నన్ను మాన్పించేసారు. టీచరు ట్రయినింగు సీటు రానందున యింట్లోనే ఉండి అమ్మకు సహాయపడేదాన్ని అక్కకు వివాహమయింది.

నాకు చదవుకొనే అవకాశాలు లేనందున పాడిగేదల బాధ్యత వహించాను. ఇక పొలం పనులు యింటిపనులకు జీవితాంతం పరిమితం కావలసి వుంటాననే భయం ఆవరించింది. అందువల్ల విడిఓ కోర్సు అనగా గ్రామసేవిక పోస్టుకై అప్లై చేసాను. మా బంధువుల సహాయంతో నాకు అన్‌ట్రైన్డ్ ఉద్యోగం లభించింది.

మొదట బ్రాహ్మణ కొట్కూరులో ఉద్యోగంలో ప్రవేశించాను. తర్వాత 10 నెలలు ట్రయినింగ్ చేసాను. ఉద్యోగం లేదు. మరలా పొలం పనులు చూచుకున్నాను. విశ్వప్రయత్నాలు చేసి 1959లో ఉద్యోగంలో చేరాను. దేవుని చిత్తంతో నేను గ్రామ సేవికనయ్యాను. 60రూ॥ల జీతంతో నా పని ఆరంభమైంది. అమ్మ అనారోగ్యం, తండ్రి వృద్ధాప్యము నా కన్నా చిన్నవారి బాధ్యతలన్నీ నాపై పడ్డాయి.

ఒకరోజు అమ్మ నన్ను పిలిచి నీవు పెండ్లి యిప్పట్లో చేసుకోవద్దు. చిన్నవాళ్ళ బాధ్యత వహించు తల్లీ, చిన్నవాళ్ళ పెళ్ళి బాధ్యత కూడా నన్నే తీసుకోవాలని తెల్పింది. నాకు అమ్మ నాన్న అంటే అపరిమితమైన ప్రేమ వుండుటను బట్టి తప్పక నీ కోరిక నెరవేరుస్తానమ్మా అన్నాను. అంతేకాదు అక్కభర్త బావ బాధ్యత గల వాడుకాదు 6 మంది పిల్లల బాధ్యత వహిస్తూ అక్కకు సవితగా బావకు రెండవ భార్యగా ఉండాలని కోరింది.

నాకీ స్థితి భారంగా తోచింది. కానీ అమ్మమీద ప్రేమవల్ల సరేనన్నాను. నన్ను చివరి రోజుల్లో వెంకటాపురం పంపు అంది, చివరిరోజుల్లో ప్రశాంతంగా 1953 డిసెంబరు 23వ తేదీ చనిపోయింది. పది ఆజ్ఞలలో 4వ ఆజ్ఞను నమ్మకంగా పాటించాను.

నిర్గమా 20:12 "నీవు దీర్ఘాయుష్మంతుడగునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము".

తల్లి మాటను నిలబెట్టుకొని చెల్లెళ్ళను, తమ్ముళను చదివించి వివాహాలు చేసాను. భక్తులను ఆహ్వానించి అతిథి సత్కారాలు చేసేదానిని. కొమరోలులో ఉండే అక్క ఆరోగ్యం చాలా క్షిణించింది. పిల్లల్ని పట్టించుకొనే స్థితిలేదు.

నాన్న, పెద్దల నిర్ణయం గౌరవించి త్యాగబుద్ధితో మా బావ గుర్రం దేవదానంకు నేను రెండవ భార్యనయ్యాను.

ఆ తర్వాత 1969లో నాకు ఒక కుమారుడు జన్మించాడు. ప్రసూతి సమయంలో అక్కగానీ బావగాని దర్శించలేదు. పిల్లలు లేకుండా ఆపరేషన్ చేయించుకున్నాను. నా బాబుకు ఫ్రాన్సిస్ అని పేరు పెట్టుకున్నాను. చాలా బలహీనంగా ఉండేవాడు. 1970లో మా నాన్న మరణించారు. బాబు పెంపకం, నాన్నలేని లోటు నన్ను బాధపెట్టేది. దు:ఖంతో ప్రార్థించగా యిర్మియా 31:3 వాక్యం ద్వారా ఆదరించారు.

"శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను ప్రేమించుచున్నాను గనుక విడువక నీ యెడల కృప చూపుచున్నాను".

ఈ వాక్యం నన్ను చాలా బలపర్చింది. నేను పనిచేస్తున్న ప్రాంతానికి కాస్త దూరంలో హెూరేబు ప్రార్థనా మందిరముంది. ప్రార్థనా మందిరంలో ఎంతో ఉజ్జీవంతో ప్రార్థనలు జరుగుట నాకెంతో ఆనందం కల్గించింది. ఆరాధించే వారంతా చాలా నిరాడంబరంగా నుండేవారు. మంచి బైబిలు వాక్యధ్యానాలు నా హృదయంలో స్పందించగా నా మనస్సు గుచ్చబడింది.

రోమా 3:24 "కాబట్టి నమ్మువారు ఆయన కృప చేతనే క్రీస్తు యేసు నందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు".

సేవకుని మాటలు నా కోసమేననిపించింది. "నీవు యిప్పుడే నమ్మితే క్రీస్తును నీ సొంత రక్షకునిగా అంగీకరించితే ఆయన నీ పాపాలపను క్షమిస్తాడు. నమ్ముచున్నావా?"

2 కొరింథీ 6:2 "ఇదిగో ఇప్పుడే అనుకూలమైన సమయం. ఇదిగో ఇదే రక్షణ దినము".

ఈ మాటలు నిత్యమూ నన్ను వెంటాడాయి. ప్రార్థనతో కన్నీరు కార్చాను. నా పాపాలన్నీ క్షమించమని దీనంగా వేడుకున్నాను. నోటితో ఒప్పుకోవాలని పరిశుద్ధాత్మ ప్రేరేపణ కల్గింది. మోకాళ్ళనుండి లేచేసరికి నా మనస్సంతా చాలా తేలిగ్గా మారింది.

1970 నవంబరు 9 నుండి నేను మారుమనస్సు అనుభవం ద్వారా నూతన జన్మను ఆరంభించి క్రీస్తు ప్రేమతో నింపబడ్డాను. నా వ్యక్తిగత జీవితంలో బావలో చాలా మార్పు కల్గి నన్ను చాలా నిరాదరణగా చూస్తూ హింసించుట కారంభించారు. ప్రభుని ఆరాధించుటకు మందిరానికి వెళ్ళాలంటే చాలా కష్టముగా వుండేవాడు. ఏదోరీతిగా మందిరానికి వెళ్ళేదాన్ని. 1971 జనవరి 1వ తేదీ నూతన వాగ్దానము నన్ను ఉజ్జీవపర్చింది.

యోబు 22:25 "అప్పుడు సర్వశక్తుడు నీకు అపరంచిగానూ ప్రశస్థమైన వెండిగానూ వుండును. మట్టిలో బంగారమును ఏటి రాళ్ళలో ఓఫీరు సువర్ణమును పారవేయుము".

నాకు స్పష్టంగా అర్ధమయిన సత్యమేమనగా నగలన్నీ తీసివేసి సంపూర్ణ సమర్పణతో దేవున్ని ఆరాధించుట మంచిదిగా తోచింది.

ప్రసంగి 9 : 8 "ఎల్లప్పుడూ తెల్లని వస్త్రములు ధరించు కొనుము. నీ తలకు నూనె తక్కువ చేయకుము".

విలువైన వస్త్రాలు కట్టుకొను పద్ధతి మార్చుకొని తెల్లని వస్త్రాలు ధరించుటకు అలవాటు చేసుకోగల్గాను. చాలామంది నాలో వచ్చిన యీ మార్పును బట్టి చాలా ఆశ్చర్యపడ్డారు. బావ తన పిల్లలను తీసుకొని వెళ్ళిపోయాడు. గొప్ప భక్తురాలనయ్యానని నిందించాడు. బంధువర్గం కూడా నాలోని మార్పును సహించలేక చాలా నిరాదరణ చూపారు. చాలా ఒంటరిదాననయ్యాను. పిల్లవాని అనారోగ్యం, నా ఉద్యోగ బాధ్యతలు నన్ను చాలా వేదనకు గురిచేసాయి. నీకృప నాకు చాలు అన్న వాక్యం నిత్యం నన్ను ఆదరించేది.

ప్రభుని ప్రేమ నన్ను బలవంతం చేయంగా నా డ్యూటీ ముగించిన వెంటనే యింటింటికి వెళ్ళి వాక్యము బోధించి వారి అవసరాలను బట్టి విజ్ఞాపన ప్రార్థనలు చేస్తూ దేవుని సేవను క్రమంగా చేయసాగాను. ఆ పరిచర్య ఎంతో ఆనందాన్నిస్తుంది. నా సాక్ష్యం తెల్పుచూ రక్షణానుభవం అవసరమని హెచ్చరించి వాక్యం చెప్పుట అలవాటుగా మారింది. నిరంతరం ప్రార్థన వాక్య ధ్యానంలో లీనమయ్యాను.

1972 నూతన సంవత్సరంలో వాగ్దానం స్వీకరించాక నా ఆరాధన నూతనంగా మారింది. హృదయమర్పించెదము ప్రభునికే స్తుతి ప్రశంసలతో పరిశుద్ధులము చేరి అని ఆరాధిస్తూ పరవశిస్తూ దేవుని ధ్యానంలో నుండగా ప్రభువు దర్శించారు. కొందరు సభ్యులు నన్ను చేరి అన్నం పెట్టమ్మా అని అర్థిస్తున్నట్లు చూచాను. వారిలో ఒక వ్యక్తి చేతిలో గాయాలుండుట గమనించాను. ఎందరో గుంపులుగా ఆరాధిస్తున్నారు. వారందరిమధ్య ప్రభువు నిలిచి వున్నాను. దేదిప్యమానంగా ఆయన స్వరూపం ప్రకాశిస్తుంది. నిలువుటంగీ ధగ ధగా మెరిపోతుంది. వర్ణింపరాని తేజస్సుతో ప్రకాశిస్తూ నిలిచియుండగా గదంతా వెలుగు నిండింది. అద్భుత దర్శనమని తలస్తూ లేచి మోకరించాను. ఆయన నన్ను నూతనపర్చారు. మరణం నుండి జీవంలోనికి నడిపించారు. నిత్యజీవ ప్రవేశమిచ్చారు. ఈ అనుభవం ద్వారా ఆయనను స్తుతించి కృతజ్ఞత తెల్పాను. గతంలో అర్థం లేని రీతిగా తీసుకున్న బాప్తీస్మం సరియైనది కాదని తలంచాను.

దేవుడు సూటిగా బాప్తీస్మం తోసుకోవాలన్న ప్రేరణనిచ్చారు. నెలరోజులు ప్రార్థించాను. చివరకు భక్తసింగు గారు నిర్వహించిన కమ్యునికేషన్‌లో 1972లో బాప్తీస్మము తీసుకున్నాను. ప్రభువు నాకిచ్చిన వాగ్ధానము హెబ్రీ 13:5 “నిన్ను ఏమాత్రం విడువను. నిన్ను ఎన్నడును ఎడబాయను”. ప్రభువు నా చేయిపట్టుకొని నన్ను నడిపంచుటకు ప్రారంభించారు. దినదినమూ క్రీస్తు ప్రేమలో ఎదుగుచున్నప్పటికీ ఏదో లోపం, వెల్తి, అశాంతి నన్ను వెంటాడసాగింది. నా వివాహము నా బావతో సరికాదని గ్రహించి నా పాపజీవితం కంటే నింద భరించుట మంచిదని నా భర్తతో తెగతెంపులు చేసుకోగల్గాను. ఎంతో భారం దించుకోగల్గాను. ప్రభువు సూటిగా నాతో మాట్లాడారు. “నేనేపాటిదాన్ని? నన్నెందుకు ఏర్పరచుకున్నావు ప్రభూ. ప్రభువు జవాబుగా మీలో ఘనులైన వారిని నేను ఏర్పరచుకోలేదు గానీ వారిని సిగ్గుపరచే నిమిత్తము వెర్రివారిని, ఎన్నికలేని వారిని ఏర్పరచుకున్నానని ప్రభువు తెల్పారు”.

ప్రభువా, నాకు బిడ్డనెందుకిచ్చారయ్యా అని ప్రశ్నించాను. నీ బిడ్డను దీవిస్తాను. నీ సంతానాన్ని విస్తరింపజేస్తానన్నారు.

యెషయా 54:5 "నిన్ను సృష్టించిన వాడు నీకు భర్తయై యున్నాడని". ప్రభువు తెల్పారు. నా బాబుకు యేసే నీ తండ్రి. ఆయనకే ప్రార్థించు అని నేర్పాను. అక్క పిల్లలను ప్రభువులోనికి నడిపించి అందరి కొరకూ ప్రార్థించేదాన్ని. ఉదయాన్నే లేచి వీధులలో పాటలు పాడుచూ సువార్త బోధించసాగాను. ఎందరో హేళన చేసేవారు. ఒకయిల్లు తీసుకొని ఆరాధన ఆరంభించాను. నా కుమారుడు 4వ తరగతిలో రక్షణ పొందాడు. ఉద్యోగంలో బదిలీలను ఎదుర్కొన్నాను. 1990లో వాగ్దానమిచ్చి బలపర్చారు.

2 దినవృత్తాంతము 19:11 "ధైర్యం వహించుడి మేలు చేయుటకై యెహోవా మీతో కూడా వుండును".

గూడూరులో కొంతకాలము నివసించే రోజుల్లో నా కుమారుడు బి.ఎ. పూర్తి చేసాడు. నా శరీరం బలహీనంగా నుండగా పరీక్షించుకొనగా రొమ్ము క్యాన్సర్ మూడవ దశలో నున్నదని పరీక్షలు చేసి తెల్పారు. నా కుమారుడు చదువుమాని నాకు పరిచర్య చేసాడు. మద్రాసులో 4 నెలలుగా కీమో థెరపీ చేసారు. చెల్లెలు రాజమ్మ నాకు పరిచర్య చేసింది. అద్భుతంగా ప్రభువు స్వస్థతనిచ్చారు. క్షేమంగా గూడురు చేరాను.

నా కుమారునికి 1995లో వివాహము జరిగించాను. నా కోడలు హన్న మంచి విశ్వాసి. టీచరుగా ఉద్యోగాలు చేస్తున్నారు. ప్రభువు నా ఉద్యోగాన్ని దీవించి ప్రమోషన్ యిచ్చి గెజిటెడ్ హోదానిచ్చారు. నాకొక జీపు కూడా యిచ్చారు. నన్ను ఘనపర్చు వారిని నేను ఘనపరుస్తానని దేవుడు వాగ్దానమిచ్చారు. చాలాకాలం నా కుమారుని సంతానం కొరకు ప్రార్థించాను. బ్యూలా అనే పాపను బహుమతిగా ప్రభువు యిచ్చి దీవించారు. నమ్ముట నీవలనైతే నమ్మువానికి సమస్తమూ సాధ్యమే.

1998 సం॥లో రిటైర్డ్ అయ్యాను. పరలోక పిలుపుకు సిద్ధపడు అని తెల్పారు. నా పరిచర్య అధికం చేసాను. సువార్తను గురించి నేను సిగ్గుపడువాడను కాను అని పౌలు తెల్పాడు. బి.పి., షుగర్, థైరాయిడ్ వ్యాధులుల ఆవరించాయి. అయిననూ సేవ ఆపలేదు. కుమారుని దగ్గర

వి(శాంతితో నుండగా ప్రభువా ఇకచాలు నన్ను తీసుకో అని ప్రార్థించాను.

ఒకరోజు ఎక్కువ వాక్యాన్ని ధ్యానించి ప్రార్థించేవాన్ని ఆరాధనకు తీసుకొని వెళ్ళమని అడిగాను. ఆరాధనలో పాల్గొన్నాను. ప్రభువు పిలుపు దగ్గరయిందని తెలిసి కళ్ళుమూసాను. అంతే ప్రభుని సన్నిధిలో నున్నాననే దర్శనం కల్గింది. క్రీస్తే దేవుడు. క్రీస్తే రక్షకుడు. అందరూ సేవించాలి. ఆమెన్. నాకృప నీకు చాలు.

◆◆◆

# దిక్కులేని నన్ను ఆదుకున్న క్రీస్తునే ప్రభువు

యమ్.జ్ఞాన ప్రసన్న (తణుకు)



నీవు నన్ను ఎరుగకుండి నప్పటికి నిన్ను సిద్ధపరచితిని. యెషయా : 45.6

నేడు దేవుని చేత ఒక సేవకురాలిగా సిద్ధపరచబడిన నేను తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన ఇళ్ళ వెంకట్రావు మరియు క్రిష్ణ లకు జన్మించాను. నా తల్లి నేను పుట్టిన ఆరునెలలకే ఇంజక్షన్ రియాక్షన్ వలన మరణించారు. తల్లిలేని నన్ను నాన్నగారు ఎంతో అమితమైన ప్రేమతో చూచుకునేవారు. నేను చిన్నమ్మగారి చేతిలో పెరిగాను. ఆమె నన్ను ఎంతో క్రమశిక్షణలో పెంచారు. ఐతే మా కుటుంబం దేవుని ఎరుగని మధ్య తరగతి కుటుంబం, నాకు ఊహ తెలిసే కొలది నా పితరులు చేసిన కడుగబడని పాపాలు శాపాలుగా నన్ను వెంటాడేవి. ఎప్పుడూ ఏదో భయం నెమ్మది లేని పరిస్థితి నన్ను తరుముచున్నట్లుండేది. నాన్నగారు నాకు ఏలోటు రాకుండా, ఇది కావాలి అని అడగకుండా అన్నీ ఇచ్చేవారు. నాకు తొమ్మిదవ సంవత్సరం వచ్చేసరికి విగ్రహారాధన అధికంగా చేసేదానను. నాన్నగారు జాతకాలను ఎక్కువగా నమ్మేవారు.

ఒకరోజు ఒకాయన అగ్గిపెట్టెలో చెయ్యిపెట్టి చేతికి వచ్చిన పుల్లలు తీయమన్నారు. నేను తీసి అతని చేతికిచ్చాను. అతను వాటిని లెక్కపెట్టి నాకు శని పట్టుకుందని, జలగండముందని శాంతులు చేయాలని చెప్పాడు. నాన్నగారు అవన్నీ చేయించారు. నేను కూడా భయంతో సోమవారం ఒక గుడికి, మంగళవారం ఒక గుడికి, గురువారం ఒక గుడికి, శుక్రవారం ఒక గుడికి వెళ్ళి భక్తి చేసేదానను. నాన్నగారికి యేసుక్రీస్తంటే అస్సలు ఇష్టం ఉండేది కాదు. ఎవరైన ప్రభువును నమ్ముకున్నవారు కనిపిస్తే హేళన చేసేవారు. నేను చాలా నవ్వేదానను. యేసుక్రీస్తు క్రిందజాతి వాళ్ళ దేవుడని అమెరికా వాళ్ళు ఆయనను ఇక్కడకు తెచ్చిపెట్టారని, మనదేవుళ్ళే దేవుళ్ళు అని అంటుండేవారు.

ఇలా ఉండగా మా కుటుంబంలో కలతలు, కలవరాలు పెరిగిపోతుండేవి. నెమ్మది ఉండేది కాదు. నాన్నగారు నా చేత తమ్ముని చేత రుద్రక్షల పూజ చేయించేవారు. ఎన్ని చేసిన మా పరిస్థితులు మారేవి కాదు. నాకు జ్ఞానము, జ్ఞాపక శక్తి ఉండేవి కాదు. చదువుకోవాలనిపించేది కాదు. ఎప్పుడు నన్ను తిడుతూనే ఉండేవారు. నేను చనిపోతే బాగుండును అనుకునే దానను. ఒకరోజు ఈ పరిస్థితుల నుండి దూరంగా వెళ్ళిపోవాలను కున్నాను. అప్పుడు నాకు తొమ్మిది సంవత్సరాలు. ఆరోజు ఏదో తెలియని భయం నన్ను వెంటాడింది. నేను ఇక్కడే ఉంటే చనిపోతానేమోనని భీమవరంలో ఉన్న మా అమ్మమ్మగారి ఇంటికి వెళ్ళిపోవాలి అని అనుకున్నాను. ఎవరితోను చెప్పకుండా ఇంటినుండి బయలుదేరాను. అప్పుడు రాత్రి 10గం॥లు అయ్యింది. అప్పటికి మేము నర్సరావు పేటలో ఉంటున్నాం. నాకు మేము ఉంటున్న వీది తప్ప దారి తెలియదు. 30 రూపాయలు తీసుకుని ఒక రిక్షా కొబ్బరి కాయలతో వెళుతుంటే దాని వెనుక పరిగెత్తుకుంటూ బస్టాండ్ చేరుకున్నాను. అప్పుడు కదులుచున్న బస్సు దగ్గరకు వెళ్ళి ఖంగారుగా ఈ బస్సు భీమవరం వెళుతుందా అన్నాను. అది విన్న ఒకాయన 'వెళుతుంది' అన్నాడు. అంతే గబగబా బస్సెక్కి నన్నెవరైనా దించేస్తారేమోనని భయపడి లగేజ్ వెనకాల దాక్కున్నాను. ఉదయమయ్యేసరికి మా అమ్మమ్మగారి ఊరు భీమవరం చేరలేదు గానీ శ్రీశైలం చేరుకున్నాను.

బస్టాండ్ పైన ఉన్న పేరు చదివి చాలా ఏడుస్తూ ఏంచేయాలో తెలియక అక్కడే మూడురోజులు ఉండి పోయాను. నా చేతిలో ఉన్న 30 రూపాయలతో రెండు రోజులు కడుపు నింపుకున్నాను. తరువాత నుంచి భరించలేని ఆకలితో ఏడ్చేదానను. నన్ను గమనించిన ఒక కానిస్టేబుల్ నువ్వెవరవు? ఎక్కడినుంచి వచ్చావని నన్ను నిలదీస్తూ, దొంగలముఠాకు సంబంధించిన వ్యక్తివి, మీ అమ్మా నాన్న ఎక్కడని అడుగుతుండగా చాలా మంది గుంపులు గుంపులుగా కొండలవైపు వెళుతున్న వారిని చూచి వారి మధ్యకు పరుగెట్టి తప్పించుకొని ఊరిలోనికి వెళ్ళాను. ఆకలి తట్టుకోలేక ఇంటింటికి వెళ్ళి నాకు ఏదైన పని చెప్పండి చేస్తాను. నాకు డబ్బులొద్దు కొంచెం అన్నం పెట్టండి చాలు అని అడిగాను. ఎవరూ కనికరించలేదు. పైగా దొంగల ముఠావాళ్ళు ముందు చిన్న పిల్లల్ని ఇలాగే పంపుతారు. రాత్రి వచ్చి దోచేసుకుంటారు అని నా ముఖం ముందే తిట్టేవారు.

అలా మధ్యాహ్నం మూడు గంటల వరకు తిరిగాను. గాని పట్టెడన్నం దొరకలేదు. ఒక సత్రం కనిపించింది. అక్కడ పెద్దపెద్ద గిన్నెలు కడుగుతున్నారు. నేను వాళ్ళతో – ఏమండీ ఆ గిన్నెలన్నీ నేనే కడిగేస్తాను కొంచెం అన్నం పెట్టండి అన్నాను. వాళ్ళు – ఆ గిన్నెలో సగం లేవు నువ్వు వీటిని కడిగేస్తావా... అని ఛీ కొట్టారు. ఎందుకో నా మీద ఎవరికి దయ కలుగలేదు. నేను నా ఊహ తెలిసినప్పటి నుంచి ఎవరికి చేయి చాపకుండా నా తండ్రి నన్ను పెంచారు. అది జ్ఞాపకం చేసుకుని చాలా ఏడుస్తూ వెళ్తుండగా భార్యాభర్తలు ఇద్దరు తమ చంటి బిడ్డతో ఆడుకుంటూ..., భర్త పాపను చూచుకోవడానికి ఎవరినైన పెట్టుకో, పని మనిషిని చూచుకో అని తన భార్యకు చెప్పడం విన్నాను. వెంటనే వాళ్ళ దగ్గరకు వెళ్ళి అమ్మా – నేను అన్ని పనులు చేస్తాను. పాపను కూడా ఆడిస్తాను, నన్ను పనిలో పెట్టుకోండి అని అన్నాను. వారికి నా మీద నమ్మకం కుదరలేదు. కాని ఆమె నా మీద జాలిపడి తన భర్తతో – కొద్ది రోజులు దీనిని పరీక్షిస్తాను అని చెప్పి నన్ను పనిలో పెట్టుకుంది. ఆమె ఇంటిలో తన పనులన్నీ చక్కబెట్టి వారి బిడ్డను ఆడిస్తూ వారు తిన్నాక మిగిలే అన్నం కోసం ఎదురు చూస్తూ ఉండేదానను. నేను వారిని మోసం చేస్తానేమో అని నన్ను బయట గుమ్మంలోనే ఒక కుక్కలా చూచేవారు.

ఆ ఇంటికి దగ్గరలోనే ఆమె అక్కగారు (ఎస్.ఐ. భార్య) ఉండడంతో ఆమెకు కూడా పని చేయమని నన్ను పింపించేది. ఆమె నన్ను చాలా యాతనలు పెట్టేది. అర్ధరాత్రి వరకు తనకు గుర్తొచ్చిన పనులన్నీ చేయించుకునేది. నేను చేయలేక ఏడుస్తూంటే – నా భర్త పోలీస్ నిన్ను సెంట్రల్ జైల్‌కి అప్పగిస్తాను అనేది. ఇలా ఉ ండగా అక్కడే మూడు నెలలు గడిచిపోయాయి. వేసవిలో వారు తమ పుట్టింటికి వేళుతు తమ పనిమనిషిలా నన్ను కూడా తీసుకు వెళ్లారు. అది అనంతపురం. వారు చుట్టాల హడావుడిలో పడి నాకు భోజనం పెట్టడం మరిచి పోయేవారు. ఒక రోజు వంటింటిలో ఆకలితో ఉండగా ఎవరూలేరని చూచి కొంచెం ఆహారం తినబోయాను. అది చూచిన నా యజమానురాలి తమ్ముడు – ఉండు మా అక్కతో చెబుతాను. మేము తినకుండా నువ్వు ముందు తింటావా అని అరుచుకుంటూ వెళ్ళిపోయాడు. ఆమె వచ్చి నన్ను చంపేస్తుందేమో అనే భయంతో అక్కడ నుంచి పారిపోయి పరుగు పెట్టడం మొదలు పెట్టాను. అదంతా అడవిలా ఉంది.

మనుషులెవ్వరు కనిపించలేదు. మా నాన్నగారిని తలచుకుంటూ ఏడుస్తూ చీకటి పడేసరికి ఆశ్చర్యకరంగా బస్టాండ్‌ను సమీపించాను.

చాలా సంతోషంతో భీమవరం బస్సు ఎక్కడుందీ అని ఒకాయన్ని అడిగాను. తెలుగురాని ఆయన నాకు బెంగుళూరు బస్సు చూపించి అదే అన్నాడు. ఇక నేను మా నాన్నగారిని అమ్మమ్మను చూడబోతున్నాననే సంతోషంతో బస్సెక్కి టిక్కెట్ లేనందున వెనుక సీటు క్రింద కాళ్ళ వద్ద పడుకుని నిద్రపోయాను. ఉదయమైపోయినా బస్సు వెళుతూనే ఉంది. క్రొత్త భాష మాట్లాడేవాళ్ళు ఎక్కుతూ ఉన్నారు. నేనేదో తెలియని ప్రదేశానికి వెళిపోతున్నానని నాకు అర్ధమైంది. పైకి లేస్తే వారు నన్ను పట్టుకుని పోలీసులకు అప్పగిస్తారని భయపడి అలాగే ఏడుస్తూ రెండురోజులు ఉండిపోయాను. మరుసటి రోజు సాయంత్రం అయ్యేసరికి అడవుల మధ్య అక్కడక్కడా బస్సులో ఉన్నవారంతా దిగిపోయారు. ఇద్దరు దిగడానికి ....

ఉన్న వేదన మాటల్లో వివరించలేను. ఒకటి అనుకున్నాను నిజంగా దేవుడు వుంటే నా పరిస్థితి చూచి నన్ను మా నాన్న గారి దగ్గరకు చేర్చాలి, అని అనుకున్నాను. అక్కడ నుంచి ఒక కొండ ప్రాంతం గుండా పరిగెడుతూ ఒకవేళ ఎక్కడైనా ఆగితే వాళ్ళు వచ్చి నన్ను తీసుకెళ్ళిపోతారేమోనని, భయంతో సాయంత్రం ఆరు గంటల వరకు చాలా దూరం పరుగెట్టి చీకటిలో ఒక తోటలో పడిపోయాను. నా మనస్సులో నేను తెలియక చేసిన నా మనవి నా సృష్టికర్త విన్నారు (కీర్తన 25:7) నేను ఏ తోటలో పడి ఉన్నానో ఆ తోట యజమాని చామంతి పూల వ్యాపారం కోసం త్వరలో బెంగుళూరు వెళ్ళనైయున్నాడు. అంతేకాదు అతనికి తెలుగు కూడా వచ్చు. అతని నోట తెలుగు మాటలు వినగానే మా నాన్నగారిని చూచినంత ఆనందం కలిగింది. అతను నన్ను చూచి జాలిపడి వచ్చీరాని తెలుగు భాషలో నా బాధలన్నీ విని ఆదరించి నన్ను తనతో కూడా బెంగుళూరు తీసుకెళ్ళి ఆంధ్రా బస్సు ఎక్కిస్తానని మాటియిచ్చి తన ఇంటికి తీసుకువెళ్ళాడు.

తన ఇంటనున్న పదిరోజులు కన్న కూతురిలా చూచుకుంటు ఉండేవాడు. కాని ఆయన భార్య ముగ్గురు కుమారులు నేనంటే అస్సలు ఇష్టపడేవారుకారు. ఆ ఊరి వారు చాలామంది నన్ను పిలిచి తమ ఇంటిపనులు చేయించుకునేవారు. ఇలా ఉండగా ఒకరోజు ఆయన నన్ను తీసుకుని బెంగుళూరు బయలుదేరాడు. ఐతే ఆయనకే టిక్కెట్టు డబ్బులున్నాయి గాని నాకు అరటిక్కెట్టుకు కూడా ఆయన

దగ్గర డబ్బులు లేవు. కండక్టర్ వచ్చి ఈ పాపకు టిక్కెట్ తీయాలి డబ్బులేవి అనగానే ఆయన – నేను తప్పిపోయి వచ్చానని తిరిగి వాళ్ళ ఊరి బస్సు ఎక్కించడానికి తీసుకువెళుతున్నానని చెప్పాడు. అంతే అందరు గుమిగూడి ప్రశ్నలమీద ప్రశ్నలడుగుతుంటే వారికి కన్నడంలో సమాధానమిచ్చాను.

ఆ బస్సులో ఓ పోలీసు ఉన్నారు. ఆయన దగ్గరకు వచ్చి నీవు తెలుగమ్మాయివై యుండి ఇంత స్పష్టంగా కన్నడం మాట్లాడుతున్నావే తెలుగు మాట్లాడమన్నాడు. అప్పటికి నేను తెలుగు మాట్లాడి నాలుగు నెలలైపోయింది. తెలుగస్సలు రావడంలేదు. దాంతో ఆ పోలీస్ నన్ను స్టేషన్‌కు తీసుకువెళ్ళాడు. నాతోపాటు ఆ పూల వ్యాపారి కూడా వచ్చాడు. ఆ దినాలలో దొంగల బెడద ఎక్కువగా ఉండడంతో నన్ను అనుమానించి కొంతైన నిజం కక్కిస్తామని పూల వ్యాపారితో అన్నారు. వెంటనే నేను ఆ పూల వ్యాపారి కాళ్ళు పట్టుకుని అన్నా నన్ను విడిచి వెళ్ళొద్దు నేను చచ్చిపోతాను, నాకు నాన్నగారు కావాలి అని ఏడ్చాను. నా సృష్టికర్త కనికరం నా మీద ఉన్నదేమో అప్పుడు నాకు తెలియలేదు కాని వారు దయతలచి విడిచి పెట్టారు. అతను నన్ను బెంగుళూరు బస్టాండ్‌కు తీసుకువెళ్ళాడు. అక్కడ బస్సులను చూస్తూవుండగా ఏలూరు బస్సు కనిపించింది.

నేను చాలా ఆనందంతో బస్సులోకి పరుగెత్తి ఎక్కేసాను. అతనికి ఎంతో సంతోషంగా వీడ్కోలు చెప్పాను. అతను కన్నీరు తుడుచుకుంటూ కండక్టర్‌కి నేను తప్పిపోయానని దయతో ఆంధ్రా తీసుకు వెళ్ళమని చెప్పాడు. కండక్టర్ నన్ను క్రిందకు దించి స్టేషన్ పోలీసులకు అప్పగించాడు. వాళ్ళు నన్ను అడ్రస్సు అడిగి మా నాన్న గారికి ఉత్తరం వ్రాయించి ఆ పూల వ్యాపారితో మరల అడవికి పంపివేశారు. నేను ఇక మా నాన్న గారిని చూడలేను. ఆయన నన్ను వెతుక్కుంటూ ఇంత దూరం రాలేరు అని ప్రతిరోజు ఆలోచించుకుంటూ పదిహేను రోజుల గడిపాను. ఒకరోజు ఉదయం ఊరి మధ్య ఉన్న పైపు దగ్గర నీళ్ళు తేవడానికి చాలా దిగాలుగా వెళ్ళి నీళ్ళు తోడుతుండగా ఒక బస్సు రావడం ఎవరో దిగడం అడ్రస్సు అడగడం జరుగుతుంది. గానీ నేను పట్టించుకోకుండా నేనిలాగే ఈ అడివి ప్రాంతంలోనే ఉండిపోతానేమో అని ఆలోచిస్తూ నీళ్ళకుండతో ఇల్లుచేరాను.

ఇంతలో ఊరి పెద్ద ఒకాయన తన కుమారుణ్ణి పంపించి – నీ కోసం ఎవరో వచ్చారని పిలుచుకు రమ్మన్నారు అని చెప్పాడు. అది వినగానే పరుగు పరుగున రచ్చబండ దగ్గరకు వెళ్ళాను. అందరూ నన్ను వింతగా చూస్తున్నారు.

నాకు నా ప్రాణం తిరిగి వచ్చినట్లుయింది. నా ఎదుట మా నాన్నగారు ఉన్నారు. నేను పరుగెత్తి ఆయన గుండెల మీద పడి ఎక్కెక్కి ఏడ్చాను. ఆ సంతోషాన్ని వివరించలేను. నన్ను పంపడానికి ఆ ఊరి వారందరూ వచ్చి ఆనంద భాష్పాలతో వీడ్కోలు పలికారు. అప్పుడు నేననుకున్నా నేను పెరిగి పెద్దై వాళ్ళను చూడడానికి వెళ్ళాలని, ఇప్పటికి అనుకుంటున్నా. ఏదో ఒకరోజు వాళ్ళ ఎదుట యేసయ్య తన సాక్షిగా నిలబెట్టడానికి నడిపిస్తారని. ఆమెన్.

నేను పడ్డా కష్టాలన్నీ అందరికి తెలియజేయడానికి నా బాల్య సాక్ష్యాన్ని వ్రాయలేదు గాని దేవుడు ఒక వ్యక్తిని కోరుకుంటే ఆ వ్యక్తి ఎంతటి అగాధంలో ఉన్నా విడిపించి, రక్షించి తన పనికి సిద్ధపరచుకోగలడని సాక్ష్యమివ్వడానికే స్పష్టంగా వ్రాసాను.

నేను తిరిగి నాన్నగారితో ఇంటికి వచ్చాక మా చిన్నమ్మగారు – నువ్వు దొరికితే యేసుప్రభు మందిరానికి పంపిస్తానని మ్రొక్కుకున్నాను అన్నారు. నా మనస్సులో ప్రభువుపై భక్తి లేకపోయిన అన్ని విగ్రహాలతో పాటు ఆయనను కూడా పూజించేదానను. కుటుంబంలో పరిస్థితులలో ఏమి మార్పురాలేదు. అప్పుడప్పుడు చర్చ్‌కి వెళ్ళేదానను గాని ఆయనలో ఉన్న సత్యాన్ని గ్రహించలేదు. ఇలా కొన్ని సంవత్సరాలు గడిచాక నాకు వివాహ వయస్సు వచ్చేసరికి మా నాన్నగారు సంబంధాలు చూస్తుండేవారు. నేను ఇష్టపడేదానను కాదు. ఎందుకంటే పెళ్ళిచేసుకుంటే ఎప్పుడు నాన్నగారిని చూచేలా ఊళ్ళోనే చేసుకోవాలి లేకపోతే పెళ్ళేవద్దు అనుకునే దానను.

ఒకరోజు ఒక సంబంధం నాన్నగారు తీసుకువచ్చారు. ఆయన ఇప్పుడు దేవుని సేవ చేయుచున్న బ్రదర్: వేణు గారు. ఆరోజు ఆయన పెండ్లి చూపులలో – నీకు యేసుప్రభువు అంటే ఇష్టమా అన్నారు. కొంచెం కొంచెం ఇష్టం అన్నాను. చర్చ్‌కి వెళ్ళడం అలవాటుందా అన్నారు. అప్పుడప్పుడు అని జవాబు ఇచ్చాను. ఇక చివరిగా ఆయన – నాకు యేసుప్రభువు అంటే చాలా ఇష్టం. నేను ఆయనను మాత్రమే ఆరాధిస్తాను. ఇక నుంచి నువ్వు కూడా ఆయననే ఆరాధించాలని చెప్పి నిశ్చితార్థం చేసుకుని వెళ్ళిపోయారు. అది మొదలుకొని నేనెన్నడు విగ్రహారాధన చెయ్యలేదు.

నన్ను మా నాన్నగారు, చుట్టప్రక్కల వాళ్ళు చాలా హేళన చేసేవారు. ఎందుకో అవేవి నా హృదయాన్ని తాకలేదు. మా వివాహం పరిశుద్ధంగా దేవుని మందిరంలో జరిగింది. నా భర్త యదార్థత ఆయన పట్టుదల నన్ను విశ్వాసంలోనికి నడిపించాయి. నేను రక్షింపబడ్డాను. మా ఆత్మీయ తల్లి దండ్రులైన సైమన్‌గారు, జాయ్ గారు దేవుని వాక్యంతో మమ్మల్ని ఎంతో బలపరిచేవారు. మేం ఇరువురం మంచి విశ్వాసులుగా సంఘంలో ఉండగా ప్రభువు మమ్మల్ని అన్ని విషయాలలో ఆశీర్వదించారు. ఇలా ఉండగా ప్రభువు మమ్మల్ని తన సేవకు రమ్మని పిలవడం ప్రారంభించారు. నా భర్త – ప్రభువా నా జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవించి నీ చేత దీవించబడ్డాను. ఇప్పుడు సేవకు వచ్చి ఆ కష్టాలన్నీ నేను భరించలేను. మంచి విశ్వాసులుగా ఉండిపోతాం అని ప్రార్థించేవారు.

నేను కూడా మా ఆత్మీయ తల్లి పెద్దమ్మగారు – సేవంటే చావే, సేవంటే పూలబాటకాదు – ముళ్ళబాట అని వారి అనుభవాలను గూర్చి చెప్పినవి జ్ఞాపకం చేసుకుని దేవుని పిలుపుకు భయపడినా పాప శాపాలతో నశించిపోయే మమ్మల్ని వెదకి రక్షించుకుని తన పనిచేయమని పిలుస్తున్న దేవుని చిత్తానికి అప్పగించుకోవడమే శ్రేష్టం అనుకుని నా భర్తను దర్శించమని ప్రార్థించేదానను. ఒకసారి మేమిద్దరం టి.వి లో వాక్యం చూస్తుండగా ఒక దైవజనుని ద్వారా దేవుడే మాతో స్పష్టంగా మాట్లాడారు. నీవు సేవకు రాకపోతే దేవుని శిక్ష తప్పించుకోలేవని ప్రభువు హెచ్చరించారు. అప్పటికి రెండేండ్లనుండి దేవుడు సేవకు పిలుస్తున్నా లోబడని కారణం వల్ల నా భర్త పిల్లలు చాలా అనారోగ్యంతో నెమ్మదిలేని పరిస్థితిలో ఉన్నాం. ఆ రోజు ఒక తీర్మానం చేసుకున్నాం. ప్రభువా మేం ఎక్కడికి ఎళ్ళాలో ఏం చేయాలో మీరే మమ్మల్ని నడిపించండి. ఈ సేవలో అరిగి పోవాలి గాని విరిగి పోకూడదు. ఏ పరిస్థితిలోనైన నిన్ను సంతోషపరిచేవారిగా ఉండాలి అని ప్రార్థించాము.

అది మొదలు కొని ప్రభువు మమ్మల్ని తన సేవలో వినియోగించుకుంటూ ఆత్మలను రక్షిస్తూ ఎన్నెన్నో అద్భుతాలు, స్వస్థతలు జరిగిస్తూ అనేక మంది తమ వ్యసనాలను విడిచి ప్రభువును హత్తుకొనేలా పరిచర్యను విస్తరింపచేస్తున్నారు. నేను సేవకు వచ్చిన తరువాత ప్రభువంటే ఏ మాత్రం ఇష్టపడని నా కన్న తండ్రిని రక్షించి నన్ను తన సేవకురాలిగా రుజువు పరచమని ప్రార్థించాను. మా చిన్నమ్మగారు కూడా ఆయన కోసం ఎంతో ప్రయాసపడేవారు. అప్పటికి మా నాన్నగారు అనారోగ్యంతో ఉన్నా చనిపోయిన వానికి ప్రార్థనేంటి? యేసు కూడా ఒక మనిషే

అనేవారు. అయిన ప్రభువు తన దాసురాలి దీన మనవి ఆలకించి ఒకదినాన నా తండ్రిని మా ఇంటికి నడిపించారు.

ఆయన మా ఇంటిలో ఉండగా రాజులరాజు మన యేసును ఆరాధించండి అనే పాట టి.వీ లో వస్తుండగా మా నాన్న గారు యేసు రాజుల వంశంములో పట్టాడా? అని అడిగారు. నేను అవునండి అన్నాను. ఏంటి? యేసు క్షత్రియ వంశానికి చెందిన వాడా అని మరలా అడిగారు. నిజమేనండి ఆయన శ్రేష్టమైన రాజవంశములోనే పుట్టారు అన్నాను. ఆయన – మరేంటమ్మా యేసు క్రింది జాతి వాళ్ళ దేవుడని అనడం విన్నాను అన్నారు. అప్పుడు నేను దేవుడాయనను దర్శిస్తున్నారని గ్రహించి నా భర్తను త్వరగా ఇంటికి వచ్చి మా నాన్నగారికి వాక్యం బోధించమని చెప్పాను. ఆ సాయంత్రం మా నాన్నగారు ఎరిగిన భారతీయ గ్రంథం నుంచి యేసుప్రభువును గురించిన మాటలు చెప్పి ప్రభువంటే ఎవరో ఆయనకు తెలియజేసి నా భర్త ఆయనను రక్షణలోనికి నడిపించారు. త్వరలోనే ప్రభువు నా తండ్రిని తన మహిమలోనికి చేర్చుకున్నారు. దేవునికి మహిమ కలుగును గాక.

యోగ్యత లేని నన్ను కరుణించి తన దాసునితో జతపరచి శక్తివంతమైన తన పరిచర్యకు పిలిచి ఊహించలేని ప్రణాళికతో నడిపించుచున్న సర్వశక్తిమంతుడైన నా దేవునికే సమస్తమైన ఘనత మహిమ ప్రభావాలు ఆరోపిస్తూ నా జీవితం అంకితం చేస్తున్నాను. ప్రభువు ఈ సాక్ష్యం చదివిన ప్రతి బిడ్డను కనికరించి తనలో ఫలింపచేయును గాక. ఆమెన్

◆◆◆

# పాపము నుండి మరణము నుండి విడిపించిన దేవుడు

## "నీ వాక్యము నా పాదములకు దీపము నా త్రోవకు వెలుగై యున్నది."

నా పేరు వాన యేసన్న. నా భార్య పేరు విశ్రాంతమ్మ. నేను ట్రాక్టరు డ్రైవర్ని నాకు ఒక అమ్మాయి తరువాత ముగ్గురు మగపిల్లలు. అమ్మాయికి పెండ్లి చేసినాము.

మా సొంతఊరు కనిగిరి వద్ద కూచిపూడి. అక్కడినుండి ఒంగోలుకి వచ్చి (ఎఫ్.సి.ఐ) గోడౌన్స్ వద్ద ఇందిరాకాలనీలో అద్దెకు ఉంటున్నాము. నా భార్య ప్రార్థనకు వెళుతున్నది. మా కుటుంబము గురించి ఎక్కువగా ప్రార్థనలో ఉంటున్నది.

మగపిల్లలకు పెద్దవానికి 20 సం॥లు, రెండవ వానికి 18 సం॥లు, మూడవ వానికి 16 సం॥రాలు. పెద్దవాడు బావగారివద్ద హైదరాబాదులో బేలుదారు పనులకి వెళ్ళినాడు. చిన్నవాడు హనోకు వాడు 9వ తరగతి చదువుతూ కూడా అన్నలతో పనికి వెళ్ళినాడు.

ఏప్రిల్ నెలలో 3వ వాడు పనివద్ద ఒక అమ్మాయిని ప్రేమిచి ఉదయము 8 గంటలకు పురుగుల మందు త్రాగినాడు. ఆ అమ్మాయి కూడా త్రాగినది. ఉదయము 11 గంటలకు పనికి రాలేదు అని అంతా వెదికినారు. కనిపించినారు. బెంగుళూరు ఆ ఊరికి దూరంగా పనులు చేస్తున్నారు. అక్కడి నుండి హాస్పటల్కు చాలా దూరము. వెంటనే హాస్పటల్కు తీసుకు వెళ్ళారు. డాక్టర్లు చేర్చుకోము ఈ అబ్బాయికి చాలా సీరియస్ బ్రతకడు అని చెప్పినప్పుడు వాళ్ళ అక్క రమాదేవి దండము పెట్టి ఏడుస్తూ మీ ప్రయత్నము మీరు చేయండి. మా దేవుడు మా తమ్ముని బ్రతికించుతాడు అని చెప్పి అమ్మకు ఫోన్ చేసింది. వెంటనే ఇందిరాకాలనీలో ప్రార్థన చేసే బృందము అందరు కలసి ప్రార్థనలు చేస్తున్నారు. పిల్లవాడు ఏలాగున్నది ఎప్పటికప్పుడు మాకు ఫోన్ ద్వారా విషయములు తెలుస్తున్నవి. వెంటనే అందరము ప్రార్థన గదికి వెళ్ళి ప్రార్థనలు చేస్తున్నారు. అర్థరాత్రి వరకు కూడా మేము ప్రార్థన చేస్తున్నాము. నా భార్య కొంతమంది స్త్రీలకు ఫోన్చేసి విషయములు చెప్పుచున్నది. ఉదయం అందరము కూర్చొని బాధపడినాము. ఇక మాకు ఏమీ తోచలేదు. ఫోనుద్వారానే అన్ని విషయములు తెలుసుకుంటున్నాము. 2వ రోజు మందుకక్కిన తరువాత వానికి తెలివి వచ్చి ందరిని మా లానులో ఉన్న వారి పేర్లు చెబుతూ నేను తప్పు

చేసినాను నన్ను క్షమించండి నా కొరకు ప్రార్థన చెయ్యండి అని ఏడుస్తున్నాడు.

3వ రోజు మా పాస్టరు గారైన జోసఫ్ గారిని నాకొరకు ప్రార్థన చెయ్యమని చెప్పండి. నేను తప్పుచేశాను క్షమించండి. అని ఫోను చేస్తూ బాధపడినాడు. కేవలము దేవుని కృపవలనే హానోకు ఇంటికి వచ్చినాడు. ఆరోగ్యముగా ఉన్నాడుయ క్లౌపేట 6వ లైనులో ఉంటున్న ఆలయమునకు వెళ్ళి సాక్ష్యము చెప్పినాడు. ఇప్పుడు దేవుడు నా బిడ్డకు ఆరోగ్యము ఇచ్చినాడు. నిజముగా కేవలము ఉపవాస ప్రార్థనలు కన్నీటి ప్రార్థనల వలన నా బిడ్డ బ్రతికినాడు. దేవునికి స్తోత్రము నా బిడ్డ బాప్తీస్మము తీసుకున్నాడు. ప్రభువు పరిచర్యలో ఉంటూ పనికి వెళ్ళుచున్నాడు. నా బిడ్డలు అందరూ దేవునిలో ఉండాలని నాకు నాభార్య విశ్రాంతమ్మ కోరిక. ఆ విధముగానే ప్రార్థిస్తున్నాము. నా బిడ్డ కొరకు ప్రార్థించిన పాస్టరు గారికి, సంఘమునకు ముఖ్యముగా మా ఇందిరాకాలనీలో ఉన్నటువంటి ప్రార్థన బృందం స్త్రీలకు వందనములు. ఈ విధముగానే మా ఇందిరా కాలనీలో ఉన్నటువంటి కుటుంబములలో సమస్యల కొరకు ఒకరినొకరము ధైర్యపరచుకుంటూ, ప్రార్థించుకొంటూ దేవుని వద్ద జయము పొందుచున్నాము. హల్లెలూయా, దేవునికి స్తోత్రం.

◆◆◆

# ఇది సాక్ష్యం కాదు

## – రెవ. మోజెస్ కుమార్ గుడిపల్లి

"లెంట్ అనగా వసంతము అని అర్థము. ఈ పదము పదమైన అనుపదమునుండి పుట్టినది. అనుపదము యొక్క ధాతువుకు "చీల్చు", పగులగొట్టు", చిగుర్చుటకు ఆరంభము, వసంతకాలము అని వివిధ అర్థములున్నవి. ఆదివారములు మినహాయించి పునరుత్థాన పండుగకు ముందు నలుబది దినములు లెంటుకాలముగా ఆచరించబడతాయి. ఈ వసంతకాలములో భూగర్భములో జీవన శక్తులు సడలి చలనం మొదలవుతుంది. మొక్కలు చిగురించటం, పువ్వులు పూయటం, పిట్టలు సందడి చేయటం ఆరంభమవుతుంది. చలికి కూడదీసుకుపోయిన ప్రాణం తెప్పరిల్లుతుంది. ప్రపంచం అంతా జీవన శోభతో కలకల్లాడుతుంది. ఇదీ వసంతం అంటే!

లెంటు ప్రారంభదినం బుధవారం అవుతుంది. దీని భస్మబుధవారం అని పిలుస్తారు. బూడిదె బుధవారంతో ఈ వసంత పర్యాకాలం ఆరంభమౌతుంది. బూడిదె బుధవారం అన్న పేరెందుకు వచ్చిందంటే ఆ దినాన్ని విశ్వాసులు పశ్చాత్తాపదినంగా ఆచరించేవారు. పరిశుద్ధ బైబిల్ గ్రంథంలో బూడిదె, గోనెబట్ట పశ్చాత్తాపానికి సాంకేతిక చిహ్నాలయ్యాయి. క్రైస్తవ విశ్వాసులు యీ బుధవారమును బూడిదెను నుదిటిపై రాసుకొని, తలపై జల్లుకొని దేవుని సన్నిధిని ఉపవాస శరీరములతో పశ్చాత్తాప హృదయాలతో ప్రార్థించేవారు. అందుకని లెంటు మొదటి రోజైన బుధవారమును భస్మ బుధవారము అని పిలుస్తారు.

క్రైస్తవ సంఘము ఉజ్జీవింపబడి ఉత్తేజులుగాను, జీవనము వైపు పయనించుటకు, ఆత్మలను మరలా దైవనామములో దివ్వెలుగా మార్చి పుష్పించుటకును, పునరుజ్జీవింపబడుటకును "ఈ లెంటు" మనకు ఉపయోగకరమైయున్నది. విశ్వాసులు ఉపవాస దీక్షకలిగి, ఉపవాసదినములు పాటించుచు, అకుంఠదీక్ష, నియమాలతో ఉపవాస విధానమును ఆచరించి ప్రభుని శ్రమానుభవము జ్ఞాపకం చేసుకుంటూ ఏకాంతముగా ప్రార్థించాలి.

ఉపవాసము ఒక నియమం, ఒక వ్రతం, ప్రపంచంలోని ప్రధాన మతాలన్నీ ఉపవాసాన్ని ఆధ్యాత్మిక అంశముగా భావిస్తాయి. కాని క్రైస్తవ్యము మాత్రము ఈ ఉపవాస దినములను పశ్చాత్తాపమునకు, ఆత్మశుద్ధికి సూచనగా భావిస్తుంది. ఆహారాన్ని తీసుకోకుండా ఉండటమే ఉపవాసంగా కొంతమంది భావిస్తారు. ఉపవాసాన్ని ఆధ్యాత్మిక సూక్తంగా ఎక్కువమంది ఆచరిస్తారు. ఆరోగ్య సూత్రంగా కొందరు పాటిస్తున్నారు. 40 ప్రత్యేకమైన రోజుల్లో ఉపవాసం చేయటం యితరులకు కొంచెం విలక్షణంగా కనిపించినా దుష్టుడ్ని మనము జయించలవలెనంటే ఈ ఉపవాస ప్రార్థన మనకు బలమునిస్తుంది. అంతేకాక యేసుప్రభువు వారు యూదయ అరణ్యములో 40 దినములు ఉపవాసముండి మన నిమిత్తమై బాధపడ్డారు, ప్రార్థించారు తద్వారా బలము పొందారు.

వాస్తవానికి ఉపవాసమంటే నిరాహారమని అర్థం కాదు. 'ఉప' అంటే సమీపంలోని అని, 'వాస' అంటే నివసించటమని అర్తం. ఉపవాసమంటే దైవసన్నిధిలో నివసించడమని అర్థం. మానసికంగా దేవుని సాన్నిధ్యాన్ని సాధించడానికి చేసే దీక్ష ఉపవాసం. ఆహారం తయారు చేసుకోవజంలో, భుజించడంలో, రుచిని ఆస్వాదించటంలో మనస్సు కేంద్రీకృతమైతే దేవుని పట్ల చిత్తం నిలువదు. ఈ ప్రక్రియలకు ఎంత సమయం, శక్తి వెచ్చిస్తాం. కొన్ని ఆహారపదార్థాలు రజోగుణ ప్రేరితాలవుతాయి. కొన్ని బుద్ధిని మందగింపజేస్తాయి. దృష్టిని ఆహారం మీద నుంచి మళ్ళించినపుడే దేవుని ధ్యానం మీద మనస్సు కేంద్రీకృతమవుతుంది. అంతే కాని భోజనం మానేసినంత మాత్రాన మోక్షంలభించదు.

ఆధ్యాత్మిక చింతనతో చూస్తే ఉపవాసం యొక్క ఉద్దేశ్యమే వేరు. యెషయా 58:4 "మీరు కలహపడుచు, వాదముచేయుచు, అన్యాయంగా గుద్దులాడుచూ ఉపవాసముందురు. ఉపవాసమున మీ పనివారి చేత కఠినమైన పనిచేయించుదురు. ఉపవాసదినమున మీరు వ్యాపారము చేయుదురు. అట్టి ఉపవాసము యెహోవాకు ప్రీతికరమగునని మీరనుకొందురా? అని వివరిస్తూ ఉపవాసం అనే పదంలో దాగిన సత్యాన్ని వివరిస్తాడు.

"దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుటయు, కాడిమాను మేకులు తీయుటయు, బాధింపబడిన వారిని విడిపించుటయు, ప్రతికాడిని విరుగగొట్టుటయూ దిక్కుమాలిన

బీదలను నీ యింట చేర్చుకొనుటయూ, వస్త్ర హీనుడు నీకు కనబడినపుడు వానికి వస్త్రము నిచ్చుటయు "ఇదియేకదా నాకిష్టమైన ఉపవాసము" అని దేవుడు సెలవిస్తున్నాడు.

శరీరాన్ని, మనస్సును, ఆత్మను శుద్ధిచేయడంలో ఉపవాస నియమాన్ని మించినది మరొకటి లేదు అని నా విశ్వాసం. ఉపవాస దీక్ష శక్తివంతమైనది. నిష్కామంగా ఈ వసంత కాలములో లెంటును ఆచరించి ఈ దీక్షను నెరవేర్చితే మన ప్రభువైన యేసుక్రీస్తు మన అవసరాలు తీరుస్తాడని విశ్వసించండి. ఈ ప్రార్థన వలన సమస్త దుర్వ్యాపారాలు తొలగిపోతాయని, చిత్తశుద్ధి కలిగి మనోనిగ్రహం అలవడుతుందని మనము నమ్మాలి. దీనినే ఆంగ్లికన్లు "లెంటెన్ ఫాస్ట్" అంటారు. కోరికలను, ఉద్రేకాలను తగ్గించుకోటానికి ఈ లెంట్‌ను మనము ఆచరించాలి. లెంటును ఆచరించటంను గూర్చి బైబిల్లో ఆధారాలేమీ లేవు. అయితే సాతాను, శరీరము, లోకముపై విశ్వాసి సాగించే పోరాటంలో గెలుపొందటాననికి ఈ ప్రక్రియ సహాయపడగలదని నా ప్రగాఢ విశ్వాసం. యేసు ప్రభువు నలువది దినములు అరణ్యములో ఉపవాసముండిన కాలాన్ని పురస్కరించుకొని లెంటుకాలము నలువది దినములుగా ఏర్పాటు చేసాడని నమ్మకం. 40 అను సంఖ్య బైబిల్ ప్రకారము శ్రమలకు గుర్తుగా నున్నది. నోవహు కాలమున ప్రపంచ జలప్రళయము (వర్షము) 40 దివారాత్రులు కురిసింది. మోషే దైవసన్నిధిలో 40 దినములు గడిపారు. ఏలియా అనుభవము 40 దినములు, అరణ్యయాత్ర 40 సం॥లు, నినెవే పట్టణస్తులకు హెచ్చరిక 40 దినములు, కనానును వేగువారు పర్యవేక్షించినది 40 దినములు, గొల్యాతును యిశ్రాయేలీయులు ఎదుర్కొనినది 40 దినములు. ఇందును బట్టి 40 ఉపవాస దినములకు బలము చేకూర్చబడినది. క్రీ॥శ॥ 6వ శతాబ్ధము నుండి క్రమంగా రోమన్ కేథోలిక్ సంఘాలలో లెంటు ఆచరించబడుతూ వచ్చింది. చివరికి అది అనేక ప్రొటస్టెంటు మత శాకలలో కూడ ఆచరింపబడుట ప్రారంభమయ్యింది.

లెంట్ ఉపవాసముండుట క్రైస్తవ సంఘానికి ఆధిక్యత ఓ గొప్ప సవాలు. ఉపవాసదినముల తర్వాత విశ్వాసికి నూతనోత్తేజము, నూతనబలము కలుగును. దేవునికి సమీపస్థులగుటకు ఇది ఒక మార్గము. పూర్వము ప్రభువు శ్రమలకొరకు విచారాన్ని, దుఃఖాన్ని వ్యక్తపర్చుటకు తలమీద బూడిదచల్లుకొని, ఉపవాస కాలాన్ని ప్రారంభించేవారు. ఈ లెంటు కాలములో తమ్మును తాము పరీక్షచేసుకొని వారు

జరిగించిన పాపాలకు పశ్చాత్తాపాన్ని దేవునికి వెలిబుచ్చుట ఒక ముఖ్యవ్యాయామం. లెంటు కాలాన్ని పశ్చాత్తాప కాలంగా సంఘం ఆచరించాలి. ఈ కాలంలో బాప్తిస్మ దీక్షను ఈస్టర్ రోజున చేయుట ఆశీర్వాదము. ఈ 40 దినాలు ఉపవాసాల్తో తమ పశ్చాత్తాప అనుభవములోకి ప్రవేశించాలి. ఇంత పవిత్రంగా లెంట్ అనే క్రీస్తు శ్రమల కాలం ఆచరించాలి.


ఇప్పుడు లెంట్ ఒక సంప్రదాయంగా మిగిలిపోయింది. కేవలం భోజనం మానేసి వికార రూపము దాల్చుట మాత్రమే లెంట్ ఉపవాస దీక్షకాదు. లేని వారికి నీ ఆహారం కొంత పెట్టాలి, వ్యాజ్యమాడుట మానుకోవాలి, ధ్యానములో ఎక్కువ సమయం గడపాలి. ఇవి చేయగలిగితే దేవునికి సమీపముగా జీవించగలవు. భోజన పానాదులతో మితముగా నుండుట, మాంసాహారమును భుజించకుండుట, వేడుకలు, విలాసాలు, సుఖభోగాలు తృజించుట లెంటు ఆచరణలోని భాగాలు. లెంటులో ఉపవాసము శరీరతత్వాన్ని క్రమబద్ధం చేయగలదు. వ్యాధి నిరోధక వ్యవస్థ క్రియాశీలతకు ఉపవాసం మేలంటారు. ఆహార నిపుణులు, ఇంద్రియ నిగ్రహానికి ఉపవాస దీక్ష తొలిమెట్టు. ఆధ్యాత్మిక సాధనకు, మానసిక ప్రశాంతతకు, దేహారోగ్యానికి క్రమబద్ధమైన ఈ లెంటు ఉపవాసము ఆచరణీయం. చివరిగా ఒక్కమాట – గొల్గాతా సీమలో మానవ హృదయంపై “వసంతకాలం” భళ్ళుమని కళ్ళు తెరిపించింది. పునరుద్ధానములో పూర్తిగా వికసించింది. ఇదీ మానవులకు నిత్యవసంతం. దేవుని క్షమాకిరణాలు బ్రతుకును తెప్పరిల్లచేసాయి. సిలువ పైనుండి స్రవించిన నిష్కళంక రక్తం పాప పంకిలాన్ని ప్రక్షాళనం చేసింది. ప్రకృతిలో ఒక నూతన చైతన్యం ఆవిర్భవించింది. మోడుల్లాంటి మాన జీవితాలు చిగురించాయి. పునరుద్ధాన శక్తిలో నవమానవత కృపావసంతంలో నృత్యం చేసింది. నీ ముందరే, నీ హృదయంలోనే, నీ కుటుంబములోనే, ఈ “వసంతం” వికసించాలని ఆశిస్తూ, ఆశీర్వదిస్తున్నాను.

◆◆◆



శ్రీమతి **టీ. గ్రేస్ విజయ సుందరరావు** గారు

"యుద్ధానికి వెళ్లిన వారకి ఎంత జీతమో యుద్ధసామాగ్రికి కావలి కాసిన వారికి అంతే జీతం" అనే దేవుని మాట ప్రకారం అనేకులను దేవుని కృపాసనంవద్దకు నడిపించాలనే ఆశతో, తపనతో అనేక కష్టాలు ఎదురైనప్పటికి దేవునియందు విశ్వాసంతో దైవజనుల సాక్ష్యాలను వారి ఘననీయమైన సేవలు సేకరించి పుస్తకరూపములో మనముందు వుంచటానికి సహోదరికి దేవుడిచ్చిన కృప. వారిని వారి కుటుంబానికి ఆరోగ్యానిచ్చి మరింత ఆత్మీయపథం లోనికి నడిపించాలని ఆభగవంతుని సదా కోరుతున్నాను. ఇంకా మరెన్నెన్నో భక్తుల సాక్ష్యాలు వారి సేవా విధానాలను పొందుపరచిన పుస్తకాలను మనముందుంచాలని దేవుని ప్రార్థిస్తున్నాను.



ప్రభువునందు ప్రియ సహోదరి
సిస్టర్. **వి. ఎలిజబెత్** గారు
గుంటూరు, ఆంధ్రప్రదేశ్